26-04Pg1exHMNWJQEBPRCKLT.qxd:26-04Pg1exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 7:20 AM Page 1




తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

26-4-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 84 పేజీలు: 16 వెల: 6.50






26-4pg2exHMNWJQE.qxd:26-4pg2exHMNWJQE.qxd 1/1/02 7:46 AM Page 1





శుక్రవారం వాఘా సరిహద్దు మీదుగా భారత్‌నుంచి తిరిగి వెళుతున్న పాకిస్థానీయులు

# 'ఉగ్ర' నిర్మూలనకు మద్దతు

>>తరఫున తమ మద్దతు ఉంటుందని ప్రధానికి స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడిని టార్గెట్ చేసి మరి కావాలని చంపారు. గడిచిన మూడేళ్ల నుంచి కాశ్మీర్ ప్రశాంతంగా ఉంది. దేశంలో ప్రతి ఒక్కరికి కాశ్మీర్‌తో అనుబంధం ఉంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితిలో అందరూ కలసి కట్టుగా నిలబడాలన్నదే తమ నిర్ణయం అన్నారు. అందరూ ప్రధాని నరేంద్ర మోడీకి అండగా నిలబడాలనే ఆశిస్తున్నామన్నారు. మన రాష్ట్రంలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. విశాఖ వాసి చంద్రమోళి మృతి చెందటం బాధాకరం. బాధిత కుటుంబాలు నిలదొక్కుకోవడానికి సహకరించాలి. ఉగ్రవాదిని ప్రోత్సహిస్తే అదే చివరి రోజు కావాలి. ప్రజలే పోలీసింగ్ చేసే పరిస్థితి రావాలి. 2042కి వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకుంటామనే భయంతోనే ప్రపంచంలో భారత్ వేగంగా అభివృద్ధి అవుతుంది. అందుకే ఈ దాడులు తీవ్రవాదులు చేస్తున్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయం చేసుకుని సమాజ భద్రతతో నడవాలి చంద్రబాబు ప్రధాని మోడీతో చంద్రబాబు ప్రస్తావించారు. అందరు సంఘటితంగా ఈ దాడిని తిప్పికొడదామని ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ వ్యాఖ్యానించారు. ఈ బేటీలో పోలవరం బనకచర్ల ప్రాజెక్టు గురించి చంద్రబాబు వివరించారు. కేంద్రం ప్రతిపాదిస్తున్న నదుల అనుసంధాన లక్ష్యాన్ని ఈ ప్రాజెక్టు నెరవేరుస్తుంది. దీని ద్వారా గోదావరికృష్ణాపెన్నా నదీ పరివాహక ప్రాంతాలను అనుసంధానించి రాష్ట్రంలో సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలను తీర్చవచ్చు. కాబట్టి కేంద్ర ప్రభుత్వం తన వంతు సాయం చేయాలని విజ్ఞప్తిచేశారు. ఏపీకి సంబంధించిన వివిధ అంశాలు ప్రధానితో చంద్రబాబు చర్చించారు. అమెరికా టారిఫ్ యుద్ధం ప్రకటించాక ఆక్వా రంగంలో నెలకొన్న అనిశ్చితిని వివరించారు. భారత్ నుంచి దిగుమతి చేసుకొనే వస్తువులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 26 సుంకాలు విధించడం ఏపీలో మత్స్య రంగానికి తీరని నష్టం చేకూర్చేలా ఉన్నందున కేంద్రం ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకోసం స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక చర్యలను ప్రతిపాదించారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధిపైనా చర్చించారు. వీటికి బడ్జెట్‌లో కేటాయించిన నిధులను వినియోగించి త్వరగా మోలిక వసతుల కల్పనకు ఉపక్రమించాలని కోరారు. ప్రకాశం జిల్లాలో ఉప్పు భూములను రాష్ట్రానికి అప్పగించే అంశం వారి మధ్య చర్చకు వచ్చింది. ఇతరత్రా రూ.వేలకోట్లు నిధుల అందిస్తున్నందుకు ప్రధాని మోడీకి చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు.తమ రాష్ట్రంలో ప్రధాని ప్రతిపాదిత సూర్యఘర్ యోజనకు మంచి స్పందన లభిస్తుందని వివరించారు.రాష్ట్రానికి విభజన చట్టాన్ని అనుసరించి రావాల్సిన నిధులు,ఇతర విభజన సమస్యలను పరిష్కరించాలని ప్రధానిని చంద్రబాబు కోరారు.ఇక మే 2వ తేదీన అమరావతి పునఃప్రారంభ పనులకు మోదీని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానించారు.,అమరావతిలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను ప్రధానికి వివరించారు. దీనిపై స్పందించిన ప్రధాని, రాజధాని నిర్మాణానికి సంబంధించి పలు సూచనలు చేశారు. అమరావతిలో పచ్చదనం పెంచేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని..., ఇందుకోసం మియావాకి విధానాన్ని అమలు చేయాలని సూచించారు. పనులు పున:ప్రారంభించే కార్యక్రమానికి హాజరయ్యేందుకు ప్రధానమంత్రి అంగీకారం తెలిపారు. మరోవైపు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పురోగతిని, ఆర్ఐఎన్ఎల్ గురించి ప్రధానికి సీఎం వివరించారు. ఎస్సీ వర్గీకరణకు కేంద్రం ఆమోదం తెలిపినందుకు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్‌టీపీసీ, ఆర్సెలర్ మిటల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్‌కు మద్దతు, అలాగే బీపీసీఎల్ రిఫైనరీ మంజూరు విషయంలోనూ ప్రధానికి ధన్యవాదాలు చెప్పారు. ఆరామ్‌కో భాగస్వామ్యాన్ని ఖరారు చేయడంతో అదనపు ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈసారి రాష్ట్ర పర్యటనలో శ్రీశైలం కూడా సందర్శించాలని నరేంద్రమోదీని చంద్రబాబు కోరారు. రూ.లక్ష కోట్ల పనుల ప్రారంభానికి సూచికగా ప్రధాని మోదీ పైలాన్ ఆవిష్కరించనున్నారు.ఈ రోజు మధ్యాహ్నం తరువాత నుంచి విజయవాడ విమానాశ్రయం నుంచి ఢిల్లీ చేరుకున్న సీఎం చంద్రబాబు సాయంత్రం నాలుగు తరువాత పీఎం నరేంద్రమోడీని కలుసుకున్నారు.పలు అంశాలపై ఆయన మాట్లాడిన తరువాత సీఎంచంద్రబాబు ప్రధానిని రాష్ట్రానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఇక ఈ రాత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు డిల్లీలోనే బసచేస్తారు.అక్కడ నుంచి రేపు ఉదయం విశాఖ చేరుకుంటారు.ఆ జిల్లామత్స్యకార భరోసా కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు.

# కస్తూరి రంగన్ కన్నుమూత



సార్‌లో కస్తూరి రంగన్‌కు శ్రద్ధాంజలి ఘటిస్తున్న దృశ్యం

>> శాస్త్రవేత్తగా ఎదిగారు.

**డిప్యూటీ డైరెక్టర్ నుండి ఇస్రో ఛైర్మన్ దాఖ:** 1970లో బెంగళూరులోని ఉపగ్రహ నిర్మాణ సంస్థలో శాస్త్రవేత్తగా చేరిన కస్తూరి రంగన్ అక్కడ భౌతిక శాస్త్ర విభాగానికి ఆధ్వర్యం వహించారు. అనంతరం 1984లో శాటిలైట్ సెంటర్‌కు డిప్యూటీ డైరెక్టర్‌గా నియమితులైయ్యారు. మరో 10 ఏళ్లకు 1994లో అదే శాటిలైట్ సెంటర్‌కు డైరెక్టర్‌గా పదోన్నతి పొందారు. 1994 మార్చి 31న భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఛైర్మన్‌గా, అంతరిక్ష కమిషన్ అధ్యక్షుడిగా, భారత ప్రభుత్వ అంతరిక్ష విభాగ కార్యదర్శిగా ఏకకాలంలో నియమితులైయ్యారు. అయితే ఆ మధ్య కాలంలో సుమారు పాతికేళ్ళ పాటు అంతరిక్ష రంగ అభివృద్ధికి నూతన ఆవిష్కరణలకు కస్తూరి రంగన్ ఎంతో పరిశోధనలు చేసారు. ఉపగ్రహాల నిర్మాణం తొలిదశలో ఆయన పాత్ర ఎనలేనిది. భారతీయ మొట్టమొదటి ఉపగ్రహం ఆర్య భట్ట నిర్మానానికి ఆయన కీలక పాత్ర పోషించారు. సమాచార ఉపగ్రహాలు ప్రారంభంలో మనకు రాకెట్ ప్రయోగం అందుబాటులో లేని కారణంగా ఇతర దేశాల నుంచి ప్రయోగించేవారు. అప్పట్లో భాస్కర 1, భాస్కర 2 అలాంటి ఉపగ్రహాలే. వీటి విజయం తరువాత రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహాలు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అనంతరం ఇన్‌సాట్ ఉపగ్రహాలు నిర్మించారు. సొంతంగా శ్రీహరి కోటలో రాకెట్ ప్రయోగ కేంద్రం ఏర్పడింది. ఈ కేంద్రం అభివృద్ధిలో కస్తూరి రంగన్ విశేష కృషి చేసారు.

**ఇస్రో ఛైర్మన్‌గా ఖండాంతర ఖ్యాతి:** 1994 మార్చి 31న ఇస్రో ఛైర్మన్‌గా కస్తూరి రంగన్ బాధ్యతలు స్వీకరించారు. పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్‌ల అభివృద్ధిలో ఆయన పాత్ర ఎంతో వుంది. ఈ తరహా రాకెట్‌ల నిర్మాణం తరువాతనే ఇస్రోకు ఖండాంతర ఖ్యాతి దక్కింది. ఎన్నో కీలక ఉపగ్రహాలను శ్రీహరి కోట నుండి విజయవంతంగా ప్రయోగించుకున్నారు. విదేశి ఉపగ్రహాలను అలవోకగా అంతరిక్షంలోని చేర్చుకుని ఇస్రోకు వాణిజ్య లాభాలు ఆర్జించడానికి కారణమయ్యారు. శ్రీహరి కోటను ఒక విధంగా డాలర్ల పంట పండించే క్షేత్రంగా అభివృద్ధి చేసారు. పిఎస్ఎల్‌వి రాకెట్‌ల ద్వారా ఐఆర్ఎస్ పి2, ఐఆర్ఎస్ పి3, ఐఆర్ఎస్ 1డి తో పాటు కీలకమైన కల్పనా 1, (మెట్ సాట్) ఉపగ్రహాన్ని కస్తూరి రంగన్ ఆధ్వర్యంలోనే ప్రయోగించారు. దేశంలో విద్యాభివృద్ధి కోసం ఉపగ్రహం ఉపయోగం రుచి చూపించిన ఘనత కస్తూరి రంగన్‌దే..

**రాజ్యసభ సభ్యునిగా సేవలు..**

ఇస్రో ఛైర్మన్‌గా దాదాపు 10 ఏళ్ల పాటు కొనసాగి 2003 ఆగస్టు 27న పదవి విరమణ చేసిన కస్తూరి రంగన్ అదే రోజు రాజ్యసభ సభ్యునిగా నామినేట్ అయ్యారు. దేశాభివృద్ధికి పెద్దల సభ నుంచి దిశా నిర్దేశం చేసారు. సహజంగా పుస్తక ప్రియుడు, దైవ భక్తుడు అయిన కస్తూరి రంగన్ రాజ్యసభ సభ్యుని హోదాలోని వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేశారు. ముఖ్యంగా విద్యాభివృద్ధికి ఆయన విశేష కృషి చేసారు. జాతీయ విద్యా విధానం రూప కల్పన కమిటీకి అధ్యక్షత వహించారు. ఎంతో వెనుకబడిన శ్రీహరి కోట సమీపంలోని సూళ్ళూరుపేటలో విద్యాభివృద్ధికి ఆయన చేసిన సేవలు ప్రస్తుతం పలువురు గుర్తు చేసుకుంటున్నారు. భారత ప్రభుత్వం కస్తూరి రంగన్ సేవలకు 1982లోనే పద్మశ్రీ అవార్డు ఇచ్చి సత్కరించింది. 1992లో పద్మభూషన్‌తో గౌరవించింది. 2000లో పద్మవిభూషన్‌గా ఆయన ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్నారు. వీటితో పాటు దేశ, విదేశాలకు చెందిన ఎన్నో సంస్థలు కస్తూరి రంగన్‌కు పలు అవార్డులు అందజేశారు. శుక్రవారం రంగన్ మృతి పట్ల దేశ వ్యాప్తంగా పలువురు సంతాపం ప్రకటించారు. శ్రీహరి కోటలో సార్ కంట్రోలర్ ఎం. శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో కస్తూరి రంగన్ చిత్రపటానికి పూజలు చేసి శ్రద్ధాంజలి ఘటించారు. డిప్యూటీ డైరెక్టర్లు శంకరన్, గోపి కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి కొత్త ఆవిష్కరణలు

>> సదుపాయాలు మరియు డెవలపర్ వనరులతో సహా సాంకేతిక సహాయాన్ని అందిస్తుంది. అన్ని బృందాలు ప్రభుత్వం నియమించిన నిపుణుల జ్యూరీ ముందు తమ ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్‌లను ప్రజెంట్ చేస్తాయి. ప్రభుత్వం పూర్తి స్థాయి అమలు కోసం అత్యంత ఆశాజనకమైన ప్రాజెక్టులను ఎంపిక చేయవచ్చు. **డబ్ల్యుడిజీటీ ఈ సేవలన్నింటినీ ఉచితంగా అందిస్తోంది.**

జాబితా చేయబడిన ప్రమాణాల ప్రకారం, సాంకేతికత, ఇగవర్నెన్స్ లేదా ఐటీపాజెక్ట్ అమలుకు ముందస్తుగా పరిచయం ఉన్న అధికారులను నామినేట్ చేయాలని విభాగాలకు సూచించబడింది. అనుబంధం1లో అందించిన ఫార్మాట్‌ను ఉపయోగించి ప్రాజెక్ట్ ఆలోచనలను సమర్పించాలి.ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి ప్రభుత్వ విభాగాన్ని డిజిటల్‌గా మార్చడం, పౌరులకు మెరుగైన సేవలను అందించడం మరియు పాలనలో సామర్థ్యం ,పారదర్శకతను మెరుగుపరచడం. ఇక నేను ప్రభుత్వంలో ఉన్న అధికారులందరినీ మార్చలేను గానీ వారి స్థానాలను మార్చగలను. 1995లో నేను సీఎం అయ్యాను. ఐటీ అంటే తెలియని అధికారులు నాడు ఉన్నారు. ఆ సమయంలోనే హైటెక్ సిటీ నిర్మించాం. పల్లెటూర్ల నుంచి చాలా మంది వచ్చి ఐటీ ఉద్యోగాలు చేశారు. నారాయణ విద్యాసంస్థలను కూడా ప్రోత్సహించాను. ఆ రోజుల్లో ఐఐటీలో ఒకశాతం కూడా అడ్మిషన్స్ వచ్చేవి కావు. విద్యాసంస్థల అధినేతలను పిలిచి ఐఐటీలో మనం నెంబర్ వన్‌గా ఉండాలని చెప్పాను. తర్వాత వచ్చిన మార్పులతో 20 శాతం సీట్లు మనవాళ్లే సాధిస్తున్నారు. బిట్స్ పిలానీలో 70 శాతం తెలుగువారే ఉండేవారు. ఇంతమంది ఎలా వస్తున్నారు, మార్కులు తారుమారు చేస్తున్నారేమోనని వాళ్ల సొంత వ్యవస్థతో పరీక్షలు నిర్వహించినా ఏమాత్రం తగ్గకుండా మనవాళ్లు ఎంపికయ్యారు. గతంలో సరైన టెక్నాలజీ ఉండేదికాదు. ఇప్పుడు టెక్నాలజీతో పాటు రియల్ టైం సమాచారం వచ్చింది. క్వాంటమ్ వ్యాలీ కూడా వచ్చేసింది. క్వాంటమ్ వ్యాలీ ఏంటనేది చాలా మందికి తెలీదు... ప్రస్తుతం పని చేస్తున్న కంప్యూటర్ల కంటే వెయ్యి రెట్లు వేగంగా పని చేయడమే క్వాంటమ్ వ్యాలీ. దీనిని అమరావతిలో ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి ఇంట్లో ఒక ఏఐ ప్రొఫెషనల్ ఉండాలి. 2047 నాటికి భారతదేశంలో అగ్రజాతిగా, ఎక్కువ ఆదాయం వచ్చే వారిగా తెలుగువారు ఉండాలి. ప్రపంచంలో నాలెడ్జ్ ఎకానమీలో ప్రభావవంతులుగా తెలుగువారు ఉండాలి. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా రాష్ట్రంలో 270 సేవలు పౌరులందరికీ అందిస్తున్నాం, త్వరలో ఈ సేవలు 1000కి పెంచుతాం. టెక్నాలజీలో వచ్చిన మార్పులను ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. ఒకప్పుడు ఇంటర్నెట్ కనెక్షన్ కోసం ఎదురు చూసేవారమని, 2 ఎంబీపీఎస్ స్పీడ్‌తో ఇంటర్నెట్ సేవలు దొరకడమే గగనమయ్యేదని గత రోజులను గుర్తుచేశారు. ఆ దశ నుంచి వేగవంతమైన ఇంటర్నెట్ సేవలతో కూడిన పాలన అందించే స్థాయికి ఎదిగామని చెప్పారు. ఇప్పుడు డేటా ఆధారిత పాలన అందిస్తున్నామని పేర్కొన్నారు. ముప్పయి ఏళ్ల క్రితం చేసిన ప్రయత్నంతో నేడు టెక్నాలజీలో ఏపీ కీలకంగా ముందుందని అన్నారు.

# తీవ్ర వడగాల్పులు

>> త కొనసాగుతోంది. దాదాపు ఎండలు తీవ్రంగా ఉన్నాయి.రాయలసీమ,ఉమ్మడి కృష్ణా, శ్రీకాకుళం, విశాఖ,విజయనగరం,ఉమ్మడి గుంటూరు.నెల్లూరు జిల్లాల్లో నేడు వడగాలులు తీవ్రంగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. పలు జిల్లాలకు రెడ్,ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసారు.శుక్రవారం ఏపీలో17 మండలాల్లో తీవ్ర వడగాలులు వీచాయి.దగ్గర దగ్గర 21 మండలాల్లో వడగాలులు ఉన్నాయి, 150కిపైగా మండలాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నాయి.ఎండలకు తోడు ఉక్కపోతకు చిన్నారులు అల్లాడుతున్నారు.శుక్రవారం శ్రీకాకుళం జిల్లా 4, విజయనగరం5, పార్వతీపురం మన్యం 8.. ఇలా రాష్ట్రంలోని మొత్తం 17 మండలాల్లో తీవ్రవడగాలులు, 21 మండలాల్లో వడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. శనివారం 12 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందన్నారు. శుక్రవారం శ్రీకాకుళం 1 మండలంలో విజయనగరం10మండలాలు.పార్వతీపురంమన్యం 7 మండలాలే అల్లూరి సీతారామ రాజు జిల్లాలో 3 మండలాల్లో వడగాల్పులు వీచాయి. శని, ఆదివారాల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈ ఏడాది నంద్యాల జిల్లాలో ఎండలు తీవ్రంగానే ఉంటున్నాయి.ఇప్పటికే నంద్యాల జిల్లా దోర్నిపాడులో 43.8, ప్రకాశం జిల్లా పెద్దదోర్నాలలో 43.7, వైఎస్సార్ జిల్లా అట్లూరులో 43.6 , విజయనగరంలో 42.8, కర్నూలు జిల్లా కామవరం, పల్నాడు జిల్లా నర్మలపాడులో42.7, ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడులో 42.4,, నెల్లూరు జిల్లా మనుబోలు, తిరుపతి జిల్లా వెంకటగిరిలో42.1డిగ్రీల చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు, అలాగే 139 ప్రాంతాల్లో 41కు పైగా ఉష్ణోగ్రతలు రికార్డు అయినట్లు తెలిపారు. పిడుగులతో పాటు తేలకపాటి వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని, రాబోయే ఐదు రోజుల్లో రాయలసీమలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 నుంచి 45 డిగ్రీల మధ్యలో నమోదవుతాయని అంచనా వేసింది. శని,ఆదివారాల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్ తెలిపారు.

## పాకిస్థానీలను గుర్తించి వెనక్కి పంపేయండి

>> నక్కినట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం రావడం వల్ల భద్రతా సిబ్బంది సెర్చ్ ఆపరేషన్‌ను చేపట్టారు. ఈక్రమంలో జవాన్లపై ముష్కరులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులకు దిగారు. ప్రస్తుతం ఇక్కడ జమ్ముకశ్మీర్ పర్యటనకు భారత్ ఆర్మీ చీఫ్ ఉన్న సమయంలోనే ఈ ఎన్‌కౌంటర్‌జరిగింది. ఉద్రిక్తతల నేపథ్యంలో భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది శుక్రవారం శ్రీనగర్, ఉధమ్‌పూర్‌లో పర్యటించనున్నారు. కశ్మీర్ లోయలోని ఆర్మీ కమాండర్లు, ఇతర భద్రతా ఏజెన్సీల ప్రతినిధులతో భేటీ కానున్నారు. ప్రస్తుతం నియంత్రణ రేఖ వెంబడి ఉన్న పరిస్థితులపై సమీక్షించనున్నారు. సరిహద్దుల వద్ద కాల్పుల విరమణ, పహల్గాం దాడి నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యటకులపై జరిపిన ఉగ్రవాదులు దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. పాక్‌దౌత్యవేత్తకు సమన్లు జారీ చేయడం, సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడం, పాకిస్థాన్‌కు సంబంధించి అన్నీ వీసాలపై వేటు, అంతేకాకుండా దాయాది పౌరులను తక్షణమే భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది.

## సావర్కర్‌పై వ్యాఖ్యలు: రాహుల్‌కు సుప్రీం మందలింపు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** వీడీ సావర్కర్‌పై ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను సుప్రీంకోర్టు తప్పుబట్టింది. స్వాతంత్ర్య సమరయోధుల పట్ల ఇలాగే ప్రవర్తి స్తారా అని ప్రశ్నించింది. స్వాతంత్ర్య సమం ెయోధుల గురించి బాధ్యతారహిత ప్రకటనలు చేయొద్దని మందలించింది. అలాగే, రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై దాఖలైన కేసులో ఆయనపై క్రిమినల్ చర్యలను అత్యున్నత న్యాయస్థానం నిలిపివేసింది. దీంతో ఆయనకు భారీ ఊరట లభించినట్లైంది. సావర్కర్‌పై గతేడాది రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై లఖ్‌నవూలోని అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో విచారణ జరుగుతోంది. ఈ కేసులో రాహుల్ గాంధీ కోర్టు సమన్లు పం పింది. ఈ సమన్లను రద్దు చేయాలని రాహుల్ గాంధీ అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఏప్రిల్ 4న రాహుల్ అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. దీంతో రాహుల్ గాంధీ సుప్రీంకోర్టు మెట్లు ఎక్కారు. ఈ పిటిషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టిన జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన ధర్మా సనం, రాహుల్ గాంధీ వ్యాఖ్యలను తప్పు బట్టింది. 2022 నవంబర్ 17న మహారాష్ట్ర లోని అకోలాజిల్లాలో జరిగిన భారత్ జోడో యాత్రలో సావర్కర్‌పై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. సావర్కర్ బ్రిటిషర్స్ సేవకుడు, వారి పెన్షనర్ అంటూ రాహుల్ గాంధీ కామెంట్స్ చేశారు. దీంతో సావర్కర్‌ను ఆయన ఉద్దేశపూర్వకంగా అవమానిం చారని ఆరోపిస్తూ నృపేంద్ర పాండే అనే న్యాయవాది లక్నోలో కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు ఈ కామెంట్స్‌పై జస్టిస్ దత్తా అభ్యంతరం వ్యక్తం చేశారు. వైస్రాయ్‌కు మహాత్మా గాంధీ రాసిన లేఖల్లో కూడా యువర్ ఫేత్‌ఫుల్ సర్వెంట్ అనే పదాన్ని ఉపయోగించారని, అలా గని, మహాత్మా గాంధీని బ్రిటిష్ సేవకుడు అని పిలవవచ్చా అని ప్రశ్నించారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు సావర్కర్‌ను ప్రశంసిస్తూ లేఖ రాసిన విషయం మీ క్లైంట్‌కు తెలుసా అని రాహుల్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీని జస్టిస్ దత్తా అడిగారు.సావర్కర్ ఏమైనా రాజకీయ నాయుకుడా మహారాష్ట్రకు వెళ్లి ఒక ప్రకటన చేస్తారా, అక్కడ ఆయన్ను పూజిస్తారు.ఇంకోసారి ఇలాచేయొద్దు అని జస్టిస్ దత్తా మంద లించారు. స్వతంత్ర్యాన్ని తీసుకొచ్చిన వారి పట్ల ఇలాంటి వ్యాఖ్యలను తాము అనుమతించబోమని ధర్మాసనం స్పష్టం చేసింది. భవిష్యత్‌లో ఇలాంటి వ్యాఖ్యలు చేయొద్దన్న షరతుపై ఇప్పుడు స్టే విధిస్తున్నట్లు చెప్పింది.

# ఉగ్రదాడిపై ప్రతీకారం ఇలా.. భారత్ ముందు నాలుగు సైనిక ఎంపికలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** మూడు రోజుల క్రితం పహల్గాంలో జరిగిన ఉగ్రదాడితో భారత్ ఉలిక్కిపడింది. ఈదాడిలో 26 మంది అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోవడంపై ప్రతీకారంతో రగిలిపోతోంది. ఈ క్రూరమైన దాడికి ప్రతీకారం తీర్చుకునేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్న పాకిస్థాన్‌పై దౌత్యపరమైన ఒత్తిడి పెంచింది. భవిష్యత్తులో ఆర్థికంగా కోలుకోకుండా సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. ఇక పహల్గాంలో నరమేథం సృష్టించిన ఉగ్రవాదులను వదిలిపెట్టకూడదని, వాళ్లకు ధీటైన జవాబు ఇవ్వాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఎలా ప్రతీకారం తీర్చుకొంటారన్నది చర్చనీయాంశంగా మారింది. భారత ప్రభుత్వం మాత్రం సైనిక చర్య అంశంపై గుంభనంగా వ్యవహరిస్తోంది. ఈ క్రమంలో భారత్ ఎలాంటి అడుగు వేయబోతుందనే విషయంలో నిపుణులు తమతమ అంచనాలను వెల్లడిస్తున్నారు. మొత్తానికి భారత్ ఎదుట నాలుగు మిలిటనీ ఆప్షన్లు ఉన్నట్లు చెబుతున్నారు. **రఫేల్, మిరాజ్‌లను రంగంలోకి దింపడం:**ప్రస్తుతం వాయుసేనలో అత్యాధునిక ఫైటర్ జెట్లు అయిన రఫేల్, మిరాజ్ విమానాలు ఉన్నాయి. వాటిని ఉపయోగించి పాకిస్థాన్‌లోని కీలక స్థావరాలపై దాడులు చేయడం ఇండియన్ మిలిటరీ ముందున్న మొదటి ఆప్షన్. అదే సమయంలో బాలాకోట్‌పై దాడి అనంతర అనుభవాలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సి ఉంటుంది. ప్రత్యర్థుల రక్షణ వలయాన్ని ఛేదించే సామర్థ్యాలు రఫేల్, మిరాజ్‌లకు ఉన్నాయి. అయితే ఈ ఆప్షన్‌ను ఎంచుకుంటే అంతర్జాతీయ ఒత్తిడిని ఎదుర్కొనేందుకు భారత్ సిద్ధంగా ఉండాలి. **లైన్ ఆఫ్ కంట్రోల్‌ను దాటి..** సిమ్లా ఒప్పందాన్ని పక్కన పెడతామని తాజాగా పాకిస్థాన్ బెదరించింది. ఆ ప్రకారం చూస్తే ఆ దేశం నియంత్రణ రేఖను గుర్తించనట్లు అవుతుంది. దాంతో భారత్‌కు దూకుడుగా ఆపరేషన్లు చేపట్టే అవకాశం లభిస్తుంది. ఇటీవల ఎల్ఓసి వద్ద పాకిస్థాన్ జరిపిన ఉల్లంఘనలను భారత్ కారణంగా చూపవచ్చు. ఉగ్ర స్థావరాలను లక్ష్యంగా చేసుకొని ఆపరేషన్లు చేపట్టవచ్చు. ఇది భారత్ ముందున్న మరో ఆప్షన్‌గా చెప్పవచ్చు. కాకపోతే అత్యంత కఠినమైన భౌగోళిక పరిస్థితులు భారత దళాలకు సవాల్‌గా మారుతాయి. **భారతీ టార్గెట్స్‌పై సర్జికల్ స్ట్రైక్స్.** భారీ టార్గెట్లను గుర్తించి సర్జికల్ స్ట్రైక్స్ చేయడం భారత్ ముందున్న మూడో ఆప్షన్. కాకపోతే ఇప్పుడు పాకిస్థాన్ అప్రమత్తంగా ఉండటంతో సర్జికల్ స్ట్రైక్స్ అంత సులభం కాకపోవచ్చు.

**శతఘ్నులు, స్నైపర్లతో కాల్పులు..** ఇక లక్ష్యాలపై గురిపెట్టి భారీ శతఘ్నులు, స్నైపర్ గన్స్‌తో కాల్పులు జరపడం భారత్ ముందున్న నాలుగో ఆప్షన్‌గా చెప్పవచ్చు. వీటితోపాటు భారీ మోర్టార్లను కూడ వాడవచ్చు. దాంతో ఉద్రిక్తతలకు అవకాశం తక్కువగా ఉంటుంది. నియంత్రణ రేఖ సమీపంలోని శత్రుస్థావరాలు, సరఫరాల మార్గాలు, ఔట్‌పోస్టులను తుడిచిపెట్టవచ్చు. కాకపోతే ఈ దాడులతో ఫలితం పెద్దగా ఉండదు. భారీ దాడులతోనే భారీ ఫలితం దక్కుతుంది.



పోప్ మృతికి తన సంతాప సందేశం రాస్తున్న ఎఐసిసి నాయకుడు రాహుల్ గాంధీ

# 3రోజుల కస్టడీకి పిఎస్ఆర్

>> సమక్షంలో విచారణ చేయాలని కోర్టు ఆదేశించింది. ముంబయికి చెందిన సినీనటి కాదంబరి జత్వాని ఆమె కుటుంబ సభ్యులపై అక్రమ కేసు బనాయించి వేధించిన కేసులో పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్ట్ అయ్యారు. ప్రస్తుతం విజయవాడ లోని జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.ఇక మద్యం కుంభకోణంలో అరెస్టై రిమాండ్ నిమిత్తం విజయవాడలోని జిల్లా కారాగారానికి వెళ్లిన రాజ్ కసిరెడ్డికి జైలు అధికారులు 7813 నెంబరు కేటాయించారు. ఈ కేసులో ఏసీబీ ప్రత్యేక కోర్టు వచ్చే నెల 6వ తేదీ వరకు రిమాండ్ విధించింది. ముంబయి నటి కేసులో అరెస్టైన అయిన ఐపీఎస్ అధికారి, మాజీ నిఘా విభాగాధిపతి సీతారామాంజనేయులుకు బుధవారం విజయవాడలోని 3వ ఏసీజేఎం కోర్టు వచ్చే నెల 7వ తేదీ వరకు రిమాండ్ విధించింది. అనంతరం విజయవాడ కారాగారానికి రిమాండ్ నిమిత్తం తరలించారు. అక్కడ రిమాండ్ ఖైదీగా నెం. 7814ను కేటాయించారు. వీరికి భద్రత దృష్ట్యా జైలు నిబంధనల మేరకు సింగిల్ సెల్‌లు కేటాయించారు. కసిరెడ్డిని ఒకటో బ్యారెక్‌లోని సెల్, సీతారామాంజనేయులుకు రెండో బ్యారక్‌లోని సెల్‌లో ఉంచారు. ఇతరులతో కలపకుండా భద్రతను దృష్టిలో పెట్టుకుని వారిని ఒంటిరిగానే ఉంచారు. తనకు ప్రత్యేకంగా సదుపాయాలు వద్దని, అందరిలా చూడమని పీఎస్ఆర్ చెప్పినట్లు తెలిసింది. రాజ్ కెసిరెడ్డి మాత్రం తనకు నడుం నొప్పి ఉందని జైలు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. దీనికి సంబంధించి పాతవి కాకుండా, ఏడాదిలోపు ఉన్నవి రిపోర్టులు ఉంటే సమర్పించమని అధికారులు చెప్పినట్లు సమాచారం.

## విజయవాడలో 10మంది ఉగ్రవాదులు?

>> మొత్తం 10మంది కదలికలపై పోలీసులు నిఘా పెట్టారు. 10 మంది గొల్లపూడి,అశోక్‌నగర్, లబ్బీపేట ప్రాంతాల్లో వేర్వేరు పనులు చేస్తున్నట్లు గుర్తించారు. ఇప్పటివరకు ఏ కార్యక్రమాలు చేయడం లేదని నిఘా కొనసాగిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. గతంలో కూడా మావోయిస్టులకు షెల్టర్ జోన్‌గా విజయవాడ నిల్చింది. ఇక కాశ్మీర్‌లో సామాన్య పర్యాటకుల దాడుల నేపథ్యంలో విజయవాడ కనకదుర్గమ్మ గుడి,సమీప ప్రాంతాల్లో పోలీసు భద్రతను ముమ్మరం చేసింది.నగరంలో వన్‌టౌన్ (పాతబస్తీ),ఆరండల్‌పేట,భవానిపురం ప్రాంతాల్లోను పోలీసు నిఘా పెట్టిందంటున్నారు.

## సునీల్‌కుమార్‌పై ఆరు అభియోగాలు

>> దేశాల్లోని పలు ప్రాంతాల్లో పర్యటించారని, కొన్ని సందర్భాల్లో ఒక దేశానికి వెళ్ళేందుకు అనుమతి పొంది మరో దేశంలో పర్యటించారంటూ ఆయనపై 6 అభియోగాలు నమోదు చేసింది.అఖిల భారత సర్వీసు ప్రవర్తన నియమావళిని ఆయన ఉద్దేశ్యపూర్వకంగా ఉల్లంఘించి,తీవ్ర క్రమశిక్షణ రాహిత్యానికి దుష్ప్రవర్తనకు పాల్పడ్డారంటూ గత నెల 2న సునీల్‌కుమార్‌ను సస్పెండ్ చేసిన ప్రభుత్వం...తాజాగా ఆయనపై అభియోగాలు మోపింది. వ్యక్తిగతంగా హాజరై లేదా లిఖితపూర్వకంగా వాటన్నింటికీ 30 రోజుల్లోగా సమాధానాలివ్వాలని ఆదేశించింది. నిర్దేశిత గడువులోగా సమాధానాలివ్వకపోతే,చెప్పడానికి ఏమీ లేదని భావించి తమ వద్ద అందుబాటులో ఉన్న వివరాల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొంది. విచారణను ప్రభావితం చేసేలా వ్యవహరించినా,ఎవరితోనైనా సిఫారసు చేయించినా తీవ్ర చర్యలు తీసుకుంటామని పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గురువారం ఉత్తర్వులిచ్చారు.

# ఇంకా సస్పెన్స్ ఎందుకో?

>> డిఐజి మురలీరాంభా నేతృత్వంలోని తిరుపతి అడిషనల్ ఎస్పీ వెంకట్రావు, డిఎస్పీలు, సిఐలు అనేక కీలక ఆధారాలు సేకరించారు. దాని ఆధారంగా కల్తీనెయ్యి సరఫరాలో ప్రధాన సూత్రధారులు ఎవరనేది తేలుస్తారని, వారందరికీ నోటీసులు జారీచేస్తారనే సంచలనం రేగింది. అయితే గత రెండు నెలలుగా సిట్ అధికారులు కీలక సూత్ర ధారులు తేల్చడంలో తలనొప్పి వ్యవహారం ఎదురవుతోందా?అనే ప్రశ్నలు లేకపోలేదు. గత ఐదేళ్ళలో కనీసం నెయ్యితయారీ అర్హతలేని డైరీలు టెండర్లు దక్కించుకోవడం వెనుక గత టిటిడి ట్రస్ట్ బోర్డు పెద్దలు, టిటిడి అధికారుల పాత్ర ఉందనేది తేల్చింది. దేవుని లడ్డూల ప్రసాదాలకు నాణ్యతలేని, కల్తీ నెయ్యి తక్కువ ధరకు సరఫరా చేస్తామని డైరీల యాజమాన్యం, కాంట్రాక్టర్లు ఆసక్తిచూపడం, కల్తీ నెయ్యేగాక ఏకంగా జంతువుల కొవ్వు, పామాయిల్, పందికొవ్వు , చేపనూనెతో బాటు ఇతరత్రా సోయాబీన్, పొద్దుతిరుగుడు, ఆలివ్,గోధుమబీన్, మొక్కజొన్న,పత్తిగింజలతో నూనె వినియోగించారనేది నిందితుల రిమాండ్ రిపోర్టులో చోటు చేసుకున్న అంశాలు. ఇప్పుడు కీలక సూత్రదారులెవరనేది వెల్లడించడంలో మాత్రం గోప్యత పాటిస్తున్నారనేది ప్రధాన ఆరోపణ.

## బైసారన్ ఉగ్రదాడి మాస్టర్‌మైండ్ హాఫీజ్‌సయీద్!

**శ్రీనగర్, ఏప్రిల్ 25:** పహల్గాం ఉగ్రదాడి వెనుక ఉన్నది ది రెస్సిస్టెన్స్ ఫ్రంట్ అని ఆ సంస్థ ప్రకటించుకున్న విషయం తెలిసిందే. 26 మంది ఆమాయక భారతీయులను పొట్టనపెట్టుకుంది ఈ గ్రూపుకు చెందిన తీవ్రవాదులు అయినా, ఆ క్రూరమైన దాడికి కర్త, కర్మ, క్రియ మాత్రం మోస్ట్ వాంటేడ్ టెర్రరిస్ట్, లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ అని భారత నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. భద్రతా సంస్థ అనుమానాలకు కారణం లేకపోలేదు. జమ్ము లోయలో గతంలో జరిగిన పలు ఉగ్రదాడులను పోస్ట్ మార్టం చేస్తున్న అధికారులకు గతంలో లష్కరే తోయిబా మ్యాడ్యూల్‌తో పహల్గాం దాడికి సారూప్యత ఉంది. ఉగ్రదాడి చేశాక అడవుల్లోకి వెళ్లి దాక్కోవడం లష్కరే తోయిబా మిలిటెంట్ల ప్రత్యేకత. గతేడాది సోనామార్గ్, బూటా పత్రి, గండేర్బల్‌లో జరిగిన ఉగ్రదాడులు సమయంలో అదే చేశారు. పాకిస్థాన్‌లో ఉండే తమ హ్యాండ్లర్ల నుంచి తదుపరి ఆదేశాలు వచ్చే వరకు వాళ్లు అడవుల్లోనే ఉండిపోతారు.

## వారం - వర్జ్యం

తేదీ : 26-04-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
కృ.త్రయోదశి ఉ.8.26, చతుర్దశి తె.4.49
ఉత్తరభాద్ర ఉ.6.27, రేవతి రా.3.38
వర్జ్యం సా.5.36-రా.8.25
దు.తె.5.46-ఉ.7.25
శుభసమయం : ఉ.5.40-6.10
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**వృషభం :** ఉద్యోగాలలో గందరగోళం ఏర్పడిన అధిగమిస్తారు. శ్రమ తప్పదు. ఆలయ దర్శనాలు.

**మిథునం:** పనులు చకచకా సాగుతాయి. విందు, వినోదాలు, శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**కర్కాటకం:** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. భూ వివాదాలు తీరి మాతన ఒప్పందాలు కుదురుతాయి.

**సింహం:** దూరప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**కన్య :** ఉద్యోగాలలో మరింత ఉత్సాహం పొందుతారు. నూతన వ్యక్తులు పరిచయమై సాయం అందిస్తారు.

**తుల :** బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు. స్థిరాస్తి వివాదాలు కొలిక్కి వస్తాయి. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**వృశ్చికం:** సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**ధనుస్సు:** ఉద్యోగాలలో అదనపు బాధ్యతలు పెరిగినా సమర్ధవంతంగా నిర్వహిస్తారు. పనుల్లో అవాంతరాలు.

**మకరం:** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**కుంభం:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. శ్రమ తప్పదు. దైవ దర్శనాలు చేసుకుంటారు.

**మీనం :** ఉద్యోగాలలో ఒత్తిడులు పెరిగినా అధిగమించి ముందుకు సాగుతారు. ఋణ బాధలు తప్పవు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

26-4Pg3exHMNWJQEBCKLTRP.qxd:26-4Pg3exHMNWJQEBCKLTRP.qxd 1/1/02 8:04 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

26-4-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 84 పేజీలు: 16 వెల: 6.50

సావర్కర్‌పై వ్యాఖ్యలు: రాహుల్‌కు సుప్రీం మందలింపు

ఉగ్రదాడిపై ప్రతీకారం ఇలా.. భారత్ ముందు నాలుగు సైనిక ఎంపికలు

2లో

# అభివృద్ధికి కొత్త ఆవిష్కరణలు

## ఎఐని పూర్తి స్థాయిలో వినియోగిస్తాం

## 1000కి పెరగనున్న వాట్సాప్ సేవలు: సిఎం చంద్రబాబు



**విజయవాడ, ఏప్రిల్ 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏ వ్యవస్థ అభివృద్ధి చెందాలన్న ఎప్పటికప్పుడు నూతన ఆవిష్కరణలు అవసరమని ఏపీ చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.ఆంధ్రప్రదేశ రాష్ట్రం ఎప్పటికప్పుడు కాలానుగుణం సాంకేతికతను అందిపుచ్చుకుంటూ ప్రగతి పథంలో ముందుకు నడుస్తుందన్నారు.రాష్ట్రంలో ఐటితో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను సమాంతరంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు.శుక్రవారం ప్రభుత్వ డిజిటల్ పరివర్తన లక్ష్యంగా కొనసాగుతున్న ఉన్నత స్థాయి శిక్షణ కార్యక్రమం చివరి రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా చంద్రబాబు కీలక సందేశం ఇస్తూ వివిధ విభాగాల నుండి 100 మంది ఛాంపియన్‌లు మరియు 200 క్యాటలిస్టులు తమ హ్యాండ్స్ఆన్ శిక్షణను కొనసాగించారు.అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రభుత్వ రంగాలలో డిజిటల్ పరివర్తనను నడిపించడానికి ఈ అధికారులను ప్రత్యేకంగా తీర్చిదిద్దుతున్నారు. ఛాంపియన్స్ వారి సంబంధిత విభాగాలలో డిజిటల్ మార్పుకు కీలక ఏజెంట్లుగా వ్యవహరిస్తారు. వారి బాధ్యతలలో స్పష్టమైన వ్యూహాన్ని రూపొందించడం, నిపుణుల సహకారంతో ప్రాజెక్టులను గుర్తించడం, వాటి అమలుకు నాయకత్వం వహించడం, సంబంధిత సాంకేతికతలను అంచనా వేయడం మరియు విభాగాలలో నైపుణ్యాన్ని పెంచడాన్ని సులభతరం చేయడం వంటివి ఉంటాయి. క్యాటలిస్టులు వారి విభాగాలలో డిజిటల్ పరివర్తన ప్రయాణానికి మద్దతు ఇస్తాయి. వారి పాత్రలు ప్రాజెక్ట్ నిర్వహణ, విషయ నిపుణులుగా జ్ఞానాన్ని పంచుకోవడం, సమర్థవంతమైన కమ్యూనికేషన్ మరియు సహకారాన్ని సులభతరం చేయడం, సామర్థ్యాన్ని పెంపొందించే చొరవలకు మద్దతు ఇవ్వడం మరియు ప్రాజెక్టులను పర్యవేక్షించడం మరియు మూల్యాంకనం చేయడం వంటివి ఉంటాయి. ఈ శిక్షణా కార్యక్రమం మూడు కీలక దశల్లో నిర్వహించ బడుతుంది వ్యక్తిగత శిక్షణ దశ ఉంటుంది.ఈ శిక్షణలో పాల్గొనేవారు డిజిటల్ పరివర్తనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాత్ర, సంబంధిత సాంకేతికతలు, ప్రభుత్వానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వ్యూహ అభివృద్ధి, వినియోగ కేసుల ఆచరణాత్మక అమలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాజెక్టుల నిర్వహణ గురించి సమగ్ర అవగాహన పొందుతారు.

ఈ శిక్షణ ప్రతి విభాగం యొక్క నిర్దిష్ట అవసరాలు మరియు సవాళ్లను పరిష్కరించడానికి రూపొందించబడింది. అధికారులు డిజిటల్ వ్యూహాలుఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాజెక్ట్ ఎంపిక మరియు అభివృద్ధి, సాంకేతిక ఏకీకరణ ద్వారా సేవా మెరుగుదల మరియు మరిన్నింటిపై లోతైన జ్ఞానాన్ని పొందుతారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ శిక్షణా కార్యక్రమం యొక్క ఖర్చులను పూర్తిగా భరిస్తుంది. ప్రారంభ శిక్షణ తర్వాత, బృందాలు ఆలోచన మరియు ప్రాజెక్ట్ అమలు దశలోకి వెళతాయి. సీనియర్ అధికారుల మార్గదర్శకత్వంలో, వారి విభాగాలకు సంబంధించిన వినూత్న డిజిటల్ పరివర్తన ఆలోచనల ఆధారంగా, కాన్సెప్ట్ ప్రూఫ్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయమని వారిని ప్రోత్సహిస్తారు.ఐటిఈ అండ్‌సీ నిపుణులు మరియు సలహాదారులు ఈ శ్రిదిలను మెరుగుపరచడంలో మరియు అభివృద్ధి చేయడంలో సహాయం చేస్తారు. మోలిక

>>2

# పాకిస్థానీలను గుర్తించి వెనక్కి పంపేయండి



## హోంమంత్రి అమిత్‌షా ఆదేశాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** జమ్ము కశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో శుక్రవారం మాట్లాడారు. ఆయా రాష్ట్రాల్లో నివాసం ఉంటున్న పాకిస్థానీ జాతీయలను గుర్తించి తిరిగి వాళ్ల దేశానికి పంపించాలని ఆదేశించారు. వాళ్లు తిరిగి వెళ్లేలా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. గడువు తేదీ ముగిసే వరకు పాకిస్థాన్ జాతీయులు ఉండకుండా చూడాలని కోరారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి ఇవ్వాలని, అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. కాగా, ఇప్పటికే పాకిస్థాన్ పౌరులకు జారీ చేసిన వీసా సేవలను నిలిపివేసిన భారత్, ఈనెల 27 వరకూ అన్ని వీసాలు రద్దవుతాయని తెలిపింది. వీసాల గడువు ముగిసేలోగా పాక్ పౌరులంతా భారత్‌ను వీడి వెళ్లాలని చెప్పింది. అయితే, ఈ వీసాల రద్దు అంతకు ముందు పాకిస్థానీ హిందువులకు జారీ చేసిన వీసాలకు వర్తించదని కేంద్రం తెలిపింది. దీంతో పలువురు పాక్ జాతీయులు అటారీ సరిహద్దు ద్వారా భారత్‌ను వీడి వెళ్లిపోతున్నారు. ఆగ్రా తాజ్ గంజ్ లోని తమ బంధువుల ఇంటికి ఒక నెల వీసాపై వచ్చిన పాకిస్థాన్ పౌరులను పోలీసులు తిరిగి పంపించారు. కరాచీకి చెందిన ఓ కుటుంబం మాట్లాడుతూ తమ బంధువులను కలుసుకునేందుకు 45 రోజుల వీసా గడువుపై భారత్‌కు వచ్చామని తెలిపింది. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాకిస్థాన్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశం కల్పించారు. ఈ పథకం కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. కానీ, మెడికల్ వీసాలు పొందిన వారికి మాత్రం ఏప్రిల్ 29వ తేదీ వరకు గడువు ఉంది. కాగా, పాక్ నుంచి కొత్త దరఖాస్తుదారులకు వీసా సర్వీసులను తక్షణమే నిలిపివేశామని విదేశాంగ శాఖ ఇప్పటికే వెల్లడించింది. దీంతోపాటు పాక్‌లో ఉన్న భారత జాతీయులు కూడా తిరిగి వచ్చేయాలని అడ్వైజరీ జారీ చేసింది. మరోవైపు సింధూ నది జలాల వివాదంపై తన నివాసంలో అమిత్ షా చర్చించనున్నారు. ఈ సమావేశానికి షాతో పాటు జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, పలువు ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. ఇప్పటికే ఈ ఒప్పందాన్ని రద్దు చేస్తున్నట్లు పాకిస్థాన్ ప్రభుత్వానికి లేఖ రాసినట్లు అధికారులు వెల్లడించారు.

### సరిహద్దుల్లో పాక్ కవ్వింపు చర్యలు

పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడితో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న వేళ సరిహద్దుల్లో దాయాది సైన్యం కవ్వింపు చర్యలకు దిగింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి మరి జమ్ముకశ్మీర్‌లోని నియంత్రణ రేఖ వెంబడి, పలు ప్రాంతాల్లో పాక్ సైన్యం కాల్పులకు తెగబడ్డాయి. ఈ దాడిని భారత్ ఆర్మీ దీటుగా బదులిచ్చినట్లు సైనిక వర్గాలు తెలిపాయి. గురువారం అర్ధరాత్రి నుంచి ఈ కాల్పులు జరుగుతున్నట్లు పేర్కొన్నాయి. అయితే ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదని, ఎవరికీ గాయాలు కాలేదని ఆర్మీ అధికారి ఒకరు వెల్లడించారు. ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. మరోవైపు, జమ్ముకశ్మీర్‌లోని బందిపొరాలో ఎన్‌కౌంటర్ జరిగింది. శుక్రవారం ఉగ్రవాదులతో జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు భద్రతా సిబ్బంది గాయపడ్డారు. ఈ జిల్లాలోని కుల్నార్ బజిపొరా ప్రాంతంలో ఉగ్రవాదులు

>>2

# 'ఉగ్ర' నిర్మూలనకు మద్దతు

## సంక్లిష్టస్థితిలోనైనా కేంద్రంతోనే ఉంటాం

## అమరావతి పనులు పునఃప్రారంభానికి ప్రధాని మోడీని ఆహ్వానించిన బాబు



శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్ 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఎటువంటి సంక్లిష్ట పరిస్థితుల్లోనైనా కేంద్రంతోనే తాముంటామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోదీతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. శుక్రవారం సాయంత్రం ఆయన కేంద్ర మంత్రులు కె,రామ్మోహన్ నాయుడు, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు కృష్ణదేవరాయల్‌తో కలిసి ప్రధాని మోడీని కలుసుకున్నారు.పహల్గామ్ ఉగ్రదాడిని చంద్రబాబు తీవ్రంగా ఖండించారు. కేంద్రం తీసుకునే ఎలాంటి నిర్ణయానికైనా రాష్ట్ర ప్రభుత్వం

>>2



## 3 రోజుల కస్టడీకి పిఎస్ఆర్

**విజయవాడ,ఏప్రిల్25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఇంటలిజెన్స్ మాజీ ఛీఫ్ పిఎస్ఆర్ ఆంజనేయులు కస్టడీ పిటీషన్‌పై విజయవాడ కోర్టులో విచారణ జరిగింది. ఆయన్ను వారం రోజులు కస్టడీకి ఇవ్వాలని కోరుతూ సిఐడి అధికారులు పిటీషన్ దాఖలు చేశారు. వాదనలు విన్న న్యాయస్థానం మూడు రోజుల కస్టడీకి అనుమతించింది. ఆది, సోమ, మంగళవారాల్లో సిఐడి అధికారులు ఆయన్ను కస్టడీకి తీసుకోనున్నారు. ఉదయం 10 నుండి సాయంత్రం 5గంటల వరకు విచారించనున్నారు. న్యాయవాదుల

>>2

## విజయవాడలో 10 మంది ఉగ్రవాదులు?

### సమాచారమిచ్చిన నిఘా సంస్థ

**విజయవాడ,ఏప్రిల్25,ప్రభాతవార్త ప్రతినిధి:** ఉగ్ర కదలికలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. సిమి సానుభూతిపరుల గురించి 2 నెలల క్రింద కేంద్ర నిఘా వర్గాల నుండి విజయవాడ పోలీసులకు సమాచారం అందింది. కేంద్ర నిఘా సంస్థ నలుగురు అనుమానితుల గురించి సమాచారం ఇచ్చింది. మరో ఆరుగురు అనుమానితులను స్థానిక పోలీసులు గుర్తించారు.

>>2

## సునీల్‌కుమార్‌పై ఆరు అభియోగాలు

### 30 రోజుల్లోగా సమాధానాలివ్వాలని ప్రభుత్వ ఆదేశం

**విజయవాడ,ఏప్రిల్ 25,ప్రభాతవార్త ప్రతినిధి:** సీనియర్ ఐపిఎస్ అధికారి పీవీ సునీల్‌కుమార్‌పై రాష్ట్ర ప్రభుత్వం పట్టుబిగుస్తోంది. ఆయనపై క్రమశిక్షణా చర్యలకు ఉపక్రమించింది.జగన్మోహనరెడ్డి హయాంలో ఆయన రాష్ట్రప్రభుత్వ అనుమతి తీసుకోకుండా తరచూ దుబాయ్ సహా ఇతర

>>2



## తీవ్ర వడ గాల్పులు

### పలు జిల్లాలకు రెడ్, ఆరెంజ్ అలెర్ట్

### మేలో వర్షాలు కురిసే అవకాశం

**విజయవాడ,ఏప్రిల్ 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో వడగాల్పుల తీవ్ర

>>2

# 'కల్తీనెయ్యి' కేసులో ఇంకా సస్పెన్స్ ఎందుకో?

## కీలక సూత్రధారులెవరో తేల్చేదెన్నడు?




**తిరుమల,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూలకు కల్తీనెయ్యి సరఫరా చేసిన కేసులో అసలు కీలక సూత్రధారులెవరని తేల్చేవిషయంలో సిబిఐ సిట్ గోప్యత పాటిస్తుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. కల్తీనెయ్యి సరఫరా చేసిన కేసులో టెండర్లు పిలిచి దక్కించుకుని ,అర్హత సామర్థ్యం లేకపోయినా నెయ్యిసరఫరా చేసేలా సహకారమందించిన వారెవరని తేల్చడంలో సిట్ అధికారులు ఇప్పటికే ఆధారాలు సేకరించినా మౌనంగా ఉండటం అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికే ఈ కేసులో నలుగురు నిందితులు ఏఆర్ డైరీ ఎండి రాజశేఖరన్ , ఉత్తరప్రదేశ్‌కు, ఉత్తరాఖండ్ రూర్కి బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, షోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక)సిఇఒ అపూర్వవినయ్ కాంత్ చావ్డాలను సిట్ కస్టడీకి తీసుకుని సమగ్రంగా విచారణ చేసిన విషయం విదితమే. కల్తీనెయ్యి సరఫరాలో కీలకంగా మారిన ఇద్దరు నిందితులు షోమిల్‌జైన్, అపూర్వవినయ్‌కాంత్‌చావ్డా సిట్ కస్టడీలో కొన్నివాటికి సమాధానాలు చెప్పగా మరికొన్నిటికి గుర్తులేదు, తెలియదనే సమాధానాలిచ్చిందనేది సమాచారం. సిబిఐ సిట్ అధికారులు నాలుగు టీమ్‌లుగా తమిళనాడులోని దిండిగల్‌లో ఉన్న ఏఆర్ డైరీని, పాలు సేకరణ,చిల్లింగ్ ప్లాంట్‌లు, నెయ్యితయారీ, టిటిడికి ఎవరి ద్వారా నెయ్యిసరఫరా టెండర్లు దక్కించుకున్నారు, ఈ డైరీకి అర్హతలు ఉన్నాయా అనే కోణంలో కూడా విచారణ ముగించారు.నాయుడుపేటసమీపంలోని వైష్ణవి డైరీలో కూడా ఇదే తరహాలో విచారణ సాగించి కొన్ని కీలకమైన ఫైళ్లను, పాలు, నెయ్యితయారీ నమూనాలను సేకరించారు. తిరుమలలోని గోడౌన్‌లను, నెయ్యి నమూనాల పరిశీలనకు సంబంధించి ఆధారాలు ,వివరాలు రాబట్టుకున్నారు. సిబిఐ సిట్ అధికారులు సిబిఐ జాయింట్ డైరెక్టర్ వీరేశ్‌ప్రభు,

>>2



కస్తూరి రంగన్ (ఫైల్)

# అవిశ్రాంత అంతరిక్ష పరిశోధకుడు కస్తూరి రంగన్ కన్నుమూత

## ప్రధానితో సహా పలువురు దిగ్భ్రాంతి

**శ్రీహరికోట(తడ), ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** అంతరిక్ష విజ్ఞానంలో అలుపెరగకుండా శ్రమించి భారతదేశాన్ని అగ్ర దేశాలకు దీటుగా నిలిపిన డాక్టర్ కృష్ణస్వామి కస్తూరి రంగన్ (84) ఇక లేరు. శుక్రవారం ఉదయం 10.43 గంటలకు బెంగళూరులోని ఆయన నివాసంలో కన్నుమూసారు. డా. రంగన్ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోడీతో పాటు దేశ విదేశాలకు చెందిన అంతరిక్ష శాస్త్రవేత్తలు, ప్రముఖులు తీవ్ర సంతాపం ప్రకటించారు. భారత దేశం అగ్రరాజ్యాలతో పోటీ పడి అంతరిక్ష పరిశోధనలు చేయడానికి కస్తూరి రంగన్ సేవలు ఎనలేనివి. క్రయోజనిక్ ఇంజన్లు ఇచ్చేందుకు నిరాకరించిన అగ్రదేశాల ఆంక్షలను లెక్కచేయక స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించుకున్న ధీశాలి కస్తూరి రంగన్. కేరళ రాష్ట్రంలోని యర్నాకులంలో విశాల, సిఎం కృష్ణస్వామి దంపతులకు 1940 అక్టోబర్ 24న కస్తూరి రంగన్ జన్మించారు. వారిది మధ్య తరగతి కుటుంబం. తండ్రి ఉద్యోగం కోసం అప్పట్లో బొంబాయికి వెళ్ళాల్సి వచ్చింది. అక్కడే బిఎస్సీ, ఎంఎస్సీ పూర్తి చేశారు. మొదటి నుండి ఖగోళ శాస్త్రంపై ఆసక్తి పెంచుకున్న కస్తూరి రంగన్ ఆ శాస్త్రానికి సంబంధించిన ఎన్నో పుస్తకాలు చదివేవారు. అనంతరం భారత అంతరిక్ష పితామహుడు విక్రమ్ సారాబాయి సహచర్యం లభించింది.ఆయన స్ఫూర్తితో అంతరిక్ష

>>2



26-4Pg7exHMNWJQE.qxd:26-4Pg7exHMNWJQE.qxd 1/1/02 7:50 AM Page 1



## పిఒకెలో హమాస్ వచ్చాకే

# పహల్గాంలో ఉగ్రదాడి

### ఇజ్రాయెల్ రాయబారి రెవెన్ అజర్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిపై ఇజ్రాయెల్ రాయబారి రెవెన్ అజర్ మాట్లాడుతూ అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన దాడిగా పోల్చారు. ఈ రెండు దాడులు పౌరులనే లక్ష్యంగా చేసుకుని జరిగాయని, ఉగ్రవాద గ్రూపుల మధ్య సమన్వయం పెరుగుతోందని హెచ్చరించారు. ఉగ్రవాదులు అన్ని స్థాయిల్లో పరస్పరం సహకరించుకుంటున్నారు. అందుకోసం వారు ఒకరికొకరు అనుకరించడానికి ప్రయత్నిస్తున్నారు. దురదృష్టవశాత్తు ఉగ్రవాద సంస్థలు ఒకరిని ఒకరు ప్రేరేపించుకుంటున్నాయని మనం అంగీకరించాలి. పహల్గాం ఉగ్రదాడికి, 2023 అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన దాడికి మధ్య చాలా పోలికలు ఉన్నాయి. పహల్గాంలో ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్న అమాయకులైన పర్యాటకులపై దాడి జరిగితే, ఇజ్రాయెల్ ప్రజలు సంగీత వేడుక జరుపుకుంటున్నప్పుడు ఈ దాడులు జరిగాయి. పహల్గాం దాడి జరగక ముందు ఇటీవల హమాస్ నాయకులు పాక్ ఆక్రమిత్ కశ్మీర్ (పీఓకే)లో పర్యటించారు. అక్కడ వారు జైషే మహ్మద్ కార్యకర్తలతో సమావేశమైనట్టు సమాచారం. దీనికి పహల్గాం దాడి మధ్య సంబంధం ఉండొచ్చు అని రెవెన్ అజర్ అనుమానం వ్యక్తం చేశారు. పహల్గాం దాడిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించిన విధానాన్ని, ముఖ్యంగా బీహార్‌లోని మధుబని సభలో ఆయన చేసిన ప్రసంగాన్ని రెవెన్ అజర్ ప్రశంసించారు. భారత ప్రభుత్వం తీవ్రంగా ఖండించడం తీసుకున్న కఠినమైన చర్యలు, హెచ్చరికలు నాకు ఎంతో ధైర్యం కలిగించాయి. ఉగ్రవాదులకు మద్దతిస్తున్న దేశాలను ప్రపంచం బహిష్కరించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఉగ్రవాదాన్ని దేశాలు నిధులు, ఇంటెలిజెన్స్ సమాచారం, ఆయుధాల రూపంలో మద్దతు ఇస్తున్నాయి. ఇది ఆమోదయోగ్యం కాదు అని రెవెన్ అజర్ స్పష్టం చేశారు. మరోవైపు ఈ పహల్గాం ఉగ్రదాడి, పాకిస్థాన్ చర్యల గురించి భారత్ జీ 20 దేశాలకు సమాచారం అందించింది. గురువారం దిల్లీలో ఉన్న జీ20 దేశాల రాయబారులతో పాటు వ్యూహాత్మక భాగస్వాములతో సమావేశమైన భారత్ కార్యకదర్శి విక్రం మిస్రీ ఈ మేరకు వివరించారు. అలాగే, ఉగ్రవాదంపై భారత్ అనుసరిస్తున్న విధానాన్ని గురించి కూడా తెలిపారు.

# పాక్ ఆర్మీ అదుపులో భారత్ జవాన్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** భారత్ పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితుల వేళ పొరపాటున సరిహద్దు దాటిని జవాన్‌ను దాయాది అదుపులోకి తీసుకుంది. బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ కు చెందిన పీకే సాహును పాకిస్థాన్ రేంజర్లు అదుపులో తీసుకున్నారు. ఈ క్రమంలోనే భారత జవాన్ పీఎస్ సాహూ కుటుంబంతో పాటు స్నేహితులు



ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆయన రాక కోసం ఎదురు చూస్తున్నామని సాహూ తండ్రి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుమారుడి కమాండిగ్ ఆఫీసర్ గురువారంరాత్రి తనకు కాల్ చేసి మాట్లాడారని చెప్పారు. సాహూను సురక్షితంగా విడుదల చేసేందుకు పాకిస్థాన్, భారత్ అధికారుల మధ్య సమావేశం ఉంటుందని చెప్పినట్లు వివరించారు. తన కుమారుడు దేశం కోసం పనిచేస్తున్నాడని, ఆయన సురక్షితంగా విడుదల చేసేందుకు అన్ని రకాల ప్రయత్నాలు జరుగుతాయని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. తన కుమారుడు హోలీ పండగకు ఇంటికి వచ్చుడని, మూడువారాల కిందటే తిరిగి వెళ్లాడని వివరించారు. కాగా, సాహూకు భార్య రజినితో పాటు ఏడేళ్ల కుమారుడు ఉన్నాడు. మంగళవారం రాత్రి ఆయనతో మాట్లాడినట్లు భార్య రజిని వాపోయారు. వీలైనంత త్వరగా ఆయన తిరిగి రావాలని కోరుకుటుంటున్నట్లు చెప్పారు. అందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. జవాన్ పీఎస్ సాహూ బంగాల్‌లోని హరిసభ ప్రాంతానికి చెందిన పీకే సాహూ, ప్రస్తుతం బీఎస్ఎఫ్ 182వ బెటాలియన్‌లో పంజాబ్ ఫిరోజ్ పూర్ సరిహద్దు వద్ద విధులు నిర్వర్తిస్తున్నారు. బుధవారం విధులు నిర్వర్తిస్తున్న క్రమంలోనే పొరపాటున సరిహద్దు దాటగా పాకిస్థాన్ రేంజర్లు అదుపులోకి తీసుకున్నారు. అధికారుల సమాచారం ప్రకారం అదుపులోకి తీసుకున్న సమయంలో సాహూ యూనిఫారం ధరించి సర్వీస్ రైఫిల్‌తో ఉన్నాడని చెబుతున్నారు. సరిహద్దు సమీపంలోని చెట్టు కింద కొంతసేపు విశ్రాంతి తీసుకునేందుకు వెళ్లగా అదుపులోకి తీసుకున్నట్లు వివరిస్తున్నారు. అయితే, పీకే సాహూను తిరిగి రప్పించేందుకు బీఎస్ఎఫ్ ఫ్లాగ్ మీటింగ్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. ఇరుదేశాల మధ్య ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతాయని వెల్లడించారు. కానీ, ఇటీవలె జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలోనే పీకేసాహూను పాక్ అదుపులోకి తీసుకోవడంతో అందరిలోనీ భయం నెలకొంది.




# మోడీ ఉండగా భారత్‌ను ఏమీ చేయలేరు!

### ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్

**ఉదగమండలం(తమిళనాడు), ఏప్రిల్ 25:** జముకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు చేసిన దాడిని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఖండించారు. ఉగ్రవాదంతో ప్రపంచానికి ముప్పు పొంచి ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు తమిళనాడులోని ఉదగమండలంలోని రాజ్‌భవన్‌లో తమిళ రాష్ట్ర, కేంద్ర, ప్రైవేట్ విశ్వవిద్యాలయాల వైస్‌ఛాన్సలర్ల సమావేశంలో పాల్గొన్న ఆయన, పహల్గాం ఉగ్రదాడి బాధితుల కోసం 2 నిమిషాలు మౌనం పాటించారు. నేను పాజిటివిటీని నమ్ముతాను. అలాగే మనమంతా సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలి. పహల్గాంలో ఉగ్రవాదులు దాడి చేసి అమాయకుల ప్రాణాలు బలిగొన్నారు. దీనిపై దేశంతోపాటు నేను కూడా తీవ్రమైన దుఃఖంతో, ఆగ్రహంతో ఉన్నాను. ఈ ఘటన ఉగ్రవాదం ప్రపంచానికి ముప్పు అనేది తెలియజేస్తుంది. ప్రపంచంలో శాంతిని ప్రేమించే దేశాల్లో భారతదేశం మొదటిది. మూడోసారి ప్రధానిగా ఉన్న మోదీ తన దార్శనిక నాయకత్వంతో అంతర్గతంగా, బాహ్యంగా ఎలాంటి పరిస్థితి ఎదురైనా, దేశాభివృద్ధికి ఆటంకం కలగకుండా చూసుకుంటారనే హామీ ఉంది. ప్రజలు వ్యక్తిగత, రాజకీయ, ఇతర ప్రయోజ నాలకు అతీతంగా జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలని రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ విజ్ఞప్తి చేశారు. జాతీయ విద్యా విధానం ఒక గేమ్ ఛేంజర్ పాలసీ అని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అన్నారు. ఈ జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) మన దేశ నాగరితక విలు వలకు అనుగుణంగా ఉంది. ఇది భారతీయ భాషలకు ప్రాధాన్యత ఇస్తుంది. అలాగే ఇది బహుళవిభాగాల అభ్యాసాన్ని ప్రోత్సహిస్తుంది. అందించే విద్య ఉద్యోగ అవకాశాలు మాత్రమే కాదు, వ్యక్తి అభ్యున్నతికి కూడా దోహదం చేస్తుంది. అన్నింటకంటే ముఖ్యంగా ఈ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ అనేది విద్యార్థులు తమ మాతృభాషలో చదువుకోవడానికి వీలు కల్పిస్తుంది. ఇది మనల్ని వలసపాలన నుంచి బయటకు తీసుకువస్తుంది. ఇది కచ్చితంగా ఒక గేమ్ ఛేంజర్. కానీ సమస్య ఏమిటంటే, విద్యాసంస్థల్లో ఉన్న చాలా మందికి ఈ విధానంగురించి పూర్తిగా తెలియదు. మన భాషలు మనకు గర్వకారణం. అవి మనకు వారసత్వంగా వచ్చాయి. సంస్కృతం, తమిళం, తెలుగు, కన్నడ, హిందీ, బంగ్లా మొదలైన భాషలన్నీ సాహిత్యానికి, జ్ఞానిని బంగారు గనుల్లాంటివి అని ఉపరాష్ట్ర పతి అన్నారు.

# ఇద్దరు ఉగ్రవాదుల ఇళ్లల్లో భారీ పేలుడు

## ఆర్మీ టార్గెట్‌గా లష్కరే ఉగ్రవాదుల కుట్రలు

**శ్రీనగర్, ఏప్రిల్ 25:** పహల్గాం ఉగ్రదాడిలో హస్తం ఉందని భావిస్తున్న లష్కరే తోయిబాకు చెందిన ఇద్దరు ఉగ్రవాదుల ఇళ్లల్లో పేలుడు సంభవించింది. ఆసిఫ్ ఫౌజీ అలియాస్ ఆసిఫ్ షేక్, ఆదిల్ హుస్సేన్‌థోకర్ అలియాస్ ఆదిల్ గురి అనే ఇద్దరు ఉగ్రవాదులు ఇళ్లు ధ్వంసమయ్యాయి. అయితే భద్రతా దళాలలు సోదాలు నిర్వహిస్తున్న సమయంలోనే ఈ పేలుళ్లు సంభవించాయని, త్రుటిలో తప్పించుకున్నారని అధికారులు వెల్లడించారు. అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం, పహల్గాం దాడి తర్వాత ఉగ్రవాదుల నివాసాల్లో భద్రతా దళాలు తనిఖీలు నిర్వహించింది. ఈ క్రమంలోనే దక్షిణ కశ్మీర్‌లోని త్రాల్‌కు చెందిన ఆసిఫ్ షేక్ ఇంటికి వెళ్లగా, అక్కడ పేలుడు పదార్థాలు ఉన్నాయని గుర్తించారు. అయితే అవి యాక్టివేట్ అయినట్లు తెలియడం వల్ల అప్రమత్తమైన సిబ్బంది బయటకు వచ్చేశారు. కాసేపటికే భారీగా పేలుళ్లు సంభవించాయి. ఇదే విధంగా అనంత్‌నాగ్ జిల్లాలోని బిజ్‌బెహారా బ్లాక్‌లోని గురి గ్రామానికి చెందిన ఆదిల్ గురి నివాసంలోనూ పేలుడు సంభవించింది. గాలింపు చర్యలకు వచ్చిన సమయంలో ఆర్మీ జవాన్లకు హాని కలిగించాలనే ఉద్దేశంతోనే ఉగ్రవాదులు ముందుగానే తమ ఇళ్లల్లో పేలుడు పదార్థాలు అమర్చి ఉంటారని అధికారులు భావిస్తున్నారు. కావాలనే ఈ నివాసాల సమాచారం భద్రతా దళాలకు అందేలా ప్లాన్ చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆదిల్ గురి 2018లో చట్టబద్ధంగా పాకిస్థాన్ వెళ్లి, గతేడాది జమ్ముకశ్మీర్‌కు తిరిగి వచ్చాడని అధికారులు తెలిపారు. జమ్ముకు రాకముందు అక్కడ ఉగ్రవాద శిబిరాల్లో శిక్షణ పొందాడని వెల్లడించారు. పహల్గాం ఉగ్రదాడిలో పాల్గొన్న ముగ్గురు టెర్రరిస్టుల స్కెచ్‌లను దర్యాప్తు బృందాలు విడుదల చేశాయి. వీరిని ఆసిఫ్ ఫౌజి, సులేమాన్ షా, అబు తాలాగా గుర్తించారు. మూసా, యూనిస్, ఆసీఫ్ అనే కోడ్‌నేమ్‌లు కూడా ఉన్నట్లు తెలిపింది.



ఆదిల్ థోకర్ అనే మరో ఉగ్రవాదికి కూడా వీరితో సంబంధం ఉందని దర్యాప్తు బృందాలు తెలిపాయి. వీరందరూ జమ్ముకశ్మీర్ కేంద్రంగా పనిచేసే ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌ఖిలో సభ్యులని చెప్పాయి. ఉగ్రదాడి నుంచి బయటపడిన ప్రత్యక్ష సాక్షులు చెప్పిన వివరాల ఆధారంగా ఈ ఊహా చిత్రాలను గీసినట్లు పేర్కొన్నాయి.

## హెచ్-1బి వీసా మోసం కేసు..

# భారతీయుడికి యేడాదికిపైగా శిక్ష

**వాషింగ్టన్, ఏప్రిల్ 25:** అమెరికాలో హెచ్-1బి వీసా మోసం కేసులో భారత సంతతి వ్యక్తి కిశోర్‌కు 14 నెలల జైలుశిక్ష పడింది. దీంతోపాటు నిబంధనలను ఉల్లంఘించినందుకుగానూ 1.25 లక్షల డాలర్లు, ఇతర కారణాల కింద 7,500 డాలర్ల జరిమానా, ప్రత్యేక రుసుము కింద మరో 1,100 డాలర్లు వసూలు చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. నానోసెమాంటిక్స్ సంస్థ సహవ్యవస్థాపకుడిగా ఉన్న కిశోర్‌పై అక్రమ మార్గాల్లో వీసాలు పొందేందుకు ప్రయత్నించినట్లు అభియోగాలు రాగా.. అవి నిజమని దర్యాప్తులో తేలింది. ఇందుకు సంబంధించి గత యేడాదిలోనే నిందితుడు నేరం అంగీకరించగా ఇటీవల శిక్ష ఖరారైంది.




కాలిఫోర్నియాకు చెందిన కిశోర్.. బే ఏరియా టెక్ కంపెనీల కోసం నానోసెమాంటిక్స్ సంస్థ ద్వారా నైపుణ్యం కలిగిన ఉద్యోగులను సరఫరా చేసి కమీషన్ పొందుతుండేవాడు. ఈ క్రమంలో 2019లో అక్కడ ఉద్యోగాలు అందుబాటులో లేకముందే వీసాలు పొందే చర్యలకు పాల్పడ్డారనే ఆరోపణలు వచ్చాయి. ఇలా హెచ్-1బి వీసాల్లో అక్రమాలకు పాల్పడుతున్నారని గుర్తించిన పోలీసులు కిశోర్‌తోపాటు మరో ఇద్దరిపై వీసా మోసం, కుట్ర కేసులు నమోదు చేశారు.

## బీహార్‌లో నీట్ పేపర్ లీకేజీ కేసు..

# ప్రధాన నిందితుడు అరెస్టు



**పాట్నా, ఏప్రిల్ 25:** 'నీట్ యుజి-2024' ప్రవేశ పరీక్ష పేపర్ లీకేజీ కేసులో ప్రధాన నిందితుడైన సంజీవ్ ముఖియాను ఆర్థికనేర విభాగం బృందం చేసింది. గురువారం రాత్రి అతడిని బీహార్ రాజధాని పాట్నాలో అరెస్టు చేశామని ఇఒయు అధికారి నయ్యర్ హుస్సేన్ ఖాన్ వెల్లడించారు. నీట్ పేపర్ లీకేజీ కేసులో సంజీవ్ ముఖియా ప్రధాన నిందితుడు. పేపర్ లీకేజీ అంశం బయటపడగానే అతడు పరారయ్యాడు. అతడిని పట్టుకునేందుకు బీహార్ ప్రభుత్వం ఇటీవల సంజీవ్‌పై రూ.3 లక్షల నజరానా ప్రకటించింది. ఈ క్రమంలోనే అతడు పాట్నాలోని ఒక అపార్టుమెంట్‌లో ఉన్నట్లు సమాచారం అందడంతో అధికారులు అక్కడికి వెళ్లి అతడిని అరెస్టు చేశారు. ముఖియా అరెస్టుతో పేపర్ లీకేజీతో సంబంధం ఉన్న మరింత మంది వ్యక్తుల పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉంది. బీహార్‌లోని నలందా జిల్లా నాగర్‌సోనా గ్రాం తానికి చెందిన సంజీవ్ తొలుత సాబూర్ అగ్రిక ల్చర్ కాలేజీలో పనిచేసేవాడు. అక్కడ పేపర్ లీక్ చేసినట్లు ఆరోపణలు రావడంతో 2016లో అతడిపై వేటు వేశారు. ఆ కేసులో కొన్నాళ్లపాటు జైలుశిక్ష కూడా అనుభవించాడు. అనంతరం నలందా కాలేజీ నూర్‌సరయ్ బ్రాంచ్‌లో టెక్నికల్ అసిస్టెంట్‌గా చేరాడు. నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై మధ్యవర్తులు, విద్యార్థులు సహా 14 మందిని బీహార్ పోలీసులు అరెస్టు చేసి విచారించగా సంజీవ్ ముఖియా పేరు ప్రధానంగా బయటకొచ్చింది.

కాగా సంజీవ్ కుమారుడు శివ్‌కుమార్‌కూ ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్నట్లు తేలింది. అతడు బీహార్ ఉపాధ్యాయ నియామక పరీక్ష పేపర్ లీక్ కేసులో అరెస్టయి ప్రస్తుతం జైలులో ఉన్నాడు. వీరిద్దరూ 'ముఖియా సాల్వర్ గ్యాంగ్' పేరుతో ఓ ముఠాను ఏర్పాటు చేసినట్లు తెలిసింది.

# ఆ పిటిషన్లన్నింటినీ కొట్టివేయాలి..

## సుప్రీంలో కేంద్రం 1330 పేజీలతో అఫిడవిట్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** వక్ఫ్ సవరణ చట్టంను సమర్థిస్తూ కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు లో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసింది. వక్ఫ్ చట్టం 2025 చట్టబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లకు సమాధానంగా కేంద్రం కౌంటర్ అఫిడవిట్ వేసింది. ఈ చట్టం చెల్లుబాటును




సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను కొట్టివేయాలని సర్వోన్నత న్యాయస్థానాన్ని కోరింది. ఈ చట్టంలో చేసిన పలు సవరణలు మత స్వేచ్ఛకు సంబంధించిన ప్రాథమిక హక్కులను హరిస్తాయనే తప్పుడు ప్రాతిపదికపై పిటిషన్లు ఉన్నాయని ఆరోపించింది. ఆర్టికల్ 32 ప్రకారం ఒక చట్టాన్ని సుప్రీంకోర్టు సమీక్షించవచ్చని తెలిపింది. కాకపోతే పార్లమెంటరీ ప్యానెల్ ద్వారా సమగ్రమైన, లోతైన, విశ్లేషణాత్మక అధ్యయనం అనంతరమే వక్ఫ్ చట్టానికి సవరణలు చేశామని తెలిపింది. గతంలో ఉన్న నిబంధనలతో ప్రైవేట్, ప్రభుత్వ ఆస్తుల దుర్వినియోగం జరిగిందని ఈ సందర్భంగా సుప్రీంకోర్టుకు కేంద్రం తెలిపింది. ఈ మేరకు 1332 పేజీలతో దాఖలు చేసిన ప్రాథమిక కౌంటర్ అఫిడవిట్‌లో ఈ చట్ట సవరణలను సమర్థించుకుంది. 2013 తర్వాత ఆశ్చర్యరంగా వక్ఫ్ భూమి భారీగా పెరిగిందని పేర్కొంటూ మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ షేర్షా సీ షేక్ మొహిద్దీన్ అఫిడవిట్ దాఖలు చేశారు. వక్ఫ్ చట్టం రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ 72 పిటిషన్లు దాఖలు కాగా వాటిపై ఏప్రిల్ 17న సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఈ నేపథ్యంలో మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చే ముందు దీనిపై సమాధానం ఇచ్చేందుకు కేంద్రం వారం గడువు కోరగా న్యాయస్థానం అందుకు అంగీకరించింది. ఈ నేపథ్యంలో తాజాగా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసింది. తదుపరి విచారణ వరకు వక్ఫ్ ఆస్తులను డీనోటిఫై చేయబోమని కేంద్రం కోర్టుకు తెలిపింది. అయితే అప్పటివరకు వక్ఫ్ కౌన్సిల్‌లో ముస్లిమేతరులను సభ్యులుగా నియమించవద్దని సుప్రీంకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను మే 5కు వాయిదా వేసింది.

# పరువు నష్టం కేసులో మేధా పాట్కర్ అరెస్టు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** పరువునష్టంకేసులో సామాజిక కార్యకర్త నర్మదా బచావో ఆందోళన్ ఉద్యమకారిణి మేధా పాట్కర్‌ను ఢిల్లీపోలీసులు అరెస్టుచేసారు. 2000నాటి ఈ కేసును ప్రస్తుత ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఉన్న వికె సక్సేనా దాఖలుచేసారు. దీనిపై ఇటీవల విచారణజరిపిన న్యాయస్థానం ఆమెకు నాన్‌బెయిలబుల్ వారంట్ జారీచేసింది. ఈ క్రమంలోనే శుక్రవారం పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆమెను కోర్టుముందు హాజరుపరచనున్నారు. మేధా పాట్కర్, వికెసక్సేనాల మధ్య 2000వ సంవత్సరంనుంచి న్యాయపోరాటం కొనసాగుతోంది. నర్మదా బచావో ఆందోళన్‌కు వ్యతిరేకంగా ప్రకటనలు ప్రచురించారనే ఆరోపణలపై వికె సక్సేనాపై ఆమె అప్పట్లో కేసు వేసారు. ఆ సమయంలో ఆయన అహ్మదాబాద్ కేంద్రంగా ఉన్న నేషనల్ కౌన్సిల్‌ఫర్ సివిల్ లిబర్టీస్ అనే ఎన్జీవోకు చీఫ్‌గా ఉన్నారు. మరోవైపు ఒక టివిఛానెల్ ఇంటర్వ్యూలో తనను కించపరిచేలా వ్యాఖ్యలు చేసారని, పరువునష్టం కలిగించేలా పత్రికా ప్రకటనలు జారీ చేసారని ఆరోపిస్తూ పాట్కర్‌పై వికె సక్సేనా సైతం రెండు కేసులు దాఖలు చేసారు.

# భారత మూలాలు మరవని ఉషా వాన్స్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** జేడీ వాన్స్ కుటుంబం మూడు రోజుల పాటు భారత్‌లో పర్యటించారు. అయితే, భారత సంతతి మూలాలు ఉన్న ఆయన భార్య ఉషా వాన్స్ పైనే అందరి దృష్టి నెలకొంది. భారత మూలాలను మర్చిపోని ఆమె, వారి పిల్లలను భారతీయ సంప్రదాయ దుస్తులు కనువిందు చేశారు. ఈ క్రమంలోనే షాపింగ్ చేసిన ఆమె, పలు వస్తువులును కొనుగోలు చేశారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం భారత్‌కు వచ్చిన జేడీ వాన్స్ కుటుంబం దేశంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. తొలుత దిల్లీలో దిగిన వాన్స్ కుటుంబానికి ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత అక్షర్‌ధామ్ ఆలయానికి వెళ్లి పూజలు చేశారు. అనంతరం జన్‌పథ్‌లో ఉన్న సెంట్రల్ కాటేజ్ ఇండస్ట్రీస్ ఎంపోరియంలో భారత హస్తకళల ఉత్పత్తుల దుకాణానికి వెళ్లి పలు ఉత్పత్తులు కొనుగోలు చేశారు. ఇందులో ముఖ్యంగా తేయాకుతో పాటు అనేక రకాల ఉత్పత్తులను కొనుగొలు చేసినట్లు అక్కడి మేనేజర్ మీటు వజిరాని తెలిపారు. ఇక్కడ జమ్ము కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఉన్న హస్త కళా ఉత్పత్తులు లభిస్తాయి. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఆయన భార్య ఉషా వాన్స్ ఇక్కడికి రావడం చాలా సంతోషంగా ఉంది. వారు ఇక్కడ చాలా సమయం గడిపారు. ప్రతి వస్తువును పరిశీలిస్తూ కొన్నింటిని కొనుగోలు చేశారు. జమ్ము కశ్మీర్‌కు చెందిన కళాకారులు మట్టితో చేసిన ఉత్పత్తులు కొన్నారు. ఉషా మాత్రం తేయాకుతో పాటు తేనెను తీసుకున్నారు. కొన్ని కారణాల వల్ల ధర, బ్రాండ్‌కు సంబంధించిన వివరాలు వెల్లడించలేమని మేనేజర్ తెలిపింది. మూడు రోజుల పాటు సాగిన అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి. వాన్స్ భారత పర్యటన గురువారం ముగిసింది. ఆయన తన భార్య ఉషా వాన్స్, ముగ్గురు పిల్లలతో కలిసి గురువారం ప్రత్యేక విమానంలో అమెరికాకు తిరిగి వెళ్లారు. అంతకుముందు సోమ వారం రాత్రి దిల్లీకి చేరుకున్న వాన్స్ కుటుంబం అక్కడి నుంచి జైపుర్ వెళ్లింది. మంగళవారం జైపుర్‌లోని అంబర్ కోటతో పాటు ప్రపంచ ప్రసిద్ధ తాజ్‌మహల్ కూడా సందర్శించారు.

# పోప్ చివరి దర్శనం కోసం లక్షల మంది

## పరిశుభ్రతకు గంట మాత్రమే చర్చి మూత

**వాటికన్, ఏప్రిల్ 25:** ప్రజా సందర్శన కోసం సెయింట్ పీటర్స్ బసిలికా చర్చిలో ఉంచిన పోప్ ఫ్రాన్సిస్ పార్థివదేహానికి నివాళులర్పించడానికి ప్రపంచం నలు మూలల నుంచి లక్షలాది మంది తరలి వస్తున్నారు. అనుకున్న దానికంటే ఎక్కువ మంది భక్తులు, అభిమానులు చివరి దర్శనం కోసం బారులు తీరుతుండటంతో సెయింట్ బసిలికా చర్చిని రాత్రంతా తెరచే ఉంచారు. గురువారం ఉదయం ఒక గంట మాత్రమే చర్చిని పరిశుభ్రం చేయడం కోసం మూసి ఉంచినట్లు వాటికన్ వర్గాలు తెలిపాయి. గత సోమవారం స్ట్రోక్ కారణంగా మరణించిన 88 యేళ్ల పోప్ ఫ్రాన్సిస్ చివరి చూపు కోసం గంటల తరబడి మౌనంగా క్యూలో నిలబడ్డ భక్తులు తమకు ఆయనపై ఉన్న ప్రేమాభిమా నాలను చాటుతున్నారు. వాటికన్ నగరంలోని కన్సిలియాజోన్ నుంచి సెయింట్ పీటర్స్ స్క్వేర్ మీదుగా బసిలికాకు చేరడానికి అనేక గంటలు పట్టినా ఖాతరు చేయకుండా నెమ్మదిగా ముం దుకు సాగుతున్నారు. బుధవారం అర్ధరాత్రి నుంచి గురువారం తెల్లవారుజాము వరకూ లైన్ లోనే నిలుచున్నా ఎమిలియానో ఫెర్నాండెజ్ 'ఇక్కడ ఎంతసేపు వేచి ఉన్నానన్నది సమస్యే కాదు. ఎందుకంటే ఆయన పట్ల నా అభిమానాన్ని చూపడానికి ఇదే చివరి అవకాశం' అన్నారు.



**ప్రపంచం ఆనందభరిత ప్రదేశం కావాలన్నదే పోప్ సందేశం:** సాదాసీదా శవపేటికలో ఉంచిన పోప్ ఫ్రాన్సిస్ పార్థివదేహాన్ని ప్రజా దర్శనం కోసం బుధవారం సెయింట్ పీటర్స్ బసిలికా చర్చికి తీసుకొచ్చారు. ఆయన అంత్యక్రియలు శనివారం జరగనున్నాయి. '12 సంవత్సరాల పాటు పోప్ పీఠంపై ఉన్న ఫ్రాన్సిస్ పేదల పట్ల అవ్యాజమైన ప్రేమ కురిపించడంతోపాటు అన్ని వర్గాలనూ కలుపుకొని వెళ్లేలా పనిచేశారు. ఆ కారణంగా ఆయన ఛాందస వర్గాల నుంచి విమర్శలకు గురయ్యారు కూడా. ప్రపంచాన్ని ఆనందభరిత ప్రదేశంగా మార్చాలన్నదే ఆయన సందేశం'

**జాతీయ జెండా అవనతం:** పోప్ ఫ్రాన్సిస్ పట్ల గౌరవ సూచకంగా ఆయన అంత్యక్రియలు జరిగే శనివారం నాడు భారత్‌లో దేశవ్యాప్తంగా అన్ని భవనాలపై జాతీయ జెండాను అవనతం చేస్తారు. ఆరోజు అధికారికంగా ఎలాంటి వినోద కార్యక్రమం నిర్వహించబోమని కేంద్రం గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. తనువు చాలించిన పోప్ ఫ్రాన్సిస్ పట్ల గౌరవం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం మూడు రోజులు అధికారిక సంతాప దినాలుగా ప్రకటించిన విషయం విదితమే. దేశంలో ఈ నెల 22, 23 తేదీల్లో సంతాపదినాలు పాటించారు. అంత్యక్రియలు జరిగే శనివారం చివరి సంతాప దినం పాటిస్తారు. పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము హాజరుకానున్నారు.

# అమెరికా కోసమే అన్ని తప్పులు చేశాం..

### పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్



**కరాచి, ఏప్రిల్ 25:** ఉగ్రవాద సంస్థలకు పాకిస్థాన్ మద్దతు ఇస్తున్నట్లు స్వయంగా ఆదేశ రక్షణ మంత్రే అంగీకరించారు. ఉగ్ర సంస్థలకు నిధులు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. పహల్గాం దాడి తర్వాత భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలపై పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ ఉగ్ర సంస్థలకు నిధులు, ఉగ్రవాదులకు శిక్షణ, మద్దతు వంటివి పాకిస్థాన్ చాలాకాలంగా చేస్తోందన్నది మీరు ఒప్పుకుంటారా అని ప్రశ్నిస్తూ దీనిపై మీ స్పందన ఏంటీ అన్న ప్రశ్నలు రావడంతో ఖవాజా సమాధానమిస్తూ అమెరికా, బ్రిటన్ సహా పశ్చిమదేశాల కోసం మూడు దశాబ్దాల పాటు మేం ఈ చెత్త పనులు అన్నీ చేస్తున్నాం. అయితే అది పెద్ద తప్పు అని మాకు అర్థమైంది. దానివల్ల పాక్ చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. అందుకే మీరు ఇప్పుడు నన్ను ఇలా ప్రశ్నిస్తున్నారు. సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో, 9/11 తర్వాత జరిగి దాడుల్లో మేం పాల్గొనకపోయి ఉంటే పాక్‌కు తిరుగులేని ట్రాక్ రికార్డ్ ఉండేదని ఖవాజా అన్నారు. ఇదే ఇంటర్వ్యూలో లష్కరే తోయిబా గురించి ప్రస్తావిస్తూ, అది పాత పేరు అని, ఇప్పుడు తమ దేశంలో దాని ఉనికిలేదని తెలిపారు. అంతేకాకుండా భారతదేశంతో పూర్తి స్థాయిలో యుద్ధం జరగవచ్చని ఆసిఫ్ అన్నారు. ఉగ్రదాడి ప్రతిస్పందనగా చర్యలు పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యటకులపై జరిపిన ఉగ్రవాదులు దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. కేంద్ర భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సీసీఎస్) సమావేశమై ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత ప్రభుత్వం తీసుకున్న చర్యలు తీసుకుంటుంది. పాక్‌దౌత్యవేత్తకు సమన్లు జారీ చేయడం, సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడం, పాకిస్థాన్‌కు సంబంధించి అన్నీ వీసాలపై వేటు, అంతేకాకుండా దాయాది పౌరులను తక్షణమే40 గంటల్లో భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది. అంతేకాకుండా ఇరుదేశాల రాయబార కార్యాలయాల్లో ఉన్న అధికారుల సంఖ్య తగ్గించడం వంటి చర్యలు తీసుకుంది.

## దేవస్థానం సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి! : సిఐ

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** శ్రీకాళహస్తీశ్వరాలయ దేవస్థానం భద్రత దృష్ట్యా శుక్రవారం అర్బన్‌సిఐ డి.గోపి సిబ్బందికి పలు సూచనలు చేసారు. దేవస్థానంలోని సెక్యూరిటి, ఎస్‌పిఎఫ్ సిబ్బందిని సమావేశ పరచి చర్చించారు. ఇటీవల పహల్‌గావ్‌లో జరిగిన సంఘటనలకు సంబంధించి ప్రస్తావిస్తూ శ్రీకాళహస్తీశ్వరాలయంలో భద్రత అంత భద్రంగా లేదని కాబట్టి ఇక్కడ పని చేసే సెక్యూరిటి కొంత సంయమనంతో పని చేయాలని సూచించారు. తనిఖీల విషయంలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఏ మాత్రం సందేహం వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. గతంలో కూడా ప్రత్యేక భద్రతా సిబ్బంది ఇక్కడ భద్రతకు సంబంధించి నివేదికలు ఇచ్చారన్నారు. ఈ మేరకు ఇక్కడ పని చేసే సిబ్బంది ఎంతో జాగురూకతతో వ్యవహరించాలన్నారు. ఈసందర్భంగా సిఎస్‌ఓకు స్పష్టమైన ఆదేశాలు జారి చేసారు. ఈ కార్యక్రమాల్లో ఎఇఒ విద్యాసాగర్‌రెడ్డి, ఎస్‌పిఎఫ్ హెడ్ చంద్రమోహన్‌రెడ్డి, సిఎస్‌ఒ టి.రవి, సహాయ సిఎస్‌ఒ సుదర్శనం రెడ్డి హోంగార్డులు, సెక్యూరిటి సిబ్బంది పాల్గొన్నారు.

## హైకోర్టులో మద్యం కుంభకోణం కేసు

### నిందితుడు కెసిరెడ్డి రిమాండ్ రద్దు చేయాలంటూ తండ్రి పిటిషన్

**విజయవాడ,ఏప్రిల్25,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో మొదటి నిందితుడు రాజ్ కెసిరెడ్డికి(కెసిరెడ్డి రాజశేఖరరెడ్డి) విజయవాడ ఎసిబి కోర్టు జ్యుడీషియల్ రిమాండ్ విధిస్తూ ఈ నెల 22న వెలువరించిన ఉత్తర్వులను సవాలు చేస్తూ,ఆయన తండ్రి ఉపేంద్రరెడ్డి గురువారం హైకోర్టులో పిటీషన్ వేశారు. రిమాండ్ ఉత్తర్వులను చట్టవిరుద్ధమైనవిగా ప్రకటించి,వాటిని రద్దు చేయాలని కోరారు. తన కుమారిడిది అక్రమ నిర్బంధమని...విడుదల చేసేలా ఉత్తర్వులివ్వాలని హెబియస్ కార్పస్ పిటీషన్‌లో పేర్కొన్నారు. అరెస్ట్ గల కారణాలను తెలిపే సమయంలో కేవలం ఐపీసీ సెక్షన్లు పేర్కొన్నారని,రిమాండ్ రిపోర్టులో మాత్రం అవినీతి నిరోధక చట్టం సెక్షన్లు చేర్చారని తెలిపారు. బీఎన్ఎస్ఎస్‌లో పేర్కొన్న నిబంధనలను అరెస్ట్ సమయంలో పోలీసులు పాటించలేదని వెల్లడించారు. ఏసిబీ కోర్టు ఈ వివరాలను పరిగణలోకి తీసుకోకుండా యాంత్రికంగా రిమాండు విధించిందని ఆరోపించారు.

## జనసేన క్రియాశీలక సభ్యుడు ఉగ్రదాడిలో మరణించడం బాధాకరం

### - మంత్రి నాదెండ్ల మనోహార్

**విజయవాడ ఏప్రిల్ 25 ప్రభాతవార్త** ప్రతినిధి:దేశ సమగ్రత,భద్రత కోసం ప్రజలంతా సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర మంత్రి.జనసేన నేత నాదెండ్ల మనోహార్ అన్నారు.స్థానిక కార్లమార్క్స్ రోడ్డులోని పాత బస్టాండు వద్ద జనసేన సభ్యులు మానవహారం నిర్వహించారు. పహాల్గాం మృతులకు సంతాపం తెలుపుతూ నిర్వహించిన మానవహారంలో మంత్రి నాదెండ్ల మనోహార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో మానవహారం నిర్వహించినట్లు తెలిపారు. జనసేన క్రియాశీలక సభ్యుడు మదుసూదన్ ఉగ్రదాడిలో మరణించడం బాధాకరమన్నారు. ఉగ్రవాదాన్ని అణిచివేసేందుకు అందరం కలిసి ముందుకెళ్ళాలని పిలుపునిచ్చారు. మనదేశం, మనరాష్ట్రం ఆ తరువాతే మనందరమన్నారు. సమాజం కోసం, దేశం కోసం మనందరం నిలబడాలని సూచించారు. ప్రజలలో చైతన్యం తీసుకురావడం కోసం ఈ కార్యక్రమం చేస్తున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహార్ తెలిపారు. తమ వారిని కోల్పోయిన వారికి అండగా నిలబడాలన్నారు. కాగా కశ్మీర్ పర్యటనకి వెళ్లిని వారిని తీవ్రవాదులు దాడి చేయడం దిగ్భ్రాంతికరం. డిప్యూటీ సీఎం పవన్ ప్రత్యేకంగా కావలి, విశాఖ వెళ్ళి బాధితులను పరామర్శించారు. తీవ్రవాద సంబంధాలు ఏమైనా ఉంటే అధికారులు పూర్తిస్థాయి విచారణ చేస్తారు అని ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షుడు సామినేని ఉదయభాను వ్యాఖ్యానించారు.

## హెల్త్ వర్సిటీ విసిగా బాధ్యతలు స్వీకరణ

### గవర్నర్ సమక్షంలో బాధ్యతలు తీసుకున్న డాక్టర్ చంద్రశేఖర్

**కర్నూలు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వైస్ ఛాన్సలర్ గా డాక్టర్ చంద్రశేఖర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ సమక్షంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యరంగంలో తనకున్న మేధస్సు, అనుభవాన్ని పూర్తిగా యూనివర్సిటీ అభివృద్ధికి ఉపయోగిస్తా అన్నారు. వైద్య విద్యను మరింత అభివృద్ధి పరిచే దిశగా చర్యలు తీసుకొని... రాష్ట్ర ప్రభుత్వ ఖ్యాతిని మరింత విస్తరింప చేస్తానన్నారు. తనకు వీసీగా అవకాశం ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పని చేస్తానని డాక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు.

# 'నాసిన్' అకాడమీ ఇండియా - భూటాన్ మధ్య మైత్రికి దోహదపడుతోంది

### - నాసిన అకాడమీలో కేంద్ర సహాయ మంత్రికి ఐఆర్ఎస్ టీం గౌరవ వందనం



ప్రత్యేక వాహనంలో అకాడమీని సందర్శిస్తున్న దృశ్యం

**గోరంట్ల, ఏప్రిల్ 25 ప్రభాతవార్త** ప్రధానమంత్రి నరేంద్రమోడి నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్‌చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం గోరంట్ల మండలం పాలసముద్రం వద్ద వున్న నాసిన్ అకాడమీలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. పాలసముద్రంలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్ ఇన్డైరెక్ట్ టాక్సెస్ అండ్ నార్కోటిక్స్ అకాడమిలో 75వ ఇండియన్ రెవిన్యూ సర్వీసెస్ (ఐఆర్ఎస్) పాసింగ్ ఔట్ పరేడ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్‌చౌదరి హాజరయ్యారు. రెండవసారి నాసిన్ అకాడమీకి వచ్చిన మంత్రి పరేడ్‌ను పరిశీలించి, ట్రైనీ ఐపీఎస్‌ల నుండి గౌరవవందనం స్వీకరించారు. అనంతరం ట్రైనీ ఆఫీసర్లకు బంగారు పతకాలను అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి పంకజ్‌చౌదరి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడి నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారు. స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా, ప్రధానమంత్రి ముద్ర యోజన పథకాలు ప్రవేశపెట్టి పేద బలహీనవర్గాల యువతి యువకులకు ఉపాధి కల్పించడమే ముఖ్య ఉద్దేశంగా పనిచేస్తోందన్నారు. 2047 నాటికి వికసిత భారత్ ద్వారా భారతదేశ దశ దిశా నిర్దేశాన్ని మార్చడమే ముఖ్య ఉద్దేశమని పంకజ్‌చౌదరి తెలిపారు. ప్రపంచ స్థాయి వసతులు కలిగిన ఈ నాసిన్ అకాడమీలో రెండవ బ్యాచ్‌లో42 మంది అధికారులు వుండగా వీరిలో 25 మంది పురుషులు, 17 మంది మహిళా అధికారులు వున్నారు, వీరిలో రాయల్ గవర్నమెంట్ ఆఫ్ భూటాన్ చెందినవారు 5 మంది అధికారులు వున్నారు. రెండవ బ్యాచ్ అధికారుల పరేడ్‌కు హాజరు కావడం సంతోషంగా వుందన్నారు. మన మిత్ర దేశమైన భూటాన్ అధికారులు కూడ ఇక్కడ ట్రైనింగ్ కావడం ఇరు దేశాల మైత్రికి దోహదపడుతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి భారతదేశ అభివృద్ధి, యువత కోసం ఎన్నో ఆకర్షణీయ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. సేవాభావం, దేశభక్తితో విధులు నిర్వహించాలన్న ప్రధాని మోడి భావనను మనసులో వుంచుకుని తమ తమ విధుల్లో ప్రతిభ చాటాలన్నారు. పాలసముద్రంలోని ఈ అకాడమీ నిర్వహణలో ఛైర్మన్ సంజయ్‌కుమార్ అగర్వాల్, డైరెక్టర్ జనరల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం యొక్క పాత్ర కీలకమన్నారు. భవిష్యత్తులో మరింత మంది సమర్థత కలిగిన అధికారులు దేశ సేవ చేయడం కోసం ఈ అకాడమీ నుండే రావడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబిఐసి బోర్డు మెంబర్ అరుణ, నారాయణగుప్త, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లడమే కూటమి లక్ష్యం

### శాంతిభద్రతల విషయంలో రాజీలేదు: ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 25( ప్రభాతవార్త):** కూటమి ప్రభుత్వం సమష్టిగా పని చేస్తుందని, ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తుందని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. అన్ని రంగాల్లోనూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లడమే లక్ష్యంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మార్గదర్శకంలో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కలిసి ముందుకు సాగుతామన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు శుక్రవారం పవన్ పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పిఠాపురంలో 9 నెలల్లోనే రూ.100 కోట్లపైగా అభివృద్ధి పనులు ప్రారంభించామన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో పిఠాపురం ప్రజల కోరిక మేరకు 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చామని, ఆ హామీని నెరవేర్చే నిమిత్తం తొమ్మిది నెలల్లోనే రూ.34 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామన్నారు. అదే విధంగా నూతనంగా రెండు కొత్త బ్లాకులు, ఓపీ వార్డు, మార్చురీ వార్డు, డయాలసిస్, బ్లడ్ బ్యాంక్, ఆధునాతన మెషీన్లు అందుబాటులోకి తీసుకురానున్నామని, ఆసుపత్రిలో నూతనంగా డెర్మటాలజీ, ఈఎన్టీ, ఆప్తమాలజీ, రేడియాలజీ, పెథాలజీ విభాగాలు ఏర్పాటు చేసి అందుకు సంబంధించి 66 కొత్త పోస్టులు మంజూరు చేశామన్నారు. ఈ ఆసుపత్రి ద్వారా పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని 3 లక్షల మంది ప్రజలతోపాటు చుట్టు పక్కల ఆరు మండలాల ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యం అందుతుందన్నారు. గతంలో గొల్లప్రోలు సభలో ఇచ్చిన హామీ మేరకు, నేడు ఉప్పాడ కొత్తపల్లి మండలంలో సామాన్య ప్రజలు తక్కువ ఖర్చుతో వివాహాలు జరుపుకొనేందుకు వీలుగా రూ.2 కోట్ల అంచనా వ్యయంతో టిటిడి కళ్యాణ మండప నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, నిర్మాణ పనులు వేగంగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ కళ్యాణ మండపం ద్వారా చుట్టు పక్కల గ్రామాలలో సుమారు పది వేల కుటుంబాలకు అతి తక్కువ రుసుముతో వివాహాది శుభకార్యాలు చేసుకునే సౌకర్యం లభిస్తుందన్నారు.

# తహసిల్దార్ కార్యాలయంలో కోర్టు రిట్ పిటిషన్‌ల రికార్డు గల్లంతు

**వలేటివారిపాలెం (నెల్లూరు), ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** వలేటివారిపాలెం మండల తహసిల్దార్ కార్యాలయంలో జగనన్న కాలనీ లేఔట్స్ కి సంబందించిన కోర్టు రికార్డులు గల్లంతయ్యాయి. ఇందుకు సంబ ంధించిన సమాచారం కార్యాలయంలో అందుబాటు లోలేదని పౌరసమాచార అధికారి నాయబ్ రసూల్ తెలియచేశారు. సంవత్సరాల తరబడి భద్రంగా రికార్డుల్లో ఉండాల్సిన సమాచారం సంబందిత అధికారే అందుబాటులో లేదని చెప్పడం కార్యాలయ పనితీరుకు నిదర్శనం. వలేటివారిపాలెం మండలంలో గత ప్రభుత్వ హయాంలో జగనన్న లేఔట్‌ల నిమిత్తం లక్షలాదిరూపాయలు ప్రభుత్వ ధనం దుర్వినియోగమైంది. 17 గ్రామాల్లో కాలనీల కోసం రూ.3.31కోట్లు విలువైన ప్రభుత్వభూమిని, రూ.1.54కోట్లు విలువైన రైతులు భూమిని కొనుగోలు చేశారు. ఈ లే అవుట్‌ల ఏర్పాటులో అక్రమాలు జరిగాయని పలువురు హైకోర్టుకెళ్లారు. ఈ కారణంగా కొన్ని, అనువైన ప్రాంతాలలో లేఅవుట్‌లు వేయలేదని మరికొన్ని ఆగిపోయాయి. కేవలం అంకభూపాలపురం, కాకర్లపాలెంలో మాత్రమే అరకొరగా ఉన్నాయి. మిగిలిన గ్రామాల్లో వెచ్చించిన లక్షలాది రూపాయలు దుర్వినియోగం అయ్యాయి. పోలినేనిచెరువు, రామచంద్రాపురం ,నవాబుపాలెం, పోలినేనిపాలెం, వలేటివారిపాలెం, చుండి, అయ్యవారి పల్లె, ఉప్పలపాడు, కొండసముద్రం, కూనిపాలెం, నూకవరం శింగమనేనిపల్లె, నలదలపూరు, శాఖవరం, కలవళ్ల గ్రామాల్లో సుమారు 66ఎకరాల్లో 37 లేఅవుట్‌లు చేశారు. కొండసముద్రం, కూనిపాలెం, పోకూరు, నూకవరం, శింగమనేనిప ల్లె, శాఖవరం గ్రామాల్లో రైతులు నుంచి ఎ12-58 సెంట్ల భూమిని రూ.1కోటి 54లక్షలు వెచ్చించి కొనుగోలు చేశారు. వైసీపీ రైతులుకు చెందిన నిరుపయోగమైన భూములకు అధిక ధరలు చెల్లించారన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఈ నేపద్యంలో అక్రమంగా లేఅవుట్‌లు వేశారని తహసిల్దార్, సబ్‌కలెక్టర్, కలెక్టర్‌లను ప్రతివాదులుగా చేరుస్తూ పలువురు కోర్టుకెళ్లారు. కోర్టులో వాదోపవాదాలు జరుగుతున్నాయి. ఈ నేపద్యంలో ఇందుకు సంబంధించిన కోర్టు రిట్‌పిటీషన్ నంబరుల సమాచారం, లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఎన్ని సెంట్లు కేటాయించారన్న సమాచారంపై సమాచారం హక్కు చట్టం ద్వారా వివరణ కోరగా కార్యాలయంలో అందుబాటులో లేదని డిప్యూటీ తహసిల్దార్ రాతపూర్వకంగా తెలియచేశారు. దీంతో సదరు రికార్డులు ఏమైనాయోనని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు నిజానిజాలు విచారించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఎమ్మెల్యేకి పిర్యాదు: రెవిన్యూ సిబ్బంది పనితీరు అధ్వానంగా ఉంది. ఈ మేరకు మంగళవారం అయ్యవారిపల్లెలో సచివాలయ ప్రారంభోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు గ్రామస్తులు పిర్యాదు చేశారు. ఒక్క పని కూడా చేయడం లేదని ఆరోపించారు. దీంతో సంబందిత వీఆర్వోఅందుబాటులో లేకపోవడంతో తహసిల్దార్ అబ్దుల్ హామీద్‌ను ఫోన్‌లో వివరణ కోరారు. ఎమ్మెల్యే గ్రామంలోకి వస్తుంటే గ్రామ సిబ్బంది హాజరవాలన్న విచక్షణా జ్ఞానం సదరు అధికారులుకు కానీ, సిబ్బందికి గానీ లేకపోవడాన్ని ఎమ్మెల్యే ఆక్షేపించారు. ప్రజల కోసం పనిచేయని అధికారులు ఇక్కడెందుకు అని ప్రశ్నించారు. అధికారులుగానీ, సిబ్బందిగానీ చేయతగిన పనిని సకాలంలో చేయకపోతే వెంటనే తనకు ఫోన్ చేయాలని గ్రామస్తులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు.

# చంద్రబాబు ఇచ్చిన మాట తప్పితే, తీవ్రంగా ప్రతిఘటిస్తాం - మాజీ సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్25,ప్రభాతవార్తప్రతినిధి** రూపాయికి ఇడ్లీ వస్తుందో లేదో కాని, ఊరూ పేరు లేని 'ఉర్సా'లాంటి కంపెనీలకు రూ.3వేల కోట్ల భూమిని ఎకరా రూ.99 పైసల చొప్పున చంద్రబాబు పాలనతో ఇచ్చేస్తున్నారని మాజీ ముఖ్యమంత్రి,వైకాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి ఆరోపించారు. లులు,లిల్లీ గ్రూప్‌లంటూ వాటికి రూ.1500-2000 కోట్ల విలువైన భూములను ఇచ్చి,తర్వాత నీకింత,నాకింత అని రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు అని అభియోగించారు. అమెరికాలోనూ 'ఉర్సా' కంపెనీ చిరునామాకు తమ వాళ్ళు వెళ్ళి విచారించారని అక్కడా ఏమీ లేదని చెప్పారు. ఐదారేళ్ళ కింద అమరావతి పనులకు పిలిచిన టెంటర్లు రూ.36000 కోట్లు,అప్టి కంటే ఇప్పుడే సిమెంట్,స్టీల్ రేట్లు తక్కువ అయినా రూ.36000 కోట్లను రూ.78000 కోట్లకు పెంచేసి టెండర్లను వాళ్ళకు సంబంధించిన వారికే ఇచ్చుకున్నారు. మొబిలైజేషన్ అడ్వాన్స్ అని 10 శాతం ముందే వారికిచ్చేసి వారి నుండి 8 శాతం చంద్రబాబు తీసుకుంటున్నారు అని ఆరోపించారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో రాయలసీమలో ఇటీవల ఉప ఎన్నికలు జరిగిన కొన్ని మున్సిపాలిటీలు,మండలాలకు సంబంధించి వైకాపా ప్రజాప్రతినిధులతో సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా,కాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో అసువులు బాసిన వారికి జగన్ నేతలు నివాళులర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అప్పుల సొమ్మంతా ఏమవుతోంది?జగన్ ఉన్నపుడు బటన్ నొక్కి ప్రజలకు నేరుగా ఇచ్చేవాడు. కాని ఇప్పుడు అప్పుల సొమ్ము,రాష్ట్ర ఆదాయం చంద్రబాబు చేతుల్లోకి వెళ్తునందువల్లే హామీలను అమలు చేయడం లేదు. సూపర్-6 గాలికొదిలేశారు. కరెంట్ బిల్లులు షాక్ కొట్టేలా పెరిగిపోయాయి. అవినీతి విచ్చలవిడి అయింది. ఎంఎల్ఏలు,ముఖ్యమంత్రి నీకింత,నాకింత అని దోచుకునే పరిస్థితి. వీటన్నింటిపై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతకు సమాధానం చెప్పలేకనే రోజుకో డైవర్షన్ అంశాన్ని తెరపైకి తెస్తున్నారు. తిరుమల లడ్డూల్లో కల్తీ అని ఇంకోటని, ఐపీఎస్ అధికారి అరెస్ట్,మద్యం కుంభకోణం అంటూ రోజుకొక డైవర్షన్ డ్రామి చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజలు ఇవాళ యుద్ధ వాతావరణంలో బతుతున్న పరిస్థితి. ఇలాంటి దుర్మార్గపు రెడ్‌బుక్ పాలన గతంలో ఎప్పుడూ చూసి ఉండం. బలం లేకపోయినా స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో ప్రలోభపెట్టి,అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ కుట్రలు చేశారు.

# తిరుమల సమాచారం

## మెరుగైన శిక్షణతో ఉత్తమ సేవకులుగా తీర్చిదిద్దుతాం : ఇఒ శ్యామలరావు

**తిరుమల,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి:** ప్రణాళికా బద్ధంగా శ్రీవారిసేవకులకు మెరుగైన శిక్షణ ఇచ్చి,అత్యుత్తమ సేవకులుగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ సిద్ధంచేశామని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. ప్రవాసాంధ్రులు కూడా శ్రీవారిసేవ చేసేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని టిటిడి సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవిని ఆదేశించారు. శ్రీవారి సేవపై మెరుగైన శిక్షణను పుట్టపర్తి, ఈశా ఫౌండేషన్, ఆర్ట్ఆఫ్‌లివింగ్ తదితర సంస్థల నుండి అభిప్రాయాలను సేకరించారన్నారు. ఆయా నిపుణుల అభిప్రాయాలను క్రోడీకరించాలని సూచించారు. శుక్రవారం సాయంత్రం తిరుపతి టిటిడి పరిపాలన భవనంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, డీన్ అల్లాడి రాజ్‌మోహన్, రవాణా జిఎం శేషారెడ్డి, డిప్యూటీ ఇఒ రాజేంద్రకుమార్, డివైసిఎఫ్ శ్రీనివాసులు, క్యాటరింగ్ అధికారి శాస్త్రితో కలసి శ్రీవారిసేవకులకు మెరుగైన శిక్షణ పై సమీక్షించారు. తిరుమలకు దేవుని దర్శనార్థం వచ్చే భక్తులకు శ్రీవారి సేవకులు మరింత మెరుగైన సేవలందించేలా శిక్షణ నివ్వాలన్నారు. ముఖ్యంగా దక్షిణభారతదేశం నుండి శ్రీవారిసేవ చేయడానికి సేవకులు అధికంగా తిరుమలకు వస్తున్నారన్నారు. ప్రణాళికాబద్ధంగా వీరికి శిక్షణనిచ్చి ఉత్తమసేవకులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాస్థాయిలోనూ ,ప్రాంతీయ స్థాయిలోనూ ,తిరుమలలో శిక్షణనిచ్చేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు.

## టిటిడి ఆధీనంలోకి శారదాపీఠం మఠం భవనం !

**తిరుమల,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల గోగర్భమ్‌డ్యామ్ సమీపంలోని విశాఖ శారదాపీఠం మఠంకు చెందిన అక్రమనిర్మాణ భవనాన్ని టిటిడి స్వాధీనం చేసుకునేందుకు చర్యలు చేపడుతోంది. ఇప్పటికే ఈ అక్రమనిర్మాణ భవనంపై హైకోర్టు వెలువరించిన తీర్పు ఆధారంగా టిటిడి నోటీసులు జారీచేసి భవనాన్ని స్వాధీనం చేసుకోనుంది. మఠాలపేరుతో తిరుమలలో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని, గత వైసిపి ప్రభుత్వంలో, గత ట్రస్ట్‌బోర్డు పెద్దలు నిబంధనలకు విరుద్ధంగా పర్యావరణం దెబ్బతినేలా శారదాపీఠంకు స్థలం ఇవ్వడం, నిర్మించిన ఆరు అంతస్థులను తొలగించాలని పలువురు హిందూసంఘం స్వామీజీలు డిమాండ్ చేశారు. విశాఖశారదాపీఠంకు చెందిన మఠం నిర్మాణంలో 4అంతస్థులకు అనుమతినిస్తే ఆరు అంతస్థులు నిర్మించారని ,5 చదరపు గజాలకు అనుమతినిస్తే 10వేల గజాల్లో అక్రమ కట్టడాలను నిర్మించారని స్వామీజిలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో తిరుమలలోని విశాఖ శారదాపీఠం మఠం ఖాళీ చేయాలంటూ టిటిడి అధికారులు నోటీసులు కూడా ఇచ్చారు. ప్రస్తుత టిటిడి ధర్మకర్తలమండలి తిరుమలలోఅక్రమనిర్మాణాలపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అక్రమనిర్మాణాలపై దృష్టి సారించారు.




**Paper Publication**
[Substituted Service]
**FORM NO.14**
{See Regulation 33(2)}

**OFFICE OF THE RECOVERY OFFICER-I**
**DEBTS RECOVERY TRIBUNAL**
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

**DEMAND NOTICE**
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

**RC/1159/2019** **02.04.2025**

**Indian Overseas Bank, Dwaraka Nagar, Station Road, Visakhapatnam.**
**Versus**
**Sri. Raavi Amarnath Chowdary**

To,
**(CD-1) Sri. Raavi Amarnath Chowdary, S/o Late Ravindra Prasad,** D.No. 50-102-9/2/9, Flat No. 9, Pavan Palace, N.E Layout, Seethammadhara, Visakhapatnam-530013.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Visakhapatnam in **OA/487/2019** an amount of **Rs. 11,93,429/- (Rupees eleven lakhs ninety three thousand four hundred and twenty nine only)** along with pendentellite and future interest @ 9.15% p.a compounded with monthly rests from the date of application i.e. 21.05.2019 till realization / date of payment and the costs become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **18.08.2025** at **10:30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay :
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
6. Attention is invited to **Rule 16** of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below:

**16(1)** Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money.
**16(2)** Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.

(Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day 02nd April 2025)

**(Avasarala Anil) Recovery Officer**
**Debts Recovery Tribunal, Visakhapatnam**



सी डैक CDAC

**ADMISSION NOTIFICATION**
**C-DAC ADVANCED LEVEL DIPLOMA COURSE ON HIGH PERFORMANCE COMPUTING AND ITS APPLICATION**
For candidates belonging to SC/ST (Any Gender), Women (Any Category), EWS, General Category

HIGHLIGHTS
- Duration: 6 Months
- Mode: Offline (Physical)
- No Registration Fee
- Course Fee: ~~Rs.1,75,000~~ FREE



BENEFITS
- Industry expert guidance
- Mentoring by C-DAC experts
- A monthly stipend of 10,000/- will be provided to SC/ST/EWS/Women only
- Hands-on training session on latest technology

Last date to Apply
May 15, 2025

c-huk@cdac.in
https://c-huk.cdacb.in

CBC 06140/12/0002/2526

26-4Pg6exHMNWJQE.qxd:26-4Pg6exHMNWJQE.qxd 1/1/02 7:48 AM Page 1





నిత్యాన్నదాన ప్రసాదానికి విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

## దుర్గమ్మవారి ఆలయ స్వర్ణగోపురం పనులకు రు.5లక్షల విరాళం

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త** స్వర్ణగోపురం పనులకు రు.5లక్షల విరాళాన్ని హైదరాబాద్‌కు చెందిన టి శ్రీనివాస్ సంపత్ తమ కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం దేవాలయ అధికారులకు అందించారు. దాతలకు మరియు వారి కుటుంబసభ్యులకు దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు తదుపరి వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలందించారు. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి గుంటూరుకు చెందిన ఎం శశితేజ రు.1లక్ష 1వేయి 116ల విరాళం శుక్రవారం ఆలయాధికారులకు అందించారు. దాతకు వారి కుటుంబ సభ్యులకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు తదుపరి వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలందించారు. - భక్తిరసభరితంగా కూచిపూడి నృత్యప్రదర్శన: దుర్గమ్మవారి ఆలయంలో శుక్రవారం సందర్భంగా విజయవాడకు చెందిన శ్రీ కనకదుర్గా నృత్య కళా మందిర్ ఆచార్యులు వై అనురాధ ఆధ్వర్యంలో 22 మంది శిష్యబృందం ఆధ్యంతం భక్తిరసాన్ని ప్రదర్శిస్తూ కూచిపూడి నృత్యాన్ని అభినయించారు. వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో, ఆశీర్వచనాలందించారు.

## పొగాకు వేలం కేంద్రాలను పరిశీలించిన ఇడి

**- బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ బి.విశ్వశ్రీ**

**కందుకూరు (నెల్లూరు), ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** పొగాకు బోర్డు ఎల్లప్పుడూ రైతుల శ్రేయస్సు కోసమే పనిచేస్తుందని బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ విశ్వశ్రీ అన్నారు. శుక్రవారం ఆమె కందుకూరు పట్టణంలోని 12 వేల కేంద్రాలను పొగాకు బోర్డు సెక్రటరీ దివి వేణుగోపాల్, తేలిక నేలల ప్రాంతీయ అధికారి శ్రీ లక్ష్మణరావుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె వేలం జరిగే విధానాన్ని పరిశీలించి బయ్యర్లు రైతులకు మంచి ధరలు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా రైతులను ఉద్దేశిస్తూ వారు ప్రస్తుత మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకుని, దానికి అనుగుణంగా పొగాకును మాత్రమే తీసుకురావాలని కోరారు. వారు అంతర్జాతీయ స్థాయిలో ఉన్న పొగాకు ఉత్పత్తిని వివరించారు. పొగాకు బోర్డు ఎప్పుడూ రైతుల మంచి కోసమే పని చేస్తుందని తెలిపారు. వేలం కేంద్రాలకు వచ్చే ముందు ఒక సారి తమ పొగాకు బేళ్లను సరి చూసుకోవాలని తేమ, వేడి, షాఫ్ట్ లేకుండా చూడాలని అన్నారు. రైతు సోదరులు ఖచ్చితంగా గ్రేడింగ్ చేయాలని కోరారు. గ్రేడింగ్ సరిగా చేయకపోతే మార్కెట్ జరపడం కష్టం అని చెప్పారు. ఆ తరువాత కంపెనీ ప్రతినిధులతో మీటింగ్ నిర్వహించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని నోబిడ్‌లు తగ్గేలా చూడాలని సూచించారు. తదనంతరం పొగాకు బోర్డు సిబ్బందితో సమావేశం నిర్వహించి వేలం సజావుగా సాగడానికి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు, రైతులు, బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

## పి 4 విధానంతో అభివృద్ధి వేగవంతం సమీక్షలో ముఖ్యమంత్రి వెల్లడి

**విజయవాడ,ఏప్రిల్25,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రంలో అభివృద్ధి ప్రాజెక్టులను పీపీపీ(పబ్లిక్,ప్రైవేట్, పార్ట్‌నర్‌షిప్) విధానంలో చేపట్టేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాలు సాధించాలన్నా, పెట్టుబడులు భారీగా రావాలన్నా పీపీపీ విధానమే మార్గమని చెప్పారు. సంస్కరణల్లో భాగంగా తగంలో పీపీపీ విధానాన్ని ప్రవేశపెట్టి మంచి ఫలితాలు రాబట్టామని సిఎం గుర్తు చేశారు. గురువారం సచివాలయంలో పీపీపీ విధానాన్ని విస్తృతం చేసే అంశంపై అధికారులతో ఆయన సమీక్షించారు. జాతీయ రహదారులను అనుసంధానించేలా రహదారుల నిర్మాణం చేపట్టడంలో పాటు పోర్టులు, వైద్యరంగం, పర్యాటకం, మౌలిక సదుపాయాల కల్పనలో పీపీపీ విధానానికి ప్రాధాన్యతనివ్వాలి. ప్రభుత్వం చేస్తున్న మొత్తం వ్యయంలో మూలధన వ్యయం వాటా మరింత పెంచేందుకు అది దోహదపడుతుంది. ఇండియా ఇన్‌ఫ్రాస్టక్చర్ ప్రాజెక్ట్ డెవలప్‌మెంట్ ఫండ్ ద్వారా రాష్ట్రాలు పీపీపీ ప్రాజెక్టులను రూపొందించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. భూ కేటాయింపులు, అనుమతుల్లో ఆలస్యం, వివాదాలు పరిష్కరించక పోవడం వంటి ఇబ్బందులను అధిగమించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. +రాష్ట్రంలో 1422 కిలోమీటర్ల మేర 20 రహదారులను పీపీపీ పద్దతిలో చేపట్టేందుకు డీపీఆర్‌లు సిద్ధమయ్యాయి. సాధ్యాసాధ్యాలను బట్టి వీటిని 8,893 కిలోమీటరుల పెంచడంపై దృష్టి పెట్టాలన్నారు. నూతన ప్రాజెక్టుల నిర్మాణం, ఆవిష్కరణలకు ఎన్ఏబీఎఫ్‌డీ, ఎన్ఐఐఎఫ్ క్రిందా వివిధ సంస్థల సహాయం కోరడం. ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ఖనిజ వనరులను నిర్వహిస్తే అదనంగా రూ.9వేల కోట్ల ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. పరిశ్రమలకవసరమయ్యే మౌలిక వసతుల కల్పనకు ఏపీఐఐసీ మద్దతుతో రూ.5వేల కోట్ల రుణాల సేకరణ లక్ష్యంగా ఉండాలన్నారు. సుస్థిర ఆదాయాన్ని పెంచుకునేందుకు రాజధానిని అభివృద్ధి చేయడం. తీరప్రాంతాన్ని సద్వినియోగం చేసుకునేలా పర్యాటకం, లాజిస్టిక్స్ రంగాలను ప్రోత్సహించడంపై దృష్టి పెట్టాలన్నారు.

## ఉగ్రదాడిలో బలైన మధుసూధన్ కుటుంబానికి అండగా ఉంటాం

### ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక సలహాదారు జి.సతీష్‌రెడ్డి

**కావలి (నెల్లూరు), ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** ఉగ్రదాడిలో బలైన మధుసూధన్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని, ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక సలహాదారు జి.సతీష్‌రెడ్డి తెలిపారు. ఉగ్రవాదుల దాడిలో బలైన సోమిశెట్టి మధుసూధన్ కుటుంబాన్ని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డితో కలిసి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశం నిర్వహించి సతీష్‌రెడ్డి మాట్లాడారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఎప్పటికప్పుడు మధుసూధన్ కుటుంబ యోగక్షేమాలు తెలుసుకుంటూ ఉన్నారని తెలిపారు. తానుకూడా దాడి సంఘటన, వారి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకుని ధైర్యం చెప్పడం జరిగిందన్నారు. గత కొద్దిరోజులుగా అందరూ కూడా ప్రభుత్వం నుంచి వస్తూ ఉన్నారన్నారు. మంత్రులు వచ్చి పరామర్శించి వెళ్లడం కూడా జరిగిందన్నారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి ఇక్కడే ఉండి అన్ని విషయాలు చూసుకుంటున్నారన్నారు. వైద్యులను నిరంతరం వారికి అందుబాటులో ఉంచుతూ వారి ఆరోగ్యంపై శ్రద్ధపెట్టడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లోకూడా మధుసూధన్ కుటుంబానికి ఏ రకమైనటువంటి సహాయం కావాలి, ప్రభుత్వంతో మాట్లాడి ఎలాంటివి చేయవచ్చో వాటిని కూడా చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నుండి అందవలసిన అన్ని సహాయసహకారాలు అందేలా చూస్తామన్నారు. అనంతరం కావలి ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు. మధుసూధన్‌రావు మరణం కావలి పట్టణానికి శోకాన్ని మిగిల్చిందన్నారు. ఆ కుటుంబాన్ని ఏ విధంగా ఆదుకోవాలో ఆ విధంగా తప్పకుండా ఆదుకోవడం జరుగుతుందన్నారు. వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గురించి బయటకు తీసుకువచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నారన్నారు. మధుసూధన్ కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, బిజెపి జిల్లా టెలికాం సభ్యుడు కుట్టుబోయిన బ్రహ్మానందం, బిజెపి



కావలి నియోజకవర్గ కన్వీనర్ సివిసి సత్యం, జనసేన జిల్లానేత సమ్మన వెంకట సుబ్బయ్య, జియస్‌టి సభ్యుడు, బిజెపినేత అమరా వెంకటసుబ్బారావు, కావలి మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, మాజీ ఎంసి డైరక్టర్ తిరివీధి ప్రసాద్, టిడిపినేత నేరెళ్ల శేఖర్, కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బల్లా ప్రసాద్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉగ్రదాడులను నియంత్రించడంలో మోడీ ప్రభుత్వం విఫలం - పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**విజయవాడ,ఏప్రిల్25,ప్రభాతవార్తప్రతినిధి:**భారత రాజ్యాంగ సంరక్షణ కోసం తమ పార్టీ నేతలు ఉద్యమిస్తున్నామని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. బీజేపీ మత రాజకీయాల కోసం ఉగ్రదాడి ఘటనను వాడుకుంటుందన్నారు. ఇది చాలా బాధాకరమని చెప్పారు. అక్కడ ముస్లింలను కూడా చంపేశారన్నారు. అది హిందువులపైన దాడిగా ఎలా చెబుతారని ప్రశ్నించారు. ఆ ప్రాంతం చాలా సురక్షితంగా ఉందని.. మోదీ బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రచారం చేసుకున్నారని గుర్తుచేశారు. వారి మాటలు నమ్మి వెళ్లినందుకు అమాయకులు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. మరి ఈ విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. రాజ్యాంగ పరిరక్షణకు



తమ పార్టీ ఉద్యమిస్తుందన్నారు. ఈ నెల 9వ తేదీన అహ్మదాబాద్‌లో కాంగ్రెస్ న్యాయపథ్‌పై నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఏపీలో ఈ న్యాయపథ్ ద్వారా వాస్తవాలను ప్రజలకు వివరిస్తామని అన్నారు. బీజేపీ సొంత రాజ్యాంగం అమలు చేస్తూ ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. ఏపీసీసీ ఎగ్జిక్యూటివ్ సమావేశం శుక్రవారంవిజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో షర్మిల, కాంగ్రెస్ జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా షర్మిల మీడియాతో మాట్లాడుతూ... అన్నివర్గాల వారికి సమాన న్యాయం చేయాలనేది కాంగ్రెస్ సిద్ధాంతని ఉద్ఘాటించారు. 50 శాతం రిజర్వేషన్ ఎత్తి వేసి.. అవసరమైన మేరకు అమలు చేయాలని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమంగా తాము ప్రజల్లోకి వెళ్తామని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమంగా తాము ప్రజల్లోకి వెళ్తామని అన్నారు. ఉగ్రవాదుల దాడులను నియంత్రణ చేయడంలో మోదీ ప్రభుత్వం విఫలమైందని ఆరోపణలు చేశారు. పర్యాటకులు చనిపోతుంటే.. అక్కడ ఉన్న భద్రత దళాలు ఏమయ్యాయని ప్రశ్నించారు.

## పహల్గాం హంతకులను గుర్తించి కాల్చివేయాలి : మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**విజయవాడ,ఏప్రిల్ 25,ప్రభాతవార్తప్రతినిధి:**కశ్మీర్ లోని పహల్గాం లో దారుణ మారణకాండ సృష్టించిన ఉగ్రదాడిపై రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తీవ్రంగా స్పందించారు. పహల్గాం లో అమాయకుల ప్రాణాల ను బలిగొన్న ఉగ్రవాదులను గుర్తించి కాల్చి పారేయాలని అన్నారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలో మీడియాతో మంత్రి మాట్లాడారు. దేశంలో పుట్టిన ప్రతి భారతీయుడు పహల్గాం లో జరిగిన దుశ్చర్యను ఖండించాలని, దారుణాతి దారుణంగా అరాచకం సృష్టించిన ఉగ్రవాదులకు నిలయమైన పాకిస్తాన్ పై చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో చల్లని ప్రాంతమైన కశ్మీర్లో సంతోషంగా, సుఖంగా, కుటుంబ సభ్యులతో ఆహ్లాదంగా గడిపేందుకు వెళ్లిన వారిని టార్గెట్ చేసి చంపడం దుర్మార్గమని అన్నారు. ఎన్నో ఆశలతో వివాహ బంధంలోకి , కొత్తగా పెళ్లి చేసుకున్న వారి ని కూడా చంపడం నీచాతి నీచమని అన్నారు. మతం పేరు చెప్పి, కులం పేరు చెప్పి చంపడం భారతదేశంలో ఎప్పుడూ అలాంటి సంస్కృతి లేదని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. నేరస్తులకు మతం ఉండదని, ఏ మతానికి చెందిన వారైనా, ఏ సొసైటీ కి చెందిన వారైనా ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడితే తీవ్రంగా స్పందించి ఉగ్రవాదులపై చర్యలు తీసుకోవాల్సిందేనని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు.

## రాష్ట్ర డిజిపీతో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి కీలక భేటీ

**విజయవాడ, ఏప్రిల్ 25,ప్రభాతవార్తప్రతినిధి:** గంజాయి వంటి మాదక ద్రవ్యాల వినియోగం విరివిరిగా తగ్గించేందుకు సరైన పర్యవేక్షణ, నిఘాతో వ్యూహాత్మక కార్యచరణతో వ్యవహరించాలని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కోరారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ ) అధికారిక కార్యాలయంలో డీజీపీ హరీశ్ గుప్తాతో రాష్ట్ర



రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు సమావేశమైయ్యారు. మాదక ద్రవ్యాలు, గంజాయి ప్రభావంతో యువత నిర్వీర్యమవుతున్న విషయంపై చర్చించారు. మద్యం మత్తులో యువత అనేక అరాచకాలకు పాల్పడుతున్నారన్నారు. యువతను ఈ దుష్ప్రభావం నుంచి తప్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన "ఈగిల్" సంస్థ వేగంగా పనిచేయాలన్నారు. పలు అంశాలపైన డీజీపీతో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి చర్చించారు. సామాన్యుల జీవితాలు, కుటుంబాలు నాశనం కాకుండా యువతతో పాటు ముక్కుపచ్చలారని విద్యార్థులు, చిన్నారులను ఈ డ్రగ్స్ మహమ్మారి బారిన పడకుండా ఉజ్వల భవిష్యత్తును ఏర్పాటు చేసుకునే విధంగా పోలీస్ ఉన్నతాధికారులు కార్యాచరణ చేపట్టాలని, ప్రత్యేకంగా అన్నమయ్య జిల్లాలో ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు, అనంతరం ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఈగిల్) (ఐజి) రవికృష్ణ గారిని కలిసి రాయచోటి నియోజక వర్గంలో ఈగిల్ దళం కార్యాచరణ ప్రణాళిక అంశాలపై మంత్రి రాంప్రసాద్ రెడ్డి చర్చించారు.

## ఐపిఎస్ అధికారి పి.జాషువా కేసు 30కి వాయిదా

**విజయవాడ,ఏప్రిల్25,ప్రభాతవార్తప్రతినిధి:** స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించి డబ్బు వసూలు చేశారని ఎసిబి నమోదు చేసిన కేసును కొట్టేయాలంటూ ఐపిఎస్ అధికారి పి.జాషువా దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ ఈ నెల 30కి వాయిదా పడింది. ఆయన తరఫున సీనియర్ న్యాయవాది సూర్యనారాయణ చేసిన వాదనలు గురువారం పూర్తయ్యాయి. తదుపరి విచారణ వరకు పిటిషనర్‌పై ఎసిబి కఠిన చర్యలు తీసుకోరాదన్న అభ్యర్థనను తోసిపుచ్చింది. క్వాష్ పిటిషన్‌లో ఆ తరహా ఉత్తర్వులు ఇవ్వలేమని, ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకోవచ్చునని చెప్పింది. ఎసిబి తరఫు వాదనలు ఈ నెల 30న విచారిస్తామని జస్టిస్ తల్లాప్రగడ మల్లికార్జునరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఎలాంటి ప్రాథమిక విచారణ లేకుండా విజిలెన్స్ నివేదికను ప్రాతిపదికగా చేసుకుని కేసు నమోదు చెల్లదని పిటిషనర్ తరుపు న్యాయవాది వాదనలు వినిపించారు.

## ఎస్వీయూ ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ పై బదలీ వేటు

తిరుపతి విద్య, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : ఎస్వీయూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎం దామ్లానాయక్ పై వర్సిటీ అధికారులు బదిలీ వేటు వేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయనను వర్సిటీ ఇంజనీరింగ్ విభాగానికి బదిలీ చేస్తూ రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీ చేశారు. వారం రోజుల పాటు సెలవులో ఉన్న దామ్లానాయక్ పై వేటు వేయడంపై సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. డిగ్రీ 2వ, 4వ సెమిస్టర్ పరీక్షలకు సంబంధించి హాల్టికెట్ల జారీలో జరిగిన గందరగోళంతోనే



ఆయనపై అధికారులు వేటు వేశారనే వార్తలు వర్సిటీలో హల్చల్ చేస్తున్నాయి. ప్రభుత్వ ఆన్లైన్ సంస్థ జ్ఞానభూమి పోర్టల్ సాంకేతిక లోపంతోనే హాల్ టికెట్ల జారీలో తప్పులు దొర్లయాని ఇది వర్సిటీ ఉద్యోగులకు సంబంధంలేని విషయవంని ఉద్యోగులు వాపోతున్నారు. ఈ విషయాన్ని సైతం అధికారులు తేల్చిన చెప్పిన విషయం విధితమే. అయితే సెలవులో ఉన్న ఆయనపై హుటా హుటిన బదిలీ వేటు వేయడం వెనుక ఆంతర్యమేమిటో అర్థం కాలేదని ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. - నూతన కంట్రోలర్ గా రాజమాణిక్యం ఎస్వీయూ ఇంజనీరింగ్ విభాగంలో డిప్యూటీ రిజిస్ట్రార్గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ బి రాజమాణిక్యంను నూతన కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ గా అధికారులు నియమించారు. వచ్చేనెల 3లోపు బాధ్యతలు తీసుకోవాలని ఆ ఉత్తర్వులు పేర్కొన్నారు.

## సిబిఐ పేరిట సైబర్ నేరగాళ్లు 30లక్షలు స్వాహా..

**కొత్తపేట, ఏప్రిల్ 25:ప్రభాతవార్త** సిబిఐ పేరుతో గుర్తు తెలియని వ్యక్తులు రిటైర్డ్ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ ఉద్యోగినిని మోసం చేసి రూ.30 లక్షలు కాజేసిన వైనం అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలో కలకలం రేపింది. కొత్తపేట న్యూ బ్యాంకు కాలనీకి చెందిన కొయ్యే సత్యవతి రిటైర్డ్ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ గా పనిచేస్తూ గత ఏడాది మార్చిలో రిటైర్ అయ్యారు. ఆమె భర్త శ్రీనివాస్ డి.ఆర్.డి.ఏ ఉద్యోగిగా పనిచేసి కొన్నేళ్ల క్రితం రిటైర్ అయ్యారు ద్దరూ కొత్తపేట న్యూ బ్యాంకు కాలనీలోని ఇంటి వద్దనే ఉంటుండగా వారి ఇద్దరి కుమారులు లండన్, విజయవాడల్లో ఉంటున్నారు. కుమార్తె, అల్లుడు రాజోలులో ఉంటున్నారు. ప్రభుత్వం నుంచి ఇటీవల సత్యవతి అకౌంట్ కి రిటైర్మెంట్ కు సంబంధించిన సొమ్ము జమ అయ్యింది. ఇంట్లో ఈ వృద్ధ దంపతులు మాత్రమే ఉంటున్న నేపథ్యంలో ఈనెల 16వ తేదీన సత్యవతి మొబైల్ నెంబర్ కు గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి మీపై సిబిఐ అరెస్ట్ వారెంట్ ఉందని బెదిరించారు. ఇలా తరచూ ఫోన్ చేసి బెదిరిస్తూ రూ.30 లక్షలు పంపిస్తే నీ మీద అరెస్టు వారంటూ లేకుండా చేస్తామని నమ్మించి బ్యాంకు అకౌంట్ వివరాలు ఇచ్చారు. దీంతో భయపడిన సత్యవతి ఈ విషయం ఎవరికీ చెప్పకుండా ఈనెల 22వ తేదీన తమ బ్యాంక్ అకౌంట్ నుంచి ఆర్.టి.జి.ఎస్ ద్వారా వారు ఇచ్చిన అకౌంట్ కు రూ.30 లక్షలు మనీ ట్రాన్స్ఫర్ చేసారు. ఆ తర్వాత వారి ఫోన్లు పనిచేయకపోవడంతో తమ కుమారుడి సూచన మేరకు పోలీసులకు ఫిర్యాదు చేసారు. దీనిపై కొత్తపేట ఎస్సై జి సురేంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బోరుగడ్డ అనిల్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

**విజయవాడ,ఏప్రిల్25,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ నాయకుడు బోరుగడ్డ అనిల్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. బోరుగడ్డకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. తనపై ఉన్న అన్ని కేసుల్లో బెయిల్ ఇవ్వాలని కోరుతూ బోరుగడ్డ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీనిపై శుక్రవారం సుప్రీంలో విచారణ జరిగింది. జస్టిస్ బి వి నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. దీనిపై హైకోర్టులోనే తేల్చుకోవాలని సుప్రీం కోర్టు తేల్చిచెప్పింది. నకిలీ పత్రాలు సమర్పించి గతంలో బెయిల్ పొందినందుకు ఈ కేసును హైకోర్టే తేల్చుతుందని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో పాటు మంత్రి నారా లోకేష్ , జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై అసభ్య పదజాలంతో దూషించిన కేసులో బోరుగడ్డను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించి ఇటీవల హైకోర్టు కొన్ని వ్యాఖ్యలు కూడా చేసింది. బోరుగడ్డను కొంతకాలం జైలులోనే ఉంచాలని, ఎలా ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారు అని ప్రశ్నించింది ధర్మాసనం. నకిలీ పత్రాలు సమర్పించి బెయిల్‌పై బయటకు వచ్చారంటూ బోరుగడ్డ బెయిల్ రద్దు చేయాలంటూ ఇటీవల పోలీసులు పిటిషన్ వేశారు. ఈ నేపథ్యంలో తనపై నమోదైన అన్ని కేసుల్లో బెయిల్ ఇవ్వాలంటూ బోరుగడ్డ అనిల్ సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. జస్టిస్ బి వి నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ జరిగింది. అయితే అంశాన్ని హైకోర్టులోనే తేల్చుకోవాలని, నకిలీపత్రాలు సమర్పించి గతంలో బెయిల్ పొందినందున ఈ కేసును హైకోర్టులోనే తేల్చుకోవడం మంచిదని సుప్రీం కోర్టు ధర్మాసనం అభిప్రాయపడుతూ బోరుగడ్డకు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది.

## జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థుల విజయభేరీ

**ఓపెన్ కేటగిరిలో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ హైదరాబాద్ విద్యార్థిదే**

**100లోపు 10 ర్యాంకులు కూడా భాగ్యనగర్ విదార్థులవే**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 25:** లక్షలాది మంది విద్యార్థులు రాసిన జెఈఈ-మెయిన్ 2025 పరీక్షలో దేశం గర్వించేలా టాప్ ర్యాంకులు సాధించి శ్రీచైతన్య హైదరాబాద్ విద్యార్థులు సంచలన రికార్డ్ సాధించారు. ఒక్క హైదరాబాద్ నుంచే 300కి 300 మార్కులుతో ఓపెన్ కేటగిరీలో ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించిన వంగా అజయ్‌రెడ్డి శ్రీచైతన్య విద్యార్థే. అంతేగాక ఓపెన్ కేటగిరిలో ఆలిండియా టాప్ 100లోపు 10 ర్యాంకులు, ఓపెన్ కేటగిరీలో ఆలిండియా టాప్ 500లోపు 31 ర్యాంకులు సాధించింది ఒక్క శ్రీచైతన్య హైదరాబాద్ విద్యార్థులే. అదే విధంగా వివిధ కేటగిరీల్లో 100లోపు 46 ర్యాంకులు ఒక్క శ్రీచైతన్య హైదరాబాద్ విద్యార్థులే సాధించారు. భారత దేశంలోనే తెలంగాణను ఉన్నత శిఖరంలో నిలిపింది మన శ్రీచైతన్య హైదరాబాద్ విద్యార్థులేనని శ్రీచైతన్య విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మశ్రీ తెలియజేశారు.


గత మూడు సంవత్సరాలుగా జెఈఈ మెయిన్‌లో 300/300 మార్కులతో ఓపెన్ కేటగిరిలో ఆలిండియా నంబర్ వన్ ర్యాంకులు సాధిస్తూ తిరుగులేని అధిపత్యాన్ని కొనసాగిస్తున్న శ్రీచైతన్య హైదరాబాద్ విద్యార్థులు తెలంగాణ ఖ్యాతిని దశదిశలా చాటుతున్నారని ఆమె అన్నారు. శ్రీచైతన్య హైదరాబాద్ విద్యార్థులు ఇంతటి ఘన విజయాలు సాధించడానికి కారణమైన శ్రీచైతన్య అనితర సాధ్యమైన ప్రోగ్రాములు, మైక్రో షెడ్యూల్స్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్, ఇన్ఫినిటీ లెర్న్, ఆన్‌లైన్ యాప్‌చ, దేశంలో నిరంతరం శ్రమించే టాప్ ఫ్యాకల్టీ వల్లే ఇంతటి ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. శ్రీచైతన్య హైదరాబాద్ రెసిడెన్షియల్ విద్యార్థులు తమకు పోటీయే లేదని జెఈఈ మెయిన్-2025 ఫలితాలతో మరోసారి నిరూపించారని ఆమె హర్షం వ్యక్తం చేశారు.



## అండమాన్ నికోబార్ దీవుల్లో తెలుగుదేశం కూటమి విజయం

**విజయవాడ ఏప్రిల్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** అండమాన్ నికోబార్ దీవుల్లో భారతీయ జనతాపార్టీ, తెలుగుదేశం పార్టీ కూటమి విజయం సాధించింది విజయపురం మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా తెలుగుదేశం పార్టీకి చెందిన ఎస్.షాహుల్ హమీద్ ఎన్నికయ్యారు. టీడీపీ కేంద్ర కార్యాలయం నేడు ఒక ప్రకటన రూపంలో ఈ విషయం వెల్లడించింది. మున్సిపాలిటీకి 2022-23 లో నిర్వహించిన ఎన్నికల్లో ఏ పార్టీకి ఆధిక్యం లభించని కారణంగా భాజపా, తెదేపా సభ్యులు కూటమిగా ఏర్పడి ఏడాదికి ఒకరు చొప్పున ఛైర్‌పర్సన్‌గా ఉండాలని ఒప్పందం కుదుర్చుకున్నారు. మొదటి ఏడాది భాజపా, రెండో ఏడాది తెదేపా సభ్యుడు ఛైర్‌పర్సన్‌గా ఉన్నారు. మూడో ఏడాది మారిన రాజకీయ పరిణామాల్లో కాంగ్రెస్ సభ్యుడు ఛైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. ఈసారి నిర్వహించిన ఎన్నికల్లో భాజపాతో పాటు స్వతంత్ర సభ్యుడి మద్దతుతో తెదేపా సభ్యుడు హమీద్ ఛైర్‌పర్సన్‌గా గెలుపొందారు. మొత్తం 24 ఓట్లలో హమీద్ 15 ఓట్లు సాధించి ప్రస్తుత మున్సిపల్ ఛైర్‌పర్సన్ సుదీప్ రాయ్ శర్మ ను ఓడించారు. ఇక్కడ మున్సిపల్ చట్టం ప్రకారం ఏ పార్టీకి ఆధిక్యం ఉన్నా లేకపోయినా ఛైర్‌పర్సన్ స్థానానికి ఏటా ఎన్నికలు నిర్వహిస్తారు. హమీద్ విజయానికి ఎంతో కృషి చేసిన తెదేపా జాతీయ ఉపాధ్యక్షుడు, అండమాన్ రాష్ట్ర ఇన్‌ఛార్జి వి.మాధవనాయుడు, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు అజోయ్ బైరాగి ఎన్నికల కమటీ సభ్యులకు అండమాన్ నికోబార్ రాష్ట్ర తెదేపా అధ్యక్షుడు ఎస్.మాణిక్యరావు యాదవ్ ధన్యవాదా తెలిపారు. ప్రజా సంక్షేమమే ఎజెండాగా తెదేపా పనిచేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.


## ఎన్‌టిఆర్ జిల్లా రాజకీయ పరిస్థితులు గురించి సిఎంకు మాజీమంత్రి నెట్టెం రఘురామ్ నివేదన



**జగ్గయ్యపేట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లాలో నెలకున్న రాజకీయాలు, ప్రజలు ఎదుర్కొంటున్న పలు ప్రాధాన్యతతో కూడిన సమస్యల గురించి అధ్యయనం చేసిన ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును వెలగపూడి సచివాలయంలో నేరుగా కలుసుకుని నివేదించారు. సమస్యల పరిష్కార మార్గాల గురించి ఇరువురు చర్చించారు. ఈమేరకు రఘురామ్ మీడియాకు వివరాలు వెల్లడిస్తూ తాను నివేదించిన అంశాల సమాచారం తెలిపారు. జగ్గయ్యపేట మండల పరిధిలోని తెలంగాణా సరిహద్దు గ్రామమైన ముక్త్యాల గ్రామం వద్ద కృష్ణానదిపై నిర్మాణమవుతున్న బ్రిడ్జికి తెలంగాణాలోని ఖమ్మం నుండి జగ్గయ్యపేట ప్రాంతంలోని గంద్రాయి, జగ్గయ్యపేట, ముక్త్యాల వరకు ఖమ్మం నేషనల్ హైవేకి అనుసంధానంచేస్తారు.

## జాతీయ విద్యావిధానంతో సవాళ్లను ఎదుర్కేనేలా తోడ్పాటు

తిరుపతి, ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి: ప్రవేశం, సమానత్వం, నాణ్యత, అందుబాటు బాధ్యత ఐదు ప్రధాన సూత్రాల ఆధారంగా రూపుదిద్దుకున్న జాతీయ విద్యావిధానం(ఎన్ఇపి)2020 అని తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం డీన్ ఆచార్య పి.విజయలక్ష్మి తెలిపారు. ఈ విధానంలో భవిష్యత్తులో జాతీయ, ప్రపంచస్థాయి సవాళ్ళను ఎదుర్కొనే విధంగా యువ మేధావులను సిద్ధం చేయడానికి తోడ్పడుతుందని ఆమె అన్నారు. పద్మావతి మహిళ విశ్వవిద్యాలయంలో అధ్యాపకులు అందరూ లైఫ్‌స్కిల్స్ ఎడ్యుకేషన్‌లో శిక్షణ పొందారని, కొత్తగా చేరే విద్యార్థులందరికీ మొదటి సెమిస్టర్‌లోనే లైఫ్ స్కిల్స్‌పై అవగాహన కల్పించి, అర్థవంతమైన జీవితాన్ని గడిపే వ్యక్తులుగా తయారుచేస్తామన్నారు. తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయంలో రెండురోజుల సిబిఎస్ఇ పాఠశాలల ప్రిన్సిపాళ్ళకు జాతీయస్థాయి ఎక్స్‌పోజర్ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి పద్మావతి వర్సిటీ స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ హ్యూమానిటీస్ మేనేజ్‌మెంట్ డీన్ ఆచార్య విజయలక్ష్మి, స్కూల్ ఆఫ్ సైన్సెస్ డీన్ ఆచార్య టి.సుధ పాల్గొని విశ్వవిద్యాలయంలో విద్యతోబాటు చేపడుతున్న వివిధ కార్యక్రమాలు పరిశోధన, సామాజికసేవ, ఇంటర్న్‌షిప్ ప్రాజెక్టులు, ఇండక్షన్‌ప్రోగ్రామ్స్, కెరీర్ కౌన్సిలింగ్ తితర అంశాలను గురించి వివరించారు. ఎన్ఇపి కోఆర్డినేటర్ ఆచార్య టిజి అముదవల్లీ పాఠశాల విద్యలో ఎన్ఇపి 2020 కాగ్నిటివ్ నైపుణ్యాల అభివృద్ధిపై మాత్రమేగాకుండా సామాజిక, బావోద్వేగ నైపుణ్యాలపై గట్టి పట్టుదలతోఉందని అన్నారు.



# నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాక

**విశాఖపట్నం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శనివారం నగరానికి రానున్నారు. ఉదయం 10 గంటలకు తాడేపల్లి మండలం, గుంటూరు నుంచి బయల్దేరి 10.30 గంటలకు విజయవాడ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడ నుంచి 10.40 బయల్దేరి విమానంలో11.25కు విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరు కుని 11.35కు శ్రీకాకుళం జిల్లాలోని బుడగట్లపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్‌కు చేరుకుంటారు. 11.55 వరకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశ మౌతారు. 12.25గంటలకు బయల్దేరి బుడగట్లపాలెం అమరావతిలో గల అవరావతి ఆలయంను సందర్శించి మత్స్యకారులతో వారి పనిప్రదేశంలో సమావేశం అవుతారు. 1.45గంటలకు రోడ్డుమార్గం గుండా బుడ గట్లపాలెంలో ప్రజా వేదికలో పాల్గొని అక్కడ వారు ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను సందర్శిస్తారు. 3.45 గంటలకు హెలికాప్టర్‌లో శ్రీకాకుళం వెళ్తారు. అక్కడి నుంచి 5.45కు బీచ్‌రోడ్డులో గల నేవల్‌కోస్ట్‌బాటరీకి చేరుకుంటారు. విశాఖ ఆంధ్రా మెడికల్ కాలేజీకి చేరుకుని కార్యక్రమంలో పాల్గొంటారు. 6.55 గంటలకు అక్కడ నుంచి 8వ పేజీలో

జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో

# జనసేన పార్టీ ఎమ్మెల్యేలు సమావేశం



8లో

ఆర్థిక రాజధాని ప్రమాణాలకు అనుగుణంగా

# విశాఖను తీర్చిదిద్దాలి

మాస్టర్ ప్లాన్ రోడ్లు, ప్రాజెక్టులను త్వరితగతిన పట్టాలెక్కించాలి.. టిడ్కో ఇళ్ల మంజూరు, రిజిస్ట్రేషన్ ప్రక్రియల్లో అవకతవకలపై విచారణ జరిపించాలి.. సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా తాగునీటి ఎద్దడి రాకుండా జాగ్రత్తపడాలి ..విశాఖపట్టణం జిల్లా సమీక్ష మండల సమావేశంలో ఇన్ఛార్జి మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి .. భాగస్వామ్యమైన ఎంపీ, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, జేసీ, వీఎంఆర్డీఏ కమిషనర్, ఇతర అధికారులు



8లో

# వెలుగు నింపిన చేయూత

దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి -జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి -దివ్యాంగులకు రూ. 49.01 లక్షల విలువైన ఉపకరణాల పంపిణీ



8లో

# భార్య భర్తలు దారుణ హత్య

-రాశాలమ్మ కాలనీలో సంఘటన

8లో

# చంద్రమౌళి అంతిమయాత్రలో పాల్గొన్న నాయకులు



8లో

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, సీపీ

**విశాఖపట్నం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**

శనివారం జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన ఉన్న నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి పరిశీలించారు. శ్రీకాకుళంలో జరిగే మత్స్యకార సేవ పథక నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేరుగా బీచ్ రోడ్లో ఉన్న కోస్టల్ బ్యాక్టరీకి హెలికాప్టర్ ద్వారా చేరుకుంటారు. అక్కడ నుంచి ఆంధ్రా మెడికల్ కాలేజీకి వెళ్లి ఆంధ్రా మెడికల్ కాలేజీ అలుమ్ని ఆధ్వర్యంలో నిర్మించిన సెంటినరీ భవనాన్ని ప్రారంభిస్తారు. అనంతరం రోడ్ మార్గం ద్వారా ఎయిర్పోర్ట్‌కు అక్కడ నుంచి వాయుమార్గం ద్వారా అమరావతి చేరుకుంటారు. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం సంబంధిత ఏర్పాట్లను సీపీతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. అధికారులకు, సిబ్బందికి తగిన ఆదేశాలు జారీ చేశారు.



అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్

# స్టీల్ ప్లాంట్ పనులు త్వరలో ప్రారంభం

దేశంలో అతి పెద్ద గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్టు ఇదే -కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమ శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ




8లో

# ఉగ్రదాడికి నిరసనగా గీతంలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ



8లో

కేంద్ర ప్రభుత్వం పథకాల లబ్ధి

# సామాన్యులకు చేరుకోవాలి

దిశ కమిటీ సమావేశంలో శాఖల వారీగా సమీక్షించిన ఎంపీ.,సి.ఎమ్.రమేష్ -సమావేశంలో పాల్గొన్న స్పీకర్ అయ్యన్న, హెూం మంత్రి అనిత, ఎమ్మెల్యేలు




11లో

# ఉగ్రవాది దాడిలో మృతి చెందిన మృతులకు నివాళులు.. అద్దురోడ్‌లో శాంతి ర్యాలీ!



8లో

# ఎంపీలు, ఎమ్మెల్యేలకు చందనోత్సవం దర్శనం ఫ్రీ



**సింహాచలం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**

శ్రీ వరహా లక్ష్మీ నరసింహ స్వామి చందనోత్సవమునకు పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, ఐఏఎస్‌లకు చందనోత్సవం దర్శనంకు స్వయంగా వచ్చే వారికి ఫ్రీ ఉచిత టికెట్లను ఇవ్వాలని దేవస్థానం యాజమాన్యం ప్రతిపాదించింది. వారు సిఫారసు వారికి మాత్రం టికెట్టు తప్పనిసరిగా కోవాలని నిర్ణయించారు. అయితే ఎమ్మెల్యే ఎంపీ, ఐఏఎస్‌లకు టికెట్ లేకుండా ఫ్రీగా దర్శనానికి పంపాలన్న ప్రతిపాదనపై విమర్శలు వస్తున్నాయి. తిరుమలలో ఎంతటి విఐపి అయినా టికెట్ తీసుకోవాల్సిందే అదే నిబంధన సింహాచలంలో ఎందుకు పాటించారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి

# పోలీసులు కళ్ళు కప్పి రిమాండ్ ఖైదీ పరార్

**ఆరిలోవ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**

విశాఖ కేంద్రకారాగారంలో రిమైండ్ ఖైదీగా ఉన్న పూడి వంశీ (20) జైల్ సిబ్బంది నుండి తప్పించుకొని పరారయ్యాడు. జైల్ సూపరింటెం డెంట్ మహేష్ బాబు తెలిపిన వివరాలు ప్రకారం ఆరిలోవ టి. ఐ.సి పాయింట్లో ఉంటున్న వంశీ చోరీ కేసులో నిందితుడు. రిమాండ్ ఖైదీగా శిక్ష అనుభవిస్తున్న వంశీ శుక్రవారం కోర్టు వాయిదా నిమిత్తం విశాఖ కోర్టుకు హాజరై అనంతరం వాహనం ఎక్కే క్రమంలో ఎస్కార్ట్స్ కళ్ళు కప్పి తప్పించుకున్నాడు. దీంతో ఎస్కార్ట్స్ కంగారుపడి వెతికిన ఫలితం లేకపోయింది. ఇతను ఆచూకీ నిమిత్తం జైల్ సిబ్బంది టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.



# కెకె రాజుకి శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ శ్రేణులు





విశాఖపట్నం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులుగా నియమితులయిన కె కె రాజు ని సీతమ్మధార లో గల క్యాంప్ కార్యాలయంలో 24, 43, 45, 55వ వార్డుల నుంచి పలువురు వైసీపీ నాయకులు వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు. ఈసందర్భంగా వారు కె కె రాజు ఆధ్వర్యంలో వైసీపీ కి పూర్వవైభవం తీసుకువస్తారని ఆ నమ్మకం మాకు ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు

## నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాక

7వ తరువాయి ..

బయల్దేరి 7.15కు విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు.అక్కడ నుంచి 8.10కి విజయవాడ ఎయిర్‌పోర్టుకు చేరుకుని 8.50కి గుంటూరు తాడేపల్లి, ఉండవల్లిలో గల నివాసానికి చేరుకుంటారని ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి ఆర్.కృష్ణ కపార్థి తెలిపారు.

## ఉగ్రవాది దాడిలో మృతి చెందిన మృతులకు నివాళులు..

నక్కపల్లి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



జమ్ము కాశ్మీర్‌లోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని ఖండిస్తూ జనసేన పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పాయకరావుపేట నియోజకవర్గం పరిధిలో ఉన్న ఎస్. రాయవరం మండలం అడ్డు రోడ్డు జంక్షన్ వద్ద మృతులకు ఘనంగా నివాళి అర్పిస్తూ శుక్రవారం మధ్యాహ్నం శాంతి ర్యాలీ నిర్వహించారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్త ఆధ్వర్యంలో ఈ దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇటువంటి పిరికిపంద చర్యలు మానుకోవాలని హితవు పలికారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేస్తూ మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఉగ్రవాద దాడిని ఖండించాలని కోరుతూ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు జనసేన పార్టీ నాయకులు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్ మాట్లాడుతూ ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించారు. దాడులకు పాల్పడిన వాడిని వదలకూడదని, మన దేశాన్ని మనం కాపాడుకుందాం అని, అందుకు ప్రతి ఒక్కరు ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి ఆకేటి గోవిందరావు, సహాయ కార్యదర్శి కురందాసు అప్పలరాజు, శానాపతి బాబూరావు (మాస్టారు), పాము గణేష్, యలమంచిలి చంద్ర రావు, పిక్కి స్వామి, బత్తిన గోవిందరావు, రాజు బంగారి, బాలేపల్లి ఏసు దమ్ము రాజు, అప్పికొండ లోవ రాజు, శీను, సూరిబాబు, రమేష్, కోన దుర్గ ప్రసాద్, గుర్రం ధన, పల్లెల వాసు, అశోక్, ఏరిపల్లి చిన్న, జానీ, చందు, చిరంజీవి, రామ్ కుమార్, నవీన్, రాము, లక్ష్మణ్, బాబీ, భరత్, జనసేన వీర మహిళలు దమ్ము జ్యోతి, లలిత, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడికి నిరసనగా గీతంలో..

విశాఖపట్నం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు, అధ్యాపకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో విశాఖ పార్లమెంట్ సభ్యుడు, గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ మరియు డిఆర్‌డిఓ మాజీ ఛైర్మన్ మరియు ఆంధ్రప్రదేశ్ శాస్త్ర సలహాదారు జి.సతీష్‌రెడ్డి, గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు, గీతం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎరోల్ డిసౌజా, గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ వై.గౌతమ్‌రావు, గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్, గీతం వివిధ కళాశాలల డీన్‌లు, ప్రిన్సిపాల్స్, ఫ్యాకల్టీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. విశ్వవిద్యాలయం ఆవరణలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ కొద్దిసేపు మౌనం పాటించిన అనంతరం కొవ్వొత్తులతో శాంతి ర్యాలీని నిర్వహించారు. ఉగ్రవాదులు నుంచి దేశాన్ని కాపాడడానికి గత కొద్ది సంవత్సరాలుగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసే వినియోగిస్తూ వస్తున్నామని డిఆర్‌డిఓ మాజీ ఛైర్మన్, ఆంధ్రప్రదేశ్ శాస్త్ర గౌరవ సలహాదారు జి.సతీష్‌రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా పాకిస్తాన్ నుంచి తీవ్రవాద ముఠాలు దేశంలోకి చొరబడకుండా అడ్డుకోవడంతో పాటు వారి కదలికలు నియంత్రించగలుగుతున్నామని తెలిపారు. కాశ్మీర్ పర్యాటకం అభివృద్ధి చెందుతూ ఉండటం, హోటల్ పరిశ్రమ పుంజుకోవడం, తిరిగి కాశ్మీర్‌లో ప్రశాంత వాతావరణం నెలకొనడంతో తీవ్రవాదులు జీర్ణించుకోలేక అమాయక పర్యాటకులపై దాడులకు తెగబడ్డారని ఆయన పేర్కొన్నారు. పర్యాటకులపై దాడులను ప్రపంచం మొత్తం ఖండిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఉగ్రవాద దాడికి త్వరలో గట్టి సమాధానం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రాష్ట్రప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈ తరహా దాడులను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు.

## అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ ..

నక్కపల్లి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

నక్కపల్లిలో ఆర్సెలార్ మిట్టల్, నిప్పాన్ స్టీల్ సంయుక్తంగా ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని, సుమారు లక్ష 40 వేల కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టనున్నారని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమ శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. ముంబైలో జరుగుతున్న ఇండియా స్టీల్ 2025 సదస్సులో భాగంగా శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రౌండ్ టేబుల్ సమావేశం కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర పరిశ్రమల మంత్రి టీజీ భరత్, రాష్ట్ర పరిశ్రమల శాఖ ఉన్నత అధికారులు హాజరై సుదీర్ఘంగా పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో గత 10 నెలల కాలంలో రాష్ట్రం భారీ పెట్టుబడులను ఆకర్షించిందని అన్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ అభివృద్ధి పనులు, అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో త్వరలో ప్రారంభమవుతున్న కీలక స్టీల్ ప్రాజెక్టులతో భారత్ స్టీల్ రంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రాముఖ్యత పెరుగుతుందన్నారు. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ద్వారా రాష్ట్రంలో సుమారు రూ. 1.4 లక్షల కోట్ల పెట్టుబడి పెట్టనున్నారన్నారు. ఇది దేశంలోని అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ పెట్టుబడి ప్రాజెక్టులలో ఒకటి అన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు ఒక లక్ష మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు వస్తాయని అన్నారు.

## జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో ..


విశాఖపట్నం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

పోర్టు గెస్ట్ హౌస్‌లో జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో జనసేన పార్టీ ఎమ్మెల్యేలు శుక్రవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు , సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ రూరల్ అధ్యక్షులు, పెందుర్తి ఎమ్మెల్యే రమేష్ బాబు , ఎలమంచిలి ఎమ్మెల్యే విజయ కుమార్ తో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆయా నియోజకవర్గాలలో సమస్యలను , వాటి వివరాలను ఎమ్మెల్యేల ను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కావలసిన అంశాలపై ఎమ్మెల్యేలతో చర్చించారు. పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి సాధించాలని సూచించారు. త్వరలో పార్టీ కమిటీలు, నామినేటెడ్ పదవులలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని పార్టీ అధినేత తెలిపారు. అనంతరం జిల్లా అబివృద్ధికి సంబంధించిన అంశాలపై ప్రస్తావించారు.

## ఆంధ్ర విశ్వ కళాపరిషత్ 100 ఏళ్ల పండుగ

### శతాబ్దికి ముందడుగులుగా వేడుకలకు భారీ సన్నాహాలు

విశాఖపట్నం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది సన్నాహాలకు సిద్ధమవుతుంది. 1926లో స్థాపితమైన విశ్వవిద్యాలయం 100 సంవత్సరాలు పూర్తి చేసుకోనుంది. ఈ శతాబ్దోత్సవాలనే పురస్కరించుకొని ఏయూ 100 ఏళ్ల పూర్తి చేసుకునే నేపథ్యం లో పలు కార్యక్రమాలను ఏర్పాటు చేస్తుంది. 2025 ఏప్రిల్ 26 నుండి 2026 ఏప్రిల్ 26 వరకు ఏడాది పాటు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ ఏయూ ఉత్సవాల ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటికే మంత్రి నారా లోకేష్ ఏయూ వి సి జి పి రాజశేఖర్ తో సమీక్ష నిర్వహించారు. అవసరమైన అన్ని సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

## వెలుగు నింపిన చేయూత

విశాఖపట్నం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

దివ్యాంగులు తమలోని దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, అందులో భాగంగానే ఈ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. దివ్యాంగుల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపేందుకు ప్రభుత్వం మరో ముందడుగు వేసిందని అన్నారు. విభిన్న ప్రతిభావంతుల శాఖ ఆధ్వర్యంలో ఐడీబీఐ బ్యాంకు సామజిక భాధ్యత కార్యక్రమంలో భాగంగా అలింకో సంస్థ తయారుచేసిన రూ.49.01 లక్షల విలువైన 380 అత్యాధునిక ఉపకరణాలను శుక్రవారం ఉదయం జిల్లా పరిషత్ సమావేశ మందిరం వేదికగా 241 మంది దివ్యాంగులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ దివ్యాంగులు తమలోని దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, అందులో భాగంగానే ఈ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. విశాఖ జిల్లాలో దివ్యాంగుల శారీరక, మానసిక దృఢత్వం కోసం రూ. 200 కోట్లతో 25 ఎకరాల్లో అత్యాధునిక పారా స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా రీజినల్ సెంటర్ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ సహకారంతో స్థలం కేటాయింపు ప్రక్రియ పూర్తయిందని ఆయన వెల్లడించారు. గత డిసెంబర్‌లో రెడ్డిపల్లి, నీలమ్మ వేపచెట్టు ప్రాంతం, క్వీన్ మేరీ హైస్కూల్ పరిధిలో నిర్వహించిన మూడు ప్రత్యేక శిబిరాల్లో దివ్యాంగుల అవసరాలను గుర్తించి, వారికి తగిన సహాయక ఉపకరణాలను ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. ఐడీబీఐ బ్యాంక్ వారి కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల ద్వారా హైదరాబాద్‌లోని అలిమ్ కో సంస్థ అందించిన అత్యుత్తమ నాణ్యత కలిగిన ఉపకరణాలను ఈరోజు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వివిధ రకాల దివ్యంగులకు ఈరోజు పంపిణీ చేసిన వాటిలో ముఖ్యంగా బ్యాటరీతో నడిచే మోటరైజ్డ్ ట్రైసైకిళ్లు, వినికిడి యంత్రాలు (హియరింగ్ ఎయిడ్స్), సాధారణ ట్రైసైకిళ్లు, వాకింగ్ స్టిక్స్, కమోడ్‌తో కూడిన సీపీ వీల్ చైర్‌లు, టీ.ఎల్.ఎం. కిట్‌లు, ఫోల్డింగ్ వీల్ చైర్‌లు, కృత్రిమ అవయవాలు (ప్రొస్థెసిస్), జాయ్‌స్టిక్ వీల్ చైర్‌లు, కర్రలు (క్రచెస్), కాలిపర్స్, రోలేటర్ మరియు సుగమ్య చెరకు వంటి 380 రకాల ఉపకరణాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ "ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం అనేక వినూత్న కార్యక్రమాలు చేపడుతోంది. ప్రతి ఒక్క లబ్ధిదారుని అవసరాన్ని గుర్తించి, వారికి అవసరమైన ఉపకరణాన్ని అందించడం ప్రభుత్వ నిజమైన సంకల్పానికి నిదర్శనం, అని కొనియాడారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, కలెక్టర్ హరేంధిర ప్రసాద్ దివ్యాంగులకు ఉపకరణాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, విష్ణు కుమార్ రాజు, ఐడీబీఐ బ్యాంక్ జనరల్ మేనేజర్ కన్వాడెబ్ దాస్, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏ.డి. మాధవి, పెద్ద సంఖ్యలో హాజరైన దివ్యాంగులు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## చంద్రమౌళి అంతిమయాత్రలో..

విశాఖపట్నం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

పహల్గాంలో ఉగ్రమూతలు దాడిలో మృతిచెందిన చంద్రమౌళి అంతిమయాత్ర బీచ్ రోడ్‌లో గల ఆయన నివాసం నుండి చావుల మధుం వరకు నిర్వహించారు. ఆయన అభిమానులతో పాటు కుటుంబ సభ్యులు రాజకీయ నాయకులు పాల్గొని ఆయనకి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన పార్థవదేహాన్ని ఉంచిన పాడెను ఎంపీ సీఎం రమేష్, సత్య కుమార్, గంటా శ్రీనివాసరావు మోసారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ధైర్యాన్ని చెప్పారు. ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

## భార్య భర్తలు దారుణ హత్య

గాజువాక,ఏప్రిల్ 25,ప్రభాతవార్త

కూర్మన్నపాలెం రాశాలమ్మ కాలనీలో భార్య భర్తలు దారుణ హత్య కు గురయ్యారు. దువ్వాడ పోలిస్టేషన్ పరిధి రాశాలమ్మ కాలనీలో శుక్రవారం సాయంత్రం ఈ సంఘటన చోటు చేసుకుంది. డాక్యార్డ్ లో విధులు నిర్వహించి రిటైర్ అయిన గంప శెట్టి యోగేందర్ బాబు (65)లక్ష్మి (55) దంపతలు రాశాలమ్మ కాలనీ లో నివాసం ఉంటున్నారు. అయితే ఇంట్లో నుంచి ఎంతసేపటికి బయటకు రాకపోవడంతో చుట్టు పక్కల వారు అనుమానం వచ్చి చూడగా ఇంట్లో రక్తపు మడుగులలో ఉండడం చుసిన స్థానికులు దువ్వాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు.దింతో సంఘటన స్థలానికి దువ్వాడ పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని దువ్వాడ పోలీసులు తెలిపారు. కాగా వారికి ఎంత బంగారం ఉంది,ఏమేమి వేసుకుంటున్నారు అని గత కొన్ని రోజులుగా బంధువులు ఆరా తీసినట్లు,వారే ఈ దారుణానికి ఒడిగట్టు నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## పహల్గాం ఉగ్రదాడి గర్హనీయం దుర్మార్గమైన చర్య


### జనసేన పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి



పాయకరావుపేట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

పహల్గాం ఉగ్రదాడి గర్హనీయం దుర్మార్గమైన చర్య అని జనసేన పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, వీర మహిళలు, అధిక సంఖ్యలో జన సైనికులు మూడవ రోజు శుక్రవారం పట్టణంలోని సూర్య మహల్ జంక్షన్ నుండి గౌతమ్ దియేటర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆ తర్వాత ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ప్రధాన కూడలి వద్ద జనసేన పార్టీ శ్రేణులు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదం దాడిని జనసేన పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి తీవ్రంగా ఖండించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గెడ్డం చైతన్య, గెడ్డం కన్నబాబు, ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి పల్లి దుర్గారావు, జిల్లా నాయకులు పక్కుర్తి కృష్ణ, పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్.రాయవరం, కోటవురట్ల మండలాల పార్టీ అధ్యక్షులు యగదాసు నానాజీ, వెలగా సుధాకర్ పప్పల శివ, సింగంపల్లి శ్రీను సహా ఎంపీటీసీ చిట్టిబాబు, కాబట్టి నాయకులు జగ్గన్నదొర, కర్రి బాబురావు, తుమ్మల గణేష్, గీసాల పద్మ, నాగమల్లి, తుమ్మల శ్యామ్, కట్టా నరసయ్య, సూర్య, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ శ్రీరాంపురం గ్రామ శాఖ అధ్యక్షుడుగా కురందాసు రమణ



పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ శ్రీరాంపురం గ్రామ శాఖ అధ్యక్షుడుగా కురందాసు రమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం శ్రీరాంపురంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు చించలవు ప్రదీప్ (పద్దు) అధ్యక్షతన పార్టీ సంస్థాగత సమావేశం జరిగింది. పార్టీ మండల శాఖ అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పార్టీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన పార్టీ కార్యవర్గ సభ్యులను పెదిరెడ్డి చిట్టిబాబు ఘనంగా సత్కరించి, అభినందించారు. పార్టీ ఉపాధ్యక్షుడుగా గుడబంటి అన్నవరం, ప్రధాన కార్య దర్శిగా బళ్ళ బెనర్జీ, గ్రామ శాఖ కార్యనిర్వహక కార్యదర్శులుగా దోమాడ రమణ, పోలవరపు శంకరరావు, మల్లవరపు వీరబాబు, గ్రామ శాఖ కార్యదర్శులుగా పండు నూకాలమ్మ, గొర్ల రమణమ్మ, తడ్డాల రాజేశ్వరి, గ్రామ శాఖ కోశాధికారి గా బొడ్డపాటి భూషణం, గ్రామ శాఖ బూత్ కన్వీనర్లుగా పిరమళ్ల వెంకట రమణ, చింతాకుల దారబాబు, కోణాల కొండ బాబు నియమితులయ్యారు. చించలపు ప్రదీప్ (పద్దు) మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సభ్యులతో కలిసి గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని చెప్పారు. పార్టీ క్లస్టర్ ఇంచార్జి బొందు కాశీ విశ్వనాథ్, మాజీ జడ్పీటీసీ గుడబంటి శాంతమ్మ, పార్టీ మాజీ మండల అధ్యక్షులు చింతకాయల రాంబాబు, మజ్జారి నారాయణరావు, కట్టా శ్రీను, తలారి రాజా, వాసు, రాజు, పేరిచెర్ల రాజు, సుబ్బలక్ష్మి, నూకాలమ్మ, బొడ్డపాటి వీరన్న, గరగా రాజుబాబు, పెంటయ్య, గొర్ల అన్నవరం, గొర్ల సూరిబాబు, వీరబాబు, బంగారి, శివ, ముప్పిన బాబులు, వై.దొంగయ్య, రాజుబాబు, వై.నాగేశ్వరరావు, కోణాల వాసు, లోవరాజు, అర్జున్ పాల్గొన్నారు.

## ఆర్థిక రాజధాని ప్రమాణాలకు అనుగుణంగా..

విశాఖపట్టణం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

దేశంలో ప్రముఖమైన నగరాల్లో ఒక్కటైన విశాఖపట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని, ఆర్థిక రాజధాని ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని, సరైన కార్యాచరణతో ముందుకెళ్లాలని జిల్లా ఇన్ఛార్జి మంత్రి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. ఆర్థికంగా రోజురోజుకూ ఎదుగుతున్న విశాఖ నగర గౌరవాన్ని, ప్రతిష్టతను కాపాడుకునేలా సమష్టి కృషి చేయాలని సూచించారు. విశాఖపట్టణం జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలెక్టరేట్ మీటింగు హాలులో శుక్రవారం జరిగిన జిల్లా అభివృద్ధి సమీక్ష మండలి సమావేశంలో ఆయన వివిధ అంశాలపై దిశానిర్దేశం చేశారు. సమావేశంలో భాగంగా ముందుగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ జిల్లాలోని చేపట్టబోయే ప్రాజెక్టుల గురించి, జిల్లా స్థితిగతుల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్ మాస్టర్ ప్లాన్ రోడ్లపై, ఇతర ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. సమావేశంలో భాగంగా జిల్లా ఇన్ఛార్జి మంత్రి వివిధ అంశాలపై మాట్లాడారు. దేశంలోనే అత్యధికంగా ఆదాయ వనరులు కలిగిన నగరం విశాఖపట్టణం అని.. అభివృద్ధికి ఇక్కడ అన్ని రకాల అవకాశాలు ఉన్నాయని, దానికి అనుగుణంగా ముందుకు సాగుదామన్నారు. దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం చూపుదామని, ప్రజలకు మంచి సేవలందిద్దామని మంత్రి పేర్కొన్నారు. పేదలందరికీ ఉపయోగపడే విధంగా ప్రభుత్వం ఆక్రమణల క్రమబద్ధీకరణ నిమిత్తం జీవో నెం.30ని తీసుకొచ్చిందని, దీని ఆవశ్యకతను, ప్రయోజనాలను ప్రజలకు మరింత వివరించాల్సి ఉందని అన్నారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా జిల్లా ప్రజలకు తాగునీటి అవసరాలను తీర్చేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని అదనపు తాగునీటి ట్యాంకులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. శానిటేషన్ కు ప్రాధాన్యత ఇచ్చి చర్యలు చేపట్టాలని సూచించారు. వీఎంఆర్డీఏ పరిధిలో చేపట్టే మాస్టర్ ప్లాన్ రోడ్లను, ఇతర ప్రాజెక్టులను వీలైనంత త్వరగా పట్టాలెక్కించాలని నిర్దేశించారు. మాస్టర్ ప్లాన్ విషయంలో స్థానిక ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. సదరం స్లాట్ల విషయంలో వెసులుబాటు కల్పించాలని, ప్రజలకు సమీపంలోని ఆరోగ్య కేంద్రాల్లో స్లాట్ ఇవ్వాలని సూచించారు. మేఘాద్రి గెడ్డ, గంభీరం రిజర్వాయర్ల నిర్వహణపై సమీక్షించిన ఆయన ప్రభుత్వ నిర్దేశాల మేరకు తుది చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. నగరంలో పలు చోట్ల వీధి దీపాలు సరిగ్గా వెలగటం లేదని ప్రజా ప్రతినిధులు ప్రస్తావించగా వెనువెంటనే ఆడిట్ చేయించి ఎక్కడెక్కడ అవసరమో అక్కడ వీధి దీపాలు యుద్ధప్రాతిపదికన వేయించాలని అధికారులను ఆదేశించారు.

### టిడ్కో అవకతవకలపై కమిటీతో విచారణ

టిడ్కో ఇళ్ల నిర్మాణాలు, మంజూరు, రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో పలు అవకతవకలు జరిగాయని, జాబితాలు తారుమారు అయ్యాయని పలువురు ప్రజా ప్రతినిధులు ప్రస్తావించగా దీనిపై ప్రత్యేక కమిటీ ద్వారా విచారణ చేయించాలని జిల్లా కలెక్టర్ కు మంత్రి సూచించారు. నిజనిర్ధారణ చేయాలని, తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. సాధారణంగా సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలు చేపట్టే వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అధికారులు సహకారం అందించాలని సూచించారు. 100 గజాల లోపు స్థలంలో ఇళ్లు కట్టుకునే వారికి సెల్ఫ్ సర్టిఫికేషన్ విషయంలో అడ్డంకులు సృష్టించకుండా అవగాహన కల్పించాలని చెప్పారు. జీవీఎంసీ ప్రణాళిక విభాగంలో ప్రక్షాళన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. పాఠశాలల్లో చేపట్టబోయే పనులకు సంబంధించి మాస్టర్ ప్లాన్ అనుసరించాలని, దీనికి తగ్గట్టు కార్యాచరణ రూపొందించి ముందుకెళ్లాలని నిర్దేశించారు. వైద్యారోగ్య శాఖ పరిధిలో అందజేసే పింఛన్ల వెరిఫికేషన్ ప్రక్రియ పక్కాగా జరగాలని, అర్హులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశం అనంతరం డీఆర్సీ సమావేశపు సారాంశాన్ని మంత్రి మీడియాకు వివరించారు.

### పలు సమస్యలను నివేదించిన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు


విశాఖ ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ పరిపాలనాపరమైన అంశాల్లో అధికారులు త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలని, కాలయాపన చేయరాదని పేర్కొన్నారు. నగరంలో ఆయా ప్రాంతాల్లోని అవసరాలకు సరిపడా సామర్థ్యం కలిగిన వీధి దీపాలు వేయాలని, దీని కోసం ముందుగా ఆడిట్ చేయాలని సూచించారు. ఇదే అంశంపై తూర్పు, ఉత్తర నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కూడా స్పందించారు. విశాఖ వ్యాలీ స్కూల్ రోడ్డులో గత కొంతకాలంగా వీధి లైట్లు వెలగటం లేదని ప్రస్తావించారు. గాజువాక ప్రాంతంలో జీవో.45 అమల్లో మరింత వెసులుబాటు కల్పించాల్సి ఉందని పేర్కొన్నారు. భూముల క్రమబద్ధీకరణ కొరకు ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం.30లో నిర్దేశించిన గడువును 2019 నుంచి 2024 వరకు పెంచాల్సి ఉందని, అప్పుడే ఎక్కువ మందికి ప్రయోజనం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. పట్టాతో పాటే కన్వెయన్స్ డీడ్ కూడా ఇవ్వాలని కోరారు. అబ్జెక్సనబుల్ ఆక్రమణల క్రమబద్ధీకరణపై కూడా తుది నిర్ణయం తీసుకోవాలని, దీనిపై ప్రభుత్వానికి నివేదించాలని విజ్ఞప్తి చేశారు. గాజువాకలో విలేజ్ రెవెన్యూ మ్యాప్ ను సవరించాలని, పట్టణ ప్రణాళిక విభాగంలో ప్రక్షాళన చర్యలు చేపట్టాలని సూచించారు. పెదగంట్యాడ పరిధిలో అన్నా క్యాంటీన్, డిజిటల్ లైబ్రరీ పెట్టాలనుకునే స్థలాలపై ఉన్న కేసుల విషయంలో వేగవంతమైన చర్యలు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు. రాజీవ్ గృహకల్ప నివాసాలను వినియోగంలోకి తీసుకొచ్చేందుకు వేగవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతీయ రహదారిలో అదనపు కల్వర్టులు, గంగవరం పోర్టులో ఆర్ అండ్ ఆర్ కింద ఉద్యోగ నియామకాలు, భూ పరిహారం చెల్లింపులు తదితర అంశాలపై మాట్లాడారు. పాఠశాలల్లో చేపట్టే నిర్మాణ పనులకు మాస్టర్ ప్లాన్ ను అనుసరించాలని అభిప్రాయపడ్డారు. వేపగుంట – పినగాడి రోడ్డు అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టాలని, గత 8 నెలలుగా కాలయాపన జరుగుతోందని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రభుత్వానికి నివేదించామని త్వరలోనే ఎన్.డి.బి. సాయంతో రోడ్డు పనులు చేపడతామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. చినముషిడివాడ సర్వే నెం.163లో ఆక్రమణలు జరిగాయని తగిన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ ఒక సెంటు స్థలాలు, టిడ్కో ఇళ్ల నిర్మాణాలు ఇతర అంశాలపై ప్రస్తావన తీసుకొచ్చారు. టిడ్కో ఇళ్ల విషయంలో విచారణ జరిపించాలని, అసలైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరారు. గతంలో ప్రకటించిన లబ్ధిదారుల జాబితా లేదని సంబంధిత అధికారులు చెప్పటంతో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ స్పందించారు. అధికారులు అలా ఎలా చెబుతారు. జాబితా లేకపోవటమేంటి. అనర్హులకు రిజిస్ట్రేషన్లు జరగడమేంటి. అలా జరిగితే విచారణ జరిపించండి అని పేర్కొన్నారు. సదరం స్లాట్ల బుకింగులో ఇబ్బందులను తొలగించాలని, ప్రజలకు సమీపంలోని ఆసుపత్రుల్లో స్లాట్ అవకాశం కల్పించాలని గణబాబు సూచించారు. కరాసలో రాత్రిపూట అల్లర మూకల ఇబ్బంది ఉందని, గంజాయి బ్యాచ్ లు ఎక్కువయ్యాయని చర్యలు చేపట్టాలని చెప్పారు. కాకాణినగర్ వద్ద అండర్ పాస్ ఏర్పాటు చేయాలని చెప్పారు. దీనిపై వీఎంఆర్డీఏ కమిషనర్ స్పందిస్తూ అప్రూవల్ అయ్యిందని, త్వరలోనే చర్యలు చేపడతామని పేర్కొన్నారు. 100 గజాల లోపు స్థలం కలిగిన వారు చేపట్టే ఇళ్ల నిర్మాణాలకు అధికారులు అడ్డంకులు కలిగిస్తున్నారని దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ ప్రస్తావించారు. ప్రభుత్వం వెసులుబాటు కల్పించినప్పటికీ అధికారులు ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని పేర్కొన్నారు. అవగాహన కల్పించాల్సింది పోయి.. అవస్థలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ప్రజాప్రతినిధుల రిఫరెన్సును పరిగణలోకి తీసుకోవాలని, అధికారులు త్వరితగతిన స్పందించాలని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు పేర్కొన్నారు. అధికారుల పనితీరులో మరింత మార్పు రావాల్సి ఉందని పేర్కొన్నారు. పట్టణ ప్రణాళిక విభాగంలో ప్రక్షాళన చర్యలు చేపట్టాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ఇనిస్టిట్యూషన్ ఫర్ డెవలప్మెంట్ స్టడీస్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం గతంలో చర్యలు తీసుకుందని, దానికి కావాల్సిన స్థలాన్ని మంజూరు చేయాలని అధికారులను కోరారు. ఒకే ప్రాంతంలో ఎక్కువ కాలం పని చేసే ఉపాధ్యాయులకు తప్పకుండా బదిలీలు చేయాలని, మరలా వారిని డిప్యుటేన్ పై పాత చోట కార్యాలయాల్లో విధులు కేటాయించరాదని సూచించారు. నేరెళ్లవలస – తాళ్లవలస రోడ్డును మార్చాలని దాని వల్ల ప్రయోజనాలు లేవని తూర్పు, దక్షిణ ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, వంశకృష్ణ యాదవ్ లు అభిప్రాయపడ్డారు. పునఃపరిశీలన చేయాలని కోరారు. ఉత్తర నియోజకవర్గ పరిధిలోని రాంజీనగర్ లో పాఠశాలను హైస్కూల్ గా అప్ గ్రేడ్ చేయాలని కోరారు. మాధవధారలో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతుందని అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. హైవే నుంచి బీచ్ రోడ్డుకు అనుసంధానం చేస్తూ రోడ్లను అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. వైజాగ్ నుంచి విజయవాడ విమాన సర్వీసులను పునరుద్ధరించాలని కోరారు. ఫిల్మ్ నగర్ బోర్డుకు కేటాయించిన స్థల మంజూరు విషయాన్ని పునః పరిశీలించి చర్యలు చేపట్టాలన్నారు.

### జీవీఎంసీ పరిధిలో జోన్ల పునర్వవస్థీకరణపై కలెక్టర్ వివరణ

పరిపాలనపరమైన సౌలభ్యం కోసం జీవీఎంసీ పరిధిలోని జోన్లను పునర్వవస్థీకరణ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మంత్రికి, జిల్లా ప్రజా ప్రతినిధులకు వివరించారు. ప్రస్తుతం ఉన్న జోన్లను ఆయా నియోజకవర్గాల ఏరియాకు అనుగుణంగా మారుస్తామని చెప్పారు. ఒక్కో నియోజకవర్గానికి ఒక జోన్ వచ్చేలా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు ఈ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించారు.మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ కార్పొరేషన్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్, ఏపీ ఆయిల్ అండ్ సీడ్స్ గ్రోవర్ కార్పొరేషన్ ఛైన్మర్ గండి బాబ్జీ, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా ఇన్ఛార్జి రెవెన్యూ అధికారి సత్తిబాబు, ఆర్డీవో సంగీత్ మాధుర్, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## నక్కపల్లికి చేరుకున్న ఇస్కాన్ అంతర్జాతీయ కృష్ణ చైతన్య రథం..

### భక్తిశ్రద్ధలతో స్వాగతం పలికిన గ్రామస్తులు.!



నక్కపల్లి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

ఇస్కాన్ అంతర్జాతీయ కృష్ణ చైతన్య పాదయాత్ర శుక్రవారం సాయంత్రం జాతీయ రహదారి మీదుగా నక్కపల్లి మండల కేంద్రానికి చేరుకుంది స్థానికులు ఈ యాత్రకు స్వాగతం పలికారు. ఈ పాదయాత్రలో భాగంగా రథం మీద కృష్ణ బలరాములు, రామ లక్ష్మణులు విగ్రహాలతో పట్టణంలో ఉన్న వీధిల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ రథం 1984 నుంచి సంపూర్ణ భారతీయాత్ర అంటే అప్పటి నుండి ఇప్పటివరకు కూడా నిరంతరంగా యాత్ర కొనసాగుతుందని ఆ నిర్వాహకులు తెలిపారు.బద్రీనాథ్ , ద్వారక, జగన్నాధపురి, రామేశ్వరం నాలుగు దామాలను సందర్శించన చేసుకుంటూ భారతదేశం మొత్తం ఆరు పర్యాయాలు ఈ రథయాత్రతో సహా పాదయాత్ర కొనసాగుతుంది. ఏడో పర్యాయంలో భాగంగా దేశంలోని ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ సింహాచలం, విశాఖపట్నం, అనకాపల్లి మీదుగా శుక్రవారం నక్కపల్లి గ్రామానికి రథం చేరుకున్న సందర్భం గా స్థానిక సుబ్బిరామిరెడ్డి కళ్యాణ మండపం నుండి హరే రామ హరే కృష్ణ నినాదాలుతో పుర వీదుల్లో రథయాత్ర కొనసాగింది.

## చోడవరంలో నేడు జాబ్ మేళా

**చోడవరం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా చోడవరం ప్రభుత్వ హైస్కూల్లో శనివారం 23 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి ఎన్.గోవిందరావు శుక్రవారం తెలియజేసారు. ఈ ఇంటర్వ్యూలలో పదవ తరగతి, ఐ టి ఐ, డిప్లొమా, డిగ్రీ, పి జి వరకు చదువుకొని 18 నుండి 35 సంవత్సరముల వయస్సు గల యువతీ, యువకులు పాల్గొనవచ్చన్నారు.. ఆసక్తి కలిగిని నిరుద్యోగ యువతీ, యువకులు తమ వివరాలను నైపుణ్యం.ఏపీ. జీవో వి.ఇన్ వెబ్ సైట్ లో తప్పనిసరిగా నమోదు చేసుకొని, రిఫరెన్స్ నెంబర్‌తో పాటుగా ఎక్కువ రెజ్యూములు, ఆదార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు జెరాక్స్‌లతో ఉదయం 9 గంటలకు జాబు మేళా జరుగు ప్రదేశానికి హాజరు కాగలరన్నారు. మరిన్ని వివరములకు 9494791935, 7981102224 నంబర్లను సంప్రదించాలన్నారు.

## నేడు మత్స్యకార భరోసా జీవన భృతి పంపిణీ..

- ఏర్పాట్లును పరిశీలించిన ఎండిఓ, సిఐ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని శనివారం జరిగే నియోజకవర్గ స్థాయి లో జరిగే మత్స్యకారుల జీవనభృతి పంపిణీ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాటులను ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, సిఐ కె. కుమార్ స్వామి, ఎస్సై సన్నీ బాబులు శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పాల్గొనే ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, జిల్లా టిడిపి మత్స్యకార నాయకులు గోసల చిన్న తాతారావు లు కలిసి సీఐ కే. కుమార్ స్వామితో చర్చించారు. ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని సీఐ చెప్పారు.

## వ్యవసాయ బావిలో వృద్ధురాలు మృతదేహం

**రోలుగుంట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**



కామిరెడ్డి ఎర్రయమ్మ భర్త, మాతన్న (80), రోలుగుంట మండలం, ఈమెకు ఒకే కూతురు కలదు. ఈమె గత కొంతకాలం నుండి తన కూతురు వద్దనే నివాసం ఉంటుంది. అయితే గత కొంత కాలం నుండి మతిస్థిమితం లేకుండా అటు ఇటు తిరుగుతూ ఉంటుంది. అలాగే నిన్న రాత్రి 8 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లి మళ్లీ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతక సాగారు. ఈరోజు ఉదయం కొవ్వూరు వెళ్లే రోడ్డు మార్గంలో రోడ్డుకి ఆనుకుని ఉన్న బావిలో ప్రమాదవశాత్తు జారిపడి పడి మరణించినట్లు గుర్తించి, ఈ దినం పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎస్సై రామకృష్ణారావు గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వితంతువులకు పింఛన్ మంజూరు చేయండి

- వైకాపా రాష్ట్ర నేత "వీసం "వినతి

**నక్కపల్లి, ప్రభాతవార్త**



అర్హులైన వితంతువులందరికీ తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ మంజూరు చేయాలని రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాష్ట్ర మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ కోరారు. శుక్రవారం ఎండిఓ దెందుకూరు సీతారామరాజుకు వినతిపత్రం అందజేశారు. గత ఏడాది ఎన్నికల నోటిఫికేషన్ మొదలైన దగ్గర నుంచి ఈనాటి వరకు భర్త చనిపోయిన వారికి నేటికీ పింఛన్లు మంజూరు చేయలేదని, తక్షణమే అర్హులైన వారందరికీ గ్రామాల వారీగా పింఛన్ మంజూరు చేయాలని కోరారు. సంవత్సరం ఆరు మాసాల నుంచి అర్హులైన వారు పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నారని, ఆ పింఛన్లు రాక నానా అవస్థలు పడుతున్నారని, జీవనోపాధి గడవడం కూడా కష్టమవుతుందని ఎండిఓ కు ఆయన తెలియజేశారు. భర్తకు పింఛను వచ్చిన రాకపోయినా భర్త మరణిస్తే భార్యకు పింఛను వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి తప్ప భర్తకు పింఛన్ వస్తేనే ఆయన మరణించిన అనంతరం భార్యకు పింఛను వర్తిస్తుంది అనే నిబంధనలు పెట్టడం దారుణమని రామకృష్ణ అధికారుల ముందు తెలియజేశారు. ఇటువంటి నిబంధనలు పక్కనపెట్టి భర్త చనిపోయిన వెంటనే తనకున్న ఆధారాలను బట్టి పింఛన్ మంజూరు చేయాలని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు.

# జిల్లాలో 283 మంది పోలీస్ సిబ్బందికి బదిలీలు

**అనకాపల్లి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**



జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా దిశా నిర్దేశాల మేరకు అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖలో సాధారణ బదిలీల ప్రక్రియను పూర్తి పారదర్శకతతో నిర్వహించారు. ఈ క్రమంలో, ఒకే పోలీస్ స్టేషన్లో 5 సంవత్సరాలకు పైగా పనిచేస్తున్న సిబ్బందిని నియమబద్ధంగా బదిలీ చేశారు. ఈ బదిలీలకు సంబంధించిన ప్రక్రియను అదనపు ఎస్పీలు పర్యవేక్షించారు. ఖాళీగా ఉన్న పోస్టులను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిబ్బందికి వివరిస్తూ, సీనియార్టీ ప్రకారం వారికి ఇష్టమైన స్టేషన్లను ఎంపిక చేసుకునే అవకాశం కల్పించారు. మొత్తం 283 మందికి బదిలీ ఆదేశాలు జారీ కాగా, వారిలో 161 మంది పోలీస్ కానిస్టేబుల్స్ అందులో 57 మంది మహిళలు, 95 మంది హెడ్ కానిస్టేబుల్స్, 27 మంది అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్లు అందులో ఇద్దరు మహిళలు ఉన్నారు. ఈ విధానం సిబ్బందిలో న్యాయకత్వానికి, విశ్వాసానికి మారుపేరుగా నిలిచింది. పారదర్శకతను ప్రమాణంగా నిలబెట్టిన ఈ ప్రక్రియ పోలీస్ శాఖలో మానవ వనరుల నిర్వహణకు ఆదర్శంగా మారింది. అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన రావు, పరిపాలన అధికారి ఎ.రామ్ కుమార్, ఎస్సై సురేష్ బాబు, సూపరింటెండెంట్ గిరి తదితరులు కలిసి ఈ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించారు.

# సౌకర్యాలు మిన్న చదువులు సున్నా పందాలో సాగుతున్న ప్రభుత్వ పాఠశాలలు



**రోలుగుంట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాల అంటేనే అన్ని సౌకర్యాలు ఉచిత యూనిఫామ్ ఉచిత పుస్తకాలు విశాలమైన తరగతి గదులు సువిసాలమైన ఆటస్థలం. అనుభవజ్ఞులైన అధ్యాపకులు మండల ,జిల్లా, అధికారుల పర్యవేక్షణలో ఉన్నత విలువలతో కూడిన విద్యను అందిస్తూ భవిష్యత్తును తీర్చిదిద్దే భావి భారత పౌరులను తయారు చేస్తున్న దేవాలయాలు ఇది ఒకప్పటి మాట నిజంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే కొందరు ఉపాధ్యాయులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు ఎందుకు పంపిస్తున్నారు ఇన్ని వసతులున్న ప్రభుత్వ పాఠశాలలో ఎందుకు చదివించడం లేదు అంటే వీళ్లు చెప్పే విద్య పైన వీళ్ళకే నమ్మకం లేదా ఉద్యోగాలు ప్రభుత్వాన్ని కావాలి జీతాలు ప్రభుత్వం ఇవ్వాలి పిల్లల్ని మాత్రం ప్రైవేట్ స్కూల్లో చదివిస్తాం మీ పిల్లల్ని మా బడిలో జాయిన్ చేయండి ఉత్తములుగా తీర్చిదిద్దుతాం అంటూ చెప్పేవి శ్రీరంగనీతులు చేసేవి తప్పుడు పనులు. ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నారా అలాంటప్పుడు మీ పిల్లలను మా స్కూలుకు పంపండి మాకు అన్ని సదుపాయాలు ఉన్నాయి అని ప్రచారం చేసే హక్కు మీకు ఉందా అంటూ తల్లిదండ్రులు వాపోతున్నారు. అన్ని వస్తువులు ఉన్న పాఠశాలలో పరీక్షా ఫలితాలు తక్కువగా ఉంటే ఏ వస్తువులు లేని ఎటువంటి విద్యార్హతలు లేని ప్రైవేటు పాఠశాలలో పరీక్ష ఫలితాలు జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం ఎందుకు పొందుతున్నాయి. ఉదాహరణకు ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుని జీతం 60 వేలు అనుకుందాం అతను వెళ్లి 6000 కి పనిచేసే ప్రైవేటు ఉపాధ్యాయుని వద్దకు వెళ్లి మా పిల్లలు ఎలా చదువుతున్నారు అని అడుగుతున్నారు అంటే లోపం ఎవరిలో ఉన్నది అనేది వారి మనస్సాక్షికే వదిలేయాలి. విశాలమైన ఆటస్థలం అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ప్రభుత్వం కల్పించే అన్ని సదుపాయాలు ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఉత్తీర్ణత శాతం 82 ఉంటే ఎటువంటి ఆటస్థలం గాని పూర్తిస్థాయి ఉపాధ్యాయులు గాని ప్రభుత్వ వసతులు లేని కొన్ని పాఠశాలల్లో ఉత్తీర్ణత 100గా ఉంది. దీనిపై ప్రభుత్వం స్పందించి విచారణ జరిపి కనుమరుగవుతున్న ప్రభుత్వ పాఠశాలను కాపాడాలని కోరుకుందాం.

## మంచినీటి సమస్య లేకుండా చూడండి

- *నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు డిపిఓ" శిరీష రాణి"*

**నక్కపల్లి, ప్రభాతవార్త**




వేసవిని దృష్టిలో ఉంచుకొని మండలంలోని ఏ గ్రామంలో కూడా మంచినీటి సమస్యకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఏ ఒక్కరు నిర్లక్ష్యంగా ఉన్న క్షమించేది లేదని డిపిఓ శిరీష రాణి ,సీఈవో పి. నారాయణమూర్తి సంయుక్తంగా అన్నారు. శుక్రవారం మండలంలోని ఉద్దండ పురం వద్ద ఉన్న సి పి డబ్ల్యూ ఎస్ మంచినీటి స్కీమును వారు పరిశీలించారు. ఆ ప్రాజెక్టు నిర్వహణలో ప్రాజెక్ట్ అధికారులతో మాట్లాడారు. వేసవిలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. వాటర్ ప్రాజెక్టులో అణువణువు పరిశీలించారు. ప్రాజెక్టు నిర్వాహకులకు మంచినీటి సరఫరాకు సంబంధించి పలు సూచనలు చేశారు వారితోపాటు ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ రామస్వామి, నర్సీపట్నం డిప్యూటీ ఇంజనీర్ జయరాం, ఎండిఓ దెందుకూరు సీతారామరాజు ,ఇన్చార్జి ఈవోపీఆర్డి శ్రీను, జేఈ వంశీ ,ప్రియ తదితరులు ఉన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**సబ్బవరం ఏప్రిల్ 25 ప్రభాతవార్త**




సబ్బవరం మండలంలో గల కోపరేటివ్ సంఘాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయటం జరిగిందని డివిజనల్ కోఆపరేటివ్ అధికారి ఎం కిరణ్ కుమారి స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం అనకాపల్లి జిల్లా సబ్బవరంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో జరిగిన ఉచిత వైద్య శిబిరం కార్యక్రమంలో పాల్గొనిమాట్లాడారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా కోపరేటివ్ సహకార సంస్థ ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సంస్థ సేవలను అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగానే విద్యార్థులకు డిబేట్, వ్యాచారచన పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇకపై అన్ని జిల్లాల్లో గల కోఆపరేటివ్ సంస్థల్లో ఆన్లైన్సౌకర్యాలుకల్పించడంజరుగుతుందన్నారు.ఈ అవకాశాన్ని రైతులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కోపరేటివ్ సంస్థ అధికారి ఏ ప్రేమ స్వరూప రాణి, సబ్బవరం పీహెచ్సీ తాత్కాలిక ఇంచార్జ్ శాస్త్రి,వైద్యాధికారి చక్రవర్తి హెల్త్ సూపర్వైజర్ స్వర్ణలత,పిఎసిఎస్ మాజీ చైర్మన్ బొండా సత్యారావు. కార్యదర్శి వెంకటరమణ, పాల్గొనగాకేర్ హాస్పిటల్,నియోఐ హాస్పిటల్ మధురవాడ కు సంబంధించిన వైద్యాధికారులు రోగులకువివిధపరీక్షలు నిర్వహించారు.

## ఘనంగా ఊంజల్ సేవా

**అనకాపల్లి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**



శ్రీ గౌరీ పంచాయతన దేవస్థానం నందు శ్రీ గౌరీ పరమేశ్వరుల శుక్రవారం 203వ ఉంజల్ సేవ కార్యక్రమం ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమమునకు దేవాలయ అర్చకులు.అంపోలు గోపాల కృష్ణశర్మ, పొందూరు సూర్య నారాయణ శాస్త్రి, వేదవిదులైన పండితులచే నిర్వహించబడినది. ఈ ఉంజల్ సేవలో పాల్గొన్న కాండ్రేగుల మురళీకృష్ణ చంద్రకళ దంపతులు, ఆలయ మండపంలో శ్రీ అన్నమాచార్య వాగ్దేయ వరద వ్యవస్థాపకులు తిమ్మాపాత్రుని చక్రవర్తి బృంద సభ్యులచే కోలాటములు కీర్తనలు భక్తులు ఎంతగానో ఆకటుకున్నా. అతిథులు శ్రీ గౌరీ గీత మహిళా మండలి శ్రీ సత్తెమ్మ తల్లి దేవస్థానం మహిళా మండలి, శ్రీ గౌరీ పరమేశ్వరి అమృత వర్షిని పెంతకం శెట్టి సుజాత పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్, ఆళ్ళ మహాలక్ష్మి నాయుడు, మళ్ల సురేష్, యల్లపు వెంకటరమణ, ఆళ్ల ప్రసాద్, పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.

## పల్లె ప్రాంతంలో బిజెపి జెండా రెపరెపలాడాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథ రాజు

**పాయకరావుపేట ఏప్రిల్ 25, ప్రభాతవార్త**

ప్రతీ పల్లె ప్రాంతంలో బిజెపి జెండా రెపరెపలకు పార్టీ శ్రేణులు విధిగా కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథరాజు పార్టీ క్యాడర్‌కు పిలుపునిచ్చారు. మండలంలోని పిఎల్‌పురం గ్రామంలో పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ శ్రీరంగం రమేష్ ఆద్వర్యంలో శుక్రవారం ఆయ నజిల్లా పార్టీ అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు సహా పార్టీ శ్రేణులతో కలిసి బిజెపి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆయ నప్రపంచ మేధావి,భారత రాజ్యాంగ నిర్మాతడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సహా దేశ నేతల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథ రాజు మాట్లాడుతూ ప్రధాని మోదీ సారథ్యంలో దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పలాల గురించి ప్రధానంగా పార్టీ శ్రేణులు ప్రజలకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్క పల్లె ప్రాంతంలోనూ బిజెపి జండా రెపరెపలకు కృషి చేయాలని పార్టీ క్యాడర్‌కు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథ రాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవిరాజు, జిల్లా పార్టీ ఇంచార్జ్ కర్రి చిట్టిబాబు, బిజెపి సీనియర్ నాయకులు పొన్నగంటి అప్పారావు,మండల పార్టీ అధ్యక్షులు మంచాల గాంధీ, పట్టణ శాఖ అద్యక్షులు కువ్వల కుమార్,బిజెపి నాయకులు పడాల శ్రీను,గొర్లి వెంకటరమణ తదితరులు పాల్గున్నారు.



# ఈ ప్రాంతపు రైతులకు ఇది ఒక వరం:" కొప్పిశెట్టి వెంకటేష్"

**నక్కపల్లి, ప్రభాతవార్త**

రాష్ట్రహోంమంత్రి వంగలపూడి అనిత కృషితో రైతన్నల యొక్క కష్టాలను అధిగమించడానికి సుమారు కోటి యాభై లక్ష రూపాయల వ్యయంతో నిర్మించిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఈ ప్రాంత రైతులకు ఒక వరం లాంటిదని టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు 5 మెగా వాట్ల విద్యుత్ సౌకర్యం కలిగిన ట్రాన్స్ఫార్మర్లను వెంకటేష్ చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు. మండలంలో వేంపాడు సబ్ స్టేషన్లో 5 మెగా వాట్ల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ని ఆయన కూటమి శ్రేణులతో కలిసి ప్రారంభించి రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న ప్రభుత్వం రైతన్న లు కరెంటుకష్టాలతో తీవ్ర అవస్థలు పడే వారిని, కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానే రైతన్నల కష్టాలను తీర్చి పగటిపూట రైతులకు 9 గంటలు విద్యుత్ సౌకర్యం కల్పించడం జరిగిందని అన్నారు మండలంలోని వేంపాడు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న రైతులకు లో వోల్టేజ్ సమస్య లేకుండా విద్యుత్ సరఫరా చేయాలనే సంకల్పంతో హోంమంత్రి అనితమ్మ కృషితో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకి ముందుకొచ్చి నిధులు మంజూరు చేశారని అన్నారు స్పందించిన సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి రైతుల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వంతోనే రైతన్నలకి మేలు జరుగుతుందని, మండలంలో మెరక గ్రామాల్లో ఉన్న కరెంటు కష్టాలను త్వరలోనే తీర్చడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఎన్నో ఏళ్లగా కలగా



మిగిలిపోయిన రైతన్నల కష్టాలను తీర్చిన విద్యుత్ శాఖాధికారులకి కూడా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దేవర సత్యనారాయణ, ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, కురందాసు నూకరాజు, గింజాల లక్ష్మణరావు, నానేపల్లి రాఘవ, వైభోయిన రమణ, వెలగా శ్రీనివాసరావు, అమలాపురం సర్పంచ్ శంకర్రావు,ఎర్రిపల్లి అప్పలరాజు, పల్లా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ శోభాయాత్ర గోడ పత్రికను ఆవిష్కరించిన ఎంపీ సీఎం రమేష్

**అనకాపల్లి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**



హనుమాన్ శోభాయా త్రగోడ పత్రికను శుక్రవారం పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ ఆవిష్కరించారు. అనంతరం ఎంపీ రమేష్ మాట్లాడుతూ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం లో ఉన్న ప్రజలు స్వచ్ఛందంగా హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్నాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ శోభాయాత్ర కమిటీ ప్రతినిధులు డిడి నాయుడు, మా ఊరి జయప్రకాష్, కొండలరావు, ఆడారి కుమారస్వామి, నుదురుపాటి అప్పల నరసింహం (తాతాజీ), శృంగవరపు శ్రీకాళహస్తి, ఏ సాయి ప్రదీప్, పూజ్యం నాగబాబు, విశ్వహిందూ పరిషత్, రాష్ట్రీయ స్వయంసేవక్, బజరంగ్దళ్, వినాయక ఉత్సవ నిమజ్జనోత్సవ కమిటీ హిందూ సంస్థలు పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గంజాయి కేసులో మాజీ ముద్దాయి అరెస్ట్

**గొలుగొండ ఏప్రిల్ 25, ప్రభాతవార్త**



గంజాయి అక్రమ రవాణా కేసులో పరారీలో ఉన్న ముద్దాయిని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించామని గొలుగొండ ఎస్సై రామారావు తెలిపారు.. జిల్లా ఎస్పీ ఆదేశాలతో... 2021లో 30 కేజీలు గంజాయి రెండు ద్విచక్ర వాహనాలతో పట్టుబడిన వంతుల సుందర్రావు 23 అప్పట్లో పరారీ అయ్యారని అన్నారు అప్పటినుంచి ఆచూకీ కోసం గాలిస్తూ వస్తున్నామని ఆంధ్రా ఒరిస్సా సరిహద్దు ప్రాంతం మారుమూల దాగున్నట్టు సమాచారం అందడంతో గాలించి పట్టుకున్నామని తెలిపారు. అప్పటిలో పట్టుబడిన ద్విచక్ర వాహనం నెంబర్ ప్లేట్ ఆధారంగా నమోదైన వివరాలుతో ముద్దాయిని గుర్తించామని అన్నారు. అల్లూరు జిల్లా చింతపల్లి మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన వ్యక్తి ఐదేళ్లపాటు పరారీలో ఉన్నాడన్నారు. గంజాయి ముద్దుని శుక్రవారం అరెస్టు చేసి రొమాంటిక్ తరలించామని ఎస్ఐలు రామారావు తెలిపారు.

## పేద విద్యార్థులప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ:యంఇఓ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాబోయే విద్యాసంవత్సరానికి పాఠశాలల్లో ఒకటవతరగతిలో ప్రవేశాలకు ప్రతికూల పరిస్థితుల ను ఎదుర్కొంటున్న పేద పిల్లలు, ఎస్సీ,ఎస్టీ,ఓ.సి , మైనారిటీ వర్గాల పేద విద్యార్థులకు తమ సమీప ప్రాంతంలో ఉన్న అన్ని స్టేట్ సి.బి.ఎస్.ఈ సిలబస్ ను అనుసరిస్తున్న ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటవతరగతిలో ప్రవేశాలకు దరఖాస్తుల ను స్వీకరిస్తున్నట్లు స్థానిక మండల విద్యాశాఖాధికారి కే.నరేష్ తెలిపారు.ఈ దరఖాస్తుల ను ఈనెల 19 నుండి 26 వరకు ఆన్ లైన్ పోర్టల్ లో దరఖాస్తు చేసువకోవాలని ఆయన తెలియజేశారు. ప్రతీ ప్రైవేట్ పాఠశాల వెబ్సైట్‌లో తప్పనిసరిగా రిజిస్టర్ కావాలన్నారు. తదుపరి ఈనెల 28 నుండి మే15 వరకు సదరు వర్గాల వారికి 25 కోటా క్రింద ప్రవేశం పొందడానికి పాఠశాల విద్యాశాఖ, సమగ్రశిక్షా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు దరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతుందన్నారు.

## నేడు హోం మంత్రి అనిత రాక.! ఏర్పాట్లు పూర్తి..

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల కోసం ప్రకటించిన వేట నిషేధిత సమయంలో ఇచ్చే భరోసా భృతి పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత శనివారం నక్కపల్లి రానున్నరని టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ శుక్రవారం తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గస్థాయి లో నక్కపల్లి మండల పరిషత్ ఆవరణలో జరిగే ఈ కార్యక్రమానికి హోం మంత్రి అనిత పాల్గొని మత్స్యకారులకు భరోసా పంపిణీ చేయనున్నారని చెప్పారు. ఈ కార్యక్రమానికి అర్హులైన మత్స్యకారులతో పాటు కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## రేబాక ఆలయానికి ఇత్తడి పూజా సామగ్రి

**వితరనక్కపల్లి, ఏప్రిల్ 25: ప్రభాతవార్త**



మండలంలోని రేబాక గూడుపమ్మతల్లి క్షేత్రానికి శు క్రవారం ఉద్దండపురం గ్రామానికి చెందిన ధాతారం మురళీకృష్ణ, విశ్వ మోహిని దంపతులు ఇత్తడి పూజా సామగ్రిని అందజేశారు. రోజూ అమ్మవారికి అర్చనలు, పూజలు చేసేందుకు గాను ఇత్తడి పళ్లెం, శఠగోపం, హారతి కుందెలను ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరి రాజుకు మురళీకృష్ణ కుటుంబసభ్యులు అందజేశారు. తిరుపతి పద్మావతి నగర్ లోని రామాలయ అర్చకులు గురురాజారావు సహా గుంటూరు, తదితర దూరప్రాంతాల నుంచి అనేక మంది భక్తులు రేబాక గూడుపమ్మ ఆలయాన్ని దర్శించుకున్నారు. వారందరికీ అ న్న ప్రసాదాలు అందజేశారు. శుక్రవారం పసుపుకొమ్ములతో అమ్మవారికి శ్రీ సూక్త సహిత అష్టోత్తర పూజలు చేశారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి దేవస్థానం వార్షికోత్సవ వేడుకలు

**అనకాపల్లి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**



తిమ్మరాజుపేట గ్రామంలో వెలసియున్న శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవాలయం ఎనిమిదవ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు అయ్యప్ప స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూరిశెట్టి రాము, కమిటీ అధ్యక్షులు బొడ్డేడ రాము, శరగడం గోవిందు, దివాకర్, బొడ్డేడ అప్పారావు, బొడ్డేడ శ్రీను, అక్షయ తృతీయ ఫౌండేషన్ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## ఉగ్రవాది దాడిలో మృతి చెందిన మృతులకు నివాళులు..

- కొవ్వొత్తుల ర్యాలీలో భారీగా పాల్గొన్న ప్రజలు..

**ఎలమంచిలి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**



కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడికి నిరసనగా శుక్రవారం పట్టణంలోని కూటమి నాయకులు, అధికార సిబ్బంది, ప్రజలు కొవ్వొత్తుల ర్యాలీలో భారీగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ తెలుగుదేశం సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు, మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లి రామాకుమారి పాల్గొన్నారు. ప్రధాన మెయిన్ రోడ్డు మున్సిపల్ కార్యాలయం నుండి కాకివాని వీధి మీదుగా ధర్మవరం ఆర్టీసీ కాంప్లెక్స్ జంక్షన్ వరకు శాంతియుత కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. 28 మందిని తీవ్రవాదులు కాల్చి చంపడం చాలా తీవ్రమైన విషయమని పప్పల చలపతిరావు అన్నారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, క్రీడాకారులు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## చోడవరంలో మలేరియా దినోత్సవ అవగాహన ర్యాలీ

**చోడవరం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**



ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం చోడవరం ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి ఆధ్వర్యంలో పట్టణ వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆస్పత్రి ప్రధాన వైద్యాధికారి ఎల్ వినయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా కొత్తూరు జంక్షన్ లో మానవహారం ఏర్పాటు చేసి మలేరియా ముందస్తు జాగ్రత్తలు వివరిస్తూ ప్రతి ఒక్కరుకి పరిసరాలతో పాటు వ్యక్తిగత మరి శుభ్రత అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ దినేష్ డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ హిమబిందు చోడవరం మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎస్ వి రమణ, ఎంపీహెచ్ఈఓ పి రవికుమార్, హెచ్ ఎస్ రామకృష్ణ, ఎల్టి ఎమ్ఎస్ శంకర్రావు, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మే 8న చోడవరం మరిడిమాంబ జాత

**చోడవరం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**

చోడవరం గ్రామం దేవత శ్రీ మరిడిమాం బఅమ్మవారు పండగ మే 8వ తేదీన నిర్వహించనున్నట్టు ఉత్సవ కమిటీ శుక్రవారం తెలిపింది. ఈ మేరకు గురువారం రాత్రి డప్పులతో గ్రామంలో చాటింపు వేసి ధూప దీప నైవేద్యాలతో అమ్మవారు రాట వేయడం జరిగిందన్నారు. దీంతో పండుగ వరకు డప్పులతో అమ్మవారిని ఘటాలునీ వీధివీధుల్లో ఊరేగిస్తామన్నారు.ఈ పండుగ అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లుచేస్తున్నామని కాబట్టి దాతలు సహకారం అందించాలన్నారు.

## గంజాయి స్మగ్లింగ్ ద్వారా కొనుగోలు చేసిన ఆస్తులపై తీవ్ర చర్యలు : జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్

**పాడేరు,ఏప్రిల్25, ప్రభాతవార్త:**



అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసుల గంజాయి స్మగ్లింగ్ ద్వారా కొనుగోలు చేసిన ఆస్తులపై తీవ్ర చర్యలు తీసుకొనున్నామని అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ హెచ్చరించారు. అల్లూరిసీతారామరాజు జిల్లా పోలీసులు గంజాయి స్మగ్లింగ్ ద్వారా వచ్చిన అక్రమ ఆదాయంతో కొనుగోలు చేసిన ఆస్తులపై కీలక చర్యలుతీసుకున్నారు. తిళీళి, అల్లూరి ,అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాల్లో నమోదైన పలు కేసుల్లో, ఆరోపితుడు కిలో వాసుదేవ్ సుమారు రూ.1.40 కోట్లు విలువైన ఆస్తులను తన భార్య మరియు బంధువుల పేర్లపై నమోదు చేసుకున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలిందని ఆర్థిక దర్యాప్తు అనంతరం, పోలీసులు ఎన్ డి పీ ఎస్ చట్టం, 1985 ప్రకారం చట్టపరమైన చర్యలు ప్రారంభించారు. ఆస్తులను మరింతగా బదలాయింపులు చేయకుండా లేదా విక్రయించకుండా నిరోధించేందుకు సెక్షన్ 68ఎఫ్ ప్రకారం సీజ్ మరియు ఫ్రీజ్ ఆర్డర్లు ఎస్పీ జారీ చేశారు. జిల్లా పోలీసు అధికారి అమిత్ బర్దార్ మాదక ద్రవ్యాల అక్రమ వ్యాపారాలపై శాఖ కఠిన దృక్పథాన్ని మరోసారి అయన స్పష్టం చేశారు. ఆస్తులను కొనుగోలు చేసే ముందు వాటి చట్టపరమైన నేపథ్యాన్ని తప్పకుండా పరిశీలించాలని ప్రజలకు ఎస్పీ హెచ్చరించారు.

## ఆదివాసి ట్రస్ట్ సేవలు అభినందనీయం

**చింతపల్లి ఏప్రిల్ 25 ప్రభాతవార్త.**



శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతరలో మంచినీటి సౌకర్యం కల్పనపై మండల ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆదివాసి ట్రస్ట్ సేవలను కొనియాడుతున్నారు. ఈ సందర్భంగా ఆదివాసి ట్రస్ట్ చైర్మన్ బాలంపడాల్ మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు కొంతైనా సహాయం అందించాలని ఉద్దేశంతో చింతపల్లి లోని పలు కూడళ్ళలో మంచినీటి ట్యాంకులను ఏర్పాటు చేశామన్నారు. ఈ విధంగానైనా తమ ట్రస్టు ద్వారా ప్రజలకు కొంతైనా సేవ చేసే అవకాశం దక్కినందుకు ఆనందంగా ఉందన్నారు. ఆదివాసి ట్రస్ట్ ఎప్పుడు సామాజిక బాధ్యతగా ముందుకు సాగుతుందని అన్నారు. జాతర సందర్భంగా ఏర్పాటుచేసిన మంచినీటి ట్యాంకులను పలువురు ఆదివాసి ట్రస్టును ప్రశంసిస్తున్నారు.

## జనసేన మానవహారం

**అరకులోయ, ఏప్రిల్ 25: ప్రభాతవార్త**



జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని నిరశిస్తూ జనసేన అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు శుక్రవారం అరకులోయ మండల కేంద్రంలో నియోజకవర్గం పరిధిలోని 6 మండలాల జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు మానవహారం నిర్వహించారు. స్థానిక గ్రీన్ వ్యాలీ హోటల్ జంక్షన్ నుంచి ప్రధాన రహదారి గుండా ఆర్టీసీ కాంప్లెక్స్ నాలుగు రోడ్డు జంక్షన్ వద్ద వరకు ర్యాలీ నిర్వహించి ఉగ్రవాదుల దాడి నశించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఆరకు నియోజకవర్గ ఇన్చార్జి చెట్టి చిరంజీవి మాట్లాడుతూ పహల్గాం లో టూరిస్టులపై ఉగ్రవాదులు దాడి క్రూరమైన చర్య అని అన్నారు. దాడిలో 28 మంది పర్యాటకులు మృతి చెందటం బాధాకరమన్నారు. భవిష్యత్లో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉమ్మడి జిల్లా రూరల్ కార్యదర్శి ముల్లంగి శ్రీనివాసరెడ్డి, అరకు నియోజకవర్గం మండలాల జనసేన పార్టీ అధ్యక్షులు డుంబ్రిగూడ గూనేశ్వరరావు, హుకుంపేట అధ్యక్షులు, కోటేశ్వరరావు పడాల్, పెద్దబయలు అధ్యక్షులు, రాంబాబు అరకు లోయ మండల జనసేన నాయకులు పెద్దలబుడు మాజీ సర్పంచ్ సమర్ది రఘునాథ్, బొండాం పెసా ఉపాధ్యక్షులు,న్యాయవాది సుంకరి ఆనందరావు, పెదలబుడు మాజీ ఉప సర్పంచ్ కిల్లో సత్యనాథం, ఎల్ బి రవీంద్ర,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు పాడేరు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయం వార్షికోత్సవం

**పాడేరు,ఏప్రిల్25, ప్రభాతవార్త:**

పాడేరు గిరి కైలాస క్షేత్రం శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి సమేత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయం వార్షికోత్సవం అత్యంత వైభవంగా ఈ నెల 26 వ తేదీ ననిర్వహించనున్నామనీ ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు పేర్కొన్నారు. వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించనున్నామన్నారు.

## విద్యాప్రమాణాలు మెరుగుకు పటిష్టమైన చర్యలు

ఐటిడి ఏ ఇంచార్జి పి ఓ జెసి డా. ఎం.జె. అభిషేక్ గౌడ

**పాడేరు,ఏప్రిల్25, ప్రభాతవార్త**



మెరుగుపరచడానికి గిరిజన విద్యార్థుల విద్యాప్రమాణాలు పటిష్టమైన కార్యచరణ ప్రణాళికలు రూపొందించాలని ఐటిడి ఏ ఇంచార్జి పి. ఓ, జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ ఆదేశించారు. సప్లమెంటరీ పరీక్షలలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. 11 మండల విద్యాశాఖాధి కారులు, సహాయ గిరిజన సంక్షేమాధికారులతో శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో పది ఫలితాలు, సప్లమెంటరీ పరీక్షలకు ఫీజులు చెల్లింపులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 28 వ తేదీ నుండి పది ఫెయిలైన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించాలన్నారు. వచ్చే ఏడాది నుండి ప్రతీ మండలంలో సూపర్ 50 తరగతులు విద్యాశాఖాధికారులు, నిర్వహిస్తామన్నారు. సహాయ గిరిజన మండల సంక్షేమాధికారులు సమన్వయంతో గిరిజన విద్యా సంస్థలను తనిఖీ చేసి విద్యా ప్రమాణాలను మెరుగు పరచడానికి కృషి చేయాలని ఆదేశించారు. జీరో పర్సంటేజి వచ్చిన పాఠశాలలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సూచించారు. పాడేరు ఐటిడి ఏ పరిధిలో 11472 మంది విద్యార్థులలో 4704 మంది విద్యార్థులు పది పరీక్షలలో పెయిలయ్యారన్నారు. వీరందరికి సప్లమెంటరీ పరీక్షలకు సిద్ధం చేయాలని సూచించారు. ఈనెల 30 వతేదీలోగా ఫీజులు చెల్లించాలని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి అన్ని విద్యా సంస్థలను మండల విద్యాశాఖాధికారులు తనిఖీ చేయాలని ఆదేశించారు.ఎంఇఓల మాట వినకపోతే సమాచారం ఇస్తే చర్యలు తీసుకుంటామన్నారు. టీచర్లకు వచ్చే ఏడాది వర్కుషాపు నిర్వహిస్తామని అన్నారు. ప్రతీ నెలా విద్యార్థులకు యూనిట్ పరీక్షలు పెట్టాలని చెప్పారు. పదవ తరగతి విద్యార్థుల పైనే కాకుండా 6వ తరగతి విద్యార్థుల నుండి విద్యా సామర్థ్యాలు పరిశీలించాలని చెప్పారు. మండల కమిటీ ఏర్పాటు చేసి పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేకపోతే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు ఎల్. రజని, జిల్లా విద్యాశాఖాధికారి పి. బ్రహ్మాజీ రావు, సమగ్ర శిక్ష ఎపిసి డా. స్వామి నాయుడు, 11 మండలాల ఎం. ఇ. ఓలు, ఎటిడబ్ల్యూల ఓలు పాల్గొన్నారు.

## ప్రజలకు మౌలిక సౌకర్యాల కల్పనే ప్రభుత్వ ధ్యేయం

*- ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి.*

*- రూ. 1.59 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యేచే ప్రారంభం*

**రాజవొమ్మంగి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త.**

ప్రజలకు మౌలిక సౌకర్యాలు కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి అన్నారు. 24 తేదీన రాజవొమ్మంగి మండలంలో రూ. 1.59 కోట్లు విలువైన త్రాగునీరు,సాగునీరు అభివృద్ధి పనులకు శంకుస్థాపన పూజలను ఎమ్మెల్యే



మిరియాల శిరీషదేవి, విజయ్ భాస్కర్ లు కూటమి పార్టీ శ్రేణులతో కలిసి చేశారు. జడ్డంగి మడేరు అనకట్ట కుడి, ఎడమ కాలువలు పూడికతీత రూ. 9.50 లక్షలు, దొనేలపాలెం గ్రామంలో దాటు గొమ్మి కాలువ గట్టుపనులు రూ. 9.50 లక్షలు, ఊర్లకులపాడు గ్రామంలో గల బండకొండ రిజర్వాయర్ స్లుయజ్ రూ. 7 లక్షలు పనులను పూజలు చేసి ప్రారంభించారు. ఊర్లకులపాడు గ్రామంలో నూతనంగా ప్రభుత్వం ద్వారా మంజూరు అయిన గృహ నిర్మాణ పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేసారు. ప్రభుత్వం గృహ నిర్మాణ పనులకు రూ. 1 లక్ష అదనంగా ఇస్తుందని, వేగవంతంగా ఇళ్ళు నిర్మించుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. మండలంలో ఐదు పంచాయితీల్లో గల మారేడుబాక, జి. శరభవరం, మేలినవారివీధి, మద్దిబందల, పెదరెల్లంగిపాడు, బలిజిపాడు, రేవటిపాలెం గ్రామాల్లో జలజీవన్ మిషన్ పథకంలో రూ. 1.33 కోట్లు నిధులతో చేపట్టే త్రాగునీటి పదకాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన పూజలను చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి బలపర్చిన అభ్యర్థులనే గెలుపొందడానికి ఇప్పటినుండే కృషి చేయాలని ఎమ్మెల్యే పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. పార్టీ సీనియర్ నాయకులు పర్యవేక్షణ లో గ్రామస్థాయి కమిటీలు వేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, తహసీల్దారు ఏ. సత్యనారాయణ, అరకు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్, మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్‌ని యువత ఆదర్శంగా తీసుకోవాలి

*- 20 సూత్రాల పథకాల అమలు చైర్మన్ లంకా దినకర్*

**పాడేరు,ఏప్రిల్25, ప్రభాతవార్త:**



నేటి యువత డా,, బి ఆర్ అంబెద్కర్ ని ఆదర్శంగా తీసుకోవాలని అంబెద్కర్ అన్నివర్గాలకు సముచిత స్థానాన్ని భారత రాజ్యాంగం లో పొందు పరిచారు అని 20 సూత్రాల పథకాల అమలు చైర్మన్ లంకా దినకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం బి ఆర్ అంబెద్కర్ జయంతి వేడుకలు పాడేరు మొదకొండమ్మ ఆడిటోరియంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు మఠం శాంత కుమారి ఆధ్వర్యంలో డా,, బి ఆర్ అంబెద్కర్ 134 వ జయంతి వేడుకలు సందర్భంగా సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా లంకా దినకర్, బీజేపీ రాష్ట్ర ఎస్సి మోర్చా అధ్యక్షుడు గుడిసె దేవానంద్, ఇద్దరూ పాల్గొన్నారు,ప్రారంభ ఉపన్యాసం దేవానంద్ మాట్లాడుతూ అంబెద్కర్ అంటరాని తనం లేకుండా ఈ దేశంలో పోరాటం చేసారని అంబెద్కర్‌ని ఓట్ల కాంగ్రెస్ పార్టీ వాడుకుని డా, బి ఆర్ అంబెద్కర్ అంబెడ్కర్ ని ఎన్నికల్లో ఓడించడానికి ప్రయత్నాలు చేసింది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు, అటల్ బిహారీ వాజపేయి ప్రధాన మంత్రి గా ఎన్డీఏ లో నరేంద్రమోదీ డా,, బి ఆర్ అంబెద్కర్ కి సముచిత మైన భారత రత్న ,ఇచ్చి పార్లమెంట్ లో ఆయన చిత్ర పాఠాన్ని పెట్టింది ఎన్డీఏ ప్రభుత్వం లోనే అని తెలిపారు. ఈ సెమినార్ ని ఉద్దేశించి 20 సూత్రాలు పథకాలు అమలు చైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ డా, బి ఆర్ అంబెద్కర్ ఆలోచన విధానం తో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అట్టడుగు పేదలు కు పథకాలను అమలు చేస్తున్నారు అని కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుంది అని నేడు గిరిజన ప్రాంతాల్లో మారు మూల గ్రామాల్లో రహదారులు,జలజీవన్ మిషన్ ద్వారా త్రాగునీరు,ద్వాక్రా మహిళలకు వందన్ వికాస్ కేంద్రాలు,జన్మన్ పథకం ద్వారా గృహ నిర్మాణం, కాఫీ పంటలరుణాలు, జాతీయ స్థాయిలో కాఫీ కి ఆర్గానిక్ బ్రాండ్ రావడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ద్వారా నేడు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుంది అని డా,, బి ఆర్ అంబెద్కర్ అట్టడుగు స్థాయి పేదలకు రిజర్వేషన్లు కల్పించాలని సూచించారు. రాష్ట్ర కేంద్రం 35 కేజీ ల బియ్యాన్ని ,గరీబ్ కళ్యాణ్ యోజన ద్వారా ఉచితంగా5 కేజీ ల బియ్యాన్ని ఇస్తున్నారు అంటే అంబెద్కర్ రాజ్యాంగం ద్వారా నే అని యువత డా,, బి ఆర్ అంబెద్కర్ ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు, ఈ సందర్భంగా లంకా దినకర్ ని బీజేపీ జిల్లా నేతలు అందరూ దుస్సాలువ తో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు, జిల్లా మాజీ అధ్యక్షుడు పాంగి రాజారావు, ట్రైకార్ డైరెక్టర్ కూడా కృష్ణా రావు ,డా,, బి ఆర్ అంబెద్కర్ వేడుకలు జిల్లా ఇంచార్జ్ రవికుమార్ పెనుమాక, బీజేపీ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు రాస పాపిడీ రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, రాఘవేంద్రరావు, లకే అబ్బాయి దొర, కుడుముల వెంకట రమణ, లకే భాస్కర్, బుల్లి కొండలు రవి చంద్ర,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మీ కోసంలో 104 ఫిర్యాదులు స్వీకరణ

**పాడేరు,ఏప్రిల్25, ప్రభాతవార్త:**

సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 104 ఫిర్యాదులు అందాయి. సబ్ కలక్టర్ సౌర్యమన్ పటేల్, డిఆర్ ఓ కె.పద్మలత, స్పెషల్ డిప్యూటి కలక్టర్ ఎం.వీ.ఎస్. లోకేశ్వర రావు సంయుక్తంగా వివిధ మండలాలు నుండి వచ్చిన అర్జీదారులు నుండి ఫిర్యాదులను స్వీకరించారు. రహదారుల నిర్మాణాలు, త్రాగునీటి సమస్యలు, అంగన్వాడి భావన నిర్మాణాలు, సామాజిక పించన్లు, అటవీ హక్కు పత్రాలు, బస్సు సౌకర్యాలు గురించి కల్పించాలని ఫిర్యాదులు వచ్చాయి. కొయ్యూరు మండలం డౌనూరు పంచాయితి తుర్పగ గడ్డ గ్రామానికి చెందిన సిందరి దుర్గమ్మ వితంతు పించను మంజూరు చేయాలని దరఖాస్తును సమర్పించారు. పెదబయలు మండలం కుంతర్ల పంచాయితి లుక్షరి పుట్టు గ్రామానికి చెందిన ఎ. భాస్కర రావు, ఎ. రామ మూర్తి, యం. రాంబాబు నాయుడు అంగన్వాడి భవనం మంజూరు చేయాలని, గ్రామానికి రోడ్లు నిర్మించాలని వినతి పత్రం సమర్పించారు. అరకువేలి మండలం గన్నెల పంచాయతి గన్నెల గ్రామంనకు



చెందిన బి.బి. ముక్తమణి తన భూమిని ఆక్రమిస్తున్నారని, తగిన చర్యలు చేపట్టాలని ఫిర్యాదు చేశారు. చింతపల్లి మండలం బెన్నవరం పంచాయతి, బెన్నవరం గ్రామస్తులు ఎస్. పావని, కె.వెంకటరావు, ఎస్.వినోద్ కుమార్ త్రాగునీరు సమస్య పరిష్కరించమని అర్జీని అందజేశారు. పాడేరు మండలం గుత్తులుపుట్టు పంచాయతి, సంతపుట్టు గ్రామానికి చెందిన ఎస్.కుమారి రేషన్‌కార్డు మంజూరు చేయమని దరఖాస్తు అందజేశారు. డుంబ్రిగూడ మండలం కితలంగి పంచాయతి, కితలింగి గ్రామానికి చెందిన ఓ. సుబ్బారావు, సర్పంచ్ అంగన్వాడి భవనం మంజూరు చేయమని దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.సి.జమాల్ భాషా, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎల్. రజని, జిల్లా విద్యాశాఖాధికారి సి. బ్రహ్మాజీ రావు, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎ.జగన్మోహన రావు, జిల్లా రవాణా అధికారి ఎస్.లీలాప్రసాద్, కార్మిక శాఖాధికారి టి.సుజాత, మండల రెవిన్యూ అధికారి వి.త్రినాధ నాయుడు, జిల్లా నైపున్యాభివృద్ధి అధికారి పి. రోహిణి తదితరి సిబ్బంది పాల్గొన్నారు.

## పాడేరులో ప్రపంచ మలేరియా దినోత్సవం ర్యాలీ

**పాడేరు,ఏప్రిల్25, ప్రభాతవార్త:**

ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అల్లూరి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. సి జమాల్ భాషా అధ్యక్షతన ప్రిన్సిపల్, ప్రభుత్వ మెడికల్ కాలేజీ పాడేరు మరియు జిల్లా మలేరియా విభాగం పాడేరు వారి పర్యవేక్షణ లో ప్రపంచ మలేరియా దినం పురస్కరించుకొని, ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన "మలేరియా అంతం మనతోనే " అనే నినాదంతో, మరల వనరులు సమకూర్చు, మరల ఊహించు, మరల ఉత్తేజపరిచే నినాదాలు ద్వారా స్థానిక అంబేద్కర్ కూడలి నుండి పాడేరు పట్టణ మార్కెట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డా. సి.జమల భాషా మాట్లాడుతూ మలేరియా నివారించటం మన అందరి చేతుల్లో ఉందని, ప్రతి ఒక్కరూ మలేరియా నివారణ కార్యక్రమమూలో భాగస్వాములు కావాలని తెలియజేశారు. అనంతరం సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో డా. బి. హేమలత ప్రిన్సిపాల్, మెడికల్ కాలేజీ పాడేరు, డా. యం.కిరణ్ కుమార్ జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి, వైద్యాధికార్లు, ఏ జె సత్యనారాయణ సహాయ మలేరియా అధికారి, జి శ్రీను జిల్లా మలేరియా శాఖ కన్సల్టెంట్, ఆరోగ్య విస్తరణ అధికారులు గుల్లేలి సింహాద్రి, ఎస్.వి రమణ, బి. లక్ష్మయ్య, పాడేరు సబ్ యూనిట్ అధికారి బి. ధనుంజయ్, పి వరలక్ష్మి కె.ఝాన్సీ రాణి, హెల్త్ సూపర్వైజర్లు, గవర్నమెంట్ మెడికల్ కాలేజీ విద్యార్థులు, ఏ.ఎన్.ఏం ట్రైనింగ్ సెంటర్ విద్యార్థులు, జగన్ ప్రొజెక్ట్ డైరెక్టర్ నైస్ స్వచ్ఛంద సంస్థ మరియు సిబ్బంది, పి.హెచ్.సి మినుములూరు వైద్య సిబ్బంది మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉగ్ర దాడిని ఖండిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన

**కూనవరం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**



పహెల్గాంలో జరిగినటువంటి ఉగ్ర మూకల దాడిని ఖండిస్తూ, ఉగ్రవాదానికి నిరసనగా అల్లూరి జిల్లా కూనవరంలో ర్యాలీ, కొవ్వొత్తుల ప్రదర్శనలు జరిగాయి. ముందుగా ఉగ్రవాదుల చేతుల్లో మరణించిన వారికి నివాళులర్పించారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నోముల రామారావు, జిల్లా నాయకులు పాయం వెంకయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో యువత ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన, మానవహారంతో ఉగ్ర దాడిలో మృతి చెందిన వారికి నివాళులర్పించారు. ఉగ్రవాదాన్ని నిరసిస్తూ భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో కూనవరం, టేకులబోరు గ్రామాలకు చెందిన యువకులు పాల్గొన్నారు.

## 100 రోజులు దాటినా ఒక్క సమస్య పరిష్కరించలేరా...!

**పాడేరు,ఏప్రిల్25, ప్రభాతవార్త:**




అల్లూరి జిల్లాలో అమలుకాని ఆదివాసీ భూ చట్టాలు, రాజ్యాంగ హక్కులు, "మా ఊర్లో మా రాజ్యం" వంటి స్వయంపాలన చట్టాలు,హక్కులు మరియు ఎల్ టి ఆర్ కేసుల విషయంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తీర్పులను గురించి మరియు ఆశ్రమ పాఠశాలల్లో వరసగా సంభవిస్తున్న విద్యార్థుల మరణాలు, ఐటిడిఏ లో జరుగుతున్న అవినీతి, ఏజెన్సీ లో గిరిజనేతర అక్రమ వలసలు,అక్రమ కట్టడాలు, కొంత మంది ఉద్యోగులు దశబ్దాలుగా నిబంధనలుల్లంఘించి ఒకే చోట అక్రమంగా కొనసాగుతుండటం ఇంకా మొదలగు అనేక అంశాలపై అల్లూరిసీతారామరాజు జిల్లా కలెక్టర్ తో జనవరి 9 వ తేదీన గంటన్నర పాటు డీ ఎల్ ఓ,డీ ఈ ఓ,డీ ఎస్ ఓ సంఘాలు సుదీర్ఘంగా చర్చించి తగు చర్యల నిమిత్తం సదరు కలెక్టర్ దినేష్ కుమార్ కి చెప్పటం జరిగిందని కానీ నేటికి 105 రోజులు, గడుస్తున్నా ఏ ఒక్క సమస్య పై కూడా కలెక్టర్ కనీసం స్పందించడం గానీ,పరిష్కారం చేయక పోవడం అల్లూరి జిల్లా కలెక్టర్ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు దండకారణ్య విమోచన సమితి రాష్ట్ర అధ్యక్షులు కొర్ర మార్క్ రాజ్ తీవ్రంగా ఆక్షేపించారు. శుక్రవారం స్థానిక విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు వ్యతిరేకంగా కరపత్రాన్ని విడుదల చేసారు.ఈ కార్యక్రమానికి డీ ఎల్ ఓ కేంద్ర కమిటీ కమిటీ సలహా దారులు చెండా.కేశవరావ్ తో పాటు,డీ ఈ ఓ కేంద్ర కమిటీ ప్రతినిధి మాణిక్యం.సమరెడ్డి, డీ ఎల్ ఓ ముఖ్య కార్యదర్శి కొండపల్లి. కాంతరావు, ఉపాధ్యక్షులు వంతు బాలకృష్ణ, డీ ఈ ఓ రాష్ట అధ్యక్షులు కోడ ఆనందరావు,డీ ఎల్ ఓ జిల్లా అధ్యక్షులు కిముడు.కొత్తయ్య,ఉపాధ్యక్షులు తాము సూరిబాబు, డీ ఈ ఓ జిల్లా అధ్యక్షులు గంప దొర.ధనంజయ్, డీ ఎల్ ఓ రాష్ట్ర నాయకులు కుడుముల.శేఖర్ బాబు కమిటీల నాయకులు హాజరయ్యారు.

## జనసేన ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన

**పాడేరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :**



జమ్మూ కాశ్మీర్ పహాల్గాంలో భారతీయులపై జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ పాడేరు పట్టణంలో జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇంచార్జి డా.వంపూరు గంగులయ్య ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ శుక్రవారం రాత్రి నిర్వహించారు.ఈ ర్యాలీ జనసేన పార్టీ జిల్లా కార్యాలయం నుంచి పాడేరు అంబేద్కర్ జంక్షన్ వరకు నిర్వహించి అనంతరం కొవ్వొత్తులతో జనసేన పార్టీ జనసైనికులు,వీరమహిళలు ఉగ్రవాదాన్ని నిర్మూలించాలి.ఉగ్రవాదుల చర్యలను ఖండిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.గంగులయ్య మాట్లాడుతూ కాశ్మీర్ పహాల్నాలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదులు దాడి క్రూరమైన చర్య అని ఆయన అన్నారు. తీవ్రవాదాన్ని అంతమొందించాలని గంగులయ్య ఆన్నారు. ఉగ్ర దాడిలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరమహిళలు బొంకుల దివ్యలత,కిట్లంగి పద్మ,జనసైనికులు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

## ఉగ్రదాడి అమానుషం అమానవీయం..!

**కొయ్యూరు ఏప్రిల్ 25 ప్రభాతవార్త**



జమ్ము కాశ్మీర్లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి అమానుషమని, అమానవీయమని జనసేన నేతలు ఖండించారు. ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పహల్గాం ప్రాంతంలో జరిగిన ఉగ్రవాదులు దాడిలో మరణించిన 28 మందికి రాష్ట్రం మొత్తం ఘనంగా నివాళులర్పించాలని, మూడు రోజులు సంతాప దినాలుగా ప్రకటించిన నేపద్యంలో అరుకు, పాడేరు జనసేన పార్టీ ఇంచార్జ్ వంపూరు గంగులయ్య సూచనతో శుక్రవారం రాత్రి మండలంలోని రాజేంద్రపాలెం కేంద్ర కూడలిలో జనసేన నేతృత్వంలో శాంతియుతంగా కొవ్వొత్తు ర్యాలీ, మానవహారం చేసారు. దాడిలో మరణించినటువంటి 28 మందికి ఘన నివాళులు అర్పించారు. మండల జనసేన పార్టీ అధ్యక్షులు గూడెం లక్ష్మణరావు. గౌరవ అధ్యక్షులు సాగిన బుజ్జిబాబు, మండల ప్రధాన కార్యదర్శి గూడెం శేషుబాబు, కించవానిపాలెం పంచాయతీ అధ్యక్షులు నాగేంద్ర, నత్తూరు శ్రీనుబాబు, నవీన్, అనిల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర

**చింతపల్లి ఏప్రిల్ 25 ప్రభాతవార్త**



మన్యం ఆరాధ్య దేవత శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర ఘనంగా జరుగుతోంది. వివిధ ప్రాంతాల నుంచి అనేకమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని భక్తిపార్వస్యంతో ఉప్పొంగుతున్నారు. రెండవ రోజైన శుక్రవారం అశేష భక్తజనంతో చింతపల్లి కేంద్రం జనసంద్రమైంది. గ్రామ దేవత ఇలవేల్పు సుర్ల వారి గృహం నుంచి అమ్మవారి ఘటాలను మేళ తాళాల మధ్య, అశేష అమ్మవారి భక్తుల మధ్య శతకం పట్టు వద్దకు తీసుకువచ్చి ఘటాలను ప్రతిష్టించారు. ప్రముఖ రాజకీయ, అధికార, విశేష భక్తజనం మధ్య అమ్మవారి ఘటాలను శతకం పట్టు వద్ద నిలిపారు. ఈ సందర్భంగా భక్తులు భక్తి పార్వస్యంతో మునిగితేలారు. అలాగే ముత్యాలమ్మ అమ్మవారి జాతరకు వచ్చే వారిని ఆకర్షించే విధంగా పలు ప్రభుత్వ శాఖలు స్టాళ్లను ఏర్పాటు చేశాయి. ఐసిడిఎస్ సిడిపిఓ రమణ ఏ సి డి పి ఓ రామలక్ష్మి ల ఆధ్వర్యంలో స్త్రీ సంక్షేమ శాఖ అమలు చేస్తున్న పలు కార్యక్రమాలు పోషకాహారానికి సంబంధించిన ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా ఉంది. వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ జిసిసి వంటి శాఖలు పలు ప్రదర్శనలను ఏర్పాటు చేశాయి. జాతరను పురస్కరించుకొని ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు దురియా హేమంత్ కుమార్, పసుపులేటి వినాయకరావు ఆధ్వర్యంలో పర్యవేక్షణ జరుగుతున్నది. సిఐలు పివి రమణ, బాబు, ఎస్సైలు వెంకటరమణ వీరబాబు తదితరులు విధులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు.

## ఉగ్రవాదాన్ని అంత మొందించాలి

**అరకు రూరల్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :**



జమ్మూ కాశ్మీర్ పహాల్గాం లో జరిగిన ఉగ్రదాడిని అరకులోయ ముస్లిం సోదరులు తీవ్రంగా ఖండించారు. దీనిలో భాగంగా శుక్రవారం జుమా నమాజ్ అనంతరం అరకు మహ్మదీయ మసీద్ కమిటీ అధ్యక్షులు హైదర్ ఆలీ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు బాషా, ఎస్ ఏ రెహమాన్, బషీర్, ఖాన్, సయ్యద్ సర్దార్, బాబా, ఎస్.కె యాసిన్, ఎస్.కె బషీర్, ఎస్ కే హజారుద్దీన్, సయ్యద్ మొహిదీన్ , తదితరులు ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండిస్తూ మాట్లాడారు. జమ్మూ కాశ్మీర్ పహల్గా లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని వారు తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదులు దాడి క్రూరమైన చర్య అని అన్నారు. తీవ్రవాదాన్ని అంతమొందించాలని చెప్పారు. అలాగే ఉగ్ర దాడిలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## స్పెషల్ డిఎస్సి కొరకు నిరసన కార్యక్రమం

**రాజవొమ్మంగి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**

స్పెషల్ డీఎస్సీ నిర్వహించాలంటూ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు ఆధ్వర్యంలో రాజవొమ్మంగి అల్లూరి జంక్షన్ వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించా రు. మెగా డిఎస్సీలో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగిందని, 30 లోగా ఏజెన్సీ డిఎస్సీ ప్రకటన చేయాలని రామారావు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రామారావు, సర్పంచులు కుంజం జగన్నాదం, కోండ్ల సూరిబాబు, గిరిజన సంఘం నాయకులు సింగిరెడ్డి అచ్చారావు, పాండవులు సత్యనారాయణ, రెడ్డి వెంకటరెడ్డి, జి.లోవప్రసాద్, యువకులు పాల్గొన్నారు

## ఐఎన్టియుసి అధ్యక్షులు డా.జి.సంజీవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నాగభూషణం

గాజువాక,ఏప్రిల్25,ప్రభాతవార్త



అఖిల భారత ఐఎన్టియుసి అధ్యక్షులు డా.జి.సంజీవ రెడ్డిని విశాఖ జిల్లా ఐఎన్టియుసి ప్రధాన కార్యదర్శి బోగ విల్లి నాగభూషణం మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్లో వారి నివాసంలో కలిసిన భూషణం కార్మికుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. విశాఖ జిల్లాలో అనేక కర్మాగారాలలో ఐఎన్టియుసి యూనియన్ పరిస్థితులను ప్రభావాలను వివరంగా తెలిపారు. విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ హాస్పిటల్ ప్రైవేటీకరణ చేయడంలో జరుగు పోరాటం, విశాఖ ఉక్కు కార్మికులకు సుమారు ఆరు నెలల నుండి సకాలంలో జీతాలు లేకపోవడం, కాంట్రాక్ట్ కార్మికులను అన్యాయంగా తొలగించడం, స్వచ్ఛంద పదవీ విరమణ పేరు మీద సుమారు 1200 పర్మినెంట్ కార్మికులను తొలగించడం సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అఖిలభారత ఇంటుక్ సమావేశంలో ఈ సమస్యలను చర్చించి, ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని సంజీవరెడ్డి హామీ ఇచ్చినట్లు భూషణం తెలిపారు. అఖిలభారత ఇంటుక్ కార్యవర్గ సభ్యుల అధ్యక్షులు వారి వివరములతో కూడిన డైరీని డా.జి.సంజీవరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించినట్లు భోగవిల్లి నాగభూషణం తెలిపారు.

## దేశ రక్షణలో ప్రభుత్వ అధికారులతో పాటు ప్రైవేట్ సెక్యూరిటీ కూడా భాగమే

### ఉగ్రవాదుల చేతిలో మృతి చెందిన వారికి ప్రగాఢ నివాళి - వైజాగ్ ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీస్ అసోసియేషన్

విశాఖపట్నం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



ప్రతి వ్యక్తి తమ కాళ్ళపై తాను నిలబడి మంచి నడవడికతో ఉపాధి కల్పిస్తున్న సంస్థ ప్రైవేట్ సెక్యూరిటీ అని వైజాగ్ ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు జాలాది శ్రీనివాస రావు అన్నారు. శుక్రవారం సిరిపురం లో గల హోటల్లో ఏర్పాటు చేసిన మాస సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా వారు ఉగ్రవాది దాడిలో మృతి చెందిన వారికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ రక్షణలో ప్రభుత్వ అధికారులతో పాటు ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ కూడా తమ వంతు పాత్ర పోషిస్తున్నా న్నారు. ప్రైవేట్ సంస్థల ఆస్తుల రక్షణకు ఎక్కడ ఎటువంటి అవాంచిత సంఘటనలు జరగకుండా కంటికి రెప్పలా కాపాడేదే సెక్యూరిటీ అని ఆయన చెప్పారు. విప్సా అధ్యక్షులు ధరిమిరెడ్డి రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మొత్తం సుమారు 500 సంస్థలు పైగా ఉన్నాయని ఉత్తరాంధ్రలో విప్సా ఒక యూనియన్గా ఏర్పడి ఒకరు ఒకరు తోడుగా ముందుకు సాగుతున్నమని చెప్పారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా అందరూ తమకు ఉన్నామని ఆయన తెలిపారు. తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెక్యూరిటీ ఏజెన్సీలకు మరింత తోడుగా ఉంటామని చెప్పారు. అదేవిధంగా ప్రభుత్వం తరఫున కూడా తమకు గుర్తింపు కావాలని ప్రభుత్వ అండ ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతి చంద్ర, సత్యారావు, మూర్తి, మోహన్ రాజ్, గవ్వ శ్రీనివాసరావు, రామ్ కిషోర్, దంతేశ్వరరావు, హరీష్ కుమార్, చిన్నారావు, పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పథకాల లబ్ధి

అనకాపల్లి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు అందరికి అందేలా చూడవలసిన బాధ్యత జిల్లా అధికారి యంత్రాంగానిదే అని అనకాపల్లి లోక్ సభ్ సభ్యులు సి.యం. రమేష్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) జిల్లా స్థాయి కమిటీ సమీక్షా సమావేశము ఎంపి సి. ఎమ్. రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పాల్గొన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ శాఖల వారిగా జిల్లాలో అమలవుతున్న సంక్షేమం, అభివృద్ధి గురించి కమిటీ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ., సి.ఎమ్.రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ మరియు కేంద్ర ప్రాయోజిత పథకములపై జరిగిన సమీక్షలో రైల్వేలు, జాతీయ రహదారులు, నాబార్డు, బి.యస్.యన్.యల్ మరియు యన్.టి.పి.సి, ఎ.పి. ఐ.ఐ.సి, ఖాధి పథకాలపై, ఈ-క్రాప్ పోర్టల్, డ్వామా, డి.ఆర్.డి.ఎ., స్కిల్ డెవలప్ మెంట్ గృహ నిర్మాణము, గ్రామీణ నీటిసరఫరా, పంచాయితీరాజ్ రోడ్లు పై సమీక్ష నిర్వహించారు. ముందుగా జిల్లా అభివృద్ధి పై హోం శాఖ మంత్రి, శాసనసభ స్పీకర్ సూచన మేరకు అనేక ప్రతిపాదనలను సమీక్షించి వాటి అమలుకు కృషి చేయుట జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశము నందు ముఖ్యంగా నాబార్డు పథకములో మంజూరై అసంపూర్తిగా ఉన్న అంగన్ వాడీ సెంటర్లను పూర్తి చేయుటకు 9 కోట్లు రూపాయలు మంజూరు చేసి పూర్తి చేయుట జరుగుతుందని, అన్ని గ్రామాలలో త్రాగు నీటి ఇబ్బందులు తలెత్త కుండా మినరల్ వాటర్ ప్లాంట్లు కొరకు ఎంపీ నిధులు నుండి గాని సి.యస్.ఆర్. నిధులు నుండి గాని మంజూరు చేయుట జరుగుతుందని ఆయన తెలిపారు. అందుకు తగిన ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ని కోరారు, అనకాపల్లి జిల్లాలో చెడు అలవాట్లకు లోనై ఉన్న యువతను సరియైన మార్గములో మార్చుటకు డి-ఎడిక్షన్ సెంటర్ కు సౌకర్యములు కల్పించుటకు, నర్సీపట్నము నందు కొత్తగా డి ఎడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయుటకు కృషి చేస్తామని తెలిపారు. కడపటి జిల్లాలో ఉన్న ఒకే ఒక కేంద్రీయ విద్యాలయము అదనంగా అనకాపల్లి పార్లమెంట్ నియోజక వర్గములోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రతి సంవత్సరం రెండు కేంద్రీయ విద్యాలయ సంస్థలు నెలకొల్పుటకు కృషి చేస్తామని తెలిపారు. పార్లమెంటు నియోజకవర్గం మొత్తము సి.సి.టి వి కెమెరాలు ఏర్పాటు చేసి నేర నిరోధ జిల్లా గా కృషి చేయుట జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో పంచాయితీలలో నిధులు దుర్వినియోగాన్ని పూర్తి స్థాయి విచారణ చేసి బాధ్యులపై తగు తగు చర్యలు తీసుకొనుటకు సభా ముఖంగా ప్రకటించుట జరిగింది.

స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మేజర్ పంచాయితీలు, మున్సిపాలిటీల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసి త్రాగునీరు, మజ్జిగ అందుబాటులో ఉంచాలన్నారు. ఇరిగేషన్ కాలువలకు లైనింగ్ పనులు, చెరువుల పూడికతీత వంటి పనులను వేసవిలోనే చేపట్టాలని సూచిస్తూ, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా పూర్తయిన సిమెంట్ రోడ్ల పనులకు రికార్డు చేయడంలో ఏతుల కొరత ఉన్నందున, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ సేవలను వినియో గించి పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. 2022-2023 సంవత్సరాల్లో మంజూరు అయిన 32 అంగన్వాడీ భవనాలు ఇంకా పూర్తికాలేదని, ముందుగా వాటిని నిర్మించి వాడుకలోకి తీసుకురావాలని అన్నారు. వికలాంగుల పెన్షన్ల విషయానికి వస్తే, నర్సీపట్నం నియోజకవర్గంలో 4,635 పెన్షన్లు ఉన్నాయని పేర్కొంటూ, వాటిపై రీ వెరిఫికేషన్ చేసిన తరువాత తప్పుడు పెన్షన్లు ఎన్ని ఉన్నాయో తెలియజేయాలని ప్రశ్నించారు. ఈ సందర్భంగా తప్పుడు సర్టిఫికెట్లు ఇచ్చిన డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. హెూం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎమ్ జాహ్నవి, పెందుర్తి, యలమంచలి, వి.మాడుగుల శాసన సభ్యులు పంచకర్ల రమేష్ బాబు, బండారు సత్యన్నారాయణ మూర్తి, సుందరపు విజయ కుమార్, జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి, పి.నారాయణమూర్తి, జిల్లా రెవిన్యూ అధికారి వై.సత్యన్నారాయణ రావు, ఎంపీపీలు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


**పంజాబ్ నేషనల్ బ్యాంక్** ...విశ్వాసానికి మరో పేరు!

సర్కిల్ శాస్త్ర సెంటర్, విశాఖపట్నం, డి.నెం. 9-13-45/2/9/1, 5వ అంతస్థు, విశాఖపట్నం-530003

**స్వాధీనత ప్రకటన**

Annexure-13 (Revised SI-10 ) (స్థిరాస్తి కొరకు)

స్థిరాస్తి వివరాలు

తేదీ : 21-04-2025
ప్రదేశం : విశాఖపట్నం

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్


## 27నహాలో రజక ఛలో విశాఖ

విశాఖపట్నం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

ఉత్తరాంధ్రరజక సంఘాల ఆద్వర్యంలో ఎన్డిఎ కూటమి నాయకులకు అభినందన సభను నిర్వహిస్తున్న సందర్భంగా 'హలో రజక-ఛలో విశాఖ పేరిట నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం డాబా గార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రజకుల సంక్షేమం అభివృద్ధి కోసం అన్ని విధాలుగా రజకుల బలోపేతానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు విశేష కృషిచేస్తున్నారన్నారు. రజకుల సమస్యలను అన్ని పరిష్కరిస్తారని ఆశిస్తున్నామన్నారు. ఆదరణ%-%3 పథకం ద్వారా ఆధునిక పనిముట్లు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిండానికి, పేద ప్రజానీకం అభివృద్ధి కోసం పి4 విధానాన్ని అమలుచేసేందుకు శ్రీకారం చుట్టియున్నారన్నారు. నిరుపేదలకు ఎంతో అండగా నిలు స్తుందన్నారు. ప్రతి నిరుపేద రజక కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేడం కోసం ఎన్డిఎ,కూటమి ప్రభుత్వం చిత్తశుద్దితో పనిచేస్తుందని ఇటువంటి మంచి ప్రభుత్వానికి రజకులంతా మద్దతుపలికి మన రజకుల అభివృద్ధికి కృషిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియ చేసుకుందామన్నారు. ఈ సందర్భంను పురస్కరించుకుని ఈనెల 27వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విశాఖ నగరంలోని ఆంధ్రజ్యోతి కార్యాలయం పక్కన గల స్థలంలో భారీ అభినందనసభను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కేంద్ర విమాయానశాఖ మాత్యులు కింజరాపు రావమ్మెఆహన్నాయుడు ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింత కాయల అయ్యన్నపాత్రుడు,ఎపి రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్శాఖ మంత్రి కింజరాపు అచ్చంనాయుడు,రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లాశ్రీనివాసరావు తదితర ప్రముఖులు హాజరౌతారని వివరించారు.

## ఉగ్ర మూకల్ని ఏరివేస్తేనే ప్రపంచ శాంతి

### -పెహల్గాంలో ఉగ్రవాదులు దాడులను నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

గాజువాక,ఏప్రిల్ 25,ప్రభాతవార్త



పెహల్గాంలో హిందువులపై ఉగ్రమూకల దాడిని ఖండిస్తూ భాజపా గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో కూర్మన్నపాలెం కూడలిలో శుక్రవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటక ప్రదేశంలో హిందువులనే టార్గెట్ చేస్తూ 26 మంది ప్రాణాలను తీసేసారని ఇది క్షమించరాని ఘటనగా పేర్కొన్నారు. ఉగ్రమూకలను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్కు తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం దగ్గరలోనే ఉందని అన్నారు. పొరుగు దేశాలకు అండగా నిలుస్తోన్న భారత్ పైనే పాకిస్థాన్ ఉగ్ర మూకలు దాడులకు తెగబడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ఎదుగుదలను చూసి ఓర్వలేని పాక్ ఉగ్రవాదులు హిందువులనే లక్ష్యంగా చేసుకొని మారణహెూమానికి పాల్పడ్డాయని దీనిని యావత్ భారత్ తో పాటు ఇతర దేశాలు సైతం ఖండిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,దువ్వాడ ట్రాఫిక్ సిఐ వెంకటరావు, లా అండ్ అర్డర్ ఎస్సై శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో మెటీరియల్ రీసెర్చి ల్యాబ్ ప్రారంభం



విశాఖపట్నం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

నూతన పదార్ధ విజ్ఞాన పరిశోధనలలో భాగంగా గీతం మెటిరియల్ రీసెర్చి ప్రయోగశాలను శుక్రవారం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె వేదవతి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ మెటీరిల్ సైన్స్ పై ప్రపంచ వ్యాప్తంగా జరుగుతు్న అధ్యయనాలను దృష్టిలో ఉంచుకుని ఆధునాతన సాంకేతిక పరికరాలతో మెటీరియల్ రీసెర్చి ల్యాబ్ను నెలకొల్పామన్నారు. పదార్ధ విజ్ఞానానికి పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా పరిశోధకులు నూతన ప్రాజెక్టులపై దృష్టి సారించాల న్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ద్వారా అంది స్తున్న పలు యుజి, పిజి సైన్స్ కోర్సులలో ప్రవేశం పొందే వారికి ఆధునాతన ప్రయెఆగశాలు అందుబాటులో ఉంచుతామన్నారు. విద్యార్ధి దశలోనే శాస్త్ర పరిశోధన పట్ల ఆసక్తి అవగాహన, పెంచడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. రసాయన శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎన్ వి ఎస్ వేణుగోపాల్ మాట్లాడుతూ రసాయన శాస్త్రంలో బిఎస్సీ, ఎమ్ఎస్సీ కోర్సు నిర్వహిస్తున్నామని అలాగే పారిశ్రామిక అవసరాలకు తగిన విధంగా కోర్సులు రూపొందింస్తున్నామని వెల్లడిరచారు. అంతర్జాతీయ !షధ పరిశ్రమలు ఫైజర్ హెల్త్ కేర్ లిమిటెడ్ లారెస్ ఫార్మా, డాక్టర్ రెడ్టీస్ ల్యాబ్, సోలార ఫార్మా వంటి కంపెనీలు గీతంలో రసాయన శాస్త్ర విద్యాను అభ్యసించే విద్యార్ధులకు స్పాన్సర్లుగా వ్యహరిస్తున్నాయని వెల్లడిరచారు. నూతనంగా ఏర్పాట్కెన మెటీరియల్ రీసెర్చి ద్వారా నూతన పదార్ధ విజ్ఞానంపై పరిశోధనలు జరపనున్నట్లు తెలపారు ప్రయెఆగశాల పర్యవేక్షక అధికారి డాక్టర్ హరిహర పాడి మాట్లాడుతూ మెటీరియల్ రీసెర్చి ల్యాబ్లో ఫౌడర్ ఎక్స్ ఆర్డితో పాటు ఎఫ్టి ఐఆర్ సెక్ట్రోఫోటో మీటర్, బాల్మీల్, అడ్వాన్స్డు సింధటిక్ పరికరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆధ్యాపకులు, పరిశోధకులు పాల్గొన్నారు.

## సమాజాన్ని జాగృతం చేసే సందేశాత్మక చిత్రమే 'నేనెవరు'.... స్టార్ట్ మేకర్ సత్యానంద్



విశాఖపట్నం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

సమాజాన్ని జాగృతం చేస్తూ, వ్యవస్థను మంచి మార్గం లో నడిపించే దృక్పథంతో నిర్మితమౌతున్న 'నేనెవరు' చిత్రం విజయవంతం కావాలని స్టార్ట్ మేకర్ సత్యానంద్, ప్రముఖ విద్యా వేత్త ఆల్వార్ దాస్ విద్యాసంస్థల అధినేత సుంకరి రవీంద్ర అకాంక్షించారు. జై చిరంజీవి మూవీ మేకర్స్ బేనర్ పై సరికొండ మల్లేష్ సమర్పణలో తన్నీరు చిరంజీవి రచన, దర్శకత్వం లో రూపొందుతున్న ప్రొడక్షన్ నెంబర్ 2,నేనెవరు చిత్రం ఎంవీపీ సెక్టర్ సిక్స్ వెంకటేశ్వర స్వామి ఆలయం లో ప్రారంభమైంది. ఈ సందర్భంగా మొదటి సన్నివేశానికి సత్యానంద్, రవీంద్ర క్లాప్ కొట్టి ప్రారంభించారు. అనంతరం హీరోయిన్ దీపికా డైలాగ్ తో షూటింగ్ కొనసాగింది. ఈ నేపథ్యంలో సత్యానంద్, సుంకరి రవీంద్ర మీడియతో మాట్లాడుతూ నేనెవరు చిత్రం వినూత్న రీతిలో అన్ని వర్గాల ప్రేక్షకులు ఆదరించే చిత్రంగా రూపొందుతుందన్నారు. దర్శక,నిర్మాతలు రెండు కళ్లుగా చిత్రాన్ని సమాజశ్రేయస్సు కోసం నిర్మించడం అభినందించక తప్పదని ప్రశంశించారు. ఇటువంటి చిత్రాలను ప్రేక్షకులు అందరిస్తారని అన్నారు. నిర్మాత అండేకార్ జగదీష్,దర్శకుడు చిరంజీవి మాట్లాడుతూ ఓ అనాథ తన జీవితంలో సాధించిన విజయమే నేనెవరు చిత్రమన్నారు. ఈ చిత్రం లో ఓ అనాథ జీవితంలో భిన్నమైన అంశాల విజయమే చిత్ర సారాంశం గా వివరించారు. ఈ చిత్రం లో హీరో, హీరోయిన్ లుగా అభిలాష్, సాయిచరీష్ దీపికా, సోనాక్షి తో పాటు సీనియర్ నటులు సాయికుమార్, తనికెళ్ళ భరణి, జబర్దస్త్ రాజమౌళి, కనకవ్వ,ప్రముఖ పాప్ సింగర్ జానులిరి నటిస్తున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమం లో సహా నిర్మాత భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మే 7 నుండి శ్రీ వెంకటేశ్వరస్వామి వారి తిరుకళ్యాణోత్సవ వేడుకలు



విశాఖపట్నం ఏప్రిల్ 25, ప్రభాతవార్త

అల్లిపురం వెంకటేశ్వర మెట్టపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తిరుక్కళ్యాణోత్సవ వేడుకలు మే 7వ తేదీ నుండి 13 వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి.వి. రమాభాయి చెప్పారు. ఏడవ తేదీ ఉదయం 4గంటలకు పంచామృతాభిషేకం, స్నపనం, తిరుమంజనసేవ, నూతన వస్త్రాలంకరణ, సాయంత్రం 6.30గంటలకు ఉత్సవ సంకల్పం ఉంటుంది.8వ తేదీ ఉదయం 6 గంటల నుండి ఆరాధన,నివేదన 10 గంటలకు ధ్వజారోహణం, 12 గంటలకు రాజభోగం, నివేదన జరుగుతుంది. రాత్రి 7.30గంటలకు శ్రీ స్వామివారి తిరుక్కళ్యాణ మహెూత్సవాన్ని వేడుకగా నిర్వహిస్తారు. 9వ తేదీ ఉదయం 6గంటలకు హెూమాలు మధ్యాహ్న%శీ% 12 గంటలకు రాజాభోగం, మహా నివేదన ఉంటుంది. 10వ తేదీ ఉదయం నుండి ప్రధాన హెూమాలు సాయం త్రం 6:30 గంటలకు వైదిక సదస్యం, వేదపఠనం శ్రీవారి ఆశీర్వచనం ఉంటుంది. 11వ తేదీ ఉదయం నుండి హెూమాలు ఉంటాయి.12వ తేదీ వైశాఖ పౌర్ణమి సందర్భంగా ఉదయం 9.30గంటలకు శేషహెూ మం, పూర్ణాహుతి, వసంతోత్సవం, చక్రతీర్ధం, సాయంత్రం 6:30 గంటలకు ధ్వజా అవరోహణం, సహస్ర దీపాలంకరణ రాత్రి 8 గంటలకు నక్షత్ర హారతి, సప్త హారతి ఉంటుంది. 13వ తేదీ సాయంత్రం 6నుండి 9 వరకు శ్రీవారి పుష్పాంజలి ఉత్సవం, ఊంజలి సేవ, పవళింపు సేవతో ఉత్సవాలు ముగుస్తాయని. భక్తులు ఈ వేడుకల్లో పాల్గొని తరించాలని ఈఓ రమాభాయి కోరారు.శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణంలో పాల్గొనే భక్తులు దేవస్థానంలో 1116రూపాయలు చెల్లించి దేవస్థానంలో తగు రశీదు పొందాలని కోరారు.

## పాండ్రంగి దేముడుబాబు భౌతికకాయాన్ని సందర్శించిన పలువురు రాజకీయ నాయకులు



పద్మనాభం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

మండలంలో పాండ్రంగి గ్రామంలో వైసీపీ సీనియర్ నాయకులు, పాండ్రంగి పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు ఆర్ఎస్ దేముడుబాబు శివైక్యం చేసిన సందర్భంగా దేముడుబాబు భౌతికకాయాన్ని శుక్రవారం ఉదయం పలువురు రాజకీయ ప్రంఉఖులు సందర్శించి నివాళ్లు అర్పించారు. మాజీ ఎమ్మెల్యేలు ఆర్ ఎస్డిపి అప్పలనర్సింహరాజు, అవంతి శ్రీనివాస రావు, వైసీపీ ఇనచార్జి మజ్జి చిన్నశ్రీను, మాజీఎంఎల్సి.రఘువర్మ, ఎంపీపీ కె రాంబాబు, జెడ్పీటీసీ గిరిబాబు, వైసీపీ అధ్యక్షుడు లక్ష్మణరావు, దేముడుబాబు భౌతికకాయం వద్ద నివాళ్లు అర్పించారు. అనంతరం గ్రామంలో గోస్తనీ నది తీరంలో దేముడుబాబు మృత దేహానికి అంత్యక్రియలు జరిపారు.

## జనజాతీయ క్రీడా మహెూత్సవం

### వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్ధులతో విలువిద్య పోటీలు

విశాఖపట్నం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ద్వారా వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్ధులతో విలువిద్య (ఆర్చరీ) పోటీలు నిర్వహి స్తోంది. రాష్ట్రంలోని 27.39 లక్షల గిరిజనుల (ఎస్.టి) సమగ్ర సామా జిక ఆర్థిక అభి వృద్ధికి కట్టుబడి ఉంది. రాష్ట్రంలో మెఉత్తం 34 షెడ్యూల్డ్ తెగలు వాటిలో 11 ప్రత్యేకంగా బాధపడే తెగలు ఉన్నారు. వీరి అభివృద్ధి ప్రభుత్వాల పలు పథకాల ద్వారా అండగా ఉన్నాయి అన్ని మంత్రి తెలిపారు. ఆజాది కా అమృత్ మహెూత్సవలో భాగంగా రాష్ట్రా స్థాయి, జాతీయ స్థాయి గిరిజన కళా ప్రదర్శనలు నృత్యోత్సవాలు ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు, గిరిజన పండుగలు విశాఖపట్నం, విజయవాడ, ఐటిడిఏ ప్రాంతాల్లోని వివిధ చోట్ల నిర్వహిం చబడుతున్నాయి అని ఏపీ రాష్ట్ర మహిళా శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యా రాణి పేర్కొన్నారు. పీఎం జన్మాన్, డీజీజాఏ (డిఏజెజియుఏ) క్రింద దిగువ పేర్కొన్న అంశాలపై దృష్టి పెట్టి వాటిని సముచితంగా అమలు చేస్తున్నారు. పక్కా ఇళ్లు నిర్మాణం రోడ్లను తాగునీటి సరఫరా మెఉబైల్ మెడికల్ యూనిట్లు, హాస్టల్స్ నిర్మాణం నిర్వహణ, బహుప్రయెజన కేంద్రాల (ఎంపిసి) నిర్మాణం విద్యుత్తు లేని ఇళ్లకు విద్యుతీకరణ మెఉబైల్ టవర్ల సంస్థాపన 0.3 కిలోవాట్ల సోలార్ ఆఫ్ గ్రిడ్ వ్యవస్థ ఏర్పాటు వనధన వికాస కేంద్రాలు ఏర్పాటు వంటివి స్థాపన కార్యక్రమాలు గురించి తెలిపారు. జనజాతీయ సంవత్సర క్యాలెండరులో భాగంగా విశాఖలో రాష్ట్రా స్థాయి గిరిజన చిత్రలేఖన పోటీ నిర్వహించబడిరది. ఐటిడిఎలు, జిల్లాల నుంచి సుమారు 250 మంది గిరిజన కళాకారులు, విద్యార్ధులు పాల్గొన్నారు. తమ జాతిపరమైన కళా సాంప్రదాయాలు, చిత్రలేఖన నైపుణ్యాలను ప్రదర్శించాము అని అన్నారు. ఒడిశా కేరళ, మధ్యప్రదేశ్ రాజస్థాన్ తెలంగాణ, రాష్ట్రాలు అండమాన్ నికోబార్ ద్వీప సమూహం నుంచి వచ్చిన విద్యార్థులు కూడా ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. ఈకార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, టిసిఆర్ టీమ్అధికారులకు, పాల్గొన్న విద్యార్ధులకు మంత్రి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

RACPC-1, పరిపాలన కార్యాలయం,బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003. Email : sbi.05251@sbi.co.in

**సంక్షిప్త డిమాండ్ నోటీసు**

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు)

I) ఋణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా: శ్రీ గాదెల్లి రమేష్, తండ్రి : శ్రీ బాబారావు, డి.నెం. 8-45-7/17, ఎఫ్ఎఫ్-4, ఇందు రెసిడెన్సీ, విద్యా నగర్ కాలనీ, పాత సిబిఐ దగ్గర, చిన వాల్తేరు రోడ్డు, విశాఖపట్నం – 530003.

II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: Home Loan A/c No.35249343672, Suraksha Loan A/c No.35276437231, Home Top up Loan A/c No. 40865190282.

III) చెల్లించవలసిన బాకీ మొత్తము : తేది.15-04-2025 నాటికి రూ.56,52,887/- (అక్షరాల యాభై ఆరు లక్షల యాభై రెండు వేల ఎనిమిది వందల ఎనభై ఏడు రూపాయలు మాత్రమే) + తేది.16.04.2025 నుండి భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు, ఇతర ఖర్చులు మొదలైనవి.

IV) డిమాండ్ నోటీసు తేది : 15-04-2025 ఎన్పిఏ తేది: 11-04-2025

V) ఆస్తి వివరములు: గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మరియు విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ పరిధిలో, వాల్తేరు వార్డు, బ్లాక్ నెం.13, చిన వాల్తేరు లే అవుట్, టి.ఎస్. నెం.లు 92 & 93, ప్లాటు నెం.78ఎ వద్ద 508 చ॥గ॥లు లేదా 424.75 చ॥మీ॥ల ఏరియా మొత్తం విస్తీర్ణంలో 403 చ॥గ॥లు లేదా 336.960 చ॥మీ॥ల మొత్తంలో 35 చ॥గ॥లు లేదా 29.26 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల "ఇందు రెసిడెన్సీ" అను పేరు గల అపార్ట్మెంట్ నాల్గవ అంతస్తు నందు 1080 చ॥అ॥లు (కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా) విస్తీర్ణంతో మరియు సెల్లార్ ఫ్లోర్ నందు 60 చ॥అ॥ల కార్ పార్కింగ్తో, ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెం.112204A304243746 అసెస్మెంట్ నెం.100002/10059, డోర్ నెం.8-45-7/17తో గల నివాస యూనిట్ నెం.4 యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు : పువ్వాడ సుధారాణీ మరియు పువ్వాడ శాంతి గార్ల ఖాళీ భూమి, దక్షిణం : ఖాళీ భూమి, పడమర : 30 అ॥ల రోడ్డు, ఉత్తరం : ప్లాటు నెం.78. కొలతలు : తూర్పు : 75.0 అ॥లు లేదా 22.86 చ॥మీ॥లు, దక్షిణం : 58.0 అ॥లు లేదా 17.68 చ॥మీ॥లు, పడమర : 60.0 అ॥లు లేదా 18.29 చ॥మీ॥లు, ఉత్తరం : 77.0 అ॥లు లేదా 23.47 చ॥మీ॥లు., నాల్గవ అంతస్తులోని నివాస యూనిట్ నెం.4కు హద్దులు: తూర్పు : నివాస యూనిట్ నెం.2, దక్షిణం : ఓపెన్ స్పేస్, పడమర : ఓపెన్ స్పేస్, ఉత్తరం : నివాస యూనిట్ నెం.3. (సేల్ డీడ్ నెం.7173/2015, తేది.30.09.2015, విశాఖపట్నం ఎస్ఆర్ఓ ప్రకారం).

పైన చెప్పబడిన ఋణగ్రహీతలు / హామీదార్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వెంకటేశ్వరమెట్ట, విశాఖపట్నం (05896), విశాఖపట్నం జిల్లా వారి నుండి ఋణం పొంది ఉన్నారు. సదరు ఋణములకు పైన పేర్కొన్న ఆస్తులను హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమనిబంధనలననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్థక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిస్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసులు తిరిగి వచ్చినందున / తిరుగు రశీదులపై ఋణగ్రహీతలు/హామీదారులు/లీగల్ వారసుల సంతకములు సరిగా లేనందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీ చేయదమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీతలు/హామీదారులు/లీగల్ వారసులు పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిలకు రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది : 15-04-2025
ప్రదేశం : విశాఖపట్నం

అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**బ్యాంక్ ఆఫ్ బరోడా** Bank of Baroda

లాసన్స్ బే కాలనీ బ్రాంచ్, విశాఖపట్నం. ఫోన్: 0891-2726941/2727088

**వాహనం ఇ-వేలం ప్రకటన**

బ్యాంక్ ఆఫ్ బరోడా, లాసన్స్ బే కాలనీ బ్రాంచ్, విశాఖపట్నం వారు స్వాధీనం చేసుకున్న వాహనములను "అక్కడ ఏమి ఉన్నదో అదే, అక్కడ ఏదైతే ఉన్నదో అదే మరియు తిరిగి సంప్రదింపులు లేని పద్ధతిలో" ఇ-వేలం నిర్వహిస్తున్నారు. వాహనముల వివరములు దిగువ తెలుపబడినవి.

| | |
|---|---|
| ఋణగ్రహీత పేరు | : శ్రీ జయంతి విద్యా సాగర్ శర్మ, తండ్రి : శ్రీనివాస శర్మ, 4-43-18, ఎల్.బి. కాలనీ, వెంకటేశ్వర గుడి దగ్గర, పెదవాల్తేరు, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ – 530017. |
| వాహనం మోడల్ | : Maruti Suzuki SWIFT VXI 1.2L 5MT (Petrol) |
| రిజిస్ట్రేషన్ నెం | : AP 39 SY 3596 (Mfg Year : 2023) |
| రిజర్వు ధర ఫిక్స్డ్ | : రూ.5,20,000/-, ధరావత్తు : రూ.52,000/-, బిడ్ పెంపుదల: రూ.2,000/- |

ఆసక్తి గల బిడ్డర్లు ధరావత్తును బ్యాంక్ ఆఫ్ బరోడా, ఖాతా నెం.55860015181219, పేరు : బ్యాంక్ ఆఫ్ బరోడా, న్యూ ఇంటర్మీడియరీ అకౌంట్, లాసన్స్ బే కాలనీ బ్రాంచ్, విశాఖపట్నం, IFSC Code- BARB0LAWSON (5వ అక్షరం సున్న)నకు బిడ్లను ఆన్లైన్లో సమర్పించే ముందు చెల్లుబాటు అయ్యే విధంగా ఆర్టిజిఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్ఫర్ రూపంలో జమ చేయవలెను. వాహనం తనిఖీ ప్రదేశం : తేది.28.04.2025 నుండి 21.05.2025 వరకు ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 6.00 గం॥ల వరకు, అయ్యప్ప నగర్, కొమ్మాది జంక్షన్ దగ్గర, విశాఖపట్నం వద్ద (సంప్రదించు నెం.9394123457) వేలం తేది & సమయం & ప్రదేశం : తేది.22.05.2025 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు https://bob.auctiontiger.net నందు వేలం జరుగును. ఏ సందర్భంలోనైనా, ఎట్టి కారణం చూపకనే వేలం రద్దు చేయుటకు గాని, పొడిగించుటకు గాని బ్యాంక్ వారికి అధికారం కలదు. బిడ్ సమర్పించు తేది : తేది.28.04.2025న ఉ॥10.00 గం॥ల నుండి తేది.21.05.2025న సా॥ 06.00 గం॥ల వరకు. మరిన్ని వివరాలకు బ్రాంచ్ హెడ్: శ్రీ ధిల్లేశ్వరరావు తూటిక మొబైల్ నెం. 7995565144 నందు సంప్రదించగలరు. వెబ్సైట్:https://bob.auctiontiger.net మరియు www.bankofbaroda.in
గమనిక : R.T.O.తో రిజిస్ట్రేషన్ బదిలీకి సంబంధించి అన్ని కాస్ట్స్ మరియు ఖర్చులు బిడ్డర్లు భరించవలెను.

తేది : 25-04-2025, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా



**బ్యాంక్ ఆఫ్ బరోడా** Bank of Baroda

ఆర్ ఓ స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, రీజినల్ ఆఫీస్: 10-1-44/10&11, 4వ అంతస్తు, పీజే ప్లాజా, విఐపి రోడ్డు, హోటల్ టైకూన్ ఎదురుగా, విశాఖపట్నం-03., e-mail: sarvis@bankofbaroda.com

అధీకృత అధికారి పేరు : శ్రీ పంకజ్ కుమార్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.7995565212

**స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన**

అపెండిక్స్- IV – A (రూల్ 6 (2) & 8(6) చూడుము)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన బ్యాంక్ ఆఫ్ బరోడా వారు ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులు చెల్లించవలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తము + వడ్డీ, ఇతర ఖర్చులు వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా వున్నది అక్కడ " మరియు " అక్కడ ఏమున్నదో అదే " పద్ధతి పై విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులకు ఇందుమూలముగా సూచించటమైనది. ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులు, బకాయిలు, ఆస్తుల వివరాలు, ఇ-వేలం తేది, సమయం, రిజర్వు ధర, ధరావత్తు మరియు బిడ్డు పెంచు మొత్తం వివరములు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర ఇన్ఫాటెక్ ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టనర్స్, డి.నెం.4-26-20/2, వి.వి.నారాయణ వీధి, భీమనవారిపేట, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520001, 2. కుమారి. జగుపిల్ల సాయి సిరి లాస్య (పార్టనర్ & తనఖాదారు), తండ్రి : జగుపిల్ల వెంకటేశ్వరరావు, డి.నెం.4-26-20/2, వి.వి.నారాయణ వీధి, భీమనవారిపేట, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520001, 3) కుమారి. జగుపిల్ల దూండి ప్రియ (పార్టనర్ & తనఖాదారు), తండ్రి : శ్రీ జగుపిల్ల వెంకటేశ్వరరావు రావు, డి.నెం.4-26-20/2, వి.వి.నారాయణ వీధి, భీమనవారిపేట, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520001, 4. శ్రీ జగుపిల్ల వెంకటేశ్వరరావు (పార్టనర్), తండ్రి: పోతన్న, డి.నెం.4-26-20/2, వి.వి.నారాయణ వీధి, భీమనవారిపేట, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520001, 5. శ్రీమతి జగుపిల్ల ఉమామహేశ్వరి (పార్టనర్), భర్త : జగుపిల్ల వెంకటేశ్వరరావు, డి.నెం.4-26-20/2, వి.వి.నారాయణ వీధి, భీమనవారిపేట, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520001, 6. శ్రీ పిల్లా సింహాచలం (పార్టనర్), తండ్రి: పిల్లా రాంబాబు, డి.నెం.9-68-22, కాటన్ ఫ్యాక్టరీ, కొత్తపేట, విజయవాడ (అర్బన్), ఆంధ్రప్రదేశ్-520001, 7. శ్రీమతి పిల్లా సత్యవతి (పార్టనర్), భర్త: పిల్లా సింహాచలం, డి.నెం.9-68-22, కాటన్ ఫ్యాక్టరీ, కొత్తపేట, విజయవాడ (అర్బన్), ఆంధ్రప్రదేశ్-520001, 8. శ్రీ సోమనాథ్ నాగోతి (పార్టనర్), తండ్రి : వెంకటేశ్వరరావు, డి.నెం.6-21-24, కె.టి.రోడ్డు, టైలర్ పేట, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520009, 9. శ్రీ నాగోతి అశోక్ కుమార్ (పార్టనర్), తండ్రి: లేటు శ్రీ రామమూర్తి, 15-7-37/ఎ, ఇస్మాయిల్ వీధి, రామకృష్ణ పేట, కాకినాడ రూరల్, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533001, 10. శ్రీ నాగోతి వెంకట నాగేశ్వరరావు (పార్టనర్), తండ్రి: నాగోతి ఆంజనేయ దాస్, డి.నెం.1-3-26-11ఎ, పార్థసారథి వీధి, విద్యాధరపురం, కామకోటినగర్, విజయవాడ (అర్బన్), ఆంధ్రప్రదేశ్-520012, 11. శ్రీ నాగోతి సీతారామాంజనేయులు (పార్టనర్), తండ్రి: నాగ నరసింహారావు, డి.నెం.11-148/1, శ్రమశక్తి నగర్, శారదా పీఠం ఎదురుగా, చినముషిడివాడ, వార్డు నెం.70, పెందుర్తి, సుజాతనగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ -531173. 12. శ్రీ నాగోతి పాండురంగారావు (పార్టనర్), తండ్రి: నాగోతి ఆంజనేయదాస్, డి.నెం.9-3-30, బ్రాహ్మణ వీధి, కొత్తపేట, విజయవాడ (అర్బన్), ఆంధ్రప్రదేశ్-520001.

బ్యాంక్కు రావలసిన మొత్తం బకాయి: తేది.31.03.2021 నాటికి రూ.3,56,87,042/- (అక్షరాల మూడు కోట్ల యాభై ఆరు లక్షల ఎనభై ఏడు వేల నలభై రెండు రూపాయలు మాత్రమే) + తేది.01-04-2021 నుండి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. తదుపరి ఆస్తుల విక్రయం ద్వారా గ్రహించవలసి ఉంటుంది.

ఆస్తుల వివరములు (స్వాధీనత స్వభావం : భౌతిక):
సమాన తనఖాలో గల కృష్ణా జిల్లా, డిఆర్ఓ, విజయవాడ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, లంబాడిపేట, విద్యాధరపురం గ్రామ పోర్షన్, బ్లాకు నెం.16, ప్రస్తుత రెవెన్యూ వార్డు నెం.13, మున్సిపల్ వార్డు నెం.5/బి, ఎన్టిఎస్ నెం.29, అసెస్మెంట్ నెం.3845బి మరియు 3845సి, కొత్త అసెస్మెంట్ నెం.40857 మరియు 40858, ఆర్.ఎస్.నెం.40ఎ/1బిలో 484 చ॥గ॥ల విస్తీర్ణంలో డి. నెం.4-1-133తో గల ఆర్సిసి ఖాళీ నివాస స్థలం 1) కుమారి జగుపిల్ల దూండి ప్రియ మరియు 2) కుమారి జగుపిల్ల సాయి శ్రీ లాస్య గార్ల పేరున కలదు. హద్దులు: తూర్పు: లింగుపల్లి రామకృష్ణ గారి ఆస్తి, దక్షిణం: మున్సిపల్ రోడ్డు, పడమర: అళ్ళ రామస్వామి గారి ఆస్తి, ఉత్తరం: 30.0 అ॥ల వెడల్పు రోడ్డు. జె. సాయి సిరి లాస్య మరియు జె. దూండి ప్రియ గార్లచే తనఖా పెట్టబడినది.

రిజర్వు ధర : రూ.1,96,01,190/- (అక్షరాల ఒక కోటి తొంభై ఆరు లక్షల ఒక వేయి నూట తొంభై రూపాయలు మాత్రమే)
ధరావత్తు : రూ.19,60,119/- (అక్షరాల పంతొమ్మిది లక్షల అరవై వేల నూట పంతొమ్మిది రూపాయలు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం : రూ.1,00,000/- (అక్షరాల ఒక లక్ష రూపాయలు మాత్రమే)

ఇ-వేలం తేది మరియు సమయం : 22-05-2025 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు వేలం ముగిసేవరకు ప్రతీ 10 నిమిషాలకు ఒక్కసారి అన్లిమిటెడ్ అటో ఎక్స్టెన్షన్ ఉండును.

పై ఆస్తులను తేది.15-05-2025 నుండి 20-05-2025 వరకు ఉ॥11.00 నుండి సా॥ 04.00 గం॥ల వరకు తనిఖీ చేసుకోగలరు.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్ సైట్ :https://www.bankofbaroda.in/e-auction.htm and https://baanknet.com లింక్ను రిఫర్ చేయండి. ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారి యొక్క మొబైల్: 7995565212 ను సంప్రదించగలరు.

తేది : 25-04-2025, ప్రదేశం : విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

## నేత్ర శస్త్ర చికిత్సలు కోసం తరలింపు



**కురుపాం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త**

నేత్ర శాస్త్ర చికిత్సలు కోసం కోపం గుమలేశ్వర్‌లో గల వ్యాధిగ్రస్తులను గుర్తించి పలువురిని పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించినట్లు జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి డాక్టర్ జీర నగేష్ రెడ్డి తెలిపారు శుక్రవారం ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ చైర్మన్ శ్యామ్ ప్రసాద్ ఆదేశాలమేరకు జిల్లాలో నిర్వహిస్తున్న ప్రత్యేక కంటి వెలుగు కార్యక్రమంలో బాగంగా గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండలంలో వున్న సచివాలయంల పరిధిలో గల గ్రామాలలో నిర్వహిస్తున్న నేత్ర వైద్య శిభిరం లలో చేసిన నేత్ర పరీక్షలలో కేటరాక్ట్(అంతర కుసుమం) టెరిజియం(కొయ్యకండ) వున్న వారిని గుర్తించి వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు కోసం శుక్రవారం కురుపాం సామజిక ఆరోగ్య కేంద్రం నుండి పుష్ప గిరి కంటి ఆసుపత్రి విజయ నగరంకి తరలించినట్లు తెలిపారు. శనివారం వీరందరికి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని మన్యం జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి డా జీరు నగేష్ రెడ్డి తెలిపారు.ఆరోగ్యమిత్ర సురేష్ ఐసిటిసి కౌన్సిలర్ మోహన్, యస్ సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్ ఆషా కార్య కర్తలు పాల్గొన్నారు.

## వినూత్న ఆలోచనలతో విజన్ లక్ష్యాన్ని సాధించాలి: జిల్లా కలెక్టర్ అంబేద్కర్

**చీపురుపల్లి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త**



గ్రామస్థాయి నుండి విధులను నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరు వినూత్నంగా ఆలోచించి విజన్ ప్లాన్ 2047 లక్ష్యాన్ని సాధించాలని విజయనగరం జిల్లా కలెక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. స్వర్ణాంధ్ర విజన్ ప్లాన్ 2024 లక్ష్యసాధన కొరకు శుక్రవారం చీపురుపల్లి రాధా మాధవ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గస్థాయి అధికారులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై ప్రధానంగా గ్రామస్థాయి నుండి తలసరి ఆదాయ అభివృద్ధిని సాధించుట కొరకు, ప్రజల జీవన ప్రమాణాలను పెంపుదల చేయుట కొరకు దిగు స్థాయి సిబ్బంది నుండి కృషి జరపాలని, తద్వారా మండలానికి జిల్లాకి పేరు తేవడంతో పాటు రాష్ట్రంలోనే నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించాలని ఆయన కోరారు. ప్రస్తుతం 12. 84 గా ఉన్న తలసరి ఆదాయాన్ని 15.84కి పెంచే విధంగా ప్రణాళికలు తయారు చేయాలని ఆయన సూచించారు. ప్రత్యేకించి వ్యవసాయ రంగ అభివృద్ధిని సాధించడం ద్వారా గ్రామాల అభివృద్ధి మెరుగుపడుతుందని, జిల్లాలో సుమారు మూడు లక్షల ఎకరాల పంట భూములు ఉండగా కేవలం ఎకరా 80 లక్షల మేరకే సాగు భూములు రైతులు సాగు చేస్తున్నారని మిగతా 1,20,000 ఎకరాలు భూములు నిరుపయోగంగా పడడంతో తలసరి ఆదాయం కుంటుపడుతుందన్నారు. ఆర్డీఓ సత్యవాణితోపాటు జిల్లా స్థాయి అధికారులు మండల స్థాయిలో ఏ డి ఏ కోటేశ్వరరావు, ఎంపీడీవో సురేష్, తాసిల్దార్ ఎన్ రాజారావు, గరివిడి మెరకముడుదాం గొర్ల మండలాల తాసిల్దారులు ఎంపీడీవోలు వ్యవసాయ శాఖ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, ఆరోగ్యశాఖ తదితర శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## మొదటి బ్యాచ్ తోనే కౌముది స్కూల్ విజయకేతనం...



**శృంగవరపుకోట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త**

మొదటి బ్యాచ్ తోనే ఎస్.కోట కౌముది స్కూల్ విజయకేతనం ఎగురవేసింది.కౌముది స్కూల్లో 2024-25కు సంభందించి పదవ తరగతి మొట్ట మొదటి బ్యాచ్‌ను ప్రారంభించారు. మొత్తం12మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా శతశాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందులో నలుగురు విద్యార్థులు 600వందల మార్కులకు గాను 500పైగా మార్కులు సాధించారు. పి.వర్షిణి 573మార్కులు,టి.గుణశ్రీ 543 మార్కులు,జి.తనుశ్రీ 534,కె.రెష్మా 503మార్కులు సాధించారు. ఇది మొట్టమొదటి బ్యాచ్ తోనే మా స్కూల్ సాధించిన గొప్ప విజయమని విద్యార్థుల కృషితో పాటు వారి విజయానికి విశేషంగా కృషి చేసిన స్కూల్ ఉపాధ్యాయులకు అలాగే విద్యార్థుల తల్లి తండ్రులకు స్కూల్ అధినేత శాంతి మోహంతి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో విజయాలు సాధించేందుకు మరింత కృషి చేస్తామని శాంతి మోహంతి తెలిపారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవ అవగాహనా ర్యాలీ : వైద్యాధికారి డా.గోపాలకృష్ణ

**కొత్తవలస, ఏప్రిల్ 25 ప్రభాతవార్త**



పీహెచ్‌సి వియ్యంపేటలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా వైద్యాధికారి డా.గోపాలకృష్ణ ఆధ్వర్యంలో పీహెచ్‌సి సిబ్బంది, డా.బి.ఆర్.అంబేద్కర్ స్కూల్ విద్యార్థినితో అవగాహనా ర్యాలీ నిర్వహించి నట్లు ఈ.ఓ.నరసింహారావు తెలిపారు. వైద్యాధికారి మాట్లాడుతూ సమాజ భాగస్వామ్యంతోనే మలేరియా అంతం చేయవచ్చునని తెలిపారు. అందరిలో మార్పు వస్తేనే మలేరియాను అంతం చేయవచ్చునని తెలిపారు. మరలా వనరులు సమకూర్చు! మరలా కొత్తగా ఆలోచించు! మరలా ఉత్తేజం పొందు! నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ముసిరామ్‌లో ఉపాధి హామీ వేతన దారులకు మలేరియా జ్వరాలు, వ్యాధి లక్షణాలు, తీసుకోవల సిన జాగ్రత్తలు హెల్త్ అసిస్టెంట్ సత్యారావు అవగాహనా కల్పించారు. పి.హెచ్.ఎన్. జగదాంబ, హెచ్.వి. పద్మావతి, హెచ్.ఎస్. ఈశ్వరరావు, ఫార్మసీ ఆఫీసర్ ఆర్ జ్యోతి, స్టాఫ్ నర్స్ భాగ్య, ఆప్తాల్మిక్ ఆఫీసర్ ఈశ్వరరావు, డా.బి.ఆర్. అంబేద్కర్ స్కూల్ విద్యార్థులు, సిబ్బంది, ఏ.ఎన్.ఎమ్, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## ప్రతిభచూపిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందించిన ఎమ్మెల్యే విజయచంద్ర



**పార్వతీపురం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలలో చదివి 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన మరో ఐదుగురు విద్యార్థులకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర ప్రతిభ ప్రోత్సాహకం అందించారు. శుక్రవారం టిడిపి పార్టీ కార్యాలయంలో ఐదుగురు విద్యార్థులకు 5000 చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పదో తరగతి ఫలితాల్లో జిల్లా ప్రథమ స్థానం సాధించడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదివి మంచి మార్కులు సాధించి పది మందికి ఆదర్శంగా నిలిచిన విద్యార్థులను అభినందించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకొని మరింత చదువులు అభ్యసించాలని అన్నారు. విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను అభినందించారు.

## పెళ్లి బృందంపై తేనెటీగలు దాడి పలువురికి తీవ్ర గాయాలు

**కురుపాం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**



కురుపాం నుండి శివన్నపేట వెళ్తున్న పెళ్లి బృందంపై తేనెటీగలు దాడి పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. శుక్రవారం కురుపాం మండలం శివన్నపేట గ్రామంలో జరుగుతున్న ఓ పెళ్లి వేడుకలలో భాగంగా డీజే సౌండ్ తో పెళ్లి బంధం ఊరేగింపుగా వెళుతుండ. రహదారి మార్గంలో శివన్నపేట పెద్ద భారీ వద్ద గల చెట్టుపై ఉన్న తేనెటీగలు డీజే సౌండ్స్ కు ఒక్కసారిగా దాడి చేశాయి. దీంతో ఒక్కసారిగా అందరూ పరుగులు తీశారు. ఈ దాడిలో పలువురికి గాయ పడ్డారు. దీంతో వెంటనే సమీపంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రం చేరి చికిత్స చేయించుకున్నారు. ఇందులో ఒకరి పరిస్థితి తీవ్రంగా ఉండడంతో పార్వతీపురం జిల్లా ఆస్పత్రికి వైద్య అధికారులు తరలించారు.


## ఆ లేఔట్ రెగ్యులర్ చేయబడింది : కమిషనర్

**బొబ్బిలి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**

బొబ్బిలి మున్సిపల్ పరిధిలో మల్లంపేట సర్వే నెంబర్ 115 /1 ఎ వెలమ వారి వీధి నందుగల 1.47 సెంట్లు భూమి ప్లాటుగా వేటుకు ఆమోదం తెలియజేయడమైనది. సందేహాలు సమస్యలు ఉంటే వెంటనే మా ఆఫీస్ కి వచ్చి ఫిర్యాదు చేయాలని మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి మున్సిపల్ ఆఫీసు నుండి బోర్డులో పొందుపరిచారు అని వెల్లడించారు.

## ఎన్టీఆర్ భరోసా వితంతు పెన్షన్‌కి దరఖాస్తు చేసుకోండి : ఎంపీడీఓ

**లక్కవరపుకోట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**



01-12-2023 నుంచి 31-10-2024 వరకు భర్తకు పెన్షన్ డబ్బులు వచ్చి ఏదైనా కారణం వలన భర్త మరణిస్తే వితంతువు పెన్షన్ పెట్టుకోటానికి ప్రభుత్వం అవకాశం ఇవ్వడం జరిగిందని ఎల్ కోట మండలం లో అన్ని గ్రామాల్లో పెన్షన్ అందని వితంతువులు ఎవరైనా ఉంటే సచివాలయానికి వెళ్లి దరఖాస్తు చేసుకోవచ్చని ఎంపీడీఓ ఎస్ అప్పారావు గురువారం విలేకర్లకు తెలిపారు దరఖాస్తు చేయడానికి వారు భర్త ఆధార్ కార్డు జెరాక్స్, భార్య ఆధార్ కార్డు జెరాక్స్, పెన్షన్ బుక్ జెరాక్స్ (భర్తది) రేషన్ కార్డు జెరాక్స్ భర్త డెత్ సర్టిఫికెట్ జెరాక్స్ దరఖాస్తుకు జతచేయాలి అని ఎంపీడీఓ తెలిపారు ఎల్ కోట మేజర్ పంచాయతీ లో ఎవరైనా వితంతువులు పెన్షన్ అందని వారు ఉంటే సచివాలయానికి రావాలని వెల్ఫేర్ అసిస్టెంట్ తెలిపారు.

## రాష్ట్రంలోనే నర్సిపురం గ్రామం ఆదర్శం కావాలి



**పార్వతీపురం, ఏప్రిల్25, ప్రభాతవార్త**

మండలం నర్సిపురం గ్రామం నుంచి అనేక ఆహార ధాన్యాలు, కూరగాయలు పండించడం జరుగుతుందని, వీటిని రాష్ట్రస్థాయిలో సరఫరా చేసి పలువురికి ఆదర్శంగా నిలవాలని, దీనికి సంబంధించి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. ఇటీవల ఎస్సీ కార్పొరేషన్ మరియు పిఎం అజయ్ రుణాల మంజూరు కోసం దరఖాస్తు చేసిన ఆరుగురు లబ్ధిదారులకు మంజూరైన రుణాల చెక్కులను ఎమ్మెల్యే శుక్రవారం నర్సిపురం గ్రామంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలంగా ఉంటే మీ సొంత నిర్ణయాలు మీరు తీసుకోవచ్చని, తద్వారా తమ పిల్లలను బాగా చదివించవచ్చు అన్నారు. డిఆర్డిఏ పిడి, ఎమ్మార్వో, అధికారులు సిబ్బంది, మరియు టిడిపి నాయకులు గొట్టాపు వెంకట్ నాయుడు, గొట్టాపు వెంకటరమణ, బోను చంద్రమౌళి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ నేత దుర్గాప్రసాద్ జన్మదిన వేడుకలు

**గజపతినగరం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**



గజపతినగరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ డాక్టర్ దుర్గాప్రసాద్ జన్మదిన వేడుకలు స్థానిక పార్టీ కార్యాల యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. దుర్గాప్రసాద్ ముందుగా కార్యాలయంలో కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేశారు. కార్యకర్తలు దుర్గాప్రసాద్కు కేక్ తినిపి స్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.స్థానిక ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. నాయకులు బోనిరవితేజ, రాంబాబు, సురేష్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉగ్రదాడిలో అసువులు హిందువులకు సంఘీభావం

**బొబ్బిలి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**

ఈరోజు బొబ్బిలి పట్టణం జామియా మసీదులో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనల అనంతరం, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో అసువులు బాసిన భారతీయ సహోదరులందరికీ ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం సంతాపసూచకంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వక్తలు మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం గల భారతదేశంలో అలజడులు, మత ఘర్షణలు సృష్టించి, తద్వారా భారతదేశాన్ని అస్థిరపరచే కుట్రను అందరూ సంఘటితంగా ఎదుర్కొని, శాంతి సౌభ్రతృత్వాన్ని పెంపొందిం చవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. దాడులకు పాల్పడిన ముష్కరులను కఠినంగా శిక్షించి, వారిని బహిరంగంగా ఉరి తీయాలని అభిప్రాయపడ్డారు.అనంతరం విశాఖ డైరీ సెంటర్లో మానవహారంగా ఏర్పడి భారతదేశానికి అనుకూలంగా హిందుస్థాన్ జిందాబాద్ అని, పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా పాకిస్తాన్ డౌన్ డౌన్ అని నినదించడం జరిగింది. మండుటెండను సైతం లెక్కచేయకుండా పట్టణ ముస్లిం సోదరులందరూ పాల్గొన్నారు.

## మాజీ డిసీఎం రాజన్నదొరకు తగ్గని ప్రజాదరణ



**సాలూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**

సాలూరు నియోజకవర్గంలో ఉన్న గిరిజన గ్రామాలలో మాజీ ఉపముఖ్యమంత్రి రాజన్నదొరకు అదే ఆదరణ అదే నీరాజనాలు గిరిజన ప్రజలు అందిస్తున్నారు. శుక్రవారం ఉదయం నూరు వరహాలపాడు గ్రామంలో జరుగుతున్న వేడుక ఆహ్వానం మేరకు రాజన్నదొర హాజర య్యారు. అక్కడకు చేరుకున్న మాజీ డిప్యూటీ సీఎంకు గిరిజన ప్రజలు హరుతులిచ్చి దండలువేసి ఘనంగా స్వాగతం పలుకారు.అక్కడ గిరిజన మహిళలతో థింసా నృత్యం చేసి ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర అదరగొట్టారు. అనంతరం మాట్లాడుతూ గిరిజన ప్రజలకు ఏ కష్టమొచ్చిన ఏ ఆపదొచ్చిన అండగా ఉంటానని భరో సా కల్పించారు. మండల వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీహెచ్సీలో శత శాతం లక్ష్యాలను సాధించాలి: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి

**వేపాడ, ఏప్రిల్25, ప్రభాతవార్త**



వేపాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో రోగులకు మెరుగైన సేవలు అందించి, శత శాతం లక్ష్యాల సాధనకు కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ జీవన రాణి సూచించారు. శుక్రవారం ఆమె వేపాడ పీహెచ్సీని సందర్శించి, పరిసరాలను పరిశీలించి, సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందించారు. పీహెచ్సీలో శత శాతం డెలివరీలు జరిగేలా చూడాలని, ఓపి సేవలు పెంచాలని, ల్యాబ్ పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. పి హెచ్ సి వైద్యాధికారి కే అజయ్ కుమార్ ,సిహెచ్ఓ ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు

## మలేరియాపై అవగాహన ర్యాలీ

**దత్తిరాజేరు, ఏప్రిల్25, ప్రభాతవార్త**



ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా కే కొత్త వలస ప్రాథమిక వైద్యాధికారి కే రఘు ఆధ్వర్యంలో రాజుల రామచంద్రపురం షికార్ గంజి గ్రామాల్లో మలేరియా వ్యాధి పట్ల ప్రజలకు శుక్రవారం అవగాహన కల్పించడం జరిగిందన్నారు ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ పరిశుభ్రంగా అందరిలా మార్పు వస్తేనే మలేరియా అంతం చేయొచ్చ తెలిపారు. దోమల నిర్మూలించి మలేరియా వంటి వ్యాధుల అరికట్టడం ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడం రాత్రిపూట దోమతెరలు వాడటం వలనదోమలు నివారణ జరుగుతుందన్నారు. హెల్త్ ఎడ్యుకేటెడ్ అధికారి గిరిబాబు మురళి ఎంపిహెచ్ఓ శ్రీనివాసరావు సూపర్వైజర్లు జె సెల్ రాజు ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వల్లంపూడి ఎస్సైగా సుదర్శన్




**వేపాడ ఏప్రిల్ 25 ప్రభాతవార్త**

వేపాడ మండలం వల్లంపూడి సబ్ ఇన్స్పెక్టర్‌గా సుదర్శన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన కొత్తవలస మండలం నుండి బదిలీపై వల్లంపూడి వచ్చారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన బొడ్డు దేవి పనితీరుపై ఆరోపణలు, ఫిర్యాదులు రావడంతో జిల్లా అధికారులు బదిలీ చేశారు.

## ఎపికి ఎరువుల కేటాయింపు పెంచాలి : ఇఫ్కో చైర్మన్‌ను కోరిన డైరెక్టర్ బంగార్రాజు

**నెల్లిమర్ల, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**



రానున్న ఖరీఫ్ సీజన్కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎరువుల కేటాయింపును పెంపుదల చేయాలని ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్స్ కోఆపరేటివ్ కార్పొరేషన్ (ఇఫ్కో) చైర్మన్ దిలీప్ సంఘానిని ఇఫ్కో డైరెక్టర్, ఎపి మార్కెఫెడ్ చైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు కోరారు. ఢిల్లీలో శుక్రవారం జరిగిన ఇఫ్కో సమావేశానికి డైరెక్టర్ హోదాలో కర్రోతు బంగార్రాజు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎరువుల కేటాయింపును పెంచాలని కోరుతూ సమావేశంలో చర్చించారు. అలాగే ఇందుకు సంబందించిన వినతి పత్రాన్ని ఇఫ్కో చైర్మన్ దిలీప్ సంఘాని కి అందజేశారు.గత ఐదు సంవత్సరాలుగా ఎపి కి కేటాయించిన ఎరువులు తగ్గుతు వస్తునాయని, ఫలితంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బంగార్రాజు వివరించారు.

## పర్యాటకులపై ఉగ్రదాడికి నిరసన, కొవ్వొత్తుల ర్యాలీ

**గరివిడి ఏప్రిల్,25 ప్రభాతవార్త**




స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు పహల్గాం ఘటన పై నిరశన వ్యక్తం చేశారు. ఘటన లో మృతులకు నివాళులు అర్పించారు. పర్యాటకులపై ఉగ్రదాడి కి నిరశన గా కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. మృతులకు శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబాలకు తమ సంతాపాన్ని తెలిపారు. క్షతగాత్రుల ఆరోగ్యం మెరుగవ్వలని వారు ప్రార్థించారు. ఇటువంటి సంఘటనలు జరగటం బాధాకరమని ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయ ప్రసాద్ ఈ సందర్భంగా అన్నారు. దేశం లో అశాంతి నెలకొల్పే సంఘటనలు జరగడం బాధాకరం అని ఆయన పేర్కొన్నారు. ఉగ్రవాదుల దుచ్చర్య ను విద్యార్థి లోకం ముక్తకంఠంతో ఖండించారు. కొవ్వొత్తుల ర్యాలీ లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకట రమణ,పరిపాలనాధికారి గరికపాటి అనీల్ కుమార్ ,ఎన్ ఎస్ ఎస్ వలంటీర్లు, విద్యార్థులు, బోధన,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీలో చేరికలు



**విజయనగరం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త ప్రతినిధి**

విజయనగరం మండలం మలిచెర్ల గ్రామానికి చెందిన వైసిపి సర్పంచ్ తుమ్మగంటి రమా కుమారి, వైస్ ఎంపిపి కొసర నిర్మల (ఎంపిటిసి), వైస్ సర్పంచ్ తుమ్మగంటి చిరంజీవి, మాజీ సర్పంచ్ తుమ్మగంటి అప్పన్న తాత, వైసిపి మండల యువత అధ్యక్షుడు తుమ్మగంటి సురేష్‌తో పాటు, నాయకులు కొసర సన్నిబాబు, తుమ్మగంటి బంగారునాయుడు, తుమ్మగంటి వెంకటరమణ, పతివాడ శ్రీను, కొసర అప్పారావు, పలువురు వార్డు మెంబర్లు, గ్రామా నికి చెందిన పలు కుటుంబాలు శుక్రవారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు సమక్షంలో వీరంతా టీడీపీలో చేరారు. ఎమ్మెల్యే అదితి వీరందరికీ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బొద్దల నరసింగ రావు, ప్రసాదుల ప్రసాద్ తదితరులు కూడా పాల్గొన్నారు.

## వేసవిలో త్రాగునీరు సమస్య లేకుండా చర్యలు చేపట్టండి: జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



**గుర్ల, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**

వేసవిలో త్రాగునీరు సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు సంబంధిత అధికారుల ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపిపి పొట్నూరు ప్రమీల అధ్యక్షతన జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శాఖల వారీగా సమీక్షించి అధికారులు పనితీరును అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో 100 రోజులు ఉపాధి కల్పనతో ప్రతి వేతన దారుడికి గిట్టుబాటు కూలి లభించేది. కూటమి ప్రభుత్వంలో రూ.307 కూలీ కల్పిస్తున్నామంటూ ప్రకటన చేసినప్పటికీ ఏ ఒక్కరికి రూ.100 లేదా 150 కంటే రోజు కూలి అందరం లేదని ఆయన అన్నారు. గతంలో 100 మందికి ఒక మేట్ పనిచేస్తున్నప్పటికీ ప్రస్తుతానికి 50 మందికి ఒక మేట్ నియమించడానికి అవకాశం ఉన్నందున పాత మేట్ ను ఎందుకు తొలగిస్తున్నారని. ఆయన ఉపాధి హామీ అధికారులును ప్రశ్నించారు. గ్రామాల వారీగా పెండింగ్ పనులను ఉపాధి హామీ పథకం కింద పూర్తిచేయాలని అధికారులు సూచించారు. వేసవిలో గ్రామాల వారీగా త్రాగునీటి సమస్య లేకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జడ్పీ చైర్మన్ ఆదేశించారు. బుర్లెపేట గ్రామానికి తాగునీటి సమస్య ఉందని ఎంపీటీసీ జోగినాయుడు సభ దృష్టికి తీసుకెళ్లారు. ఉపాధి హామీ పథకంలో మీకు నచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారని ఏపీఓ తీరుపై సర్పంచులు నరసింహమూర్తి, గోవింద్, ఎంపీటీసీలు రామకృష్ణ, జోగునాయుడు ఆమెపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు, జడ్పిటిసి అప్పలనాయుడు, వైస్ ఎంపీపీలు అంబల్ల లక్ష్మి, తోట తిరుపతిరావు, ఎంపీడీవో శేషుబాబు, ఉప తాసిల్దార్ నారాయణమ్మ, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న న్యాయమూర్తికి ఘనంగా వీడ్కోలు..

**చీపురుపల్లి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**



చీపురుపల్లి జూనియర్ సివిల్ జడ్జ్‌గా పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న చీపురుపల్లి జూనియర్ సివిల్ జడ్జి, జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వై ప్రేమలత నీ చీపురుపల్లి బార్ అసోసియేషన్ ఘనంగా సత్కరించింది.. స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో చీపురుపల్లి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బదిలీపై వెళ్తున్న జూనియర్ సివిల్ జడ్జి వై ప్రేమలతను న్యాయవాదులు దుశ్యాలువుతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. అలాగే చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శంకర్రావు ఆధ్వర్యంలో చీపురుపల్లి గరివిడి బుధ రాయవలస, గుర్ల ఎస్సైలు సిబ్బంది జూనియర్ సివిల్ జడ్జ్ వై ప్రేమలతను ఘనంగా సత్కరించారు. చీపురుపల్లి న్యాయవాదుల సంఘం తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెల్లాన రవి జూనియర్ సివిల్ జడ్జి ప్రేమలతనకు బొబ్బిలి వీణను జ్ఞాపికగా అందజేశారు. అలాగే చీపురుపల్లి న్యాయవాద గుమస్తాల సంఘం సభ్యులు ఆర్ శ్రీనివాసరావు బి చిన్నారావు సిహెచ్ శ్రీనివాసరావు రాము తదితరులు జ్ఞాపికను అందజేసి శాలువా సత్కరించారు.. చీపురుపల్లి కోర్టు సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో కోర్టు సిబ్బంది జూనియర్ సివిల్ జడ్జ్‌ను ఘనంగా సత్కరించారు. న్యాయవాదులు ఆర్ నాగభూషణరావు, లంక నాగరాజు సిహెచ్ వేణుగోపాలరావు మండల సూర్యనారాయణ, కే జగదీష్, మెహర్ ప్రసాద్ డి రఘుపతి నాయుడు, గోపి, బెల్లాన వంశీ, బెల్లాన పావని, కె సింహాచలం బండారు ప్రకాష్, పి తవిటి నాయుడు పాల్గొన్నారు.


## నవధాన్యాలు సాగు - నేలతల్లి బాగు

**లక్కవరపుకోట,ఏప్రిల్ 25, ప్రభాతవార్త**



ఎల్ కోట మండలంలో వర్షాలు కురుస్తున్న కారణం చేత ప్రతి గ్రామంలో రైతులందరూ తమ పొలాలలో నువ్వులు జల్లుటకు సిద్ధమవుతున్నారు కావున రైతులు నువ్వులతో పాటు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఇచ్చినటువంటి నవధాన్యాల 1కేజీ కిట్టును మూడు కేజీల నువ్వులలో కలిపి ఒక ఎకరా పొలంలో జల్లాలని ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ కోఆ బాబు తెలియజేయడం జరిగింది శుక్రవారం రైతులతో జరిగిన సమావేశం లో త్రి ట్రైనర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కూడా ఐసిఆర్పీలు రైతులకు అందుబాటులో ఉండి ఈ నవధాన్య కిట్టులను అందజేయుచున్నారు.లింగంపేట, చందులూరు యూనిట్ సిబ్బంది. గ్రామంలో ఉన్న రైతులకు నవధాన్య కిట్టులను పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా ప్రతి గ్రామములో చెరువు పనుల వద్ద, ఇంటింటికీ వెళ్లి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులకు నవధాన్యాలు వలన ఉపయోగాలను వివరించడం జరుగుతుంది. కావున రైతులందరూ కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రతి రైతు తమ పొలాలలో నవధాన్యాలు సాగు చేయాలని నేలను సారవంతం చేసుకోవాలని తెలియజేయడం జరుగుతుంది. ఈకార్యక్రమంలో వెలుగు ఏపీ ఎం శ్రీనివాస్ ,వి ఏ ఏ ,వి ఓ ఏ లు రైతులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడి నిరసిస్తూ జనసేన మానవహారం



**గజపతినగరం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**

జమ్మూ కాశ్మీర్ పహల్గాన్‌లోని బైసరన ప్రాంతంలో ఉగ్రవాదుల దాడుల్లో మరణించిన వారికి సంతాపంగా జనసేన పార్టీ మూడో రోజు కూడా నిరసన కార్యక్రమాలు చేపట్టింది. శుక్రవారం సాయంత్రం స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద మాజీ మంత్రి, జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యురాలు పడాల అరుణ ఆధ్వర్యంలో జనసైనికులు మానవహారం నిర్వహించారు. ఉగ్రవాదుల దుశ్చర్యను ఖండించారు. మరణించిన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో గజపతినగరం మండలం అధ్యక్షులు మునకాల జగన్, ఉమ్మడి జిల్లా కార్యనిర్యాహన కమిటీ సభ్యులు మామిడి దుర్గా ప్రసాద్, మండల లక్ష్మణుడు, సారికి మురళి, చిల్లా విజయ్ కుమార్, కృష్ణ మూర్తి, బొత్స గణేష్, మహేష్, శ్రీను, గౌరీష్, రామారావు, పాల్గొన్నారు.

## నెల్లిమర్ల నియోజకవర్గ ప్రజలకు సుపరిపాలన అందిస్తా- ఎమ్మెల్యే లోకం మాధవి

**నెల్లిమర్ల, ఏప్రిల్ 25 ప్రభాతవార్త**



నెల్లిమర్ల నియోజకవర్గ ప్రజలకు మంచి పాలన అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే లోకం మాధవి హామీ ఇచ్చారు. ఆమె చేపట్టిన జనవాణి -మాధవమ్మ భరోసా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నెల్లిమర్ల మండలంలోని ఒమ్మి గ్రామంలో నిర్వహించిన సభలో ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. పలువురు గ్రామస్తులు తమ సమస్యలను వినతిపత్రాల రూపంలో ఎమ్మెల్యేకు సమర్పించారు. వాటన్నింటినీ సుదీర్ఘంగా పరిశీలించి, తగినచర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటానని ఆమె సభాముఖంగా ప్రకటించారు. జనవాణి-మాధవమ్మ భరోసా కార్యక్రమం ద్వారా ప్రజలకు దగ్గరగా ఉండ టం, వారి కష్టనష్టాలను నేరుగా తెలుసుకుని సమస్యల పరిష్కారానికి నడుం కట్టడం లక్ష్యంగా ఉన్నట్లు ఆమె వివరించారు. జనసేన పార్టీ నాయకుల అంబల్ల అప్పలనాయుడు, చనమల్లు వెంకటరమణ, కరుమజ్జి గోవిందరావు, ఎడ్ల గోవిందరావు, పతివాడ గోవిందరావు, బిజెపి నాయకుడు చందక గోవిందరావు, జనసేన కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడి బాధితులకు మద్ధతు

టెక్కలి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి అత్యంత హేయమైన చర్యఅని ఎన్ఎస్ఈ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ ఆశిష్ కుమార్ చౌహాన్ తెలిపారు. ఒక్కో బాధిత కుటుంబానికి ఎన్ఎస్ఈ తరపున రూ.4లక్షలు (మొత్తం కోటి) ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ దాడిలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామన్నారు. ఇదిమన దేశానికి విషాద సందర్భం అన్నారు. ఈ విషాద సమయంలో దేశంతో కలిసి నడవనున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా నిలవనున్నామని పేర్కొన్నారు.

## విద్య ఉంటే అన్ని ఉన్నట్లే!

### ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్



కవిటి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

విద్య ఉంటే అన్ని ఉన్నట్లేనని విప్ డాక్టర్ బెందాళంఅశోక్ మండలం రామయ్యపుట్టుగ తన క్యాంప్ కార్యాలయంలో విద్యార్థిని ఉద్దేశిస్తూ మాట్లాడారు.ఈ మేరకు మండల స్థాయిలో 10వ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలో మండలస్థాయిలో 587 మార్కులు సాధించి ప్రథమస్థానం సాధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముత్యాలపేట విద్యార్థి జల్లు అభిజిత్‌ను ఇచ్ఛాపురం ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌బాబు విద్యార్థికి చిరు సన్మానం చేసి అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించి నియోజకవర్గానికి గుర్తింపు తీసుకు రావాలని, ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చుని, ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చుని, విద్య ఉంటే అన్ని ఉన్నట్లే అని విద్య తరగనిఆస్తి అని, విద్యార్థికి స్ఫూర్తినిచ్చారు.విద్యార్థితల్లిదండ్రులను పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆనింగి నాగేశ్వరరావు, మొర్రి గోపి, తల్లిదండ్రుల కమిటీ ప్రతినిధులు రెయ్యి లోకనాథం, బడే మాధవరావు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## మౌళిక సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి

కవిటి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



మౌళిక సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఎంపీటీసీ ప్రతినిధి సంతోష్ పట్నాయక్ అన్నారు. శుక్రవారం ఆర్.బెలగాం గ్రామం దేవాడవీధిలో విద్యుత్ బోర్‌వెల్‌కు శంకుస్థాపన చేశారు. సంతోష్ పట్నాయక్ మాట్లాడుతూ త్రాగునీరు, రోడ్లు నిర్మాణానికి ప్రత్యేక శ్రద్ధ చూపినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ మణిచంద్ర ప్రకాష్, రంగారౌళో, బాసుదేవ రౌళో, మద్దిల ఈశ్వరరావు, తిప్పన మోహనరావు, జీరు కేశవరావు, దుర్యోధన, బొనమాళి, చిన్న వెంకటరావు, జీరు కృష్ణ, తేజారావు, ధర్మారావు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గణిత ధారణ ప్రక్రియ ఎంతో దోహదపడుతుంది



కంచిలి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

విద్యార్థులకు మనం చదువుకున్న విషయాన్ని మర్చిపోకుండా ఎలా గుర్తు పెట్టుకునేందుకు గణిత ధారణ అనే ప్రక్రియ ఎంతో దోహదపడుతుందని గణిత అవధాని మడ్డు తిరుపతిరావు మాస్టర్ అన్నారు. కంచిలి మండలం బూరగాం గ్రామానికి చెందిన మడ్డు తిరుపతిరావు మాస్టర్ చొట్రాయిపురం ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్నత పాఠశాల, కళాశాల విద్యార్థుల కోసం నిర్వహించిన గణిత ధారణ కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా జరిగి అందరినీ అబ్బురపర్చింది. ఈ వంద పదాల గణిత ధారణ కార్యక్రమంలో ముందుగా గణిత అవధాని మడ్డు తిరుపతిరావు మాస్టార్ కళ్లకు గంతలు కట్టుకుని నల్లబోర్డుకు వెనుకపెట్టి కూర్చుని ఉంటూ 1 నుంచి 100 నెంబర్స్ వరకు వరుసగా సంఖ్యలు చెబుతూ ఉంటే అక్కడ ఉన్న విద్యార్థులు తమకు ఇష్టమైన వస్తువు పేర్లుచెబుతూ ఉంటే వాటిని నల్లబోర్డుపైన రాస్తారు. అలా వంద సంఖ్యలకు వంద పేర్లు రాసిన తర్వాత ఆవధాని తన ధారణ శక్తితో మొత్తం గుర్తు పెట్టుకుని వాటిని మూడు విధాలుగా చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా గణిత అవధాని మడ్డు తిరుపతిరావు మాస్టర్ మాట్లడుతూ ప్రతి విద్యార్థి చదివిన విషయాన్ని తమకు వీలైన, అనువైన విధానంలో మరియు కుండ గుర్తులు సహాయంతో గుర్తు పెట్టుకోవాలని, అప్పుడే ఆ విషయం ఎల్లప్పుడూ గుర్తు ఉంటుందని అనే దృఢమైన నమ్మకంతో ఉండాలని, వ్యతిరేక ధోరణిలో ఎప్పుడూ ఉండకూడదని అన్నారు. ఉన్నత పాఠశాల, కళాశాల విద్యార్థులు బదకల అజయ్, బంగారి ఇందు, బడ్డీ మనీషా, బంగారు సంధ్య, బంగారు ప్రసాద్, తలగాన పూజ, బదకల హారిక పాల్గొన్నారు.

## విద్యతోనే విద్యార్థుల భవితకు నాంది : ఎమ్మెల్యే కూన

ఆముదాలవలస, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



బాలికల్లో అక్షరాస్యత శాతం మెరుగుపరిచేందుకు కస్తూరిభా గాంధీ విద్యాలయాలను నెలకొల్పడం జరిగిందని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. తాళ్లవలస సమీపంలో ఉన్న కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో అదనపు భవనాలకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం విద్యాలయంలో రూ.41.60 లక్షలతో నిర్మిం చిన కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ గదులను ప్రారంభోత్సవం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ బాలికల్లో అక్షరాస్యత శాతాన్ని పెంచేందుకు కస్తూరిబా విద్యాలయాలు ఎంతగానో దోహదపడు తున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఆలోచన మేరకు రెండు నియోజకవర్గాలకు కస్తూరిబా విద్యాల యంలోనే డిగ్రీ తరగతులను నిర్వహించాలని సమాలోచన చేస్తున్నది వివరించారు. దీని వలన పురుషు లతో సమానంగా బాలికలు చదువుకుని ఉజ్వల భవిష్యత్తు పొందుతారన్నారు. ప్రభుత్వం ఒకటి నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందించడమే ప్రభుత్వ నినాదమని అన్నారు.గత వైకాపా ప్రభు త్వంలో విద్యను బ్రష్టు పట్టించిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ నినాదమని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక హంగుల తో నెలకొల్పడానికి విద్యాశాఖామంత్రి నారా లోకేష్ నిరంతర కృషి చేస్తున్నారని తెలిపారు. మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, కాలింగ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, జెడ్పీ టీసీ బెండి గోవిందరావు, నారాయణపురం ఆనకట్ట చైర్మన్ సనపల ఢిల్లీశ్వరరావు, తమ్మినేని విద్యాసా గర్, జనసేన నాయకులు పేరిగొట్లు బాలమురళి, స్పెషల్ క్లాస్ సివిల్ కాంట్రాక్టర్ పీవీఎస్ సూర్యనారా యణ, సర్వశిక్ష అభియాన్ పీడీ ఎస్.శశిభూషణరావు, పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## సంతబొమ్మాళిలో వైద్య సిబ్బంది ర్యాలీ



సంతబొమ్మాళి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

ప్రపంచ మలేరియా దినోత్సవంలో భాగంగా సంత బొమ్మాళి ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో మలేరియా వ్యాధి నియంత్రణలో భాగంగా శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ కె.శివరంజని వ్యాధి నియంత్రణకు తీసుకో వల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్ ఎ.మోహనరావు, ఆరోగ్య విస్తరణాధికారి కె.శ్రీనివాసరావు, స్థానిక సర్పంచ్ డాక్టర్ అప్పారావు, హెల్త్ సూపర్‌వైజర్ ఎం.భాగ్యవతి, హెల్త్ అసిస్టెంట్స్ పి.గణేశ్వరరావు, డి.ప్రసాద్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తూనికల్లో తేడాలొస్తే చర్యలు తప్పవు

కోటబొమ్మాళి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



తూనికల్లో తేడాలు వస్తే సంబంధిత వ్యాపారులపై చర్యలు తప్పవని పలాస తూనికలు, కొలతలు ఇన్‌స్పెక్టర్ ఎల్.శ్రీధర్ అన్నారు. మండలం లో శుక్రవారం తూనికలు, కొలతల శాఖ అధికారుల ఆధ్వర్యంలో వ్యాపారుల కాటాలకు సీల్ వేశారు. మండలంలో సుమారు 100 కాటాలకు సీల్లు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనిఖీలు నిర్వహిస్తున్నపుడు తప్పనిసరిగా ప్రతి కాటాకి సీల్ ఉండాలన్నారు. తూనికలు, కొలతల్లో వినియోగదారులకు అన్యాయం జరగకుండా న్యాయమైన తూకంతో వస్తువుల అందించడం వ్యాపారుల బాధ్యత అన్నారు. ఈ పరిధిలో 14 మండలాలు ఉన్నాయని, తనకార్యాలయం లో తానే అధికారి, తానే గుమస్తా, తానే స్వీపర్ అని ఆవేదన వ్యక్తంచేశారు. తనిఖీకి వెళ్లే సమయంలో కార్యాలయానికి తాళం వేయడం తప్పడం లేదని కార్యాలయానికి వచ్చిన వినియోగదారులకు తాళం చూసి నిరుత్సాహ పడుతున్నారన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి కార్యాలయానికి సిబ్బందిని నియమిం చాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు. స్కిల్డ్ వర్కర్ చింతాడ గోవిందరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## యంత్ర పరికరాలను రైతులు వినియోగించుకోవాలి



కోటబొమ్మాళి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లో రాయితీపై అందించిన వ్యవసాయ యంత్ర పరికరాలను అద్దె ప్రాతిపదికన రైతులు వినియోగించు కోవాలని మండల వ్యవసాయాధికారి ఎస్.గోవింద రావు అన్నారు. శుక్రవారం మండలం జర్జంగి సచివాలయం పరిధిలో గల కమ్యూనిటీ హైరింగ్ సెంటర్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల ద్వారా ట్రాక్టర్, రోటవేటర్, కల్టివేటర్, నూర్పు మిషన్‌లను అద్దె ప్రాతిపదికన రైతులు ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రస్తుతం వేసవి దుక్కులకు రైతులు ఈ యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీఏఏ అనిల్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

## భారతదేశం కోసం మేమంతా...



కంచిలి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

భారతదేశం కోసం మేమంతా పోరాడుతామని మాజీ సైనికులు కంచిలి గ్రామస్తులు అన్నారు. పహల్గామ్ దాడికి మద్ధతుగా వీరంతా కంచిలి రాధాకృష్ణ మంది రం నుంచి మెయిన్‌రోడ్డు మీదుగా రైల్వేస్టేషన్ కూడలి వరకు కాగడాలు, కొవ్వొత్తులతో పాకిస్తాన్‌కి వ్యతిరేకం గా భారతదేశంనకు మద్ధతుగా నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ సైనికులు, యువకులు మాట్లాడుతూ అవసరమైతే మేమంతా దేశం కోసం పోరాడుతామని నినాదాలు చేశారు. పాకిస్తాన్ చర్యలు పిరికిపంద చర్యలని అన్నారు. భారత దేశం అంతా ముక్తకంఠంగా తీవ్ర వాదానికి వ్యతిరేకంగా పోరాడుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం పార్టీ నాయకులు, కంచిలి గ్రామస్తులు, మాజీ సైనికులు, యువకులు, వృద్ధులు, చిన్నారులు సైతం పాల్గొన్నారు.ఉగ్రవాద దాడిలో వీరమరణం పొందిన హిందువులు కుటుంబాలకు సంఘీభావం తెలిపారు. పాకిస్తాన్‌కు దేశ ప్రధాని మోడీ తగిన గుణపాఠం చెప్పాలని చెప్పారు.

## అక్షితాసిరికి ప్రశంసలు వెల్లువ



రేగిడి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

మండలం కొండవలస గ్రామానికి చెందిన జి.అక్షితాసిరికి ప్రశంసలు వెల్లి వెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళితే బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్షల్లో 600 మార్కులకు గాను 594 మార్కులతో విజయదుందుభి మోగించింది. ఈ విద్యార్థి అక్షితసిరి శ్రీకాకుళంలో విద్యను అభ్యసించి సత్తా చాటి గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చింది. అక్షితసిరి తల్లిదండ్రులు ఆదినారాయణ దుర్గలు ప్రభాతవార్తతో మాట్లాడుతూ మా అమ్మాయి ఇంతటి ఘన విజయం సాధించినందుకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. గ్రామపెద్దలు, కుటుంబీకులు అక్షితసిరికు అభినందించారు. విద్యార్థి మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి తమ తల్లిదండ్రులకు గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకు వచ్చే విధంగా అడుగులు ముందుకి వేస్తానని మంచి ఉద్యోగం సాధించి తల్లిదండ్రులకు గిఫ్ట్‌గా ఇస్తానని అభిప్రాయం వ్యక్తం చేసింది.

## ప్రజలకు చేరువలో కూటమి ప్రభుత్వం

### -అర్హత ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తా -ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన

ఆముదాలవలస, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



ప్రజాసమస్యలు తీర్చేందుకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చినా నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకోవచ్చని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు నియోజకవర్గం నుంచి వచ్చి వారి సమస్యలనెమ్మెల్యేకు విన్నవించుకున్నారు. సమస్య ఏదైనా తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని, ప్రజా పాలన దిశగా కూటమి ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్క సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజల నుంచి ఈ కార్యక్రమానికి విశేష స్పందన కనిపించింది. అర్జీలు అందుకున్న ఎమ్మెల్యే రవికుమార్ వివిధ శాఖల అధికారులకు ఫోన్ ద్వారా సమస్యను వివరించి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి అర్జీను అర్హతను బట్టి నిర్ణీత సమయంలో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, శివ్వాల సూర్యం, సనపల ఢిల్లీశ్వరరావు, పాతన రమణ, గురుగుబెల్లి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనతోనే మలేరియాను నిర్మూలించవచ్చు



వీరఘట్టం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

అవగాహనతో మలేరియాను నివారించవచ్చని ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వీరఘట్టం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి బి.ప్రదీప్ కుమార్ అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా శుక్రవారం అవగాహన ర్యాలీని నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. మలేరియా వ్యాధి మరియు నివారణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తద్వారా నిర్మూలన సాధ్యమవుతుందని అన్నారు. మన పరిసరాల్లో నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో దోమల లార్వా పెరుగుతుందని, నీటి నిల్వలు లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఫ్రైడే-డ్రైడే ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. వెక్టార్ కంట్రోల్ హైజీన్ యాప్ ద్వారా దోమల పెరుగుదల ప్రదేశాలను సిబ్బంది గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో వైద్యశాఖ సిబ్బంది, ఆశ వర్కర్లతో ర్యాలీని నిర్వహించి నినాదాలు చేశారు.

## మాజీ స్పీకర్‌ను కలిసిన రాష్ట్ర అధికార ప్రతినిధి కోట

ఆముదాలవలస, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్, శ్రీకాకుళం జిల్లా పార్లమెంట్ సమన్వయకర్త తమ్మినేని సీతారాంపు ఆంధ్రప్రదేశ్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అడ్వైజరీ కమిటీ సభ్యులుగా నియమితులైన తమ్మినేని సీతారాంను శుక్రవారం వైఎస్సార్ రాష్ట్ర అధికార ప్రతినిధి కోట గోవిందరావు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించి, దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జొన్నవలస సర్పంచ్ ప్రతినిధి గొంటి కృష్ణ, తోటాడ సర్పంచ్ ప్రతినిధి బెండి జయరాం, రామచంద్రపురం సర్పంచ్ ప్రతినిధి చల్లా సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

జామియా మసీద్ ఆవరణలో ఈ నెల 23వ తేదీన కాశ్మీర్‌లో టూరిస్టులపై జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన 27 మంది మృతులనకు నివాళులు అర్పించారు. వాళ్ల కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ శుక్రవారం రోజు మసీదులో నల్ల రిబ్బన్లు ధరించి వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థనలు చేశారు. ఇచ్ఛాపురం, ముస్లిం మత పెద్దలు ముక్తకంఠంతో ఉగ్రవాద చర్యలను ఖండిస్తూ నిరసన తెలిపారు. ఈ ప్రార్థనలలో మసీదు ఇమామ్ అనిస్ కదిరి, జామా మసీదు ముతవల్లి అహ్మద్ అలీ మరియు జిలాని ఫరీదు, ఆలీ, రఫీ, తాజు మస్తాన్, జాకీర్, బాబు లతీఫ్ తదితరులు ముస్లీం పెద్దలు పాల్గొన్నారు.

## మంత్రి చెప్పినా మంచినీరు ఇవ్వరా?

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



సాక్షాత్తు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆదేశించి వారం రోజులు గడుస్తున్నా మున్సిపాలిటీ ప్రజలు తాగేందుకు గుక్కెడు మంచినీరు ఇవ్వరా అంటూ జనసేన నాయకులు దాసరి రాజు మున్సిపల్ అధికారులను నిలదీశారు. మున్సిపాలిటీలో గల 20 రోజులుగా నెలకొన్న తాగునీటి సమస్యపై ఏఈ పృద్వీని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఆరు ట్యాంకర్ల పేరుతో 4 ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా జరుగుతుందని 23 వార్డులకు 20 ట్యాంకర్ల నీటిని మాత్రమే సరఫరా చేస్తున్నారని 30వేల పైచిలుకు జనాభాకు నీరు ఎక్కడ సరిపోతుందని ప్రశ్నించారు. ప్రైవేటు వ్యక్తులకు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తున్నారని, వాటర్ ప్లాంట్‌లకు నీరు అందిస్తున్నారని అన్నారు. ఉద్దానం ప్రాజెక్టు నుంచి నీరు అందించడానికి ఇంకా పది రోజులు గడువు కోరడంపై ఆక్షేపణ వ్యక్తం చేశారు. వెంటనే నీరు సరఫరా చేయకపోతే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులాహ్వానం

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియెట్ మరియు ఒకేషనల్ కోర్సులలో ప్రవేశానికి ధరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ శంకరరావు ఒక ప్రకటనలో కోరారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, బ్యాగులు, మధ్యాహ్న భోజన పథకం సౌకర్యాలు ఉన్నాయని చెప్పారు.

## వ్యాధుల పట్ల అవగాహన సదస్సు



జలుమూరు, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా దోమల వల్ల కలిగే వ్యాధుల పట్ల అవగాహన సదస్సును అడిషనల్ డిఎంహెచ్ఓ తాడేల శ్రీకాంత్ అధ్యక్షతన వైద్యాధికారి ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. వైద్యాధికారిణి ప్రసన్నలక్ష్మి అందరిలో మార్పు వస్తే మలేరియా అంతం అవుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎస్.చిన్నరాజులు, ఏఎన్ఎంఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## మట్టి నమూనాలు సేకరణ త్వరగా పూర్తి చేయాలి

మెళియాపుట్టి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



వ్యవసాయ శాఖ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మట్టి నమూనాల సేకరణను రైతులు పొలాల్లో సేకరించడం జరుగుతుంది. ఈ సందర్భంగా మెళియాపుట్టి మండలంలో ఖరీఫ్ రబీ 2025-26 సంవత్సరానికి గాను 2219 మట్టి నమూనాలను లక్ష్యంగా చేసుకోగా, ప్రతిరైతు సేవా కేంద్రాలలో ప్రతి రెవెన్యూ గ్రామంలో రైతుల పొలాల్లో గ్రామ వ్యవసాయ సహాయకులు మట్టి నమూనాలు సేకరించడం జరుగుతుంది. జర్రిభద్ర గ్రామంలో రైతుల పొలాల్లో పలాస వ్యవసాయసంచాలకులు ఆధ్వర్యంలో జరిగింది. మట్టి నమూనాలు సేకరించిన తదుపరి భూసార పరీక్షా కేంద్రం ఆముదాలవలసకు పరీక్షల నిమిత్తం పంపించడం జరుగుతుంది. భూసార పరీక్షలు వలన భూమిలో లభ్యమగు సేంద్రీయ కర్బనం, నత్రజని, భాస్వరం, పొటాషియం, జింక్, బోరాన్ ఉదజని, సూచిక, లవణ సాంద్రత, గంధకం, ఇనుము, మ్యాంగనీసు, రాగి తదితర మూలకాలు ఏఏ మొత్తంలో భూమిలో లభ్యమవుతున్నాయో భూసార పరీక్షలు ద్వారా తెలియఎజేశారు. అలాగే భూమికి ఏ మోతాదులో ఏ ఎరువు ఎంత వేయాలి అనేది కూడా వివరంగా రైతులకు తెలియజేయడం జరుగుతుంది కాబట్టి ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పలాస వ్యవసాయ సహాయ సంచాలకులు ఐ.వి.మధుబాబు తెలిపారు. అలాగే గ్రామంలో మట్టి నమూనాలు తీసేటప్పుడు గ్రామ వ్యవసాయ సహాయకులకు రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దాన కర్ణుడు గ్రామ వ్యవసాయ సహాయకులు నవీన్, వాసు, ధరణ్ మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.

## ప్రిజం డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా



జలుమూరు, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

ప్రిజం డిగ్రీకళాశాల ఆధ్వర్యంలో శనివారం రిలయన్స్ మ్యాజిక్ బస్ సహకారంతో మెగా జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. డిగ్రీ, బిటెక్ పూర్తి చేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9704110457 నెంబర్‌కు సంప్రదించాలని తెలిపారు.



## బీటీ రోడ్లుకు శంకుస్థాపన

సంతకవిటి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాజాం నియో జకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ శుక్రవారం ఉదయం సంతకవిటి మండలంలో ఒకే రోజు వరు సగా బీటీ రోడ్లుకు శంకుస్థాపన చేశారు. ముందుగా ఎంఆర్ అగ్రహారం నుంచి కొండగూడెంకు 94 లక్షల తో మంజూరైన బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అలాగే అప్పల అగ్రహారం వద్ద శంకుస్థాపన చేశారు. కె.ఆర్.పురం నుంచి ఎం.ఆర్ అగ్రహారం వరకు 77 లక్షలతో మంజూరైన బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. జిఎన్‌పురం నుంచి బూరాడపేటకు మంజూరైన 60 లక్షలతో బీటీ రోడ్డుకు శంకుస్థాపన కార్య క్రమం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాభ్యుదయపాలన కొనసాగుతుందన్నారు. పల్లెలు అభివృద్ధి సాధిస్తేనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. సంతకవిటి ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా జమ్మూకాశ్మీర్ పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ఖండించి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ రెండు నిమిషాలు మౌనం వహించి మృతి చెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజాదర్బార్‌లో కొన్ని పంచాయతీల ద్వారా వచ్చిన వినతిపత్రాలను అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ తూర్పు కాపు చైర్మన్ కోళ్ల అప్పలనాయుడు, మండల అధ్యక్షులు గట్టి భాను, బొద్దూరు ఎంపీటీసీ వల్లూరు గణేష్, టీడీపీ నాయకులు కార్యకర్తలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి నెట్బాల్ పోటీలకు దివ్య ఎంపిక



నందిగాం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

నందిగాం మండలం ఇటీవల జాతీయస్థాయి నెట్‌బాల్ పోటీలకు మదనాపురం కస్తూర్బా గాంధీ విద్యాలయం విద్యార్థిని జి.దివ్య ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కె.జ్యోతి, పీఈటీ పి.ప్రశాంతి తెలిపారు. అండర్ 16 విభాగంలో ఈ నెల 26 నుంచి 28వ తేదీ వరకు జార్ఖండ్ రాష్ట్ర రాజధాని రాంచీలోని జయ పాల్సింగ్ స్టేడియంలో జరుగు పోటీల్లో దివ్య పాల్గొంటుదన్నారు. జాతీయ స్థాయి పోటీల్లోనూ రాణించాలని వారు ఆకాంక్షించి అభినందించారు. కేజీబీవీలో అకడమిక్, నైపుణ్య విద్య, ఫుడ్ ప్రొసెసింగ్‌లో శిక్షణ పొందిన విద్యార్థినులకు ధృవపత్రాలు అందజేశారు.

## మున్సిపాలిటీలో ఖరీదైన రోవర్ మాయం



### ఏడాది దాటినా ఆచూకీ దొరకని రోవర్ పరికరం

రాజాం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

రాజాం మున్సిపాలిటీ కార్యాలయంలో ఎంతో ఖరీదైన రోవర్ పరికరం మాయమైంది. ఈ పరికరం మాయమై ఏడాది దాటిన ఇంత వరకు ఆ పరికరం ఆచూకీ దొరకపోవడంతో మున్సిపాలిటీ సిబ్బందిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.మున్సిపాలిటీలో ఉన్న టౌన్ ప్లానింగ్ విభాగంలో అలాగే ఇతరత్రా సర్వేయింగ్ పనులు చేయుటకు అత్యంత ఉపయోగకరమైన ఈ పరికరం మాయమవ్వడంతో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం నుంచి తెప్పిం చుకుని పనులు నిర్వహించే పరిస్థితి తలెత్తింది. ఈ రోవర్‌ను మున్సిపాలిటీలో వివిధ సర్వేయింగ్ పనులు చేయడం కొరకు గతంలో మున్సిపల్ డైరెక్టర్ నుంచి తెప్పించారు. ఇది ఇప్పుడు మాయమైంది. రోవర్ స్టాండ్‌ను మాత్రం వీడియో కాన్ఫరెన్స్ గదిలో భద్రం గా భద్రపరించారు. ప్రభుత్వ కార్యాలయంలో ఏ వస్తువు కనిపించకపోయినా సిబ్బంది అప్రమత్తం అవు తారు. అలాంటిది ఈ ఖరీదైన రోవర్ విషయంలో అధికారుల్లో ఎటువంటి ఆలోచన దోరణి కనిపిం చడం లేదు. అసలు రోవర్ మాయమైందా? మాయం చేశారా అనే విషయం అధికారులకే తెలియాలి. ఈ రోవర్ పరికరం మాయమైన విషయాన్ని సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా మున్సిపాలిటీ అధికారులు తీరుపై చర్యలు తీసుకోవల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. ఈ మాయమైన రోవర్ విషయంలో ప్రీఆడిట్ జరిపి బాధ్యులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలి.

## జన సైనికులు ర్యాలీ, మానవహారం

సోంపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



ఇచ్ఛాపురం నియోజకవర్గ జనసేనపార్టీ సమన్వయ కర్త, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి రాజు ఆధ్వర్యంలో జనసేన స్టేట్ జాయింట్ సెక్రటరీ బైపల్లి ఈశ్వరరావు, జనసేన కంచిలి, సోంపేట మండలాల అధ్యక్షులు డొక్కర ఈశ్వరరావు, బీన ప్రదీప్ సమక్షంలో శనివారం సోంపేట, కంచిలి మండలాల జనసైనికులు ర్యాలీ మరియు మానవ హారం నిర్వహించారు. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారికి సంతాప సభ ర్యాలీ నిర్వహించారు. జమ్మూకాశ్మీర్‌లోని బైసారన్ దగ్గర పర్యాటకులపై ఉగ్రమూకల దాడిలో 28 మందిని కాల్చి వేయడాన్ని ఖండిస్తూ చనిపోయిన వారి కుటుంబాలక ఆత్మస్థైర్యం, మనోబలం చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ సంతాపం తెలియజేశారు. అలాగే జమ్మూకాశ్మీర్ ఉగ్రదాడిలో భాష చూడలేదు, హిందువుల ను పూర్తిగా 28 మంది 25 మందిని కాల్చి చంపిన మతోన్మాది ఉగ్రవాదులు పర్యాటకులపై దాడి చేయడం జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. కంచిలి మరియు సోంపేట మండ లాల జనసైనికులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు అందరు పాల్గొని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ మంత్రులు పరామర్శ

సోంపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



సోంపేట జెడ్పీటీసీ తడక యశోద అత్త, పలాసపురం గ్రామపంచాయతీ సర్పంచ్ తడక జోగారావు తల్లి తడక అన్నపూర్ణమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మాజీ మంత్రులు ధర్మాన కృష్ణదాస్, సీదిరి అప్పలరాజు, జెడ్పీ చైర్‌పర్సన్ విజయ మ్మలు శనివారం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సోంపేట మండలానికి చెందిన పలువురు వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.

26 -4pg9Cheli.qxd:26 -4pg9Cheli.qxd 1/1/02 7:34 AM Page 1



# ఖర్చు లెక్కలకు యాప్

పొదుపు చేయాలని ప్రతి ఒక్కరికి ఉంటుంది. ఇంటిపరిస్థితులు, చేసే ఉద్యోగం, వచ్చే జీతం, ఇంట్లో మనుషులు ఇవన్నీ అనుకూలంగా ఉంటే ఎంతో కొంత పక్కనపెట్టవచ్చు. ఏ పరిస్థితి ఎప్పుడు వస్తుందో చెప్పలేని నేటి రోజులలో ఎంతో కొంత దాచి పెట్టుకోవడం ఎంతో మేలు. అనుకోవడం సులభమే ఆచరణలో పెట్టడం కష్టమైన పనే. అయినప్పటికీ చేయాలన్న సంకల్పం ఉండాలి. అందుకు తగిన నిర్ణయాలు తీసుకుని కఠినంగానైనా ఆచరణలో పెడితే మంచిదే. జీతం ఏ రోజు వస్తుందో ఆ రోజే సేవింగ్స్, ఇన్వెస్ట్‌మెంట్లకు ఆటోమేటిక్‌గా డబ్బులు వెళ్లేలా సెట్ చేసుకోవాలి. డబ్బు కనిపిస్తూ, ప్రత్యేకంగా దాచాలి అంటే ఇబ్బందే. అనుకోకుండానే దేనికో ఓ దానికి డబ్బులు పోతుంటాయి. ఉన్నవాటిని చక్కగా ఖర్చుపెట్టుకోవచ్చు. నచ్చినవన్నీ చేసేయాలన్న ఆలోచన మంచిదే కానీ, అనవసరంగా కొనడం వృధానే కదా! అందుకే ఎంత నచ్చినా అప్పటికప్పుడు కొనొద్దు. 24 గంటలు నియమం పెట్టుకోవాలి. ఒకరోజు తరువాత తప్పనిసరి అనిపిస్తేనే కొనాలి. ఈ తీరు ఇంపల్సివ్ స్పెండింగ్‌కి అడ్డుకట్ట వేస్తుంది. ఈ చిన్న బ్రేక్‌లు చాలానే ఆదా చేయగలవు. పెట్టుబడికోసం ముహూర్తాలు చూసుకుంటూ కూర్చోవద్దు. రోజుకు ఎంతో కొంత చిన్న పొదుపు లేదా ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్స్ చేసుకోవాలి. చిన్న మొత్తాలు, పెద్ద పొదుపు మాట వినే ఉంటారు. తెలియకుండానే కొంతమొత్తం పక్కన పెట్టినట్లు అవుతుంది. జీతమొచ్చి పది రోజులైనా అవదు. ఖాతా ఖాళీ అవుతుందనిపిస్తుంది. పైగా ఇప్పుడున్నవన్నీ ఆన్‌లైన్ పేమెంట్లే. కొనడం చకచకా డబ్బులు కట్టేయడం. ఏ రూపాయి ఎటు వెళుతుందో లెక్క ఉండదు. ఈసారి నుంచి ఎక్కడ ఎంత ఖర్చు పెడుతున్నాము అన్నది లెక్కరాసుకోవాలి. లేదా సంబంధిత యాప్‌ను వాడినా సరే. ఎక్కడ ఖర్చు అవుతుందో తెలిస్తే దానికి అడ్డుకట్ట వేయడం సులువవుతుంది. అది కూడా పొదుపు చేసినట్లే. పొదుపు అంటే ఆశలకు కళ్లెం వేయడమే అని భావిస్తారు. అందుకే భవిష్యత్తుపై బెంగ మాని ఈ రోజు కోసమే ఆలోచిస్తున్నారు. బలవంతంగా చేస్తే కదా బెంగ. గిల్ట్ ఫ్రీ నగదు పక్కన పెట్టుకోవాలి. దాంతో నచ్చినవన్నీ చేసుకోవచ్చు. అయితే నెలకు ఎంత కేటాయించారో అంత మొత్తంలోనే ఎంజాయ్ చేయాలి మిగతాది పొదుపు చేయాలి. ఇలా ప్లాన్ చేసుకుంటే ఏదీ ఇబ్బందిగా ఉండదు. నచ్చినట్లు జీవించడం అన్నది మంచి విషయం. కానీ భవిష్యత్తుకి అందులో చోటివ్వాలి. అప్పుడే ఆర్థిక భద్రత, జీవితాన్ని ఎంజాయ్ చేయవచ్చు.



## ఆధ్యాత్మికం

# వరూధినీ ఏకాదశి

చైత్రశుద్ధ ఏకాదశినే వరూధినీ ఏకాదశి అంటారు. అన్ని ఏకాదశులూ విష్ణువును ఆరాధిస్తే, వరూధినీ ఏకాదశి మాత్రం విష్ణుమూర్తియొక్క అయిదవ అవతారమగు వామనావతారమూర్తిని ఆరాధించడం జరుగుతుంది. వరూధినీ ఏకాదశి మహాత్మ్యం గురించి శ్రీకృష్ణుడు ధర్మరాజుకు వివరించినట్లు భవిష్య పురాణంలో చెప్పబడింది. వెంటాడే మృత్యువు నుంచి కూడా తప్పించగలిగేది, దురదృష్టాన్ని సైతం అదృష్టంగా మార్చి చచ్చుబడిన కాళ్లలో సైతం చైతన్యాన్ని నింపి నడిపించగలిగేంతటి గొప్పరోజని చెప్పబడింది. మహాశివుని శాపమునుంచి ఇక్ష్వాకు రాజైన దుందునారుడు విముక్తిని పొందాడని, ప్రతియొక్క మనిషీ ఈ వ్రత మహాత్మ్యంతో ఈ జన్మకే కాక మరుజన్మలో సైతం పుణ్యఫలితాన్ని కలిగి ఉంటాడని ప్రతీతి. ముందురోజున రోజంతా ఉపవాసముండి లేదా ఒక్కపూట మాత్రము ఫలహారం చేసిగానీ హవిస్సును యజ్ఞమందు సమర్పిస్తారు. దానివల్ల వరూధిని సూచించినట్లు హానికరమైన, దురదృష్టకరమైన కష్టాల నుంచి బయటపడగలిగే మార్గమని భావిస్తారు. ఈ వ్రతం ఎక్కువగా ఉత్తరభారతంలోప్రసిద్ధమైంది. వరూధినీ ఏకాదశిరోజున మాంసాహారం, జూదము, దొంగతనం, చాడీలు, కోపం, నిద్ర, క్షురకం, నూనెతో తలంటుకోవటం లాంటి పనులు నిషిద్ధం. అలాగే శక్తికొద్దీ గుర్రము, ఏనుగు, భూమి, నువ్వులు, గింజధాన్యం, బంగారం, కన్యాదానం, గోదానం, విద్యాదానం వంటివి చేయడం వల్ల విశేషఫలితం పొందగలరు. కొత్త భాషలు నేర్పటమో, కొత్త ఆటలు నేర్పటమో, మంచి సంగీతం, సాహిత్యం, వంటకం, నాట్యం లాంటివి ఏదో ఒక ఉపయోగపడే విషయంలో ధ్యాసను మళ్లించేలా పెద్దవాళ్లు ప్రయత్నిస్తే అదీ ఒక విధమైన విద్యనే అవుతుంది. దానివల్ల యజ్ఞయాగాదులు చేయకపోయినా పరిజ్ఞానం మాత్రం వస్తుంది. విజ్ఞానం మీద ఆసక్తి కలిగిన పిల్లలు భావితరానికి ఎంతో అవసరం. విద్యార్జన మరియు విద్యా దానం రెండూ కూడా పవిత్రమైన ఉద్దేశంతో కూడిన యజ్ఞాలే. దానివల్ల పొందే జ్ఞానమే హవిస్సు. అటువంటి హవిస్సును సమాజమంతా విస్తరించిన దైవస్వరూపమగు కార్యములకోసం వినియోగిస్తూ మరింత మందికి మేలు చేకూర్చడం ఫలమే కదా. దానివల్ల వచ్చే కష్ట నష్టములు ఏమీ ఉండవు. ఇంకా జ్ఞానం పెరగటం వల్ల క్లిష్టసమయాలలో తట్టుకునే శక్తి, సామర్థ్యాలు, సమస్యలతో పోరాడి గెలవగల నైపుణ్యం, పరిష్కారమార్గం వంటివి కూడా జరిగి సమస్త ప్రజానీకానికి మంచే జరుగుతుంది. అందువల్ల ఇదో హైందం సంప్రదాయ వ్రతంగా కాకుండా సంక్షేమ సూత్రంగా భావించి ఆచరిస్తే మానసిక ఉల్లాసం కలుగుతుంది.

**- దేగల అనితాసూరి**

## ఆరోగ్య భాగ్యం

# హెపాటిక్ క్షయ(హెచ్‌టిబి)



**డాక్టర్ కె.ఉమాదేవి**
**తిరుపతి**

లివర్ అనేది శరీరంలోని అన్ని గ్రంథులకన్నా పెద్దది. ఇది ముఖ్యమైన అవయవం. ఇది ఉదరంలో కుడి వైపున ఉంటుంది. ఇది ఆహారంలో అధిక చక్కరలు లివర్‌లో నిల్వ ఉంచి అది కొంత శక్తిగా, కొంత కొవ్వుగా మార్చుతుంది. ఇది పైత్య రసాన్ని తయారు చేసి పిత్తాశయంలో కొవ్వుగా మార్చుతుంది. ఇది పైత్యరసాన్ని తయారు చేసి పిత్తాశయంలో నిల్వ చేయబడి జీర్ణక్రియలో తోడ్పడుతుంది. పైత్య రసవాహిక ద్వారా పైత్యరసం ఆంత్ర మూలంకి చేరుతుంది. లివర్‌కి రక్తాన్ని శుద్ధి చేయడమే గాకుండా, శరీరంలో పేరుకున్న వ్యర్థపదార్థాల్ని బైటికి పంపే శక్తి ఉంటుంది. క్షయవ్యాధి ఒక ఏరోబిక్ బాసిల్లస్ వల్ల వస్తుంది. క్షయ ప్రధా నంగా ఊపిరి తిత్తుల్ని ప్రభావితం చేసినప్పటికి ఇది శరీరంలోని ఏ ఇతర అవయవాల్ని కూడా ప్రభావితం చేసే శక్తి ఉండి ఊపిరితిత్తుల్లో ఆక్సిజన్ అధికంగా ఉండే పరిసరాలలో ఇది చాలా విజయవంతంగా పెరుగుతుంది. ఇది ప్రతి 15-20 గంటలకి విభజన చెంది లివర్‌కి వ్యాపిస్తుంది. దీన్నే లివర్ ట్యూబర్ క్యులోసిస్, హాట్‌లివర్, హెచ్‌టిబి, హెపాటిక్ క్షయ అని అంటారు. ఇది 50-80శాతం మందిలో మిలియరీ టిబి వల్ల, ఎక్స్‌ట్రా పల్మోనరీ టిబి వల్ల వస్తుంది. ఇది అడ్వాన్డ్ పల్మోనరీ టిబి ఉన్నవారిలో 50-80శాతం మందిలో వస్తుంది.

హెపాటిక్ క్షయవ్యాధిని మొదట 18.58లో డాక్టర్ జాన్ సెయిర్ బ్రిస్టోవే అనే ఇంగ్లీష్ ఫిజిషియన్ గుర్తించడమైనది. దీంతో 8.7 మిలియన్ ప్రజలు ప్రపంచ వ్యాప్తంగా బాధ పడుతున్నారు. ప్రతి సంవత్సరం 87,000 కొత్త కేసులు నమోదు అవుతున్నా యంటే దీని తీవ్రత అర్థం చేసుకోవచ్చు. గత 30 సంవత్సరాల్లో వీరి సంఖ్య పెరుగుతూనే ఉంది. హెచ్ఐవి కేసులో 17.6, క్షయవ్యాధి, లివర్‌వ్యాధి కేసుల్లో 26 శాతం మందిలో కన్పిస్తుంది. అభివృద్ధి చెందని దేశాలలో ఇది ఒక ప్రధాన ప్రపంచ ఆరోగ్య సమస్యగా తయారైంది. ఇది చాలా అరుదైన ఎక్స్‌ట్రా పల్మోనరీ టి.బి అని చెప్పవచ్చు. ఇది గ్రామీణ ప్రాంతాల వారిలో అపరిశుభ్ర వాతావరణంలో జనసామర్థ్యమున్న మురికి వాడల్లోని ప్రజల్లో కన్పిస్తుంది. ఇది స్త్రీల కన్నా పురుషుల్లో కన్పిస్తుంది. ఇది యుక్త వయస్కుల్లో 22-70 సంవత్సరాల మధ్య వారిలో కన్పిస్తుంది. అంతే గాకుండా 26శాతం నయం కాని హెచ్ఐవి రోగుల్లో ఎక్కువగా వస్తుంది. ఇది ఎండమిక్ వెరియాలోను, ఇఆర్, ఇండియా, సౌదీ అరేబియా, టర్కీ, ఆఫ్రికా దేశాల్లో ఎక్కువుగా కన్పిస్తుంది.

**వ్యాప్తి:** ఇది గాలి, రక్తం, వీర్యం, కలుషిత నీరు, సెక్సువల్ కాంటాక్ట్ ద్వారా, క్షయరోగులతో సన్నిహితంగా ఉండేవారిలో, లింఫాటిక్ వెసల్స్‌ద్వారా, ట్యూబర్ క్యులస్ లింఫ్‌నోడ్ రప్చర్ కావడం ద్వారా ఇన్ఫెక్షన్ పోర్టల్ ట్రాక్ ద్వారా, బొడ్డు తాడు సిర ద్వారా, ఉమ్మనీటి ద్వారా కూడా వ్యాపిస్తుంది. ఒకరు వాడిన సూదులు బ్లేడులు వస్తువుల ద్వారా కూడా వ్యాపించే అవకాశముంది. ముఖ్యంగా ఊపిరితిత్తులు, జీర్ణకోశం ద్వారా, పోర్టల్ సిర, హైపాటిక్ ఆర్టరీ ద్వారా 21శాతం మందిలో వ్యాపిస్తుంది.

**కారణాలు:** ఇది (ఉదర క్షయ) టిబి, మాదక ద్రవ్యాలు వాడే వారిలో, పొగాకు, అల్కహాలిక్స్‌లో వస్తుంది. స్టీరాయిడ్ ట్రీట్‌మెంట్ తీసుకున్న వారిలో, టైప్ -2 డయాబెటిస్ క్రానిక్ రీనల్ ఫెయిల్యూర్, ఎస్ఎల్ఇ, సార్కయిడోసిస్, ఫష్ వ్యాధులు, ఆటో ఇమ్యూన్ వ్యాధులున్న వారిలో ఇది కన్పిస్తుంది.

# వేసవిలో స్నానానికి..



రుతువుల ప్రభావం మన చర్మంపై పడుతూ ఉంటుంది. ముఖ్యంగా వేసవిలో వేడికి చర్మం పొడిబారుపోతుంది. దీని వల్ల కొందరికి చర్మం పగిలిపోతుంది. చెమట పొక్కులు వస్తాయి. ఇలాంటి సమస్యలు రాకుండా ఆయుర్వేద శాస్త్ర ప్రకారం ఔషధగుణాలున్న దినుసులతో పిండిని తయరుచేస్తారు. దీని వల్ల రకరకాల చర్మ సమస్యలు తొలగిపోతాయి. ఆ పిండిని ఎలా తయారు చేయాలో చూద్దాం..

కావల్సిన పదార్థాలు : పెసలు (ఒక కేజీ), గంధకచ్చూరాలు (25 గ్రాములు), బావంచాలు (25 గ్రాములు), వట్టివేళ్ల (25 గ్రాములు) ఉసిరి ఒరుగు( 25 గ్రాములు) కస్తూరి పసుపు (50 గ్రాములు), ముద్ద కర్పూరం (25 గ్రాములు), వేపాకు చూర్ణం (10 గ్రాములు) **తయారీ విధానం:** పెసలను బాగా ఎండబెట్టి పిండి పట్టించాలి. ముద్ద కర్పూరం తప్ప మిగిలిన వాటిని ఎండబెట్టుకోవాలి. వీటిని ఒక సన్నటి కన్నాలు ఉన్న వస్త్రంలో వేసి జల్లెడ పట్టాలి. దానిలో మద్ద కర్పూరాన్ని కలపాలి. ఈ మిశ్రమం పెసర పిండిలో కలపాలి. ఇలా తయారైన మిశ్రమంతో స్నానం చేస్తే చర్మం నిగనిగలాడుతుంది. పై చెప్పిన పదార్థాలన్నీ అన్ని ఆయర్వేద షాపుల్లోను లభిస్తాయి.

# ఎగ్ ప్లాంట్

ఎగ్‌ప్లాంట్ (పెద్ద వంకాయ): ఒకటి, టమాట: ఒకటి, పిజ్జా సాస్: అర కప్పు, తురిమిన చీజ్: అర కప్పు, పార్సిమెన్: పావు కప్పు, ఆలివ్స్: పావు కప్పు, ఆలివ్ ఆయిల్: అర కప్పు, కొత్తిమీర తురుము: కొద్దిగా.

**తయారీ విధానం:**
ఎగ్‌ప్లాంట్‌ను కాస్త మందంగా గుండ్రటి ముక్కల్లా కోయాలి. కోసిన ముక్కల్ని ఒక ప్లేట్‌పై పరిచి పైనుంచి ఆలివ్ ఆయిల్ వేసి పదిహేను నిమిషాల పాటు 180 డిగ్రీల వద్ద ఒవెన్‌లో బేక్ చేయాలి. బేక్ అయిన ముక్కలపై పిజ్జా సాస్, చీజ్ తురుము, పార్సిమెన్ వేసి పైనుంచి ముక్కలు చేసిన ఆలివ్స్, సన్నగా, గుండ్రంగా కోసిన టమాట ముక్కలు పెట్టి మరో పదినిమిషాలు బేక్ చేయాలి. చివరగా పైనుంచి కొత్తిమీర చల్లుకుంటే వేడివేడిగా నోరూరించే ఎగ్‌ప్లాంట్ పిజ్జా సిద్ధం.

# వేసవి భత్యం పెంపు లేకపోవడం బాధాకరం

## ముఖ్యమంత్రికి మాజీ మంత్రి జీవన్‌రెడ్డి లేఖ

**హైదరాబాద్,ఏప్రిల్25 ప్రభాతవార్త:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ గ్రామీణ ఉపాధిహామి కూలీలకు వేసవి భత్యం పెంపు విషయంలో ఏ విధమైన నిర్ణయం తీసుకోకపోవడం బాధకరమని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాసిన లేఖలో పేర్కొన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామి కూలీల వేతనం రూ.400కు పెంచడంతోపాటు ఎండ తీవ్రత దృష్ట్యా ప్రత్యేకంగా వేసవి భత్యం కూడా ఇవ్వాలని ఆయన సూచించారు. మార్చినెలలో 25శాతం, ఏప్రిల్ మే నెలలో 30శాతం భత్యం అదనంగా వేతనంతోపాటు ఇవ్వాల్సి ఉన్నప్పటికి రోజులు గడుస్తున్నా ఇంకా నిర్ణయం వెలువడలేదని అన్నారు. మార్చినెల నుంచి కూలీలకు భత్యం లెక్కించి విడుదల చేయాలని ఆయన సూచించారు. గత ఏడాది తెలంగాణలో ఎన్‌ఆర్‌ఇజిఎస్ కూలీలకు 300రూపాయలు వేతనం చెల్లించగా ఈ యేడాది కేవలం ఏడు రుపాయలు మాత్రమే పెంచి 307రూపాయలు చెల్లించారని అన్నారు. వేసవిలో చెల్లించే కరువు భత్యం సైతం చెల్లించకపోవడతో ఉపాధిహామి కూలీలు చాలీచాలని వేతనంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

ఇప్పటికేనా హర్యానా పంజాబ్ రాష్ట్రాల్లో కూలీలకు రోజువారి కూలీ రేటు రూ.400 చెల్లిస్తున్న అంశాన్ని పరిగణలోకి తీసుకొని తెలంగాణలో కూడా చెల్లించాలని ముఖ్యమంత్రి రేవంతర్‌రెడ్డికి ఆసిన లేఖలో ఆయన కోరారు.

# ఉపాధి పనులను పరిశీలించిన విదేశీ ప్రతినిధులు



**సదాశివపేట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం (ఎంజిఎన్‌ఆర్‌ఈజిఎస్) కొనసాగుతున్న తీరును పరిశీలించేందుకు ఆయా దేశాలకు చెందిన 25 మంది విదేశీ ప్రతినిధులు సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండల పరిధిలోని సూరారం గ్రామానికి శుక్రవారం చేరుకున్నారు. రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ కమిషనర్ సృజన, అధికారులతో జిల్లాకు ఏరుకున్న విదేశీ ప్రతినిధులను కలెక్టర్ వల్లూరు క్రాంతి స్వాగతం పలికారు. సూరారం గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామి పనులను విదేశీ ప్రతినిధులు పరిశీలించి ఉపాధి కూలీలతో మాట్లాడి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామి పనులతో గ్రామీణ ప్రాంతా అభివృద్ధి పనులను పరిశీలించి కూలీలతో ముచ్చటించారు. ఉపాధి అవకాశాలు, వేతన చెల్లింపులు, మహిళాల బాగస్వామ్యం లాంటి అంశాలపై సమాచారాన్ని సేకరించారు.పథకం ద్వార గ్రామీణ జీవన విధానంలో చోటుచేసుకున్న మార్పులను గమనించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శ్రాఖ అధికారులు, జిల్లా కలెక్టర్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు విదేశీ ప్రతినిధుల బృందానికి నీటి సంరక్షణ,పల్లె ప్రగతి కింద చేపడుతున్న పనులపై సమాజిక తనిఖీపై వివరించారు. డిజిటల్ మానిటరింగ్ విధానాలు, పారదర్శక చెల్లింపుల వ్యవస్థలు, మహిళల భాగస్వామ్యం అంశాలను విదేశీ ప్రతినిధులు ప్రశంసించారు. ప్రపంచ వ్యాప్తంగా ఏ దేశంలో లేని ఉపాధి హామి పథకం కేవలం భారత దేశంలో కొనసాగుతుందని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు 100 రోజులు పని కల్పించడం అభినందనీయమన్నారు.

అంతకు ముందు ఉపాధి హామి పథకంలో చేసిన పనులతో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబీషన్‌ను విదేశీ ప్రతినిధులు తిలకించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్‌లు చంద్రశేఖర్, మాధురి, అడిసనల్ కమిషనర్ శేషు కుమర్, ఎస్‌పిఎం మురళి, పిడి డిఆర్‌డిఏ జ్యోతి, అదనపు డిఆర్‌డిఓలు బాలరాజు, జంగారెడ్డి, ఎన్జీఓ ప్రతినిధులు వర్ధిని పంచాయితీరాజ్, రెవిన్యూ శాఖల అఇకారులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పెహాల్గాం ఉగ్రవాదులను కాల్చి చంపాలి! ముస్లింల ఆందోళన

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 25 ప్రభాతవార్త** కాశ్మీర్‌లోని పహల్గావ్ లో అరాచకం సృష్టించి 28 మందిని పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను కాల్చి చంపాలని మైనారిటి ముస్లింలు శుక్రవారం మధ్యాహ్నం నమాజుల తరువాత నల్లజెండాలు,జాతీయ జెండాను చేతపట్టుకొనినిరసన తెలిపారు. పాకిస్తాన్ టెర్రరిస్టులను పట్టుకొని కాల్చి చంపాలని నినాదాలు చేసారు.పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేసారు.శుక్రవారం మధ్యాహ్నం నమాజుల సందర్భంగా ప్రసంగాల్లో జామియామస్‌జిద్‌లో హాఫీజే ఖుర ఆన్ రేహాన్ సాహెబ్, నూర్ఏమస్‌జిద్‌లో హాఫీజే ఖుర ఆన్ మహమ్మద్ అలి దివ్యఖుర్‌ఆన్‌లోని అంశాలను మహమ్మద్ ప్రవక్త సందేశాలను ఉటకిస్తూ ఏ ఒక్కరికి అల్లాహ్ ఇచ్చిన జీవితాన్ని ముగించే హక్కులేదన్నారు. ఒక వేళ ఎవరైనా ఒకరిని వంద మంది చంపితే ఆ వందమందిని చంపెయాలని సూచిస్తుందన్నారు.ఇస్లాం మతం మంచిని కోరుకుంటుంది తప్ప ఉగ్రవాదాన్ని కాదన్నారు. ప్రపంచంలో ముస్లిం మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు.పాలస్తీనాలో శాంతి సౌభా తృత్వం ఉండాలన్నారు. శ్రీకాళహస్తిలోని అన్ని పార్టీలకు చెందిన నాయకులు హాజరు కాగా మైనారిటి ముస్లింలు జామియా మస్‌జిద్ వద్ద సమావేశం అయి సంతాప సూచకంగా నల్లజెండాలను చేతపట్టుకొని మౌన ప్రదర్శన జరిపారు.ఈ సందర్భంగా జామీయా మస్‌జిద్ ముతవల్లి అక్రమ్ సాహెబ్,పేష్ఇమాం రేహాన్ సాహెబ్ వైకాపాకు చెందిన ఇస్మాయిల్,సిఎంపికు చెందిన మస్తాన్ షరీఫ్,అల్తాఫ్,ఉమర్,హామీద్,తాజుద్దీన్,అంజద్‌సాహెబ్,ఫుజయిల్,సుహాయబ్, సుహాయల్‌ల సారధ్యంలో ఆందోళన కార్యక్రమాలు జరిగాయి. పహల్గావ్ వద్దకు పర్యాటకులుగా వెళ్ళిన వారిని నిర్ధాక్షిణ్యంగా,రాక్షసంగా పొట్టన పెట్టుకున్న పాకిస్తాన్ తీవ్రవాదాదులను పట్టి ఉరి తీయాలన్నారు.

# దిక్కులేని పశు వైద్యం

## పట్టిపీడిస్తున్న మందుల కొరత - శిథిలావస్థలో భవనాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** తెలంగాణలో పశువుల ఆసుపత్రులు దయనీయం పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. తవివిధ జిల్లాల్లో పశువులకు వైద్య సేవలు అంతంత మాత్రంగానే అందుతున్నాయనే విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. నిధులు చాలినన్నినవిడుదల చేయకపోవడంతో ఆసుపత్రులు మొక్కుబడిగా పనిచేస్తున్నాయి. చాలా ఆసుపత్రుల్లో మందుల కొరత తీవ్రంగా ఉంది. ప్రధానంగా వైద్యులు, సిబ్బంది, మందుల కొరత కారణంగా పూర్తి స్థాయిలో చికిత్స అందడం లేదు. ఆవులు, బర్రెలు, మేకలు, గొర్రెలు, ఎద్దులు, గేదెలు తదితర వాటికి ఏదైనా సమస్య వచ్చి వెటర్నరీ ఆసుపత్రులకు తీసుకెళితే అక్కడ మందులు ఉండడం లేదు. హాస్పిటళ్లకు జీవాలను తీసుకెళితే మందులు రాసి బయట కొనుక్కోమని సిబ్బంది చెబుతుండటంతో రైతులపై ఆర్థిక భారం పడుతోంది. అత్యవసర సమయాల్లో సైతం అందచేయాల్సిన మందులు కూడా లేకపోవడంత ప్రైవేటు మెడికల్ షాపులలో కొనుగోలు చేయాల్సిన పరిస్థితులు ఉన్నాయి. కేవలం నట్టల నివారణ మందులు మినహా ఇతర వైద్య సేవలు దాదాపుగా అందుబాటులో లేవని రైతులు చెబుతున్నారు. వివిధ జిల్లాల్లో వెటర్నరీ డాక్టర్లు, ఇతర సిబ్బంది, అటెండర్లు తగినంత మంది లేకపోవడంతో ముఖ్యంగా ఇంటర్నల్ ఏరియాలు, తండాలకు సరైన పశు వైద్యం అందడం లేదని వాపోతున్నారు. రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి, గోదావరిఖని, మంథనిలో ఏరియా, 10 ప్రైమరీ, 7 సబ్ సెంటర్లు ఉండగా, 5గురు డాక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు సమాచారం. ఈ జిల్లాల్లో 39 వెటర్నరీ హాస్పిటల్స్, సబ్ సెంటర్లు ఉండగా 24 మందే డాక్టర్లు ఉన్నారు. 44 అటెండెంట్ పోస్టులకు 16 మంది మాత్రమే ఉన్నారు. జిల్లాలకు ఏటా అరకొరకగా 17 నుండి 25 లక్షల రూపాయల వరకూ గ్రాంటును ఇస్తున్నా అవి ఏ మూలకూ సరిపోవడం లేదని వైద్యులు అంటున్నారు. జిల్లాలోని చాలా ఆసుపత్రుల్లో యాంటీ బయోటిక్, లివర్ టానిక్‌లు, ఫీడ్ సప్లిమెంట్‌లు, నట్టల నివారణ మందులు దొరకడం లేదని ఆందోళన చెందుతున్నారు. అదేవిధంగా ఆదిలాబాద్ జిల్లాలో 44 పశువుల ఆసుపత్రులు ఉండగా, అందులో 10 వరకూ అసౌకర్యాలతోనే కొట్టుమిట్టాడుతున్నాయి. చాలా చోట్ల ఆసుపత్రులు అద్దె, తాత్కాలిక భవనాల్లో కొనసాగుతున్నాయి. జిల్లా కేంద్రంలోని పశు వైద్యశాల భవనం శిధిలావస్తకు చేరుకుని కూలిపోయే పరిస్థితి నెలకొందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది సొంత భవనం అయినా స్లాబు మూడేళ్ల క్రితం కూలిపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఐదారు సంవత్సరాల క్రితమే భవనం శిధిలావస్థకు చేరుకున్నా నూతన భవన నిర్మాణం గూర్చి పట్టించుకోవడం లేదు. జిల్లా కేంద్రంలోనే ఈ పరిస్థితి ఉంటే ఇక మండలాలు, ఇతర మారుమూల గ్రామాల్లో ఉన్న పశు వైద్య శాలలు మరింత దయనీయంగా ఉన్నాయి. అలాగే తాండూరు మండలంలోని పశు వైద్యశాల భవనం పూరితగా శిధిలావస్థకు చేరుకోగా ఎప్పుడు కూలుతుందో తెలియని స్థితి ఉంది. నెన్నెల, కన్నెపల్లి, చెన్నూరు మండలాల్లోని పలు గ్రామాల్లో పశు వైద్యశాలలకు సరైన భవనాలు లేవని చెబుతున్నారు. సిబ్బంది విషయానికి వస్తే అరకొర సిబ్బందే గతవుతున్నారు. జిల్లాలోని పశు వైద్య శాలల్లో దాదాపు 10 ఖాళీలు ఉన్నాయి. ఇక గొర్లు, మేకలు తదితర వాటికి ఏదైనా అనారోగ్యం వస్తే ప్రైవేటు మందుల దుకాణంలో కొనుగోలు చేయాల్సి వస్తోందని అంటున్నారు. కొన్నిసార్లు నట్టల మందులు, గాలి కుంటు వ్యాధి నివారణకు అవసరమైన ఇంజక్షన్లు అందుబాటులో లేవంటున్నారు. ఇదేవిధంగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పశు వైద్య శాలలు అరకొర సౌకర్యాలతో కొట్టుమిట్టాడుతున్నాయని జీవాల యజమానులు వాపోతున్నారు.

# రాష్ట్రం మీదుగా తిరిగే ఎర్నాకులం - పాట్నా

## ప్రత్యేక రైళ్లు మే వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 25,ప్రభాతవార్త** ప్రస్తుత వేసవి సెలవుల సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ ప్రస్తుతం రాష్ట్రం మీదుగా ఎర్నాకులం-పాట్నా-ఎర్నాకులం మధ్య నడుపుతున్న ప్రత్యేక రైలు సర్వీసులను మే ఆఖరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఎర్నాకులం నుంచి ప్రతి శుక్రవారాల్లో పాట్నాకు బయలుదేరే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను మే 30వరకు పాట్నా నుంచి ఎర్నాకులంకు ప్రతి సోమవారం బయలుదేరే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ సర్వీసులను 28నుంచి జూన్ 2 వరకు పొడిగించారు. రాష్ట్రంలో ఈ రైళ్లు గూడూరు, నెల్లూరు, గోలు,బాపట్ల, తెనాలి,విజయవాడ, ఏలూరు, తాడేపల్లి గూడెం,రాజమండ్రి, సామర్లకోట, దువ్వాడ, సింహాచలం, పెందుర్తి,కొత్తవలస, విజయనగరం,చీపురుపల్లి,శ్రీకాకుళం,పలస, సోంపేట, ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్లతో పాటు కేరళ, ఝార్ఖండ్, బీహార్ రాష్ట్రాలలోని ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి.

# గిరిజన ప్రాంతాల్లో మలేరియా హాట్ స్పాట్‌లపై ప్రత్యేక దృష్టిపెట్టాలి

## పోస్టర్లను ఆవిష్కరించిన ఆరోగ్య శాఖ స్పెషల్ సియస్ కృష్ణబాబు

**విజయవాడ,ఏప్రిల్25,ప్రభాతవార్తప్రతినిధి:** గిరిజన ప్రాంతాల్లో గుర్తించిన మలేరియా హాట్ స్పాట్‌లపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని వైద్య,ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.టి.కృష్ణబాబు సూచించారు. ఈనెల 25న జరుపుకునే ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా రూపొందించిన పోస్టర్లను ఏపీ సచివాలయంలోని వైద్య,ఆరోగ్య శాఖ కాన్ఫరెన్స్ హాల్లో ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం వంటి గిరిజన ప్రాంతాల్లో గుర్తించిన మలేరియా హాట్ స్పాట్‌లలో మలేరియా కేసులు తగ్గాయా, పెరిగాయా సమాచారం ఆధారంగా తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలపై భవిష్యత్ ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు. అవసరమైతే ప్రత్యేక ఏజెన్సీని నియమించడం ద్వారా హాట్ స్పాట్ లలో మలేరియా కేసుల్ని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచ మలేరియా నివేదిక 2022 ప్రకారం 2021లో మలేరియా జ్వరంతో 6,19,000 మంది మరణించినట్లు గణాంకాలు చెబుతున్నాయన్నారు. రాష్ట్రంలో అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, విజయనగరం, అనకాపల్లి, విశాఖపట్నం, మరియు ఏలూరు జిల్లాల్లో మలేరియా కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయన్నారు.

# మెగాస్టార్‌గా ఎదిగిన చిరంజీవి: ఎపి సిఎం

డాక్టర్ శరణి రచించిన మైండ్‌సెట్ షిఫ్ట్ పుస్తకావిష్కరణ కార్యక్రమం విజయవాడలోని ఎస్ఎస్ కన్వెన్షన్‌లో జరిగింది. ఆంధ్రప్రదేశ్ గౌరవనీయ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు, పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి మంత్రి పొంగూరు నారాయణ కుమార్తెగా డాక్టర్ శరణికి ఉన్న గుర్తింపు అందరికీ తెలిసిందే. ఆమె రచించిన మైండ్‌సెట్ షిఫ్ట్ పుస్తకావిష్కరణలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, సానుకూల ఆలోచన, బలమైన అంకితభావమే విజయాన్ని సాధించడంలో తోడ్పడతాయి.



సినిమా నేపథ్యం లేని సాధారణ కుటుంబం నుండి వచ్చారు. నటుడు కావాలనే ఆయన సంకల్పం, ఆయన మనస్తత్వం ఆయన గొప్ప శిఖరాలకు చేరుకోవడానికి దోహదపడింది. ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత, చిరంజీవిఅవకాశాన్ని ఉపయోగించుకుని, తీవ్ర కృషి, దృఢ సంకల్పంతో ఆ శూన్యాన్ని పూరించడం ద్వారా చిత్ర పరిశ్రమలో ఎదిగారు. సామాజిక సేవ చేయాలన్న గొప్ప ఆలోచనతో ముందుకు వచ్చిన మొదటి నటుడు చిరంజీవి. నేను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, చిరంజీవిని క్రమం తప్పకుండా కలిసేవాడిని. ఆ సమావేశాలలో ఒకదానిలో, బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు భూమి కేటాయించమని ఆయన నన్ను కోరారు. సినిమా నటులు సినిమాను దాటి ఆలోచించి ప్రజా సేవపై దృష్టిపెట్టడం చాలా అరుదు. కానీ అలాంటి చొరవ తీసుకున్న మొదటి నటుడిగా చిరంజీవి నిలిచారు అని అన్నారు. మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ, డాక్టర్ శరణి నన్ను ఈ ప్రారంభోత్సవానికి ఆహ్వానించినప్పుడు చాలా ఆనందమేసింది. వ్యక్తిత్వ వికాసంపై పుస్తకాల పట్ల నాకు ఎప్పుడూ ఆసక్తి ఉంటుంది. ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేస్తారు, కానీ తెలివిగా పనిచేయడం, సరైన మనస్తత్వాన్ని పెంపొందించుకోవడం తేడాను కలిగిస్తుంది. ఈపుస్తకం అంతా దాని గురించే. నా గ్రాడ్యుయేషన్ తర్వాత నాకు కెరీర్ మీద ఓ స్పష్టత లేదు. కానీ చిన్న పుటి నుంచి నటన పట్ల నాకున్న మక్కువ నా మార్గాన్ని కనుగొనడంలో నాకు సహాయపడింది. విమర్శలు, ప్రతికూల స్పందనలు ఎదురైనప్పటికీ ఒకే లక్ష్యం, అంకితభావంతో ముందుకు సాగాను. నటనలో కెరీర్‌ను కొనసాగించాలనే నా ప్రణాళికలను నా తల్లిదండ్రులకు వెల్లడించినప్పుడు వారు నా నిర్ణయానికి మద్దతు ఇచ్చారు. అంతేకాకుండా బ్యాకప్‌గా మరొక కోర్సును అనుసరించమని కూడా నాకు సలహా ఇచ్చారు. అప్పుడే నేను ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌తో పాటు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియాలో చేరాను. కొంతకాలం పాటు రెండింటినీ సమతుల్యం చేసుకోగలిగాను. కానీ చివరికి, నటనే నా నిజమైన ప్రేమ అని నేను గ్రహించాను. ఉంటే సినిమా పరిశ్రమలో ఉండాలి లేకుంటే ఎక్కడా ఉండొద్దు అని నిర్ణయించుకున్నాను.

చిరంజీవి

# 'కలియుగమ్ 2064' ట్రైలర్ లాంచ్

జెర్సీ కృష్ణ అండ్ హిజ్ లీల డాకు మహారాజ్ వంటి సూపర్ హిట్ సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన హీరోయిన్ శ్రద్ధా శ్రీనాథ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన సైన్స్ ఫిక్సన్ అండ్ అడ్వెంచరస్ థ్రిల్లర్ మూవీ కలియుగమ్ 2064. కిషోర్ కీలక పాత్ర పోషించిన ఈ చిత్రాన్ని ఆర్.కె.ఇంటర్నేషనల్ సంస్థపై కె.ఎస్. రామకృష్ణ నిర్మించారు. యంగ్ అండ్ టాలెంటెడ్ ప్రమోద్ సుందర్ దర్శకత్వం వహించారు. ద్విభాషా చిత్రంగా రూపొందిన ఈ సినిమా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ప్రపంచవ్యాప్తంగా మే 9న తమిళ,తెలుగు భాషల్లో ఏకకాలంలో సమ్మర్ కానుకగా విడుదల కాబోతోంది. తెలుగులో ఈ చిత్రాన్ని టాప్ బ్యానర్ అయిన మైత్రి డిస్ట్రిబ్యూషన్ సంస్థ విడుదల చేస్తుంది. ఇప్పటికే మణిరత్నం లాంచ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌కి విశేషాదరణ లభించింది. ఇక విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ సభ్యులు ప్రచార కార్యక్రమాలు వేగవంతం చేశారు. ఇందులో భాగంగా ట్రైలర్ ను సెన్సేషనల్ దర్శకుడు రాంగోపాల్ వర్మ చేతుల మీదుగా లాంచ్ చేశారు. ట్రైలర్ లాంచ్ అనంతరం దర్శకుడు రాంగోపాల్ వర్మ మాట్లాడుతూ.. ఇప్పుడే కలియుగమ్ 2064 ట్రైలర్ చూశాను. చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. ఆబ్సొల్యూట్లీ ఒక ఫ్యూచరిస్టిక్ ఎక్స్‌పీరియన్స్ కలిగింది. ఫోటోగ్రఫి,క్యారెక్టర్స్ డిజైన్. ఆర్టిస్టుల పెర్ఫార్మన్స్.. ఇలా అన్నీ ఒక మోడరన్ కైండ్ ఆఫ్ బుక్ చదివిన ఫీలింగ్ ఇచ్చాయి. మే 9న థియేటర్లలో రిలీజ్ అవుతుంది. అందరూ తప్పకుండా చూడండి. ఈ సందర్భంగా చిత్ర బృందానికి నా బెస్ట్ విషెస్ చెబుతున్నాను అంటూ తెలిపారు. ఇక కలియుగమ్ 2064 ట్రైలర్ విషయానికి వస్తే భవిష్యత్తులో ముఖ్యంగా 2064 లో వచ్చే విపత్కర పరిస్థితుల్లో మనుషులు మనుగడ కోసం చేసే పోరాటాన్ని ప్రధానంగా చూపించారు. ఆహారం, నీరు, మానవత్వం అనేవి కరువైనప్పుడు విచక్షణ జ్ఞానం కోల్పోయి మనుషులు ఎలాంటి ఘోరాలకి పాల్పడ్డారు? అనే థీమ్‌తో కలియుగంలోని పౌరాణిక ఇతివృత్తాలను గుర్తుచేస్తూ ఈ చిత్రాన్ని రూపొందించారు. విజువల్ ఎఫెక్ట్స్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అన్ని ప్రేక్షకులను ఒక కొత్త ప్రపంచంలోకి తీసుకువెళ్ళే విధంగా ఉన్నాయి. ముఖ్యంగా పి.సి.శ్రీరామ్ శిష్యుడు కె.రాంచరణ్ అందించిన సినిమాటోగ్రాఫి టాప్ నాచ్‌లో ఉంది. కచ్చితంగా ఈ సినిమా ప్రేక్షకులకు ఓ కొత్త అనుభూతిని కలిగిస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు చిత్ర యూనిట్ సభ్యులు.

నటీనటులు: శ్రద్ధా శ్రీనాథ్, కిషోర్, ఇనియన్ సుబ్రమణి, హ్యారీ తదితరులు
సాంకేతిక నిపుణులు: బ్యానర్: ఆర్. కె. ఇంటర్నేషనల్, నిర్మాత: కె. యస్. రామకృష్ణ
రచన, దర్శకత్వం: ప్రమోద్ సుందర్
డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: కె. రామ్ చరణ్
ఎడిటర్: నిమల్, సంగీత దర్శకుడు:డాన్ విన్సెంట్, ఆర్ట్ డైరెక్టర్: శక్తి వెంకట్రాజు
డిజిటల్: బజ్ బాస్కెట్, సౌండ్ డిజైన్: తపస్ నాయక్.



# మే 2వ వారంలో 'ఎర్రచీర'..

ప్రముఖ నటుడు రాజేంద్ర ప్రసాద్ మనవరాలు బేబీ సాయి తేజస్విని ప్రధాన పాత్ర పోషించిన చిత్రం ఎర్రచీర. ది బిగినింగ్ అనేది ట్యాగ్ లైన్. సుమన్ బాబు స్వీయ దర్శకత్వంలో నిర్మించడమే కాకుండా ఇందులో కీలక పాత్రను పోషించారు. మదర్ సెంటిమెంట్, హారర్, యాక్షన్ బ్యాక్ డ్రాప్‌తో రూపుదిద్దుకున్న ఈ సినిమా 25 ఏప్రిల్‌లో రిలీజ్ కావాల్సి ఉంది. అయితే పలు సాంకేతిక కారణాలతో విడుదల వాయిదా పడింది. ఇప్పుడీ సినిమాను వేసవి కానుకగా మే రెండో వారంలో విడుదల చేయబోతున్నట్టు దర్శక నిర్మాత సుమన్ బాబు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, ఈ నెల 25న రిలీజ్ కావాల్సిన ఎర్రచీర కొన్ని టెక్నికల్ కారణాలతో వాయిదా పడింది. మే నెలలో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకుని రావడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాం. కంటెంట్ మాత్రం ఖతర్నాక్‌గా ఉంటుంది. కామెడీ, హారర్, మదర్ సెంటిమెంట్, యాక్షన్ అన్నీ కలగలిపి ఎక్కడా బోర్ కొట్టకుండా సిద్ధం చేసుకున్నాం. సినిమా చూసి బయటకు వెళ్లే ప్రేక్షకులు కన్నీళ్లు పెట్టుకుని బయటికి వెళ్తారు అని చెప్పగలను. సెన్సార్ సభ్యులు కూడా సినిమా చూసి అభినందించారు. భలే సినిమా చేశారని అన్నారు. ఈ సినిమాకి ఒక కాంటెస్ట్ అనౌన్స్ చేస్తున్నాం. సినిమా కథ కరెక్టుగా రిలీజ్‌కి ముందు గెస్ చేస్తే ఐదు లక్షలు ప్రైజ్ మనీ ఇస్తాం. 8019246552 నంబర్‌కి కరెక్ట్ కథ చెప్పినవారికి ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఐదు లక్షలు ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు.



# సుధీర్ అత్తవర్ మూవీ 'కొరగజ్జ'

త్రివిక్రమ సినిమాస్, సక్సెస్ ఫిల్మ్స్ బ్యానర్‌పై సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత సుధీర్ అత్తవర్ దర్శకత్వం వహించిన చిత్రం కొరగజ్జ. కర్ణాటక, కేరళలోని కరావళి (తులునాడు) ప్రాంతంలో, ముంబైలోని కొన్ని ప్రదేశాలలో పూజించబడే ప్రధాన దేవత కొరగజ్జ చుట్టూ ఈ కథ తిరుగుతుంది. సుధీర్ అత్తవర్‌తో కలిసి పనిచేస్తున్న మ్యూజిక్ డైరెక్టర్ గోపీ సుందర్ ఈ ప్రాజెక్ట్‌ను ఓ ప్రత్యేక అనుభవంగా చెబుతున్నారు. ఈ చిత్రంతో తాను మ్యూజిక్‌లో సరికొత్త ప్రయోగాల్ని చేశానని తన వర్క్ ఎక్స్‌పీరియెన్స్ గురించి పంచుకున్నారు. ఈ చిత్రానికి సంగీతం కంపోజ్ చేయడానికి ఎంతో రీసెర్చ్ చేయాల్సి వచ్చింది. సంగీతంలో కొత్త ప్రయోగాల్ని చేయాల్సి వచ్చింది. గత చరిత్రను తెలుసుకోవాల్సి వచ్చింది. అందుకే కాస్త ఎక్కువ సమయం పట్టింది. నాటి ఆచారాలను, సంప్రదాయాల్ని అర్థం చేసుకున్న తర్వాత నాకు ఈ ట్యూన్స్ వచ్చాయి. దర్శకుడికి నా పని నచ్చినందుకు, నేను ఇచ్చిన మ్యూజిక్ నచ్చినందుకు సంతోషంగా ఉంది. కొరగజ్జ కథాంశం కొత్త సంగీతాన్ని అన్వేషించడానికి, కొత్త శైలిని కనిపెట్టడానికి నాకు వీలు కల్పించింది. ఈ చిత్రం నాకు ఎంతో సవాలుగా అనిపించింది అని అన్నారు. ఈ చిత్రంలో ఆరు పాటలు ఉంటాయి, వీటిని వివిధ శైలి, భాషల్లో స్వరపరిచారు. ఈ పాటలకు సుధీర్ అత్తవర్ స్వయంగా సాహిత్యం అందించారు. ఈ చిత్రంలో శ్రేయ ఘోషల్, సునిధి చౌహాన్, శంకర్ మహదేవన్, జావేద్‌అలీ, స్వరూప్ ఖాన్, అర్మాన్‌మాలిక్ వంటి ప్రతిభావంతులైన గాయకులు పాటలు పాడారు. కాంతార సినిమా కంటే ఎంతో భిన్నంగా ఉంటుందని దర్శకుడు వెల్లడించారు. వేల దేవతలకు నిలయమైన కర్ణాటక, కేరళ గొప్ప సాంస్కృతిక వారసత్వంలో కాంతార ఒకరిని మాత్రమేచూపించింది. దీనిపై ఇపి శ్రీ విద్యాధర్ శెట్టి సహాయంతో దర్శకుడు సుధీర్ అత్తవర్ పరిశోధన చేశారు. కాంతార తర్వాత ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రం మల్టీ లాంగ్వేజెస్‌లో విడుదల కానుంది. ఇందులో కబీర్ బేడి, ప్రఖ్యాత కొరియోగ్రాఫర్లు సందీప్ సోపార్కర్, గణేష్ ఆచార్య, దక్షిణాది అగ్ర నటులు భవ్య, శ్రుతి మరెంతో అద్భుతమైన సమిష్టి తారాగణం పని చేసింది. మనోజ్ పిళ్ళై సినిమా టోగ్రఫీ, జిత్ జోషి, విద్యాధర్ శెట్టి ఎడిటింగ్, బిబిన్ దేవ్ సౌండ్ డిజైనింగ్, మూడుసార్లు కేరళ రాష్ట్ర అవార్డు గెలుచుకున్న డిఐ కలరిస్ట్ లిజు ప్రభాకరన్ డిఐ, లవన్ కుషన్ విఎఫ్ఎక్స్ గ్రాఫిక్స్ వంటి అసాధారణ సాంకేతిక బృందం ఈ చిత్రానికి పని చేసింది. ఇక ఈ మూవీ ఆడియో రైట్స్ కోసం భారీ రేటుని చెల్లించేందుకు పెద్ద కంపెనీలు పోటీ పడుతున్నాయి.



# మే 17న 'టామ్ క్రూయిస్ మిషన్:ఇంపాజిబుల్'

పారామౌంట్ పిక్చర్స్ ఇండియా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మిషన్: ఇంపాజిబుల్ ది ఫైనల్ లెక్కింపు ఇప్పుడు మే 17, 2025, శనివారం షెడ్యూల్ కంటే 6 రోజుల ముందుగానే (మే 23) థియేటర్లలోకి వస్తుందని ప్రకటించడంతో, ఐకానిక్ ఫ్రాంచైజీ అభిమానులు ఇప్పుడు ఈథన్ హంట్ యొక్క చివరి మిషన్‌ను పెద్ద స్క్రీన్‌పై చూడటానికి ఎక్కువసేపు వేచి ఉండాల్సిన అవసరం లేదు. ఫ్రాంచైజ్ యొక్క ట్రేడ్‌మార్క్ అడ్రినలిన్ మరియు హృదయంతో, ది ఫైనల్ లెక్కింపు ఒక చివరి మిషన్, ఎపిక్ స్కేల్, భావోద్వేగ పందాలు మరియు ఎడ్జ్ ఆఫ్‌యువర్‌సీట్ థ్రిల్స్‌తో నిండి ఉంటుంది, ఇది మిషన్: ఇంపాజిబుల్ మాత్రమే అందించగలదు. ఇది నిజంగా అభిమానులు ఎదురు చూస్తున్న వీడ్కోలు. పారామౌంట్ పిక్చర్స్ మరియు స్కైడాన్స్ టామ్ క్రూజ్ ప్రొడక్షన్‌లో క్రిస్టోఫర్ మెక్‌క్వారీ దర్శకత్వం వహించిన మిషన్: ఇంపాసిబుల్ ది ఫైనల్ రికకింగ్. ఈ యాక్షన్ జగ్గర్‌నాట్‌లో హేలీ అట్వెల్, వింగ్ రేమ్స్, సైమన్ పెగ్, ఎస్సై మోరల్స్, పోమ్ క్లెమెంటీఫ్, హెన్రీ క్జెర్నీ, ఏంజెలా బాసెట్, హోల్ట్ మెక్‌కాలనీ, జానెట్ మెక్‌టీర్, నిక్ ఆఫర్‌మాన్, హన్నా వాడింగ్‌హామ్,ట్రామెల్ టిల్‌మాన్, షియా విఘం, గ్రెగ్ టార్జాన్ డేవిస్, చార్లెస్ పార్నెల్, మార్క్ గాటిస్, రోల్ఫ్ సాక్సన్ మరియు లూసీ తులుగార్జుక్ వంటి పవర్ హౌస్ సమిష్టి ఉంది. శనివారం, మే 17, 2025న మిషన్: ఇంపాసిబుల్ ది ఫైనల్ రికనింగ్ ఇంగ్లీష్, హిందీ, తమిళం తెలుగులో విడుదలకు సిద్ధమైంది. ప్రేక్షకులకు చక్కటి ఎడ్వంచర్ ఇవ్వనుంది.



# 'ప్రేమంటే' థ్రిల్లింగ్ షెడ్యూల్ పూర్తి

ఎక్సయిటింగ్ లైనప్‌తో అలరిస్తున్న ప్రియదర్శి, రానా దగ్గుబాటి, జాన్వీ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు క్రేజీ కొలాబరేషన్‌లో చేస్తున్న సినిమా ప్రేమంటే. థ్రిల్‌యూ ప్రాప్తిరస్తు అనేది ట్యాగ్‌లైన్. ట్యాలెంట్ యాక్టర్ ఆనంది, ప్రముఖ యాంకర్ సుమ కనకాల ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ తో నవనీత్ శ్రీరామ్ డైరెక్టర్‌గా డెబ్యు చేస్తున్నారు. ప్రతిష్టాత్మక టైమ్స్ పవర్ ఉమెన్ 2024 అవార్డు గ్రహీతగా గుర్తింపు పొందిన తర్వాత జాన్వి నారంగ్ ఫస్ట్ ప్రొడక్షన్ వెంచర్ ఇది. తాజాగా ఈ చిత్రం థ్రిల్లింగ్ షెడ్యూల్ పూర్తి చేసుకుంది. ప్రధాన తారాగణం పాల్గొన్న ఈ షెడ్యూల్ చాలా కీలకమైన సన్నివేశాలు చిత్రీకరించారు. నారాయణ్ దాస్ నారంగ్ ఆశీస్సులతో, ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పి బ్యానర్ల పై నిర్మిస్తున్నారు, స్పిరిట్ మీడియా దీనిని సమర్పిస్తోంది. ఈ చిత్రం ఎక్సయిటింగ్ సినిమా ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది. ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ ఈ చిత్రానికి పని చేస్తున్నారు. విశ్వనాథ్ రెడ్డి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్నారు, అన్వర్ అలీ ఎడిటర్.

నటీనటులు: ప్రియదర్శి, ఆనంది, సుమ కనకాల,
సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: నవనీత్ శ్రీరామ్, నిర్మాతలు: జాన్వీ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు, సమర్పణ: రానా దగ్గుబాటి
బ్యానర్లు: ఎస్‌విసిఎల్‌ఎల్‌పి, స్పిరిట్ మీడియా
పీఆర్వో: వంశీ శేఖర్
మార్కెటింగ్: హ్యాష్‌ట్యాగ్ మీడియా.



# 'బ్రోమాన్స్' స్ట్రీమింగ్

ఇటీవల థియేటర్స్‌లో విడుదలై ప్రేక్షకాదరణ పొందిన హాస్యభరిత చిత్రం బ్రోమాన్స్ ఇప్పుడు ప్రముఖ ఓటీటీ మాధ్యమం సోనీ లివ్‌లో మే 1 నుంచి సోనీ లివ్‌లో ప్రత్యేకంగా స్ట్రీమింగ్ కానుంది. హాస్యం, యాక్షన్, డ్రామా, స్నేహంపై, హృదయాన్ని హత్తుకునే భావోద్వేగ సన్నివేశాలతో ఈ మలయాళ సినిమా తెరకెక్కింది. థియేటర్స్‌లో ఈ సినిమాను చూడలేకపోయినవారు ఆ మ్యాజిక్‌ను ఇప్పుడు మీ ఇంట్లోనే చూసి ఆస్వాదించవచ్చు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు అరుణ్ డి.జోస్ మాట్లాడుతూ బ్రోమాన్స్ చిత్రాన్ని థియేటర్స్‌లో వీక్షించి తమ ప్రేమాభిమానాలను అందించిన ప్రేక్షకులను ఎప్పటికీ మరచిపోలేను. ఇది అందరి హృదయాలను హత్తుకున్న ఫ్రెండ్ షిప్ స్టోరి. చక్కటి డ్రామా, సస్పెన్స్ వంటి చాలా ఎలిమెంట్స్‌ను ఇందులో మనంచూడొచ్చు. అందుకనే ప్రేక్షకులకు సినిమా ఎంతగానో నచ్చింది. కనిపించకుండా పోయిన ఓ స్నేహితుడిని వెతికే స్నేహితుల కథ. మే 1నుంచి సోనీ లివ్‌లో స్ట్రీమింగ్ కానుండం ఆనందంగా ఉంది. దీంతో ఈ చిత్రం మరింత మంది ప్రేక్షకుల హృదయాలను ఆకట్టుకుంటుందనటంలో సందేహం లేదు అన్నారు. అరుణ్ డి.జోస్ దర్శకత్వంలో తెరకెక్కిన బ్రోమాన్స్ చిత్రం బింటో అనే యువకుడి కోణంలో కథ నడుస్తుంది. అతను తన సోదరుడి స్నేహితులతో కలిసి కనిపించకుండా పోయిన తన సోదరుడిని వెతకటానికి ప్రయత్నిస్తాడు. కథంతా ఒరాత్రిలోనే జరుగుతుంది. ఊహించని ట్విస్టులు, మరచిపోలేని జ్ఞాపకాలతో నిండిన ప్రయాణంగా అందరినీ సినిమా మెప్పిస్తుంది. అరుణ్ డి.జోస్, రవీష్ నాథ్, థామస్ పి.సెబాస్టియన్ రాసిన ఈ కథను అషిక్ ఉస్మాన్ నిర్మించారు. ఇందులో అర్జున్ అశోకన్, భరత్ బోపన్న, శ్యామ్ మోహన్, మహిమ నంబియార్, మాథ్యూ థామస్, కలభవన్ షాజోన్ వంటి ప్రతిభావంతులైన నటీనటులు నటించారు.



# ఎక్సలెంట్ క్వాలిటీతో 'చౌర్య పాఠం'

బ్లాక్ బస్టర్ డైరెక్టర్ త్రినాథ రావు నక్కిన తన అప్ కమింగ్ క్రైమ్‌కామెడీ డ్రామా చౌర్య పాఠంతో మూవీ ప్రొడక్షన్ అడుగుపెడుతున్నారు. యంగ్ ట్యాలెంటెడ్ ఇంద్రా రామ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నారు. కార్తికేయ 2 మొదలైన చిత్రాలకు చందూ మొండేటి వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేసిన నిఖిల్ గొల్లమారి ఈ మూవీతో దర్శకునిగా పరిచయం అవుతున్నారు. నక్కిన నెరేటివ్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ మూవీకి వి చూడమణి సహ నిర్మాత. ఈ చిత్రం టీజర్ ట్రైలర్ థ్రిల్లింగ్ క్రైమ్, డార్క్ హ్యూమర్ బ్లెండ్‌తో ఇప్పటికే బజ్ క్రియేట్ చేసింది. సాంగ్స్ సూపర్ హిట్‌అయ్యాయి. సమ్మర్‌లో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ అట్రాక్షన్‌గా చౌర్య పాఠం ఏప్రిల్ 25న థియేటర్లలోకి రాబోతోంది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత త్రినాథరావు నక్కిన విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. **ఈ సినిమాని నిర్మించడానికి ఈ కథలో మిమ్మల్ని ఆకట్టుకున్న అంశాలు ఏమిటి?** కార్తిక్ ఘట్టమనేని ఫాదర్ డిపార్ట్మెంట్‌లో వర్క్ చేశారు. ఆయన సర్వీస్‌లో ఉన్నప్పుడు ఓ చిలిపి దొంగతనం కేసు జరిగింది. ఆ సంఘటన గురించి కార్తిక్ చెప్పినప్పుడు చాలా ఇంట్రస్టింగ్‌గా అనిపించింది. ఇది సినిమాగా చేయమని కార్తిక్‌ని అడిగాను. తను సరే అన్నాడు. అలా ఈ సినిమా చేయడం జరిగింది. ఆ కేసుని యధావిధిగా తీసుకోలేదు. దాన్ని స్ఫూర్తిగా తీసుకొని పూర్తి సినిమాటిక్‌గా చేయడం జరిగింది. **హైస్ట్ సినిమాలకి బడ్జెట్ ఎక్కువ అవుతుంది కదా?** అవును. మామూలు సినిమాలు కంటే హైస్ట్ సినిమాలు తీయడం ఖర్చుతో కూడుకున్న పని. మేము అనుకున్నదాని కంటే ఒక పదిశాతం బడ్జెట్ పెరిగింది. కంపనీ నుంచి వస్తున్న తొలి సినిమా. ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా మంచి క్వాలిటీతో తీశాం. అందులోనూ కార్తిక్ లాంటి డీవోపీ వున్నప్పుడు టెక్నికల్ గా చాలా యాడ్ ఆన్స్ వుంటాయి. సినిమా అవుట్ పుట్ ఎక్సలెంట్ క్వాలిటీతో వచ్చింది. **హీరో ఇంద్ర రామ్ గురించి?** ఇంద్ర రామ్ కొత్త అబ్బాయి. మొదట్లో నేను కాస్త భయపడ్డాను. వర్క్ షాప్ చేశాం. సెట్స్‌పైకి వెళ్ళిన తర్వాత కూడా చిన్న భయం ఉండింది. అయితే రెండు రోజుల తర్వాత క్యారెక్టర్ పట్టేశాడు. అద్భుతంగా చేశాడు. తనే కాదు ఇందులో ప్రతి ఒక్కరూ చాలా చక్కగా పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. ఇందులో క్యారెక్టర్స్ తప్పా ఆర్టిస్టులు కనిపించరు. అంత సహజంగా పాత్రల్లో ఒదిగిపోయారు. **డైరెక్టర్ నిఖిల్ గురించి?** నిఖిల్‌ని కార్తికేయ షూటింగ్‌లో చూశాను. చాలా యాక్టివ్‌గా వర్క్ చేస్తాడు. ఈ సినిమాకి డైరెక్టర్ ఎవరు అనుకున్న సమయంలో కార్తిక్.. నిఖిల్ పేరు చెప్పాడు.






26-04pg10fTLV.qxd:26-04pg10fTLV.qxd 1/1/02 7:26 AM Page 1



# ఒక్క ఓవర్లో వైడ్స్ హీరోస్



బెర్ట్ వాన్స్



మహ్మద్ సమీ



ఆంబ్రోస్



డారిల్ టఫీ



స్కాట్ బోస్‌వెల్

## ప్రపంచ క్రికెట్‌లోనే చెత్త బౌలర్లు
## ఈ జాబితాలో టీమిండియా నో

**న్యూఢిల్లీ:** క్రికెట్‌లో బ్యాటర్లు, బౌలర్లు రాణించాలని కోరుకుంటుంటారు. బ్యాటర్లు తుఫాన్ ఇన్నింగ్స్‌లతో సత్తా చాటాలని పట్టుదలను ప్రదర్శిస్తుండగా, బౌలర్లు మాత్రం తక్కువ పరుగులు ఇచ్చి ఎక్కువ వికెట్లు తీయాలని చూస్తుంటారు. కానీ, కొన్నిసార్లు విఫలమవుతుంటారు. లక్ లేకపోవడంతో ఎన్ని మ్యాచ్‌లు ఆడిన సత్తా చాటాలేక జట్టు నుంచి దూరం అవుతుంటారు. ఎంతో దూకుడుగా కెరీర్ ఆరంభించి, నిరుత్సాహంగా కెరీర్ ముగించిన ప్లేయర్లు చాలామందే ఉన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఒకే ఓవర్‌లో అత్యధిక బంతులు వేసిన అటువంటి బౌలర్లూ ఉన్నారు. క్రికెట్ చరిత్రలో ఒకే ఓవర్లో అత్యధిక బంతులు వేసిన ఐదుగురు బౌలర్ల గురించి తెలిస్తే కచ్చితంగా షాక్ అవుడం ఖాయం. ఈ బౌలర్లు తమ ఓవర్లలో వైడ్స్, నో బాల్స్ ఎక్కువగా వేసి, సుధీర్ఘ ఓవర్‌తో చెత్త రికార్డ్ సృష్టించారన్నమాట. ఈ లిస్ట్‌లో పాకిస్తాన్ బౌలర్ కూడా ఉన్నాడు. ఈ అవాంఛనీయ రికార్డు సృష్టించిన ఐదుగురు బౌలర్ల జాబితాలో టీమిండియాకు చెందినవారు మాత్రం చోటు లభించ లేదు. ఈ జాబితాలో న్యూజిలాండ్ మాజీ స్పిన్నర్ బెర్ట్ వాన్స్ పేరు మొదటి స్థానంలో ఉంది. 1990 ఫిబ్రవరి 20న కాంటర్‌బరీతో జరిగిన మ్యాచ్‌లో బెర్ట్ వాన్స్ 1 ఓవర్‌లో 22 బంతులు వేశాడు. అలాగే ఈ జాబితాలో పాకిస్తాన్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సమీ పేరు రెండవ స్థానంలో ఉంది. బంగ్లాదేశ్‌పై మహ్మద్ సమీ 1 ఓవర్‌లో 17 బంతులు బౌలింగ్ చేశాడు. 2004లో మహ్మద్ సమీ ఈ చెత్త రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఈ ఓవర్లో సమీ 7 వైడ్లు, 4 నో బాల్స్ వేశాడు. అదే విధంగా ఇటువంటి అవాంఛనీయ ప్లేయర్ల జాబితాలో వెస్టిండీస్ బౌలర్ కర్ట్‌లీ ఆంబ్రోస్ మూడవ స్థానంలో చేరాడు.

ఆంబ్రోస్ 1 ఓవర్లో 15 బంతులు వేశాడు. 1997లో ఆస్ట్రేలియాతో ఆడుతున్న సమయంలో ఆంబ్రోస్ ఈ చెత్త రికార్డును తన పేరు మీద లిఖించుకున్నాడు. ఈ ఓవర్లో ఆంబ్రోస్ 9 నో బాల్స్ వేశాడు. ఇక న్యూజిలాండ్‌కు చెందిన డారిల్ టఫీ నాల్గవ స్థానంలో ఉన్నాడు.

2005లో ఆస్ట్రేలియాతో ఆడుతున్నప్పుడు డారిల్ టఫీ ఒకే ఓవర్‌లో 14 బంతులు వేశాడు. ఈ ఓవర్‌లో డారిల్ టఫీ 4 వైడ్‌లు, 4 నో బాల్స్ వేశాడు. ఇక ఈ జాబితాలో ఇంగ్లాండ్ మాజీ ఫాస్ట్ బౌలర్ స్కాట్ బోస్‌వెల్ చివరి స్థానంలో నిలిచాడు. 2001లో జరిగిన ది బి ట్రోఫీలో స్కాట్ 1 ఓవర్‌లో 14 బంతులు వేశాడు.





## తెలంగాణ అమ్మాయి నిత్యకు రెండో స్వర్ణం
### మధ్యప్రదేశ్ అథ్లెట్ మీనాకు పసిడి

**న్యూఢిల్లీ:** కేరళ వేదికగా జరుగుతున్న జాతీయ ఫెడరేషన్ సీనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ యువ అథ్లెట్ గాదె నిత్య డబుల్ ధమాకాతో అదరగొట్టింది. టోర్నీలో ఇప్పటికే 100మీటర్ల రేసులో పసిడి కొల్లగొట్టిన నిత్య తాజాగా 200మీటర్ల స్ప్రింట్‌లోనూ సత్తాచాటింది. కేరళలోని కొచ్చి వేదికగా జరిగిన రేసును నిత్య 23.68 సెకన్లలో ముగించి రెండో స్వర్ణాన్ని ఖాతాలో వేసుకుంది. ఇదే పోటీలో పాల్గొన్న ఏంజెల్ సిల్వా (23.91సె), సుదీక్ష (24.31సె) వరుసగా రజత, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. ఆది నుంచే తనదైన జోరు కనబరిచిన నిత్య ప్రత్యర్థులకు దీటైన పోటీనిస్తూ పసిడి కొల్లగొట్టింది. అలాగే మధ్యప్రదేశ్ రాష్ట్ర అథ్లెటిక్స్ అకాడమీకి చెందిన పోల్ వాల్ట్ అథ్లెట్ దేవ్ మీనా 28వ జాతీయ ఫెడరేషన్ సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2025లో బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు. దేవ్ 5.35 మీటర్లు దూకి కొత్త రికార్డును నెలకొల్పాడు. ఈ టోర్నమెంట్ ఏప్రిల్ 21 నుండి 24 వరకు కొచ్చిలో నిర్వహించబడుతోంది. తమిళనాడుకు చెందిన ఎం. గ్వాథమ్ పోల్ వాల్ట్ ఈవెంట్‌లో 5.15 మీటర్లు దూకి రజత పతకాన్ని గెలుచుకున్నాడు. రీగన్ జి. తమిళనాడు పోల్ వాల్ట్ ఈవెంట్‌లో 5.10 మీటర్లు దూకి కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు.







## జాతీయ క్రికెట్ జట్టుకు ఏడుగురు హైదరాబాద్ అమ్మాయిలు


**న్యూఢిల్లీ:** హైదరాబాద్ అమ్మాయిలు రికార్డు సృష్టించారు. జాతీయ క్రికెట్ జట్టులోకి ఒకేసారి ఏడుగురు సెలెక్ట్ అయ్యి రికార్డు సృష్టించారు. బిసిసిఐ అండర్19 జట్టులోకి ఒకేసారి ఏడుగురు సెలెక్ట్ కావడం ఇదే మొదటి సారి కావడం విశేషం. ఎంపికైన వారిలో కే.నిధి, సంధ్య గోరా, కావ్యశ్రీ, జాస్మిన్ గిల్, పివి హంసిక, సిపి పార్వతి, ఇ.శృజన అనే సిటీ క్రికెట్ ప్లేయర్లు ఉన్నారు. త్వరలోనే రాంచీలో జరగనున్న జట్టు ఏ శిబిరంలో నిధి, సంధ్య, కావ్యశ్రీలు శిక్షణకు హాజరవుతారు. అదే సమయంలో టీమ్ డిలో డెహ్రాడూన్‌లో నిర్వహించే శిక్షణకు హంసిక, పార్వతి, సృజన హాజరుకానున్నారు. టీమ్‌బీలో భాగంగా అహ్మదాబాద్‌లో నిర్వహించే శిక్షణ శిబిరానికి జాస్మిన్ గిల్ పాల్గొంటుంది. వీరంతా హైదరాబాద్ నుంచి బిసిసిఐ అండర్ 19 క్రికెట్ శిక్షణ శిబిరాల్లో పాల్గొనున్నారు. ఏప్రిల్25నుంచి మే 21వరకు శిక్షణ శిబిరాల్లో పాల్గొనున్నారు.

## వాణిజ్యం | సెన్సెక్స్, నిఫ్టీలపై టెర్రర్ ఎఫెక్ట్



**ముంబై, ఏప్రిల్ 25:** దేశీయ మార్కెట్ సూచీలు శుక్రవారం భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు ఉన్నప్పటికీ.. దేశీయంగా బ్యాంకింగ్ షేర్లలో కొనుగోళ్లు సూచీలను పడేశాయి. దీనికి తోడు పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపించాయి. దీంతో నేటి ట్రేడింగ్‌లో సూచీల భారీగా పతనమయ్యాయి. చివరకు కాస్త కోలుకున్న ప్పటికీ నష్టాలు తప్పలేదు. సెన్సెక్స్ దాదాపు 600 పాయింట్లు దిగజారగా, నిఫ్టీ 24వేల మార్క్‌ను నిలబెట్టుకోగలిగింది. శుక్రవారం నాటి ట్రేడింగ్‌ను సూచీలు సానుకూలంగానే ప్రారంభించినప్పటికీ.. కాసేపటికే అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. ఈ ఉదయం 79,830 వద్ద ఉత్సాహంగా ప్రారంభమైన సెన్సెక్స్ ఒక దశలో 80వేల మార్క్ పైన కదలాడింది. కానీ.. ఆ ఉత్సాహం ఎంతోసేపు కొనసాగలేదు. మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో ఒత్తిడికి గురైన సూచీ దాదాపు 1200 పాయింట్లు క్షీ ణించి ఇంట్రాడేలో 78,605 కనిష్ఠ స్థాయికి పడిపోయింది. చివర్లో కాస్త కోలుకున్నప్పటికీ నష్టాలు ఎక్కువగానే ఉన్నాయి. నేటి మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 588.90 పాయింట్లు పతనమై 79,212.53 వద్ద స్థిరపడింది. అటు నిఫ్టీ కూడా 23,84724,365 మధ్య కదలాడింది. చివరకు 207.35 పాయింట్లు దిగజారి 24,039.35 వద్ద ముగిసింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 17 పైసలు క్షీ ణించి 85.44గా ముగిసింది. ఐటీ మినహా దాదాపు అన్ని రంగాల షేర్లు నష్టపోయాయి. బ్యాంకింగ్, మీడియా, టెలికాం సూచీలు 23 శాతం మేర కుదేలయ్యాయి. నిఫ్టీలో యాక్సిస్ బ్యాంక్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, శ్రీరామ్ ఫైనాన్స్, అదానీ పోర్ట్స్, ట్రెంట్ షేర్లు భారీగా నష్టపోయా యి. ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఇన్ఫోసిస్, టీసీఎస్, టెక్ మహీంద్రా, ఇండస్‌ఇండ్ బ్యాంక్ షేర్లు రాణించాయి. మరోవైపు, తాజా పరిణామాలతో పాక్ స్టాక్ మార్కెట్లు కూడా భారీగా నష్టపోయాయి. కరాచీ స్టాక్ ఎక్స్ఛేంజ్ 100 సూచి గురువారం దాదాపు 2500 పాయింట్లు కుంగింది. ఈ నేపథ్యంలో పాక్ స్టాక్ ఎక్స్ఛేంజీ పోర్టల్ డౌన్ అవ్వడం చర్చనీయాంశమైంది. శుక్రవారం ఉదయం ఆ పేజీ యూజర్లకు అందుబాటులో లేదు. ప్రస్తుతం ఇది మెయింటనెన్స్‌లో ఉందని, త్వరలోనే అందుబాటులోకి వస్తుందనే సందేశం కన్పిస్తోంది.

## వడ్డీరేట్లు తగ్గించిన కెనరా, ఇండియన్ బ్యాంకులు



**ముంబై, ఏప్రిల్ 25:** భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఇటీ వలి ఎంపిసి సమావేశంలో కీలక రేట్లను మరో 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. ఈనిర్ణయాన్ని అనుసరిస్తూ ఇప్పటికే బ్యాంకులు రుణాల రేట్లను తగ్గించాయి. తాజాగా ప్రభుత్వ రంగ కెనరా బ్యాంకు, ఇండియన్ బ్యాంకులు కూడా రెపో లింక్డ్ లెండింగ్ రేటు (ఆర్‌ఎల్ఎల్ఆర్) 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. ఈ నిర్ణయం తర్వాత ఇండియన్ బ్యాంకు ఇళ్ల రుణాలపై వడ్డీ రేటు ప్రస్తుతం ఉన్న 8.15 శాతం నుంచి 7.90 శాతానికి, వాహ నాలపై వడ్డీ 8.50 శాతం నుంచి 8.25 శాతా నికి దిగిరానుం ది. దీంతో పాటు ఇండియన్ బ్యాంకు ప్రాసెసింగ్ ఫీజు, జీరో డాక్యుమెంటేషన్ ఛార్జీల్లో రాయితీ వంటి ప్రయోజనాలను కూడా ప్రకటించింది. ఇక కెనరా బ్యాంకు కూడా ఆర్‌ఎల్ఎల్ఆర్ తగ్గించడంతో ఇళ్ల రుణాలు 7.90శాతం నుంచి ప్రారంభమవు తాయి. వాహన రుణాలపై వార్షిక వడ్డీ 8.20శాతం నుంచి ప్రారంభమవుతుందని అధికారిక ప్రకటనలో పేర్కొంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.